ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY

పశ్చిమగోదావరి

16

బుధవారం 3 జనవరి 2018



ఇదేం పాడుపని శీనూ

తన గజల్స్ గానంతో.. ఉర్రూతలూగించిన శ్రీనివాస్ పశ్చిమ ఖ్యాతిని దేశాంతరాలకు ఇనుమడింప జేశారు. మాతృమూర్తిపైన, సమైక్యాంధ్రపైన ఆయన గజల్స్‌కు జనం జేజేలు పలికారు. ఇంత ఖ్యాతి గడించిన శ్రీనివాస్.. లైంగిక వేధింపుల కేసులో అడ్డంగా బుక్కయ్యారు. 'ఇదేం పాడుపని శీనూ'.. అంటూ జనం ఛీత్కారానికి గురయ్యారు.

- సొంత జిల్లాలో ఛీత్కారం
- ముక్కున వేలేసుకున్న జనం

■6లో..





కొవ్వూరులో మంత్రి జవహర్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ ర్యాలీగా వెళుతున్న ఓ వర్గం కార్యకర్తలు



గ్రామ సభలో ఎంపీ మాగంటి బాబు



కొవ్వూరులో మంత్రి జవహర్‌కు అనుకూలంగా నినాదాలు చేస్తున్న మరోవర్గం కార్యకర్తలు

రాజకీయ రణం

- కొవ్వూరులో ర్యాలీల హోరు
- టీడీపీలో కొత్త కుంపట్లు
- గూడెంలో వాళ్లిద్దరిదీ గొడవే
- జన్మభూమి గ్రామసభల్లో రచ్చ

- కోటలో మాగంటి మార్కు
- పార్టీ పెద్దలకు ఎమ్మెల్యే సుజాత ఫిర్యాదు

(ఏలూరు-ఆంధ్రజ్యోతి ప్రతినిధి) :
పార్టీ అధిష్ఠానం అదుపాజ్ఞలో ఉండే తమ్ముళ్ళంతా ఒకేరోజు జూలు విదిల్చారు. వివాదాలు పోగేశారు. సాక్షాత్తు రాష్ట్రమంత్రి కె.ఎస్.జవహర్‌పైనే కాలు దువ్వారు. పోలీస్ స్టేషన్ గడప తొక్కారు. ప్రతిగా అక్కడ రెండు వర్గాలు బల ప్రదర్శన చేశాయి. గూడెంలో యధావిధిగానే మంత్రి మాణిక్యాలరావు, జడ్పీ చైర్మన్ బాపిరాజు ఒకే గ్రామసభను రెండు దఫాలుగా నిర్వహించారు. తమ దారి తమదేనని మొండితనం ప్రదర్శించారు. కామవరపు కోటలో ఎమ్మెల్యేకు చెప్పకుండా ఎంపీ మాగంటి బాబు గ్రామసభకు హాజరయ్యారని, ఇది పుండు మీద కారం చల్లినట్టుగా ఉందని మాజీ మంత్రి, స్థానిక ఎమ్మెల్యే పీతల సుజాత నేరుగా అధిష్ఠానం పెద్దలకు ఫిర్యాదు చేశారు. ప్రజా సమస్యల పరిష్కారంలో నిత్యం బిజీగా ఉండే వీరంతా మంగళవారం ఒక్కరోజే రాజకీయ రణం సృష్టించారు. తెలుగుదేశం అధిష్ఠానానికి తలనొప్పి తెచ్చారు. ఇక తాడోపేడో అన్నట్టుగా మూడు నియోజకవర్గాల్లో ముచ్చటగా మూడు సమస్యలు తాజాగా తెరముందుకు వచ్చాయి. 15లో



తాడేపల్లిగూడెంలో జరిగిన జన్మభూమి సభలో లబ్ధిదారుడికి రేషన్‌కార్డు ఇస్తున్న కలెక్టర్ భాస్కర్, మంత్రి మాణిక్యాలరావు



జన్మభూమి సభ జరిగిన చోటే సభ నిర్వహించి.. మాట్లాడుతున్న జడ్పీ చైర్మన్ ముళ్లపూడి బాపిరాజు

జన్మభూమి ఆరంభం సక్సెస్

- అక్కడక్కడ ఆటంకం
- తొలిరోజు నిండుగా గ్రామసభలు
- సంక్షేమాన్ని వివరించిన అధికారులు ■15లో..

పేదల సంతృప్తే ధ్యేయం : మంత్రి మాణిక్యాలరావు

సంక్షేమమే మార్గం : మంత్రి జవహర్

పరిశ్రమలు రావాలి : మంత్రి పితాని



కాంగ్రెస్ మహా పాదయాత్ర

- ఏడో తేదీ నుంచి పది వరకూ
- రాజమహేంద్రవరం టూ పోలవరం
- కాలినడకన పీసీసీ చీఫ్ రఘువీరా
- 10న పోలవరంలో సత్యాగ్రహ దీక్ష

■3లో..

మున్సిపల్ మాయాజాలం

■15లో..



- ఆన్‌లైన్‌లోనే పన్ను మార్పిడి
- తమకు తెలియదంటున్న మున్సిపల్ సిబ్బంది
- వెలుగులోకి వస్తున్న సైబర్ నేరాలు
- తాడేపల్లిగూడెం ఘటనతో వెలుగుచూస్తున్న వైనం

ఉద్యోగ పర్వం

ప్రతి బుధవారం

సప్త వర్ణాల శోయగం

నీటి విడుదల / **క్యూసెక్కుల్లో**

పశ్చిమ డెల్టాకు	4600	జీఎన్వీ కెనాల్‌కు	554
సెంట్రల్ డెల్టాకు	1800	నరసాపురం కెనాల్‌కు	1567
తూర్పు డెల్టాకు	2550	ఉండి కెనాల్‌కు	1136
సముద్రంలోకి విడుదల చేసిన నీరు : 00		ఏలూరు కెనాల్‌కు	775
		అత్తిలి కెనాల్‌కు	388



సంక్షిప్తంగా..



ఇదే జీవనాధారం..

ఆచంట, జనవరి 2 : మధ్యప్రదేశ్‌కు చెందిన వలసదారులు రాష్ట్ర వ్యాప్తంగా పర్యటిస్తూ కొడవళ్లు, గొడ్డళ్లు, కత్తులను విక్రయించుకుంటూ జీవనం సాగిస్తున్నారు. కుటుంబమంతా వలస బాటపట్టి ఆంధ్ర, తెలంగాణ, కర్ణాటక, తమిళనాడు వంటి రాష్ట్రాల్లో ఇలా తయారు చేసిన వస్తువులను విక్రయించుకుంటూ వచ్చిన దాంతో జీవవనం సాగిస్తున్నారు.రాష్ట్రానికి మూడు నెలల చొప్పున తిరుగుతూ ఇలా తయారు చేసిన గొడ్డళ్లు, కొడవళ్లు, కత్తులు విక్రయించుకుంటామన్నారు. వచ్చిన దాంతోనే జీవనం సాగిస్తామన్నారు. ఏడాదంటూ తిరుగుతూనే ఉంటామని వలసదారులు తెలిపారు.



వైభవంగా హనుమాన్ చాలీసా పారాయణం..

కొవ్వూరు, జనవరి 2 : కొవ్వూరు పట్టణంలోని వరద గోపాలస్వామి ఆలయంలో ధనుర్మాసం ఉత్సవాలను పురస్కరించుకుని హనుమాన్ చాలీసా పారాయణం నిర్వహించారు. మంగళవారం ఆలయ ట్రస్టు బోర్డు కమిటీ చైర్మన్ మద్దిపూడి సురేష్ ఆధ్వర్యంలో ఆంజనేయస్వామికి విశేష పూజలు నిర్వహించారు. ఆలయార్చకుడు గోవర్ధనం, అనంతగోపాల్ శ్రీనివాసమూర్తి ఆధ్వర్యంలో గంధసింధూరం, లక్ష తమలపాకులార్చన నిర్వహించారు. టీటీడీ పండితుడు గుర్రా ప్రకాష్ శర్మ వేదపఠనం నిర్వహించారు.



దొంగరావిపాలెం గ్రామం పేరు మార్చండి..

పెనుగొండ, జనవరి 2 : మండలంలోని దొంగరావి పాలెం పేరు మార్చాలంటూ మంత్రి పితాని సత్యనారాయణకు గ్రామస్థులు విన్నవించుకున్నారు. ఊరి పేరులో దొంగ అని ఉండటంతో పలకడానికి నామోషిగా ఉందంటూ పలువురు గ్రామస్థులు మంత్రి ముందు గోడు వెళ్లబోసుకున్నారు. జన్మభూమి సభకు వచ్చిన మంత్రి స్పందిస్తూ గ్రామ పెద్దలంతా కలిసి నిర్ణయం తీసుకుంటే పేరు మార్పిస్తానని హామీ ఇచ్చారు.

డీఎస్సీకి అదనంగా ఉపాధ్యాయ పోస్టులు

» స్కూల్ అసిస్టెంట్‌లుగా సర్‌ప్లస్ ఎస్‌జీటీ పోస్టులు

ఏలూరు ఎడ్యుకేషన్, జనవరి 2 : నిరుద్యోగ ఉపాధ్యాయ అభ్యర్థులకు తీపికబురు.. త్వరలో వెలువడనున్న డీఎస్సీ-2018 రిక్రూట్‌మెంట్ నోటిఫికేషన్‌లో జిల్లాకు అదనంగా ఉపాధ్యాయ పోస్టులు మంజూరయ్యే అవకాశాలు మెరుగయ్యాయి. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం జిల్లా విద్యాశాఖకు సంకేతాలు పంపింది. మిగులు (సర్‌ప్లస్) ఎస్‌జీటీ పోస్టులను స్కూలు అసిస్టెంట్ పోస్టులుగా కన్వర్షన్ చేయడానికి ఇప్పటికే నిర్ణయించిన ప్రభుత్వం ఈ క్రమంలో ప్రతిపాదనలపై ఆర్థిక శాఖ ఆమోదముద్ర కోసం ఎదురుచూస్తోంది. జిల్లాలో 447 ఎస్‌జీటీ పోస్టులు సర్‌ప్లస్‌గా ఉండగా, ఈ పోస్టులను ప్రభుత్వం తీసుకుని 230 స్కూల్ అసిస్టెంట్ పోస్టులుగా కన్వర్షన్ చేయడానికి నిర్ణయించారు. ఆ ప్రకారం 30 శాతం పోస్టులు డీఎస్సీ-2018 రిక్రూట్‌మెంట్‌లో భర్తీ చేస్తారు. మిగతా 70 శాతం పోస్టులను ఇన్‌సర్వీస్ ఎస్‌జీటీలకు స్కూలు అసిస్టెంట్‌లుగా పదోన్నతి ద్వారా భర్తీ చేయనున్నారు. డీఎస్సీ నోటిఫికేషన్ జారీఅయ్యేనాటికి కన్వర్షన్ పోస్టుల సంఖ్యలో మార్పులు చోటు చేసుకునే అవకాశాలున్నాయి. ఆ ప్రకారం జిల్లాకు మంజూరు కానున్న 230 స్కూల్ అసిస్టెంట్ పోస్టుల్లో డీఎస్సీ ద్వారా భర్తీ చేయడానికి బయోలాజికల్ సైన్సు సబ్జెక్టులో 10పోస్టులు, సోషల్ స్టడీస్ 2, ఇంగ్లీషు 26, తెలుగు 7, హిందీ 23 పోస్టులు కలిపి మొత్తం 68 పోస్టుల్లో నియామకాలు జరుగుతాయి.

పరీక్షలకే ఏపీపీఎస్‌సీ పరిమితం..

డీఎస్సీ రిక్రూట్‌మెంట్‌ను ఏపీపీఎస్‌సీ ద్వారా చేపట్టాలని ప్రభుత్వం నిర్ణయించినప్పటికీ కేవలం పరీక్ష నిర్వహణ బాధ్యతలు మాత్రమే అప్ప



గించనున్నారు. ఆన్‌లైన్ విధానంలో డీఎస్సీ పరీక్షలను నిర్వహించే అవకాశం ఉంది. ఈ పరీక్షల్లో ఎంపికైన అభ్యర్థుల జాబితాను ఏపీపీఎస్‌సీ జిల్లా విద్యా శాఖకు అప్పగిస్తోంది. సంబంధిత జాబితా ప్రకారం అభ్యర్థుల సర్టిఫికెట్ల పరిశీలన, కౌన్సెలింగ్, పోస్టింగ్‌లు, నియామక పత్రాల అందజేత వంటి ప్రక్రియలన్నీ జిల్లా విద్యాశాఖ ద్వారానే జరుగుతాయి.



సోషల్ వెల్ఫేర్ డీడీ రంగలక్ష్మీదేవికి వినతిపత్రం అందజేస్తున్న ఉద్యోగులు

ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

ఏలూరుఫైర్‌స్టేషన్, జనవరి 2 : తమ సమస్యలు పరిష్కరించాలని ఎస్సీ, బీసీ, ఎస్టీ ప్రభుత్వ సంక్షేమ శాఖల వసతి గృహా 4వ తరగతి ఉద్యోగుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు జి.శ్యామల, ఎ.సోమరాజు డిమాండ్ చేశారు. ఈ మేరకు మంగళవారం సోషల్ వెల్ఫేర్ డిప్యూటీ డైరెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. అనంతరం వారిరువురు మాట్లాడుతూ మెడికల్ లీవ్‌లో ఉన్న సుదర్శన్‌కు ఖాళీ ఉన్న హాస్టల్‌లో పోస్టింగ్ ఇవ్వాలన్నారు. ఉద్యోగుల ఎస్‌ఆర్‌లలో సోషల్ వెల్ఫేర్ సిబ్బంది సరిగా ఎంట్రీలు వేయకపోవడం వల్ల ఇంక్రిమెంట్లు, సరెండర్ లీవ్‌లు, మెడికల్ లీవ్‌లు ఇవ్వడం లేదన్నారు. కుక్, కామాటీలకు స్పెషల్ అలవెన్స్‌లు ఇవ్వాలన్నారు. మూసివేసిన హాస్టల్ సిబ్బందికి సక్రమంగా జీతాలు అందించాలన్నారు. సీనియార్టీ ప్రకారం ప్రమోషన్లు ఇవ్వాలన్నారు. బకాయిపడిన 8,16,24 సంవత్సరాల ఇంక్రిమెంట్లు వెంటనే చెల్లించి ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

పదోన్నతులపై క్లారిఫికేషన్లు ఇవ్వాలి

» పురపాలక శాఖాధికారికి యూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు సాబ్జి వినతి

ఏలూరు ఎడ్యుకేషన్, జనవరి 2 : మున్సిపల్ టీచర్ల పదోన్నతులను ఇప్పించడానికి అవసరమైన క్లారిఫికేషన్లు విడుదల చేయాలని పురపాలక శాఖ ముఖ్య కార్యదర్శి కరికాల వలన్‌ను కలిసి అభ్యర్థించినట్టు యూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు షేక్ సాబ్జి వెల్లడించారు. మంగళవారం నగరంలోని వివిధ హైస్కూళ్లను ఆయన సందర్శించారు. మునిసిపల్ టీచర్ల పదోన్నతుల జాబితాలను రూపొందించేందుకు 29 అంశాలపై క్లారిఫికేషన్లు కోరుతూ ప్రభుత్వానికి మునిసిపల్ డైరెక్టరేట్ రాసిన లేఖకు అనుగుణంగా వివరణలు ఇవ్వాలని తాము కోరగా ముఖ్య కార్యదర్శి నుంచి సానుకూల స్పందన వచ్చిందన్నారు. మునిసిపల్ టీచర్లకు జీపీఎఫ్ అమలు కోసం ఉద్ధేశించిన ఫైళ్లు ప్రభుత్వం వద్ద పరిశీలనలో ఉన్నాయన్నారు. ఎయిడెడ్ టీచర్లకు ప్రతి నెలా ఒకటో తేదీనే జీతాలు చెల్లించేలా సిబ్బంది వివరాలను హెచ్‌ఆర్‌ఎంఎస్‌ను పొందుపరుస్తున్నందున ఇకమీదట సకాలంలోనే జీతభత్యాలు చెల్లిస్తారని వివరించారు. పదో పీఆర్‌సీ బకాయిల చెల్లింపు, రెండువిడతల డీఏ బకాయిల



సాబ్జీకి శుభాకాంక్షలు తెలియజేస్తున్న సెయింట్ థెరిస్సా పాఠశాల హెచ్‌ఎం

విడుదల, తదితర సమస్యల పరిష్కారానికి ఈ నెల 29న రాష్ట్రంలోని అన్ని జిల్లాల కలెక్టరేట్‌ల వద్ద ఆందోళన నిర్వహించనున్నట్టు ప్రకటించారు. సీపీఎస్ రద్దుకోసం ఈ నెల 9న పాత తాలూకా కేంద్రాల్లో జరిగే ఆందోళన కార్యక్రమాల్లో టీచర్లు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో యూటీఎఫ్ నాయకులు ఆర్.రవికుమార్, టి.జయకర్, బి.గోపిమూర్తి, కె.వి.అప్పారావు, సాయి శ్రీనివాస్, ఇ.శివశంకర్, మరియరాజు, వర ప్రసాద్, అనీల్, షణ్ముఖి, మహంకాళిరావు పాల్గొన్నారు.

మానవ సంబంధాలు మంటగలుస్తున్నాయి..

» ఏజెన్సీలో హత్యలపై ఎస్పీ రవిప్రకాశ్ స్పందన » గిరిజనులకు అవగాహన సదస్సులు » కోడి పందాలపై ఉక్కుపాదం



రికార్డులు పరిశీలిస్తున్న ఎస్పీ రవిప్రకాశ్

బుట్టాయగూడెం, డిసెంబర్2 : పశ్చిమ ఏజెన్సీలో మానవ సంబంధాలు మంటగలుస్తున్నాయని ఎస్పీ రవిప్రకాశ్ ఆందోళన వ్యక్తం చేశారు. మంగళవారం ఆయన ఏజెన్సీలోని పలు గిరిజన గ్రామాలను సందర్శించారు. స్థానికుల నుంచి సమస్యలు అడిగి తెలుసుకున్నారు.అనంతరం బుట్టాయగూడెం స్టేషన్‌కు వచ్చిన ఎస్పీ విలేకరులతో మాట్లాడారు. ఆర్‌అండ్‌ఆర్ ప్యాకేజీలో డబ్బులు రావడంతో మానవవిలువలు మంటల్లో కాలిపోతున్నాయని, ఒకరినొకరు చంపుకుంటున్నారని తెలిపారు. హత్యలు చేయడానికి రక్తసంబంధాలను కూడా చూడటంలేదన్నారు. డబ్బు కోసం ప్రాణాలు తీస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఏజెన్సీ ఇటీవల హత్యలు పెరగడం ఆందోళన కలిగించే విషయమన్నారు. అందుకే ఏజెన్సీలో పర్యటించి పోలీసులకు స్పష్టమైన సూచనలిచ్చామన్నారు. డబ్బు ఎంతటి నీచానికైనా ఒడిగడుతుందని, ఒక మనిషిని చంపితే జైలుకు వెళ్లడం తప్పదు, జీవితమే నాశనమవుతుందన్న విషయం గుర్తెరగాలన్నారు. వీటిని గ్రహించక ఆవేశంతో హత్యలకు పూనుకుంటున్నారని అన్నారు.ఏజెన్సీలోని ఐదు మండలాల్లో గిరిజనులకు ప్యాకేజి విషయమై అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నామన్నారు. ప్యాకేజీ రూపంలో ప్రభుత్వం ఇచ్చిన డబ్బును ఎలా దాచుకుని వాడుకోవాలో తెలియజెబుతామని అన్నారు. గిరిజనులు బ్యాంకుల్లో ఎంత నగదు దాచుకున్నా ఎటువంటి సమస్యలు రావని తెలిపారు. గిరిజనులను ఇబ్బంది పెడుతున్న దళారుల భరతం పడతామని హెచ్చరించారు. భూ వివాదాలు, రైతులు - గిరిజనుల మధ్య ఘర్షణలు ఉన్నాయన్నారు. పలువురు రైతులు భూ వివాదాలను తమ దృష్టికి తెచ్చారని,చట్టానికి లోబడి చర్యలు తీసుకుంటామని ఎస్పీ తెలిపారు.

మావోయిస్టుల కదలికలపై దృష్టి..

ఏజెన్సీలో మావోయిస్టుల కదలికలు ఉన్నాయని, అలాగే సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ నక్సలైట్ల కదలికలపైన దృష్టి పెట్టినట్టు తెలిపారు. తూర్పు గోదావరి జిల్లాలో ఏమైన ఘటనలు జరిగితే పశ్చిమ గోదావరి జిల్లాలోని ముంపు మండలాలు వేలేరుపాడు, కుక్కునూరు మండలాలను మావోలు షెల్టర్ జోన్‌గా వాడుకుంటున్నట్టు తమకు సమాచారం ఉందన్నారు. ఇటీవల అటువంటి ఘటనలు జరిగినట్టు సమాచారం వచ్చిందని ఎస్పీ తెలిపారు. పోలవరం ప్రాజెక్టు పనులు జరుగుతున్నందున మావోలు తమ ఉనికిని చాటుకోడానికి వస్తున్నారని, వారి కదలికలను పూర్తిగా తుడిచి వేస్తామన్నారు. కూంబింగ్‌ను రెట్టింపు చేస్తామన్నారు. ప్రజలు ఎటువంటి భయాలకు లోనుకావద్దని తెలిపారు. జిల్లాలో క్రైమ్ రేటు తగ్గిందన్నారు. సంక్రాంతి సమయంలో హైకోర్టు ఆదేశాలను కఠినంగా అమలు చేస్తామని, కోడిపందాలు, పేకాట, గుండాటలపై ఉక్కుపాదం తప్పదన్నారు. ఇప్పటికే జిల్లాలో 600మందిపై కేసులు పెట్టామని, 400 మందిని బైండోవర్ చేశామని, కోడికత్తులను స్వాధీనం చేసుకుంటున్నట్టు తెలిపారు. సాంప్రదాయం పేరిట కోడిపందాలు, పేకాట, గుండాటలకు బదులు మన సంస్కృతిని చాటిచెప్పేలా ఉన్న ఆటలు ఆడాలన్నారు. కత్తులు కట్టడం నేరమని, బెల్టు షాపులు నిర్వహిస్తే తాట తీస్తామన్నారు. అశ్లీల నృత్యాలకు యువత దూరంగా ఉండాలని సూచించారు.అంతకముందు ఎస్పీ అలివేరు పంచాయతీలోని పలు గ్రామాలను సందర్శించారు. సోమవారం హత్య జరిగిన అలివేరు కాలనీలో సంఘటన స్థలాన్ని పరిశీలించారు. కార్యక్రమంలో పోలవరం డీఎస్పీ రవికుమార్, సీఐ రమేష్ బాబు పాల్గొన్నారు.

సమాచారం

12 నుంచి ఎమ్మెల్యే కప్ వాలీబాల్ పోటీలు

పాలకొల్లు టౌన్, జనవరి 2: ఈ నెల 12 నుంచి ఎమ్మెల్యే కప్ వాలీబాల్ పోటీలు నిర్వహించనున్నట్లు ఎమ్మెల్యే రామానాయుడు తెలిపారు. స్థానిక బీఆర్ఎంవిఎం హైస్కూల్‌లో మంగళవారం జరిగిన విలేకర్ల సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ సంక్రాంతి సంబరాల్లో భాగంగా ఈ నెల 12 నుంచి 14వ తేదీ వరకు దక్షిణాది రాష్ట్రాల వాలీబాల్ పోటీలను ఎమ్మెల్యే కప్ పోటీలుగా నిర్వహించనున్నామన్నారు. యువత కోడిపందాలు, జూదాలు వైపు పోకుండా వారి సామర్థ్యాన్ని క్రీడలు వైపు మళ్లించేందుకుగాను పోటీలను నిర్వహిస్తున్నామన్నారు. ఈ నెల 12 నుంచి 14 వరకు పగలు, రాత్రి క్రీడా పోటీలు ఫ్లడ్‌లైట్ల వెలుతురులో నిర్వహిస్తామన్నారు. విజేతలకు 14వ తేదీ రాత్రి బహుమతులు అందజేస్తామని, ప్రైజ్‌మనీగా రూ. 3 లక్షలు కేటాయించామన్నారు. అలాగే సంక్రాంతి సంబరాల్లో భాగంగా వార్డు, గ్రామ, పట్టణ, మండల, నియోజకవర్గ స్థాయిల్లో (98 ప్రాంతాల్లో) మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహిస్తామని, వారికి 14వ తేదీ సా. 4 గంటల నుంచి 9 గంటల వరకు జరిగే కార్యక్రమాల్లో బహుమతులను అందజేస్తామన్నారు.

25 లోగా లఘు చిత్రాల ఎంట్రీలు పంపాలి

పాలకొల్లు టౌన్ జనవరి 2: క్షీరపురి అంతర్జాతీయ లఘు చలన చిత్రోత్సవం ఫిబ్రవరి 10వ తేదీ ఉదయం 8 గంటలకు బ్రాడీపేట 2వ వీధిలోని శ్రీరామచంద్ర గార్డెన్స్ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించనున్నట్లు కమిటీ ఛైర్మన్ ముత్యాల శ్రీనివాస్ తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రామానాయుడు, మాజీ ఎంపీ జోగయ్య మాట్లాడుతూ పోటీలకు పంపించే లఘు చిత్రాలను జనవరి 25వ తేదీలోగా క్షీరపురి అంతర్జాతీయ లఘు చలన చిత్ర కమిటీ కార్యాలయానికి చేరేలా పంపాలని, పోటీకి అర్హత సాధించిన చిత్రాలను ఫిబ్రవరి 2న ప్రకటిస్తారన్నారు. కన్వీనర్ డాక్టర్ కేఎస్‌పీఎన్ వర్మ మాట్లాడుతూ లఘుచిత్రాలు 15 నిమిషాలకు మించ కుండా నిడివి కలిగి ఉండాలన్నారు. సీడీలను ఛైర్మన్ ముత్యాల శ్రీనివాస్, క్షీరపురి అంతర్జాతీయ లఘు చలన చిత్రోత్సవ కార్యాలయం, సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం ప్రక్కన, మావుళ్ళమ్మపేట, పాలకొల్లు. ఫోన్: 92914 64646కుగాని, కరస్పాండెంట్ ఆర్‌వి అప్పారావు, దీప్తి స్కూల్, మారుతీ థియేటర్ వద్ద, పాలకొల్లు, ఫోన్: 94403 32799కుగాని పంపించాలని కోరారు.

పోలవరం డివిజన్-4 ఈఈగా సుధాకరరావు

పోలవరం, జనవరి 2 : పోలవరం ప్రాజెక్ట్ డివిజన్-4 ఈఈగా పి.సుధాకరరావు బాధ్యతలు స్వీకరించారు. రాయలసీమలోని హంద్రినివ ప్రాజెక్ట్‌లో ఈఈగా పనిచేస్తున్న ఆయన బదిలీపై పోలవరం వచ్చారు. డివిజన్-4 పరిధిలో ఉన్న గేట్ల విభాగంలో ఇప్పటి వరకు ఈఈగా అదనపు బాధ్యతలు నిర్వహిస్తున్న బుల్లియ్య నుంచి చార్జ్ తీసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతీయ ప్రాజెక్ట్ పోలవరంలో పనిచేసే అవకాశం లభించడం గర్వంగా ఉందన్నారు. బాధ్యతగా విధులు నిర్వర్తిస్తానన్నారు.



మంత్రికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తున్న కార్యకర్తలు

రోడ్డెక్కిన తెలుగు తమ్ముళ్లు

» మంత్రి దౌర్జన్యం చేశారని ఒకరు » మంత్రిపై దుష్ప్రచారం తగదని మరొకరు

» కొవ్వూరు పట్టణంలో ఉద్రిక్త వాతావరణం » బందోబస్త్ ఏర్పాటు చేసిన పోలీసులు

కొవ్వూరు, జనవరి 2 : మంత్రి జవహర్ ఇంటికి పిలిపించి దౌర్జన్యం చేసి చంపుతానని బెదిరించారని ఒక వర్గం... దళిత మంత్రిని అవమానపర్చడానికే ఇదంతా అని మరో వర్గం తెలుగు తమ్ముళ్లు రోడ్డెక్కారు. ఇటీవల టీడీపీ ఫేస్‌బుక్, కొవ్వూరు వాట్సాప్‌లో బీరు హెల్త్ డ్రింక్ అని మంత్రి జవహర్ అనడంతో రాష్ట్ర వ్యాప్తంగా విమర్శలు వెల్లువెత్తాయి.. దీనిపై నియోజకవర్గానికి చెందిన కొంత మంది యువకులు మంత్రిపై వ్యక్తిగతంగా వాట్సాప్ గ్రూపులో కామెంట్లు పెట్టారు.. ఈ ఆరోపణలపై మంత్రి పీఆర్వో వరప్రసాద్ కొవ్వూరు పట్టణ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు నేపథ్యంలో పోలీసులు తాళ్లపూడి మండలం అన్నదేవరపేటకు చెందిన కాకర్ల సత్యేంద్ర ప్రసాద్, ఉప సర్పంచ్ కూచిపూడి గణపతి కృష్ణ, కొంత మంది యువకులపై కేసు నమోదు చేశారు. సత్యేంద్ర ప్రసాద్ కేసు విచారణకు నోటీసును అందించారన్నారు. తనకు ఎటువంటి సంబంధం లేదని అక్రమంగా కేసులో ఇరికించేందుకు కుట్ర పన్నుతున్నారని సత్యేంద్ర ప్రసాద్ అన్నారు. మధ్యవర్తుల ద్వారా తనను సోమవారం రాత్రి ఇంటికి పిలిపించి మంత్రి జవహర్, ఆయన అనచరులు మూకుమ్మడిగా దాడి చేశారని సత్యేంద్ర ప్రసాద్ సోమవారం అర్ధరాత్రి పట్టణ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. తనపై దాడిని అడ్డుకున్న ఉప సర్పంచ్ కూచిపూడి గణపతికృష్ణపై దాడి చేయడంతో మంత్రి జవహర్ వల్ల ప్రాణహాని ఉందని, రక్షణ కల్పించాలని పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదులో చేశామన్నారు.

మంత్రికి వ్యతిరేకంగా ర్యాలీ..

ఈ గొడవ నేపథ్యంలో మంగళవారం ఉదయం చాగల్లు, తాళ్లపూడి మండలాలకు చెందిన సుమారు 120 మంది కార్యకర్తలు కొవ్వూరు నియోజకవర్గ టీడీపీ కార్యాలయం నుంచి మంత్రి జవహర్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. అనంతరం డీఎస్పీ కార్యాలయానికి చేరుకుని డీఎస్పీ ఎస్.వెంకటేశ్వర రావుకు వినతిపత్రం అందజేశారు. దీనిపై డీఎస్పీ మాట్లాడుతూ సత్యేంద్ర ప్రసాద్ ఈ కేసు దర్యాప్తునకు సహకరించాలని కోరామన్నారు. అన్ని కోణాల్లో దర్యాప్తు చేసి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చామన్నారు.



మంత్రి జవహర్‌కు మద్దతుగా వస్తున్న కార్యకర్తలను సముదాయిస్తున్న పోలీసులు

అభివృద్ధిని చూడలేకే దుష్ప్రచారం :

మంత్రి జవహర్ ఇంటికి పిలిచి కార్యకర్తలపై దాడి చేశారన్న మాటల్లో వాస్తవం లేదని మంత్రి జవహర్ అన్నారు. ఇటీవల వాట్సాప్‌లో తనపై కొంత మంది దుష్ప్రచారం చేపట్టారన్నారు. కావాలనే నియోజకవర్గానికి చెందిన ఒక నాయి కుడు పథకం ప్రకారం తనపై బురద జల్లుతున్నారన్నారు. తెలుగు యువత జిల్లా అధ్యక్ష పదవి కోరి అబాసు పాలైన వ్యక్తులు ఇలా అసత్య ప్రచారాలు చేస్తున్నారన్నారు. దౌర్జన్యం చేయాల్సిన అవసరం తనకు లేదని, ప్రజలతో మమేకమై నియోజవర్గ అభివృద్ధికి కృషి చేస్తుంటే చూసి ఓర్వ లేక సోషల్ మీడియాలో అసత్య అవమానకర కామెంట్లు చేస్తున్నా రన్నారు. వ్యక్తిగత స్వేచ్ఛపై కామెంట్లు చేస్తే సహించేది లేదన్నారు.

→ **డీఎస్పీ కార్యాలయం వద్ద ఉద్రిక్తత..**

జవహర్‌కు వ్యతిరేకంగా ధర్నా నిర్వహిస్తున్నారన్న సమాచారం తెలుసుకున్న మంత్రి మద్దతుదారులు డీఎస్పీ కార్యాలయానికి చేరుకున్నారు. ఇరువర్గాల నినాదాలతో డీఎస్పీ కార్యాలయం వద్ద కొంత ఉద్రిక్త వాతావరణం నెలకొంది. పట్టణ సీఐ సుబ్బారావు ఆధ్వర్యంలో పోలీసులు మొహరించి ఇరువర్గాలను సముదాయించారు.

కాంగ్రెస్ మహా పాదయాత్ర

» ఏడో తేదీ నుంచి పది వరకూ

» రాజమహేంద్రవరం టూ పోలవరం

» కాలినడకన పీసీసీ చీఫ్ రఘువీరా

» 10న పోలవరంలో సత్యాగ్రహ దీక్ష

» ఏర్పాట్లలో డీసీసీ

(ఏలూరు-ఆంధ్రజ్యోతి ప్రతినిధి):

రాష్ట్ర విభజన దెబ్బ కాంగ్రెస్‌ను అతలాకుతలం చేసింది. చివరికి ఎన్నికల కాలం దగ్గరపడిన సమయంలో, కీలక అంశాల్లో తన భాగస్వామ్యాన్ని కాంగ్రెస్ కోరుకుంటోంది. ప్రజల్లో అంతో ఇంతో పట్టు కూడ గట్టుకునే ప్రయత్నానికి దిగింది. పోలవరం ఇప్పుడు జాతీయ అంశం కావడం, వివాదాల్లో పడడం, జనం నోట్లో నానడంతో ఆ దిశగా కాంగ్రెస్ అడుగులు వేస్తోంది. ఈ నెల 7వ తేదీ నుంచి మహా పాదయాత్రకు దిగబోతుంది. పార్టీలో క్షేత్రస్థాయి పాతతరం నేతలను కూడ గట్టుకుని ఈ యాత్రను దిగ్విజయం చేసే పనిలోపడింది. పీసీసీ అధ్యక్షుడు రఘువీరారెడ్డి ఈ నెల 7న రాజమహేంద్రవరం నుంచి మహా పాదయాత్రను ప్రారంభిస్తారు. పోలవరం వరకు నడక సాగిస్తారు. దారి పొడవునా పోలవరంపై తమ డిమాండ్లు వివరించేందుకు సన్నద్ధమవుతున్నారు. 7వ తేదీ రాత్రికి కొవ్వూరులో కాంగ్రెస్ బృందం బస చేస్తుంది. 8న నేరుగా కొవ్వూరు నుంచి దొమ్మేరు, కాపవరం, ధర్మవరం, మలకపల్లి, పెద్దేవం మీదుగా పాదయాత్ర కొనసాగిస్తూ రాత్రికి బల్లిపాడులో బస చేస్తారు. 9వ తేదీ ఉదయం బల్లిపాడు నుంచి వేగేశ్వరపురం, తాళ్ళపూడి, ప్రక్కిలంక, తాడిపూడి, గూటాల, కొత్తపట్టిసీమ, పాత పట్టిసీమ చేరుకుని గోదావరి ఒడ్డున రివర్ బే గెస్ట్‌హౌస్‌లో రాత్రి బస చేస్తారు. 10వ తేదీన అక్కడి నుంచి బయలుదేరి పోలవరం చేరుకుని అక్కడ మధ్యాహ్నం వరకు సత్యాగ్రహ దీక్ష కొనసాగిస్తారు. భోజన విరామం అనంతరం పీసీసీ అధ్యక్షుడు రఘువీరారెడ్డితోపాటు పార్టీ ముఖ్య నేతలంతా కలిసి పోలవరం ప్రాజెక్టును సందర్శిస్తారు.

ఇవీ డిమాండ్లు :

2019 నాటికి పోలవరం ప్రాజెక్టు పూర్తి చేయాలి, ప్రాజెక్టు వ్యయమంతా కేంద్రమే భరించాలి, నిర్వాసితులందరికీ పూర్తి చేయాలి.. ఈ డిమాండ్లను నేరుగా గ్రామ గ్రామాన రఘువీరా బృందం ప్రజలకు వివరిస్తుంది. పార్టీపరంగా కార్యక్రమం ఖరారైంది, ప్రజలంతా దీనికి సహకరించాలని జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు రఫీవుల్లాబేగ్ విజ్ఞప్తి చేశారు. పీసీసీ అధ్యక్షుడి వెంట పీసీసీ కమిటీలో ఉన్న బాధ్యులంతా వెన్నంటే ఉంటారని ప్రకటించారు.

5,6 తేదీల్లో మెగా జాబ్‌మేళా

ఏలూరురూరల్, జనవరి 2 : రెండు వేల మంది యువతకు ఈనెల 5, 6 తేదీలలో ఉద్యోగాలు కల్పించేందుకు మెగా జాబ్‌మేళా నిర్వహిస్తున్నట్టు మంగళవారం ఓ ప్రకటనలో రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ ఛైర్మన్ కారెం శివాజీ తెలిపారు. ఈనెల 5న రాజమహేంద్రవరంలోని నన్నయ్య విశ్వవిద్యాలయంలోను, 6న అమలాపురం వద్ద ప్రసిద్ధ ఇంజనీరింగ్ కాలేజీలో 30 కార్పొరేట్ కంపెనీలతో జాబ్‌మేళా నిర్వహిస్తున్నామన్నారు. ఈ జాబ్‌మేళాపై విద్యా సంఘాలు విస్తృత ప్రచారం కల్పించి యువత పాల్గొనేలా చూడాలన్నారు.

ఆఫర్లే.. ఆఫర్లు

- నగరంలో సంక్రాంతి డిస్కౌంట్ ఆఫర్లు
- కిక్కిరిసిన వస్త్ర, ఎలక్ట్రానిక్, మొబైల్ దుకాణాలు
- బొనంజా పేరుతో ప్రత్యేక ఆఫర్లు


వస్త్ర దుకాణం వద్ద రద్దీ

ఏలూరు సిటీ, జనవరి 2 : సంక్రాంతి వస్తుందంటేనే ఆఫర్ల ప్రకటనలు మొదలవుతాయి. రెండు వారాల ముందుగానే ప్రఖ్యాతిగాంచిన వస్త్ర దుకాణాలు, ఎలక్ట్రానిక్ వస్తువుల దుకాణాలు, బ్రాండెడ్ మొబైల్ దుకాణాలు ఆఫర్ల ప్రకటనలతో వినియోగదారులను ఆకర్షిస్తుంటాయి. తమ అమ్మకాలు పెంచుకోవడానికి రక రకాలుగా వస్త్ర దుకాణాలవారు ప్రత్యేక ఆఫర్లను ప్రకటించారు. కొన్నిచోట్ల 50 శాతం డిస్కౌంట్ ఆఫర్లు ఉండగా, మరి కొన్నిచోట్ల కొనుగోలు చేసిన వస్తువుకు మరో వస్తువు ఉచితంగా ఇచ్చే ఆఫర్లు కూడా కొనసాగుతున్నాయి. అదేవిధంగా డిస్కౌంట్ ఓచర్లు భారీగా వినియోగదారులకు అందజేస్తున్నారు. నగరంలో ప్రధాన సెంటర్‌లలో ప్రఖ్యాతిగాంచిన వస్త్ర దుకాణాలతోపాటు చిన్నచిన్న వస్త్ర దుకాణాలు కూడా బిజీబిజీగా కనిపిస్తున్నాయి. వినియోగదారులతో ఆయా వీధులు కూడా కిక్కిరిసిపోయాయి. కనీసం ఆ ప్రాంతంలో ప్రయాణం చేయడానికి కూడా కష్టతరంగానే ఉంది. మారుతోన్న ఆధునిక యుగంలో ఆఫర్ల ప్రపంచమే నడుస్తోంది. ఏ వస్తువు కొనుగోలు చేయాలన్నా డిస్కౌంట్ ఉంటేనే కొనుగోలు చేసే పరిస్థితి కనిపిస్తోంది. అందుకే వ్యాపార అనుభవం ఉన్నవారు తమ అమ్మకాలను పెంచుకోవడానికి ప్రత్యేక ఆఫర్లను ప్రకటిస్తున్నారు. ఆన్‌లైన్ షాపింగ్ విస్తృతంగా జరుగుతున్నా వస్తువును చూసి కొనుగోలు చేయాలనే ఉద్దేశం ఉన్నవారు మాత్రం దుకాణాల్లోనే నేరుగా కొనుగోళ్ళు చేయడం జరుగుతోంది. కొత్త సంవత్సరంలో కొత్త పాదరక్షలు ధరించాలనే ఉద్దేశంతో కొంతమంది పాదరక్షలు కొనుగోలు చేస్తున్నారు. సంక్రాంతి పండుగకు ఇంకా సమయం ఉన్నప్పటికీ ఇప్పుడైతేనే పలు రకాల మోడల్ వస్త్రాలను ఎంపిక చేసుకోవచ్చనే ఉద్దేశంతో చాలా మంది కుటుంబాల వారు ఎక్కువ మొత్తంలో వస్త్రాలను కొనుగోలు చేయడం కనిపిస్తోంది.







నగరంలోని షాపుల వద్ద ఆఫర్ల ఫ్లెక్సీలు

ప్రత్యేక ఆఫర్లు

నగర వస్త్ర దుకాణాల్లో పలు రకాల ఆఫర్లు కనిపిస్తున్నాయి. ప్రత్యేక బొనంజా పేరుతో కొన్ని వస్త్ర దుకాణాలు 50 శాతం వరకు డిస్కౌంట్ కల్పించారు. కొన్నిచోట్ల రూ. 999 రూపాయలు పట్టుచీర కొంటే ఒక గ్రాము వడ్డానం ఉచితంగా అందిస్తున్నారు. నాలుగు షర్ట్‌లు/నాలుగుప్యాంట్‌లు/రెండు చీరలు రూ. 500లకే అందిస్తున్నారు. మూడు చీరలు రూ. 1000, రెండు డిజైన్ చీరలు రూ. 1000 అందిస్తున్నారు. బ్రాండెడ్ జీన్స్ మూడు కలిపి రూ. 1999లకే అందిస్తున్నారు. టాప్స్, చుడీదార్స్ కొనుగోలుపై 50 శాతం డిస్కౌంట్ కల్పించారు. ఈ విధంగా పరిశీలిస్తే అన్ని వస్త్ర దుకాణాల్లో ఆఫర్లు కొనసాగుతున్నాయి. చిన్నారులను ఆకర్షించడానికి బెలూన్స్, బాల్స్‌తోపాటు పలు రకాల బొమ్మలను కొనుగోలుదారులకు అందజేస్తున్నారు. ఇక మొబైల్ షాపింగ్ విషయంలో కూడా ఆఫర్లు కొనసాగుతున్నాయి. మొబైల్ షాపుల్లో 45 శాతం వరకు మొబైల్ కొనుగోలుపై ఆఫర్లు అందజేస్తున్నారు. పాదరక్షలు షాపుల్లో ఒక జతకొంటే ఇంకోజత ఉచితంగా అందిస్తున్నారు. ఈ రకంగా అనేక రకాల ఆఫర్లు కొనసాగుతున్నాయి. నగరంలో ఏ వీధి చూసినా ఆఫర్ల బోర్డులే దర్శనమిస్తున్నాయి.

జనసేన పార్టీ క్యాలెండర్ ఆవిష్కరణ

ఏలూరు కల్చరల్, జనవరి 2 : జనసేన పార్టీ నూతన సంవత్సర క్యాలెండర్‌ను మంగళవారం ఏలూరు మహిళా కార్యకర్తల సమక్షంలో జనసేన సాగర్‌బాబు ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నూతన సంవత్సరంలో ప్రతీ ఒక్కరి జీవితంలో కొత్త వెలుగులు నింపి సుఖ సంతోషాలతో గడపాలని ఆకాంక్షించారు. పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని త్వరలో ప్రారంభిస్తామని చెప్పారు. మహిళా కార్యకర్తలు సీనియర్ సిటిజన్స్‌తో జరిపే వర్క్‌షాపును విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. 2018లో ప్రజలతో మమేకమయ్యే కార్యక్రమాల ద్వారా జనసేన పార్టీని వారికి చేరువ చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నిమ్మల జ్యోతికుమార్, త్రినాథ్, దుర్గారావు, మహిళా కార్యకర్తలు శ్రావణి, నాగలక్ష్మి పాల్గొన్నారు.


క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న జనసేన సాగర్‌బాబు


డప్పు వాయిద్యకారులతో ఎంపీ బాబు

డప్పు కొట్టి చిందేసిన
ఎంపీ మాగంటి

ఏలూరురూరల్, జనవరి 2 : ఏలూరు ఎంపీ మాగంటి బాబు జన్మభూమి గ్రామసభల్లో కళాకారులతో పాటు డప్పు వాయించి జన్మభూమి పాటలను స్వయంగా ఆలపించారు. మంగళవారం ఒకటో డివిజన్ ఎంఆర్‌సీ కాలనీలో జన్మభూమి-మాఊరు కార్యక్రమంలో భాగంగా ప్రజలను చైతన్యపరిచేందుకు కళాబృందాలతో పాటల ద్వారా అందించే సందేశాన్ని విని ఆనందించారు. పోలవరం ప్రాజెక్టు నిర్మిస్తున్న తీరును కళాకారులు గానం చేసినప్పుడు ఆయన డప్పు వాయించి ఉత్సాహపరిచారు. అనంతరం కళాకారులను ప్రత్యేకంగా అభినందించారు.

కుంగ్‌ఫూ విద్యార్థులకు సర్టిఫికెట్ల పంపిణీ

ఏలూరు సెంట్రల్, జనవరి 2 : గుంటూరు కమ్మ జనసేవా సమితి రూరల్ బాలికల హాస్టల్లో నెల రోజులుగా కుంగ్‌ఫూలో శిక్షణ పొంది ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు మంగళవారం ఎస్పీ రవి ప్రకాష్ సర్టిఫికెట్లను పంపిణీ చేశారు. 'కుంగ్‌ఫూ సెల్ఫ్ డిఫెన్స్' కోచింగ్, ఏలూరు న్యూమాంక్స్ కుంగ్‌ఫూ ఆర్గనైజేషన్ తరపున శిక్షణ పొంది ప్రతిభ కనబరిచిన వారు జిల్లా ఎస్పీని కలిశారు. ఈ సందర్భంగా ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ఆయన చేతుల మీదుగా సర్టిఫికెట్లను అందించారు. ఏఆర్ ఏఎస్పీ మహేష్‌కుమార్, ఇన్‌స్ట్రక్టర్ జి.సరస్వతి రాఘవ, పీఆర్వోఓ నీలం బాబు, జి.ఉమామహేష్, ఇన్‌స్ట్రక్టర్ ఎం.ప్రేమ్‌చంద్, జి.వినయ్‌కుమార్‌లను ఎస్పీ అభినందించారు.

అలరించిన సత్యహరిశ్చంద్ర నాటకం

- ఆకట్టుకున్న శ్రీవారి గరుడ వాహనోత్సవ ప్రవచనం

ఏలూరు కల్చరల్, జనవరి 2 : స్థానిక రామచంద్రరావుపేటలోని వేంకటేశ్వరస్వామి వారి దేవస్థానంలో త్రిసప్తాహ బ్రహ్మోత్సవాల కార్యక్రమంలో భాగంగా మంగళవారం సాయంత్రం జరిగిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఆహూతులను అలరింపజేశాయి. మద్దూరి వెంకట సుబ్రహ్మణ్య సత్యనారాయణచే శ్రీవారి గరుడ వాహనోత్సవ వైభవం ప్రవచనం ఆకట్టుకుంది. తదుపరి కె.కళ్యాణి భాగవతారిణి శ్రీకృష్ణ రాయబారం హరికథ గానం అలరించింది. అనంతరం హరేకృష్ణ కళా స్రవంతి ఏలూరు వారి ఆధ్వర్యంలో మద్రాపు మల్లికార్జునరావు నిర్వహణలో 'సత్యహరిశ్చంద్ర' నాటకం ప్రేక్షకులను అలరించింది. హరిశ్చంద్రుడిగా కమలకు మారి, చంద్రమతిగా పెదపాటి అంజలిదేవి తమ నటనా కౌసల్యంతో భక్తజనులను రంజింప చేశారు. మిరియాల మోహన్‌రావు సంగీతం అందించారు. కడియాల విజయభాస్కరరావు సమర్పణలో దువ్వి రామారావు పర్యవేక్షించారు. ఉదయం స్వామివారికి విశేష పూజలు నిర్వహించారు.

సమస్యల పరిష్కారానికే జన్మభూమి

» ఎంపీ మాగంటి బాబు

ఏలూరు రూరల్, జనవరి 2 : సమస్యలు పరిష్కరించేందుకే జన్మభూమి-మా ఊరు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని ఎంపీ మాగంటి బాబు అన్నారు. జన్మభూమి-మా ఊరు కార్యక్రమం ఒకటో డివిజన్ ఎంఆర్‌సీ కాలనీలో మంగళవారం అట్టహాసంగా ప్రారంభమైంది. రాష్ట్రంలో ఏ ప్రభుత్వం చేయని సంక్షేమ కార్యక్రమాలు చంద్రబాబు చేస్తున్నారన్నారు. వచ్చే ఎన్నికల్లో చంద్రబాబు ప్రభుత్వానికి అండగా నిలవాలని కోరారు. ఎమ్మెల్యే బడేటి బుజ్జి మాట్లాడుతూ ఓట్లు వేసి గెలిపించిన ప్రజల రుణం తీర్చుకుంటానని, ఏలూరును అభివృద్ధికి చిరునామాగా మార్చడమే తన లక్ష్యమన్నారు. రాజకీయాలకు అతీతంగా అర్హులందరికీ లబ్ది చేకూరుస్తానన్నారు. 2019 ఎన్నికల్లో ప్రజలు ఓట్లు వేసి పార్టీని అధికారంలోకి తీసుకురావాలన్నారు. మేయర్ షేక్ నూర్జహాన్ మాట్లాడుతూ ఒకటో డివిజన్‌లో 120 మందికి ఫిబ్రవరి నుంచి పింఛన్లు అందిస్తామన్నారు. నగరంలో అర్హులైన 1800 మందికి పింఛన్లు మంజూరయ్యాయన్నారు. ఒకటో డివిజన్‌లో పెద్ద కమ్యూనిటీ హాలు నిర్మాణానికి ఎమ్మెల్యే బడేటి బుజ్జి హామీ ఇచ్చారని దీనిని నెరవేరుస్తామన్నారు. అర్హులైన వారందరికీ సంక్షేమ ఫలాలు అందిస్తామన్నారు. అనంతరం 25, 50, 49 డివిజన్లలోని జన్మభూమి-మా ఊరు కార్యక్రమం నిర్వహించి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ రాము సూర్యారావు, రాష్ట్ర హస్తకళల అభివృద్ధి చైర్మన్ పాలి ప్రసాద్, జన్మభూమి ప్రత్యేక అధికారి కరుణకుమారి, కో-ఆప్షన్ సభ్యుడు పెదబాబు, ఏఎంసీ చైర్మన్ పూజారి నిరంజన్, డిప్యూటీ మేయర్ నాయుడు పోతురాజు, కార్పొరేటర్ కోరాడ దుర్గామల్లేశ్వరి, చోడే వెంకటరత్నం, గుడివాడ రామచంద్రకిషోర్, కమిషనర్ మోహన్‌రావు, పలువురు కార్పొరేటర్లు, అధికారులు పాల్గొన్నారు.



జన్మభూమి-మా ఊరు కార్యక్రమంలో ప్రసంగిస్తున్న ఎంపీ మాగంటి బాబు



సమావేశంలో మాట్లాడుతున్న సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి జేవీ.సత్యనారాయణమూర్తి

రాష్ట్ర ప్రయోజనాలకు విరుద్ధంగా పాలన

- » ప్రజలకు తీరని అన్యాయం
- » పెచ్చుమీరిన బీజేపీ సంఘ్ పరివార్ అరాచకాలు
- » సామాజిక న్యాయం కోసం సీపీఐ నిరంతర పోరు
- » సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి సత్యనారాయణ మూర్తి

ఏలూరు టూటౌన్, జనవరి 2 : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రాష్ట్ర ప్రయోజనాలకు విరుద్ధంగా పరిపాలన కొనసాగిస్తూ ప్రజలకు తీరని అన్యాయం చేస్తున్నారని సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి జేవీ.సత్యనారాయణమూర్తి అన్నారు. సీపీఐ జిల్లా కార్యాలయంలో మంగళవారం జిల్లా సమితి సమావేశం జరిగింది. రాష్ట్ర విభజన సందర్భంగా కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు జరపడంలో తీవ్ర నిర్లక్ష్యం వహిస్తుందన్నారు. బీజేపీ సంఘ్ పరివార్ శక్తుల అరాచకాలు పెచ్చుమీరి దేశంలో అశాంతి పరిస్థితులు ఉత్పన్నం అయ్యాయన్నారు. గోసంరక్షణ పేరుతో అరాచకాలకు బీజేపీ శక్తులు పూనుకుంటున్నాయన్నారు. మతసామరస్యం, సామాజిక న్యాయం కోరుతూ సీపీఐ నిరంతరం కృషి సాగిస్తుందన్నారు. సీపీఐ జిల్లా కార్యదర్శి డేగా ప్రభాకర్ మాట్లాడుతూ ఫిబ్రవరి 19, 20, 21 తేదీల్లో తాడేపల్లిగూడెంలో జరగనున్న 25వ మహాసభలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సీపీఐ నాయకులు ఎన్.సుబ్బారావు, కె.భీమారావు, బండి వెంకటేశ్వరరావు, బి.నాగరాజు, కె.వెంకట్రావు, సీతారామ్‌ప్రసాద్ పాల్గొన్నారు.



బర్దన్ చిత్రం పటం వద్ద నివాళి

సమ సమాజ స్థాపనకు బర్దన్ కృషి

పీడిత తాడిత ప్రజల ఉన్నతికి ఏబి బర్దన్ కృషిచేశారని సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి జెవి సత్యనారాయణమూర్తి అన్నారు. స్ఫూర్తి భవన్‌లో బర్దన్ ద్వితీయ వర్ధంతి నిర్వహించారు. మూర్తి మాట్లాడుతూ దేశ సమైక్యతను, సమగ్రతను కాపాడటంలో బద్దన్ ఎనలేని కృషి సాగించారన్నారు. పలువురు నాయకులు బర్దన్ చేసిన సేవలను కొనియాడారు. ముందుగా బర్దన్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.



దివ్యాంగులతో కేక్‌ను కట్‌చేయిస్తున్న దృశ్యం

పరకాల ప్రభాకర్ జన్మదిన వేడుక

ఏలూరు టూటౌన్, జనవరి 2: రాజకీయాల్లో ఉన్నత విలువలు కలిగిన వ్యక్తి రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు పరకాల ప్రభాకర్ అని స్వామి వివేకానంద ప్రజాపరిరక్షణ కమిటీ అధ్యక్షుడు కోలా భాస్కరరావు అన్నారు. ప్రభాకర్ జన్మదిన వేడుకలు కమిటీ కార్యాలయంలో మంగళవారం నిర్వహించారు. దివ్యాంగుడితో కేక్‌ను కట్ చేయించారు. ఈ సందర్భంగా భాస్కర్‌రావు మాట్లాడుతూ రాష్ట్రవిభజనకు వ్యతిరేకంగా ఉమ్మడి రాష్ట్రం కోసం కృషిచేసిన ధీశాలి అని కొనియాడారు. రాష్ట్ర అభివృద్ధికి, ప్రభుత్వానికి మంచి సలహాలు ఇస్తున్నారని అన్నారు. కార్యక్రమంలో కమిటీ కార్యదర్శి యల్లపు మురళీ, వి.కృష్ణ, సీహెచ్ భాస్కరరావు, స్వాతి, జె.నాగమణి, కోల భాస్కర్‌రావు పాల్గొన్నారు. అనంతరం దివ్యాంగులకు నూతన వస్త్రాలు, పండ్లు, మిఠాయిలు పంచి పెట్టారు.

వాహన రికార్డులు లేకుంటే సీజ్

» నగరంలో పోలీసుల ఆకస్మిక తనిఖీ

ఏలూరు క్రైం, జనవరి 2 : డ్రైవింగ్ లైసెన్సు, వాహనాలకు సంబంధిత రికార్డులు లేకుండా వాహనాలు నడపరాదని టూ టౌన్ ఎస్ఐ జగదీశ్వరరావు సూచించారు. సీఐ జి.మధుబాబు ఆధ్వర్యంలో నగరంలో మంగళవారం సాయంత్రం ఎస్ఐ జగదీశ్వరరావు తన సిబ్బందితో వాహనాన్ని తనిఖీ చేశారు. లైసెన్సులులేని వాహనదారులకు, సరైన రికార్డులులేని వాహనదారులకు జరిమానా విధించారు. లైసెన్సు లేకుండా, సరైన రికార్డులు లేకుండా వాహనాలు నడిపి ఏదైనా ప్రమాదానికి గురైతే సంబంధిత వాహనం నడిపిన వ్యక్తితోపాటు వాహన యజమానిని కూడా అరెస్టు చేస్తామన్నారు. వారిద్దరే సంబంధిత నష్టపరిహారాన్ని భరించాల్సి ఉంటుందని వివరించారు. తల్లిదండ్రులు తమ పిల్లలకు లైసెన్సులు లేకుండా వాహనాలు ఇవ్వవద్దని ఆయన సూచించారు.

వాహనదారులపై కేసు

నిర్లక్ష్యంగా వాహనాలు నడిపితే సంబంధిత వాహనదారుడిపై కేసులు నమోదుచేసి వాహనాన్ని సీజ్ చేస్తామని వన్‌టౌన్ ఎస్ఐ ఎన్ఆర్ కిషోర్‌బాబు సూచించారు. వన్‌టౌన్ సిఐ అడపా నాగమురళీ ఆధ్వర్యంలో వన్‌టౌన్ ప్రాంతంలో మంగళవారం సాయంత్రం ఎస్ఐ కిషోర్‌బాబు తన సిబ్బందితో వాహనాలు తనిఖీ చేశారు. ప్రతీ వాహనాన్ని ఆన్‌లైన్‌లో ఇంజిన్ నెంబరు ద్వారా తనిఖీచేసి సరైన నెంబరు ఉందోలేదో పరిశీలించారు. అంతేగాకుండా వాహనానికి సంబంధించిన రికార్డు, ఇన్సూరెన్సు, వాహనం నడిపే వ్యక్తికి డ్రైవింగ్ లైసెన్సు ఉందోలేదో పరిశీలించారు. పలువురికి ఈ-చలానాలు విధించారు.

మార్కెట్ ధరలు



రైతు బజారులో మంగళవారం నాటి కూరగాయల ధరలు

కిలోల్లో..	రూ.
టమోటా	10-00
వంగ	20-00
బెండ	30-00
మిర్చి	24-00
కాకర	20-00
బీర	32-00
క్యాబేజి	16-00
క్యారెట్	60-00
దొండ	24-00
బంగాళదుంపలు	13-00
ఉల్లిపాయలు	38-00
గోరుచిక్కుడు	24-00
దోస	14-00
ఆనప	10-00
పొట్లకాయ	10-00
అరటి	5-00
చిక్కుడు	28-00
చామదుంపలు	40-00
మునగ	5-00
ఆకుకూరలు (కట్ట)	3-00
కంద	28-00
బీట్‌రూట్	30-00
కీరదోస	28-00
ఫ్రెంచ్ బీన్స్	48-00
రైస్	32-00
కందిపప్పు	67-00
మినపప్పు	67-00
పెసరపప్పు	78-00
చింతపండు	170-00
ఆయిల్	67-00

స్కాలర్‌షిప్ గడువు పెంచాలి

ఏలూరు టూటౌన్, జనవరి 2 : దీన్‌దయాళ్ స్పర్శా యోజన స్కాలర్‌షిప్ నమోదు గడువు పెంచాలని బీజేపీ రాష్ట్రసమితి సభ్యుడు చలమల సత్యనారాయణ అన్నారు. తపాలాశాఖలో స్టాంపుల సేకరణపై విద్యార్థుల్లో సృజనాత్మకతను పెంపొందించడానికి మోదీ ఈ పథకాన్ని ప్రవేశపెట్టారన్నారు. 6 నుంచి 10వ తరగతి విద్యార్థులకు నెలకు రూ. 500 చొప్పున సంవత్సరానికి రూ.6 వేల స్కాలర్‌షిప్ అందిస్తారన్నారు. దీనిపై విద్యార్థులకు పూర్తి అవగాహన లేదన్నారు. ఫిబ్రవరి నెలాఖరువరకు స్కాలర్‌షిప్‌ల గడువు పెంచాలన్నారు.

సినిమాలు

ఏలూరు:

విజయలక్ష్మి (వీ-మాక్స్-1)	హలో
విజయలక్ష్మి (వీ-మాక్స్2)	మళ్లీ రావా
అంబికా స్క్రీన్ 1	రాజా ది గ్రేట్
అంబికా స్క్రీన్ 2	మజుందార్
అంబికా స్క్రీన్ 3	సప్తగిరి
మినీ సత్యనారాయణ	ఒక్కక్షణం
సత్యనారాయణ	ఎంసిఎ
సాయి బాలాజీ	----
బాలాజీ	2 కంట్రీస్
క్రాంతి	ఒక్కక్షణం

శీనూ.. ఇదేం పాడు పని

- సొంత జిల్లాలో చీత్కారం
- ముక్కున వేలేసుకున్న జనం
- పెదవి విప్పని స్నేహితులు
- జిల్లాకు చెడ్డ పేరే అన్న సన్నిహితులు

(ఏలూరు-ఆంధ్రజ్యోతి ప్రతినిధి): జిల్లావాసిగా ఖండాంతరాల్లో ఖ్యాతి గడించారు. రాష్ట్ర విభజన సమయంలో ఆయన గళం జనాలను ఉర్రూతలూగించింది. జై సమైక్యాంధ్ర నినాదానికి ఊతమిచ్చింది. స్వచ్ఛభారత్ అంబాసిడర్‌గా ఆయనకు ఎనలేని గౌరవం దక్కింది. చాలా కార్యక్రమాల్లో ఆయన వినిఎంచిన గజల్స్ ఉర్రూతలూగించింది. అప్పుడు జనం జేజేలు పలికారు. ఆయనను వేనోళ్ళ పొగిడారు. అభినందనలతో ముంచెత్తారు. సత్కారాలు చేశారు. ఆయనే గజల్స్ శ్రీనివాస్. పాలకొల్లు సొంతూరు. పశ్చిమ ఆయన జిల్లా. మరి ఇప్పుడో.. పొగిడిన జనమే ఛీకొట్టారు. లైంగిక వేధింపుల కేసులో ఇరుక్కున్న శ్రీనివాస్ తీరును ఎండగట్టారు. ఆయన సంస్కారిగానే ఇక్కడ పేరుపొందారని, పెద్ద సంఖ్యలో స్నేహితులను కూడ గట్టుకున్నారని, ఆయనతో కరచాలనం చేసేందుకు ఒకస్థాయి కలిగిన వ్యక్తులు ఉన్న ఈ జిల్లాలో ఒక్కసారిగా గజల్స్ శ్రీనివాస్‌ను చీత్కరించే పరిస్థితికి వచ్చారు. పాలకొల్లు పుట్టిన ఊరు కాబట్టి ఆయన చాలాకాలం ఇక్కడే ఉండేవారు. హైదరాబాదులో స్థిరపడినా సొంతూరుకు పలుమార్లు వచ్చేవారు. అలాంటప్పుడు తాను గజల్స్‌లో ఆఫ్ఘనిస్తాన్ వరకు ఎదిగిన తీరును వివరించి చెబుతున్నప్పుడు అందరూ శభాష్ అనేవారు. ఆ తరువాత వరుసగా జిల్లాలో పలు కార్యక్రమాలు జరిగినప్పుడు ఇలాంటి పరిస్థితే. అలాంటి వ్యక్తి లైంగిక వేధింపులకు పాల్పడినట్టు తేలడంతో అంతా ఖిన్నులయ్యారు. తమకు తెలిసిన శ్రీనివాసేనా ఇలాంటి పాడుపని చేసింది అంటూ చీత్కరిస్తున్నారు. ఒకటికి రెండుసార్లు గజల్స్‌లో తనకు ఉన్న ప్రతిభా పాటవాలను ప్రదర్శించినప్పుడు సైతం ఆయనలో అలాంటి కోణం కనపడలేదని ఆయనకు దగ్గరగా వున్న వ్యక్తులు వ్యాఖ్యలు చేశారు. భీమవరం, పాలకొల్లు, నరసాపురం వంటి పట్టణాలన్నింటిలోనూ జరిగిన సాంస్కృతిక కార్యక్రమాల్లో మంచి మార్కులు దక్కించుకున్న గజల్స్ శ్రీనివాస్‌కు ఇప్పుడు సున్నా మార్కులు పడ్డాయి. ప్రసార మాధ్యమాల్లో ఆయన చేష్టలను ప్రసారం చేస్తున్నప్పుడు చూసిన వారంతా.. 'ఛీఛీ, ఇలాంటి వాడనుకోలేదు, ఒకవేళ ఏదైనా కుట్ర జరిగి ఉంటే అది వేరు. ఆడవాళ్ల విషయంలో గౌరవంగా ఉంటాడని మేం భావిస్తే ఇప్పుడు చూస్తున్న సీన్లు ఇంకో రకంగా కనిపిస్తున్నాయి' అంటూనే పైకి కనిపించే వాళ్ళంతా మంచోళ్ళు కాదేమో అనే భావన రావడం ఖాయమంటూ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. పాలకొల్లులోనూ ఇలాంటి పరిస్థితే ఉంది. తమ ఊరికి చెందిన గజల్స్ శ్రీనివాస్ ఇలాంటి కేసులో ఇరుక్కోవడం బాధాకరమని, విషయం ఏదైనా ఆయన చేసింది ముమ్మాటికి తప్పేనంటూ తేల్చేశారు. ఇప్పుడేమనుకుంటున్నారు.. అని ఎవరినైనా ఆరా తీస్తే చెప్పడానికి ఏముంది, రాష్ట్రమంతా చూసింది. అందరూ చూస్తూనే ఉన్నారు. చెప్పడానికి మాకే సిగ్గేస్తుంది అంటూ వ్యాఖ్యలు చేసేందుకు సాహసించలేదు. గజల్స్ శ్రీనివాస్‌తో సాన్నిహిత్యంగా ఉండే వారిలో అత్యధికులు తొలుత లైంగిక వేధింపులకు దిగాడంటూ వచ్చిన వార్తలను తేలిగ్గా తీసుకున్నారు. దీని వెనుక ఏదో కుట్ర దాగి ఉందని చెప్పే ప్రయత్నం చేశారు. చివరకు ఇది వీడియో టేపుల ద్వారా నిర్ధారణ కావడంతో.. 'ఇదేంటి శ్రీను పాడు పని' అంటూ సరిపెట్టారు.

సమాచారం..

ఉష్ణోగ్రతలు :	గరిష్ఠం	కనిష్ఠం
ఏలూరు	29	20
భీమవరం	29	20
తణుకు	29	20
తాడేపల్లిగూడెం	29	20
నరసాపురం	29	21
పాలకొల్లు	29	20
నిడదవోలు	29	20
కొవ్వూరు	29	21
జంగారెడ్డిగూడెం	29	20

ద్వారకా తిరుమల గదుల సమాచారం (ఖాళీలు)

టీటీడీసదనం	14
రాణి చిన్నయమ్మారావు సదనం	29
మావులేటి సదనం	5
ఆళ్వార్ సదనం	16
బాలాజీ సదనం	6
ఆండాళ్ సదనం	3
పద్మావతి సదనం	3
ధర్మ అప్పరాయ సదనం	115
కాటేజీలు	15

రాత్రి 8 గంటల వరకు అందిన సమాచారం

ఫోన్ నెంబర్ : 08829 271427

చికెన్ ధరలు

ఫారం ధర	89.00
లైవ్ రిటైల్	111.00
విత్ స్కిన్	161.00
స్కిన్ లెస్	183.00

గుడ్డు ధర ఒక్కింటికి రూ. 3.75

బంగారం, వెండి ధరలు (నరసాపురం)

24 క్యారెట్ల బంగారం (10 గ్రాములు)	: 30,400
22 క్యారెట్ల బంగారం (10 గ్రాములు)	: 28,600
వెండి (కేజీ)	: 39,840

అపరాల ధరలు (తాడేపల్లిగూడెం)

	కిలో ధర
కందిపప్పు (నెంబర్ వన్)	రూ. 65
మినపప్పు	రూ. 70
శనగపప్పు	రూ. 65
వేపుడు శనగపప్పు	రూ. 75
పెసర పప్పు	రూ. 70

చిట్టీ పేరుతో ఘరానా మోసం

- రూ.2 కోట్లతో ఉడాయించిన వైనం
- లబోదిబోమంటున్న బాధితులు

గోపాలపురం, జనవరి 2 : చిట్టీల పేరుతో ఘరానా మోసానికి పాల్పడిన సంఘటన మండలంలోని కొవ్వూరుపాడు గ్రామంలో ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. బాధితులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. మండలంలోని కొవ్వూరుపాడు గ్రామానికి చెందిన చిలక శ్రీనివాస్ 15 ఏళ్ల నుంచి కోడిగుడ్ల వ్యాపారం చేస్తూ గ్రామంలో పలువురితో పరిచయం పెంచకుని వారితో చిట్టీల వ్యాపారమేకాక వడ్డీ వ్యాపారం చేస్తూ రూ.2కోట్ల వరకు పోగు చేశాడు. నాలుగు రోజుల క్రితం అనారోగ్యం పేరుతో ఉడాయించాడు. విషయం తెలుసుకున్న బాధితులు శ్రీనివాస్ తల్లిదండ్రులు చిలక గోపాలం, చంద్ర, అతని సోదరుడు అప్పన్నలను నిలదీశారు. తమకు డబ్బుల వ్యవహారం తెలియదని, అంత మొత్తం సొమ్ము ఎందుకు అతని వద్ద కూడబెట్టారని ఎదురు దాడికి దిగారు. దీంతో బాధితులు లబోదిబోమంటూ రోడ్డెక్కారు. అప్పటికే శ్రీనివాస్ పరారయ్యాడు, బాధితులంతా సమస్యను గ్రామసర్పంచ్ పెనుమత్స రంగరాజు దృష్టికి తీసుకువెళ్లారు. భాధితుల సమస్యను సర్పంచ్ మంగళవారం ఉదయం ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావుకు విన్నవించారు. ఎమ్మెల్యే జంగారెడ్డిగూడెం డీఎస్పీ మురళీకృష్ణ, సీఐ బాలరాజు, ఎస్.ఐ లక్ష్మీనారాయణలతో ఫోన్‌లో మాట్లాడి బాధితులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. మంగళవారం సాయంత్రం ఎస్.ఐ లక్ష్మీనారాయణ తన సిబ్బందితో రంగంలోకి దిగి కొవ్వూరు పాడు గ్రామపంచాయితీ కార్యాలయం వద్ద బాధితుల నుంచి వివరాలను సేకరించారు. సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లి న్యాయం చేస్తానని, అప్పటి వరకు బాధితులు సమన్వయం పాటించాలని ఎస్.ఐ బాధితులకు సూచించారు. సుమారు 100 మందికి పైగా బాధితులు తమ వివరాలను అందజేశారు



ఎంపికైన హాకీ జట్టు

ఆదికవి నన్నయ వర్సిటీ హాకీ జట్టు ఎంపిక

నరసాపురం టౌన్, జనవరి 2 : ఆదికవి నన్నయ యూనివర్సిటీ హాకీ జట్టు జాబితాను సెలక్షన్ కమిటీ డైరెక్టర్ తోట జయకుమార్ మంగళవారం ప్రకటించారు. గత వారం యూనివర్సిటీ పరిధిలోని పలు కళాశాలల నుంచి 69 మంది హాకీ క్రీడాకారులు వైఎన్ కళాశాలలో నిర్వహించిన ఎంపికల్లో పాల్గొన్నారు. వీరిలో బాగా రాణించిన 18 మంది క్రీడాకారులను ఎంపిక చేశారు. వారిలో కాకినాడ పీవీఆర్‌టీ కళాశాలకు చెందిన సీహెచ్ దినేష్, సాయికిరణ్, చక్రధర్, రాజమండ్రి ఎస్‌కేవీటీ కళాశాలకు చెందిన సీహెచ్ శ్రీకాంత్, కిషోర్‌కుమార్, సాయిప్రసాద్, వెంకట్రావు, అంజిబాబు, వైఎన్ కళాశాల నుంచి వినయ్‌రంజన్, సాయిప్రసాద్, మణికంఠ, కాకినాడ పీఆర్‌జీసీ నుంచి ప్రసాద్, మనోహర్‌రాజు, ఆదిత్య నుంచి శ్రీనివాస్‌వర్మ, కాకినాడ పీఆర్‌జీసీ నుంచి క్రాంతికుమార్, భీమవరం బీవీరాజు కళాశాల నుంచి విశేశ్వరరావు, కాకినాడ వీఎస్‌ఎల్ కళాశాల నుంచి సురేష్, కాకినాడ ఐడియల్ కళాశాల నుంచి సతీష్‌కుమార్ ఎంపిక చేశారు. వీరితో పాటు మరో ఐదుగురిని ప్రత్యామ్నాయంగా ఎంపిక చేశారు. వారిలో మురళీకృష్ణ, శ్రీనివాస్‌రావు, సూర్యతేజ, సమంత్, తేజ ఉన్నారు. త్వరలో జరిగే ఆల్ ఇండియా అంతర్ యూనివర్సిటీల పోటీలకు ఈ జట్టు పాల్గొంటుందన్నారు. ఎంపికైన క్రీడాకారులను వైఎన్ కళాశాల కరస్పాండెంట్ డాక్టర్ చినమిల్లి సత్యనారాయణ, ఉపాధ్యక్షులు జీవీకే రామరావు, కోశాధికారి వై. గోపాలకృష్ణమూర్తి, ప్రిన్సిపాల్ డాక్టర్ కుమార్, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ వెంకటేశ్వరావు అభినందించారు.

దినఫలాలు

అదృష్టసంఖ్యలు : 3, 5, 6

మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): బదిలీలు, మార్పుల కోసం చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి. ఇల్లు, స్థలం మార్పు విషయంలో పెద్దల సహకారం లభిస్తుంది. కుటుంబ వ్యవహారాలు ఊరటనిస్తాయి. చేపట్టిన పనులు పట్టుదలతో పూర్తి చేస్తారు.

వృషభరాశి: (ఏప్రిల్21-మే20): కీలక సందేశాలు అందుకుంటారు. రక్షణ, న్యాయ, బోధన, పర్యాటక రంగాల వారికి శుభప్రదం. వాహన సౌకర్యం కలుగుతుంది. విద్యార్థులు పట్టుదలతో కృషి చేసి లక్ష్యాలు సాధిస్తారు.

మిథునరాశి: (మే21-జూన్21): రుణప్రయత్నాలు ఫలిస్తాయి. బ్యాంకులు, ఆర్థిక సంస్థలతో పనులు పూర్తవుతాయి. వాయిదా పద్ధతులపై విలువైన వస్తువులు సమకూర్చుకుంటారు. ఆర్థిక పరిస్థితిని సమీక్షించుకుంటారు.

కర్కాటకరాశి: (జూన్22-జూలై23): పందాలు, పోటీలు, స్పెక్యులేషన్లలో విజయం సాధిస్తారు. స్నేహానుబంధాలు బలపడతాయి. వేడుకలు, సమావేశాల్లో కీలకపాత్ర పోషిస్తారు. లక్ష్య సాధనలో సన్నిహితుల సహకారం లభిస్తుంది. ఖర్చులు అధికం.

సింహరాశి: (జూలై24-ఆగస్టు23): చేపట్టిన పనులను సమీక్షించుకుంటారు. గత అనుభవంతో వృత్తి, వ్యాపారాల్లో లక్ష్యాలు సాధిస్తారు. డైటింగ్, యోగధ్యానాలపై దృష్టి పెడతారు. సహోద్యోగులకు సంబంధించిన రహస్య సమాచారం అందుకుంటారు.

కన్యారాశి: (ఆగస్టు24-సెప్టెంబర్23): చిన్నారులు, ప్రియతముల కోసం విలువైన వస్తువులు కొనుగోలు చేస్తారు. పొదుపు పథకాల నుంచి మంచి ప్రతిఫలం అందుకుంటారు. స్నేహానుబంధాలు వికసిస్తాయి. ఆర్థిక పరిస్థితి మెరుగవుతుంది.

తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): బదిలీలు, మార్పులకు అనుకూల సమయం. పెద్దల సహకారంతో వృత్తి వ్యాపారాల్లో లక్ష్యాలు సాధిస్తారు. గౌరవ పదవులు అందుకుంటారు. ప్రభుత్వ సంస్థలు, రియల్ ఎస్టేట్ రంగాల వారికి ప్రోత్సాహకరం.

వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): చర్చల్లో సత్ఫలితాలు సాధిస్తారు. కళలు, సాహిత్యం, ప్రణాళికలు, టూరిజం రంగాల వారు కీలక సమాచారం అందుకుంటారు. ప్రణాళికాబద్ధంగా వ్యవహరించి లక్ష్యాలు సాధిస్తారు. డ్రైవింగ్‌లో జాగ్రత్తలు అవసరం.

ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): విలువైన వస్తువులు కొనుగోలు చేస్తారు. మ్యూచువల్ ఫండ్స్ లావాదేవీలు లాభిస్తాయి. భీమా, గ్రాట్యుటీ, పెన్షన్ వ్యవహారాలకు అనుకూలం. రుణప్రయత్నాలు ఫలిస్తాయి. ఆర్థిక పరిస్థితిని సమీక్షించుకుంటారు. విందుల్లో ఖర్చులు అధికం.

మకరరాశి(డిసెంబర్22-జనవరి21): జనసంబంధాలు విస్తరిస్తాయి. పందాలు, పోటీలపై దృష్టి పెడతారు. భాగస్వామి విషయంలో శుభపరిణామాలు సంభవం. ప్రేమానుబంధాలు బలపడతాయి. న్యాయ, రక్షణ రంగాల వారికి ప్రోత్సాహకరం. ఖర్చులు అధికం.

కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): పనివారి నియామకానికి అనుకూలం. వృత్తి, వ్యాపార విషయాలను సమీక్షించుకుంటారు. ఆహార నియమాలు పాటిస్తారు. సహోద్యోగుల ఆంతరంగిక విషయాలపై దృష్టి పెడతారు.

మీనరాశి: (ఫిబ్రవరి19మార్చి20): ప్రేమానుబంధాలు బలపడతాయి. విద్యా సంస్థలతో పనులు పూర్తవుతాయి. పెట్టుబడులు, పొదుపు పథకాలు లాభిస్తాయి. విద్య, క్రీడలు, బ్యాంకుల రంగాల వారికి ప్రోత్సాహకరం. సంకల్పం నెరవేరుతుంది. ఖర్చులు అధికం.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

ఆరిళ్లు బుగ్గి

» నరసాపురంలో అగ్ని ప్రమాదం
» రూ.10 లక్షల ఆస్తి నష్టం
» 12 కుటుంబాలు నిరాశ్రయులు
» బాధితులంతా రోజు కూలీలే

నరసాపురం, జనవరి 2: నరసాపురం 22వ వార్డు కొత్తకాలనీలో మంగళవారం జరిగిన అగ్నిప్రమాదంలో ఆరు తాటాకిళ్లు దగ్ధమయ్యాయి. సుమారు రూ.15 లక్షలకు పైగా ఆస్తి నష్టం జరిగింది. ఈ ప్రమాదంలో 12 కుటుంబాలు నిరాశ్రయులయ్యాయి. బాధితులంతా రోజువారి కూలీలే. ఆందరు పనికి వెళ్లిన సమయంలో ప్రమాదం జరగడంతో ఇళ్లల్లోని సామాగ్రి అంతా కాలిబూడిదయ్యాయి. బాధితుల్లో ఒకరు ఇంటి నిర్మాణానికి తీసుకొచ్చిన రూ 1.50 లక్షలు, ఐదు కాసుల బంగారం అగ్నికి ఆహుతైంది. స్థానికులు సకాలంలో స్పందించి మంటల్ని ఆదుపు చేయడంతో పెనుప్రమాదం తప్పింది. ఫైర్ అధికారులు వెంటనే ఘటన ప్రదేశానికి చేరుకోవడంతో మంటలు వ్యాపించలేదు. ఆరు నివాసాల్లో 12 కుటుంబాలు కాపురాలు ఉంటున్నాయి. ఈ అగ్ని ప్రమాదంతో వీరంతా కట్టు బట్టలతో మిగిలారు. అయితే ప్రమాదానికి కారణం కొందరు షాట్‌సర్క్యూట్‌గా చెబుతుంటే మరికొందరు కట్టెలపొయ్యి ఆర్పకుండా వదిలివేయడం వల్లే ప్రమాదం జరిగి ఉండవచ్చంటున్నారు. ఇక ఈ సంఘటనలో నిరాశ్రులైన వారిలో చింతలపు మోహన్, బంగారు, సజ్జా మరియ్య, సజ్జా శ్రీనువాస్, సజ్జా వెంకాయమ్మ, శ్యామల, రావులమ్మ, కొండ వెంకట్రావు, సత్యనారాయణ, అచ్చయమ్మ, బూచీ చిన్నమ్మడు ఉన్నారు. ఎమ్మెల్యే మాధవనాయుడు, సబ్‌కలెక్టర్ సుమిత్‌కుమార్ గాంధీ, మాజీ మంత్రి కొత్తపల్లి సుబ్బారాయుడు, ఛైర్‌పర్సన్ రత్నమాల, మాజీ ఎమ్మెల్యే ముదునూరి ప్రసాదరాజులు బాధితుల్ని పరామర్శించారు. ప్రభుత్వ, పార్టీల పరంగా వారికి ఆర్థిక సహాయాన్ని అందించారు.


ప్రమాద స్థలంలో పరిశీలిస్తున్న ఎమ్మెల్యే మాధవనాయుడు, ఛైర్‌పర్సన్


ప్రమాదంలో కాలుతున్న ఇళ్ళు..మంటలు అదుపుచేస్తున్న ఫైర్ సిబ్బంది (ఇన్‌సెట్‌లో)

చీటీ పాడి డబ్బు తెచ్చా..
బూచి చిన్నమ్మడు, బాధితురాలు



తాత్కాలికంగా గోడలు కట్టి రేకుల షెడ్ వేసుకోవాలని కలలు గన్నా. రోజువారీ సంపాదనలో కొంతమొత్తాన్ని చీటీల రూపంలో కట్టి దాచుకున్నా. రాత్రే చీటి పాడిన మొత్తం రూ 1.50 లక్షలు ఇంటికి తెచ్చుకున్నా. సొమ్ముతో పాటు ఇంట్లో ఉన్న బంగారం కూడా కాలిబూడిదైంది.

అంతా క్షణాల్లోనే ...
పిల్లా రావులమ్మ, బాధితురాలు



విజయనగరం నుంచి పండక్కి వచ్చాను. అమ్మ, నాన్న పనికి వెళ్లడంతో తాళం వేసి కిరాణా కొట్టుద గ్గరకు వెళ్లాను. ఈలోపే ఇళ్లంతా బూడిదైంది.రెండు కాసుల గొలుసు, తెచ్చుకున్న బట్టలు అగ్నికి ఆహుతయ్యాయి. అంతా క్షణాల్లోనే జరిగిపోయింది.


సంఘటనా స్థలం పరిశీలిస్తున్న జంగారెడ్డిగూడెం డీఎస్పీ మురళీకృష్ణ

వరకట్న వేధింపు కేసుగా నమోదు

» వివాహిత మృతిపై డీఎస్పీ పరిశీలన

చింతలపూడి, జనవరి 2 : చింతలపూడిలో ఉరి వేసుకుని మృతి చెందిన బాణావతు వర్ష కేసును వరకట్న వేధింపు కేసుగా నమోదు చేసినట్లు జంగారెడ్డిగూడెం డీఎస్పీ సిహెచ్ మురళీకృష్ణ తెలిపారు.మంగళవారం గంటావారివీధిలో అద్దెకు ఉంటున్న నివాస గృహాన్ని, సంఘటనా స్థలాన్ని ఆయన పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ 2017 మేలో కామారెడ్డిజిల్లా కూనాపురం గ్రామానికి చెందిన భార్యాభర్తలు ఉద్యోగరీత్యా చింతలపూడిలో నివాసం ఉంటున్నారని, అయితే కట్న వేధింపుల వల్లే తన కుమార్తె మృతి చెందిందని తండ్రి ఫిర్యాదు చేశారని చెప్పారు. మృత దేహాన్ని పంచనామా జరిపి, వరకట్న వేధింపు కేసుగా నమోదు చేశారు. ఆయన వెంట చింతలపూడి ఎస్ఐ సిహెచ్ వెంకటేశ్వరరావు, సిబ్బంది పాల్గొన్నారు.

ఇది ముమ్మాటికీ హత్యే : తండ్రి చంద్రరావు ఆవేదన

తన కూతురిది ముమ్మాటికీ హత్యేనని వర్ష తండ్రి చంద్రరావు ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ నుంచి మంగళవారం చింతలపూడి చేరుకున్నారు. మార్చురీ గదిలో ఉన్న కూతురు మృతదేహాన్ని బావురమన్నారు. తల్లి సొమ్మసిల్లి పడిపోయింది. గతేడాది తన మేనల్లుడు క్లైలాస్‌కు 11 లక్షలు కట్నం ఇచ్చి తన కూతురికి వివాహం చేశానని ఇంకా కట్నం తేవాలని వేధిస్తున్నాడని తన కూతురు పలుమార్లు మొరపెట్టుకుందని తెలిపారు.

తెగ తాగేశారు..!

» నూతన సంవత్సరానికి మందుబాబుల ఘనస్వాగతం
» 31న అమ్మకాలు రూ.3 కోట్లు
» అంచనాలను మించి అమ్మకాలు



(ఏలూరు సిటీ)

కొత్త సంవత్సరం సంబరాల పేరు చెప్పి మద్యం అమ్మకాలు జోరుగా సాగాయి. మందుబాబులు తెగ తాగేశారు. డిసెంబరు 31 అంటే మద్యం వ్యాపారులకు పండుగే. ఏడాదంతా చేసే వ్యాపారం ఒక ఎత్తయితే డిసెంబరు 31న జరిగే వ్యాపారం ఒక లెక్క. 2018 నూతన సంవత్సరాన్ని ఆహ్వానిస్తూ మద్యం బాబులు తెగ తాగేశారని ఎక్సైజ్ శాఖ నివేదికలు చెబుతున్నాయి. ఆదివారం పార్టీల పేరుతో సుమారు 3 కోట్ల రూపాయిల విలువైన మద్యం తాగినట్టు లెక్కతేలింది. 2017 డిసెంబరు 31 రాత్రి విక్రయాలు ఎక్కువగానే జరిగాయి. ఏలూరు నగరంతో పాటు జిల్లాలోని అన్ని పట్టణాల్లో మద్యం అమ్మకాలు గతంలో మాదిరిగానే ఎక్కువగానే జరిగినా గ్రామీణ ప్రాంతాల్లో మాత్రం కొంత తగ్గిందని చెబుతున్నారు. బీరు అమ్మకాలు కంటె ఐఎంఎల్ అమ్మకాలే ఎక్కువగా జరిగాయని ఎక్సైజ్ శాఖ నివేదికలు చెబుతున్నాయి.

కాసులు కురిపించిన డిసెంబరు

న్యూ ఇయర్ ఎక్సైజ్ శాఖకు కాసులు కురిపించింది. 2017 డిసెంబరు నెలలో మద్యం అమ్మకాలు రికార్డు సృష్టించడమే కాకుండా మద్యం అమ్మకాల్లో గత ఏడాదితో పోలిస్తే 32 శాతం వృద్ధిరేటు కన్పించింది. 2017 డిసెంబరు నెలలో జిల్లా మొత్తం మీద రూ157.61 కోట్ల ఆదాయం ఎక్సైజ్ శాఖకు సమకూరింది. డిసెంబరు 31వ తేదీ ఒక్కరోజులో జిల్లాలోని 472 మద్యం షాపులు, 38 బార్‌లలో మొత్తం రికార్డు స్థాయిలో అమ్మకాలు జరిగాయి. మూడు కోట్ల రూపాయల మద్యం వ్యాపారం జరిగిందని ఎక్సైజ్‌శాఖ వర్గాలు చెబుతున్నాయి. గతంతో పోలిస్తే ఈ అమ్మకాలు పెరిగాయి. ఈ సారి గతానికి భిన్నంగా బీర్ అమ్మకాలు కంటే ఐఎంఎల్ మద్యం అమ్మకాలే ఎక్కువగా జరిగాయని చెబుతున్నారు. రికార్డు స్థాయిలో అమ్మకాలు జరగడంతో వృద్ధిరేటు కూడా గణనీయంగా పెరిగింది.

మీ కుటుంబాలు ఏమైపోతాయి..?

» డ్రంకెన్ డ్రైవ్‌లో పోలీసులకు చిక్కిన 22 మంది
» ఏలూరులో డీఎస్పీ కౌన్సెలింగ్

ఏలూరుక్రైం, జనవరి 2 : మద్యం తాగి వాహనాలు నడిపి ప్రమాదాలకు గురైతే మీ కుటుంబాలు ఏమైపోతాయో ఆలోచించారా.. అంటూ ఏలూరు ట్రాఫిక్ డీఎస్పీ పి.భాస్కరరావు మందుబాబులను ప్రశ్నించారు. మద్యం తాగి వాహనాలను నడుపుతూ పోలీసులకు చిక్కిన 22 మందికి మంగళవారం ఉదయం ఏలూరు ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్ వద్ద డీఎస్పీ భాస్కరరావు కౌన్సెలింగ్ నిర్వహించారు. రోజంతా కష్టపడి వచ్చిన సొమ్ముతో తాగి అదే ఆనందం అని తృప్తి పొందడం సరికాదని, తమ పిల్లల భవిష్యత్ కోసం ఆ సొమ్ము దాస్తే వారి భవిష్యత్తుకు ఉపయోగపడుతుందని సూచించారు. మద్యం తాగి వాహనాలను నడపడం వల్ల తమ ప్రాణంతో పాటు ఎదుటవారి ప్రాణాలు కూడా గాల్లో కలిసిపోయే ప్రమాదం ఉందన్నారు. మద్యం మత్తులో అర్ధంతరంగా మృత్యువాత పడితే ఆ కుటుంబాలు వీధి పాలవుతాయని, వారి పరిస్థితి ఎలా ఉంటుందో ఒక్కసారి ఆలోచించాలని సూచించారు. అనంతరం వీరిని కోర్టులో హాజరుపరచగా, వీరిలో 18 మందికి జడ్జి జరిమానా విధించారు. మరో నలుగురికి కేసు వాయిదా వేశారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఎస్ఐలు ఎం.రాంబాబు, ఏఎస్ఐ జాన్సన్, సిబ్బంది పాల్గొన్నారు.


మందుబాబులకు కౌన్సెలింగ్ నిర్వహిస్తున్న ట్రాఫిక్ డీఎస్పీ పి.భాస్కరరావు

ఇత్తడి సామాన్ల చోరీ కేసులో యువకుడికి జరిమానా

ఏలూరుక్రైం, జనవరి 2 : నిర్మాణంలో ఉన్న భవనంలోని ఇత్తడి సామాన్లు అపహరించినట్లు ఒక యువకుడిపై నేరం రుజువు కావడంతో రెండువేల రూపాయల జరిమానా విధిస్తూ ఏలూరు మొబైల్ కోర్టు మేజిస్ట్రేట్ ఆర్.వెంకటేశ్వరశర్మ మంగళవారం తీర్పు ఇచ్చారు. ఏలూరు పవరుపేటకు చెందిన యర్రంశెట్టి సుమన్ పవరుపేటలో ఐదు అంతస్తుల భవనాన్ని నిర్మిస్తున్నారు. దానికి అవసరమైన ఇత్తిడి సామాన్లు తెచ్చి ఆ భవనంలో పెట్టగా ఏలూరులోని ఏకెజి సెంటర్‌కు చెందిన దమ్ము సంతోష్ కుమార్ (28) వాటిని 2015 అక్టోబరు 17న అపహరించుకుపోయాడు. ఈ కేసులో ఏలూరు టూటౌన్ పోలీసులు అతడిని అరెస్టు చేశారు. మొబైల్ కోర్టులో విచారణ సాగింది. నిందితుడైన దమ్ము సంతోష్‌కుమార్‌పై నేరం రుజువకావడంతో రెండువేల రూపాయలు జరిమానా విధిస్తూ ఆర్.వెంకటేశ్వరశర్మ మంగళవారం తీర్పు చెప్పారు.

ప్రమాదాలు


లారీ కింద పడి నుజ్జయిన మోటారు సైకిల్

లారీ -బైక్ ఢీ.. ఇద్దరికి గాయాలు

తాడేపల్లిగూడెం క్రైం, జనవరి 2: తాడేపల్లిగూడెం మండలం ముత్యాలంబపురం వద్ద లారీ మోటారు సైకిల్‌ను ఢీకొన్న ప్రమాదంలో ఇద్దరికి గాయాలయ్యాయి. పెరవలి మండలం కానూరుకు చెందిన ఎస్‌కే అహ్మద్, కుమారుడు జాకీర్‌లు ఏలూరు బంధువుల ఇంటికి మోటారుసైకిల్‌పై బయల్దేరారు. ముత్యాలమ్మ ఆలయం దాటిని తరువాత పక్కన అట్టల ఫ్యాక్టరీ నుంచి లోడుతో వస్తున్న లారీ ఢీకొట్టింది. వారిద్దరూ పక్కనే ఉన్న గడ్డిలో పడటంతో స్వల్పగాయాలతో బయటపడ్డారు. వారిని తాడేపల్లిగూడెం ఏరియా ఆసుపత్రికి తరలించారు.

బీచ్‌లో విద్యార్థి గల్లంతు

మొగల్తూరు : పేరుపాలెం బీచ్‌లో సోమవారం గల్లంతైన విద్యార్థి ఆచూకీ మంగళవారం సాయంత్రం వరకూ కానరాలేదు. పోలీస్‌లు, కుటుంబ సభ్యులు సహచరులు గాలిస్తూనే ఉన్నారు. మొగల్తూరు పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం యలమంచిలి మండలం కలగంపూడిలోని జోగయ్య కళాశాలకు చెందిన 20 మంది విద్యార్థులు సోమవారం సాయంత్రం పేరుపాలెం బీచ్‌కు వచ్చారు. సముద్ర స్నానాలకు దిగిన వారిలో అందరూ తీరానికి చేరుకున్నారు. కొంత సమయానికి తమతో పాటు వచ్చిన తూర్పుగోదావరి జిల్లా సీతానగరం మండలం కోటి గ్రామానికి చెందిన తిగురుపల్లి మెహిపాల్ అంబేద్కర్ అనే విద్యార్థి కనిపించలేదు. విద్యార్థి దుస్తులు, సెల్‌ఫోన్, పాదరక్షలు ఒడ్డునే ఉండటంతో గల్లంతయ్యాడని భావించిన విద్యార్థులు గాలింపు చర్యలు చేపట్టారు. సమాచారం తెలుసుకున్న కళాశాల హాస్టల్ నిర్వాహకుడు పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

రెండు వేర్వేరు కేసుల్లో జైలు, జరిమానా

నిడదవోలు, జనవరి 2 : నిడదవోలు పట్టణంలోని జూనియర్ సివిల్ జడ్జ్ కోర్టులో పలు కేసులకు సబంధించి నేరం రుజువు కావడంతో పలువురికి జైలు శిక్ష, జరిమానా విధించారు.తూర్పు గోదావరి జిల్లా మల్కి పురం మండలం గుండవల్లి గ్రామానికి చెందిన కటికిరెడ్డి కృష్ణ గణేష్ తన ట్రాక్టరుతో చాగల్లులో కోట కృష్ణను ఢీకొనడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. ఈ కేసులో నేరం రుజువు కావడంతో నిడదవోలు జూనియర్ సివిల్ జడ్జి వై.శ్రీలక్ష్మి ముద్దాయికి ఏడాది కఠిన కారాగార శిక్ష విధిస్తూ తీర్పు చెప్పారు. చాగల్లు మండలం చిక్కాల గ్రామానికి చెందిన కొయ్యే పాటియ్య తన అత్తను కొబ్బరి కమ్మతో కొట్టడంతో చేయి విరగడంతో ముద్దాయికి సంవత్సరం జైలు శిక్ష, వెయ్యి రూపాయిల జరిమానా విధించారు.

బరిలో దిగిందా బంగారుపతకమే.. కరాటేలో కటాఫ్ లేపుతోంది..12 ఏళ్ళకే అబ్బురపరుస్తోంది.. షైనీ పేరుకు తగినట్టే రోజు రోజుకు కరాటేలో ప్రతిభకు సానబెడుతూ ఎవరెదురైనా సైనీ అంటుంది.. నాన్న దగ్గర నుంచి నేర్చుకున్న కరాటేలో జాతీయ, అంతర్జాతీయ స్థాయిల్లో తనదైన స్థాయిలో రాణిస్తోంది.. అందరినీ అబ్బురపరుస్తోంది... ఇంటి నిండా పతకాలతో ఆశ్చర్యంలో ముంచేస్తోంది.


షైనీ కరాటే విన్యాసం

కరాటేలో.. షైనీ!!


పొట్టపై రాళ్ళు బద్దలు కొట్టించుకుంటున్న షైనీ

చిచ్చరపిడుగు షైనీ..
వయసు 12 ఏళ్ళు
బంగారు పతకాలు 80
కరాటేలో రాణిస్తున్న ఆకివీడు చిన్నారి

ఆకివీడు, జనవరి 2 :
పేరు షైనీ.. పేరుకు తగినట్టే బరిలో దిగిదంటే సై అంటుంది.. అవతల ఎవరైనా సరే అసలు పట్టించుకోదు. అందుకే 12 ఏళ్ళకే జాతీయ అంతర్జాతీయస్థాయిలో రాణిస్తోంది.. కరాటేలో తన ప్రత్యేకతను చాటుకుంటుంది.. 12 ఏళ్ళ చిరుప్రాయంలోనే ఫీట్లతో.. ప్రేక్షకులను ఫ్లాట్ చేస్తోంది.. అభిమానులకు కూడగట్టకుంటుంది ఆకివీడు మండలంలోని అజ్జమూరుకు చెందిన కరాటే చిచ్చర పిడుగు గంటా షైనీ. ఎనిమిది నెలల ప్రాయంలోనే హూ హా అంటూ బరిలోకి దిగింది. జిల్లా లీడర్ ఫోరం నిర్వహించిన బేబీ షోలో కరాటే విన్యాసంలో అబ్బురపరిచి ప్రథమస్థానంలో నిలిచింది.. అందరినీ ఆకట్టుకుంది. తండ్రి శ్రీను వృత్తి రిత్యా కరాటే మాస్టర్.దీంతో చిన్నతనం నుంచి కుమార్తె షైనీని వెంట బెట్టుకుని తరగతులకు తీసుకెళ్లేవాడు. తండ్రి వారసత్వమో.. చూసి నేర్చుకున్నదో తెలియదు కానీ ఎనిమిది నెలల ప్రాయం నుంచి కరాటేలో తనదైన శైలిలో రాణిస్తోంది. ఇటీవల తాను చదువుతున్న స్కూల్‌లో కరాటే విద్యను ప్రదర్శించింది. బంగాళా పెంకులు పగలకొట్టడం, వంటిపై నాపరాళ్ళు పగలు కొట్టించుకోవడం, గాలిలో ఎగరడం, మంటలు కింద నుంచి పాకడం, ఎసెంట్ కారును తాడుతో 200 అడుగులు లాగింది. చేతులపై నడిపించుకున్నది. ఇంకా అనేక కరాటే-యోగా ఫీట్లు చేసి అందరినీ ఆశ్చర్యంలో ముంచెత్తింది.పన్నెండేళ్ళకే 80 గోల్డ్ మెడల్స్ (రాష్ట్ర స్థాయిలో-40, జాతీయస్థాయిలో-38, అంతర్జాతీయస్థాయిలో-2) - రెండు ట్రోఫీలు - 100 మెమెంటో షీల్డ్‌లుతో పాటు నగదు బహుమతులు-ప్రసంశా పత్రాలు సాధించింది. కరాటే ఒక్కటే కాదు భగవద్గీత, యోగా, కూచిపూడి అనేక ఇతర కళల్లోనూ తన ప్రావీణ్యత చాటుతుంది. మెదడకు పదును పెట్టి మేధావులుగా తీర్చిదిద్దే అబాకస్‌లోను ప్రథమ స్థానం, చేతిరాతలోనూ విశేషమైన శైలిని చూపిస్తూ క్యాలీగ్రఫీలోనూ ముందు నిలిచింది.అందుకే ఆకివీడు చుట్టుపక్కల అంతా షైనీని చిచ్చరపిడుగు అని ముద్దుగా పిలుచుకుంటున్నారు.


చేతులపై కారు

ప్రభుత్వాల ఆదరణ షైనీకి అవసరం
- కరాటే మాస్టారు - తండ్రి గంటా శ్రీను

నేను సంచులు కుట్టుకుంటూ బతుకు బండిని లాగిస్తున్నాను. చదువుకోపోయినా కరాటే నేర్చుకున్నా. అదే నా కూతురికి అబ్బింది. నేను ఒక పక్కన కరాటే శిక్షణ ఇస్తుంటే.. షైనీ మరో పక్క చేతులు ఆడించేది. నేను అది గమనించే ఎనిమిది నెలల నుంచే కరాటేలో శిక్షణ ఇవ్వడం ప్రారంభించా. మరింత శిక్షణ ఇవ్వడానికి ప్రభుత్వం ప్రోత్సహిస్తే మరింత ప్రతిభ చూపుతోంది.

ప్రభుత్వం ప్రోత్సహిస్తే ఓలింఫిక్స్‌లో పాల్గొంటా..
- కరాటే విద్యార్థి గంటా షైనీ

నాన్న కష్టం చూస్తుంటే నాకు ఏడుపొస్తుంది. ఇప్పటి వరకూ దాతలు, సంస్థల ప్రోత్సాహంతోనే ఇంతటి వరకూ వచ్చా. ప్రభుత్వం ప్రోత్సాహం ఇస్తే అంతర్జాతీయ స్థాయిలో రాణిస్తా. ముఖ్యమంత్రి చంద్రబాబుతో మాట్లాడాలని ఉంది.


పొట్టపై బైక్ ఎక్కించుకుంటున్న షైనీ


తనకొచ్చిన మెమెంటోలతో షైనీ

ముందస్తే.. మందు!


ఉప్పుటేరు తీర గ్రామంలో రొయ్య సీడు లెక్కిస్తున్న కూలీలు



రొయ్య సాగుకు రైతులు సన్నద్ధం
నిండుతున్న చెరువులు
సీడ్‌కు పెరుగుతున్న డిమాండ్
నీటి ఎద్దడి కారణంగానే ముందస్తు
లక్ష ఎకరాల్లో సాగు

చలికాలం.. ఆక్వా రైతులను గజగజ వణికించే కాలం.. ఎందుకంటే ఎప్పుడు ఉష్ణోగ్రతలు పడిపోతాయో.. ఎప్పుడు బాగుంటాయో తెలియని కాలం.. అందుకే ఈ కాలంలో రొయ్య రైతులు సాగుకు ఉపక్రమించేవారు కాదు.. సాగు చేయాలంటేనే భయపడేవారు. అయితే ప్రస్తుతం కాలంతో సంబంధంలేకుండా సాగుకు ఉపక్రమిస్తున్నారు.. వరితో పోటీగా ఆక్వాను ముందస్తు సాగు చేసేందుకు రంగంలోకి దిగుతున్నారు.. నీటి ఎద్దడిని అదిగమించేందుకు ఎక్కడెక్కడి నుంచో సీడ్ తెచ్చి ముందస్తే.. మందు అంటూ చెరువుల్లో వదులుతున్నారు... ఆక్వా ముందస్తు సాగుపై 'ఆంధ్రజ్యోతి' ప్రత్యేక కథనం..

కాళ్ళ :
వరిసాగే కాదు.. ఈ సారి రొయ్యసాగులోనూ ముందస్తు సాగు ప్రయత్నాల్లో రైతులు నిమగ్నమయ్యారు. ప్రతీ ఏడాది జనవరి నెల దాటి ఫిబ్రవరి నెలలోనే రొయ్యసాగుకు ఎక్కువ మంది రైతులు మొగ్గు చూపేవారు. ఈ సారి నెల రోజుల ముందుగానే సాగు ప్రయత్నాల్లో ఉన్నారు. దీనిలో భాగంగానే చెరువులను సిద్ధం చేస్తున్నారు. జిల్లాలో లక్ష ఎకరాల్లో రొయ్యలు సాగు చేస్తుండగా 90 శాతం రైతులు ముందుస్తుపై దృష్టి పెడుతున్నారు.ప్రస్తుతం అక్కడక్కడా నీటి ఎద్దడి ఉండడంతో ఆలస్యమైతే ఎక్కడ చెరువులకు నీరందోదననే ఆందోళనలో ముందస్తు సాగుకు సిద్ధపడుతున్నట్టు సమాచారం. దీంతో ఒక పక్కన వరి సాగు మరో పక్కన ఆక్వా సాగు రెండూ ఒకేసారి సాగవుతాయి.



తుని నుంచి దిగుమతి : చిన్నాపరపు అర్జున్,రైతు

రొయ్యసీడు తుని హేచరీ నుంచి దిగుమతి చేసుకున్నాం. ఒక్కొక్క బ్యాగులో 1900, 2 వేలు పిల్లలు ఉన్నాయి. సీడు నాణ్యతగానే ఉంది. రొయ్యసీడును 40 పైసలకు కొనుగోలు చేశాం. సీడ్ ట్యాంకులో వేసిన రెండు రోజులకు సీడ్‌ను విక్రయిస్తున్నాం.

ఎకరాకు 60 వేలు వేయాలి
- ఎల్ఎల్ఎన్ రాజు(మత్స్యశాఖ అధికారి, భీమవరం)

వాతావరణం సరిగా లేనందున తక్కువ సంఖ్యలో రొయ్యపిల్ల(సీడు) వేయాలి. ఎకరానికి 60 వేలు మించి వేయకూడదు. ఏరియేటర్లు నిత్యం తిప్పాలి. మేత తక్కువగా వేయాలి.


రొయ్య సీడు

సీడ్‌కు పెరిగిన డిమాండ్..

జిల్లాలో ఏడు రొయ్యపిల్లల హేచరీలున్నాయి. వీటిలో మూడు పని చేయడం లేదు. చించినాడ, కాజ, పెదమామిడిపల్లి, వీరవాసరం హేచరీల నుంచి సీడ్‌ను రైతులకు విక్రయిస్తున్నారు.కొన్ని గ్రామాల్లో రొయ్య సీడు ఉత్పత్తి చేసి విక్రయిస్తున్నారు. అయినా సీడ్ సరిపోవడంలేదు. దీంతో మన రాష్ట్రంలో కాకినాడ, వైజాగ్, తునితో పాటు ఇతర రాష్ట్రాలు యానాం, బరంపురం, తమిళనాడు తదితర ప్రాంతాల నుంచి అధికంగా సీడ్ దిగుమతి చేసుకుంటున్నారు. దీంతో రోజు రోజుకు ధర పెరిగిపోతోంది. రొయ్య పిల్ల ధర నెల కిందట వరకు 40 పైసలు ఉండేది. ప్రస్తుతం 70 పైసల వరకు విక్రయిస్తున్నారు. ఈ ధర మరింత పెరిగే అవకాశం ఉందని అంటున్నారు. వనామి సీడ్ ఎక్కువ శాతం దిగుమతి చేసుకుంటున్నారు. జిల్లాలో గడిచిన జూన్, జూలై నెలల్లో 50 వేల ఎకరాల్లో సాగు చేశారు.ఈ సారి మాత్రం లక్ష ఎకరాల్లో సాగుకు సన్నద్ధమవుతున్నారు.

సీడ్‌ను వదలడంలేదు..

రొయ్యసీడ్‌కు డిమాండ్ పెరగడంతో నకిలీల బెడద కూడా పెరిగే అవకాశం ఉందని రైతులు ఆందోళన చెందుతున్నారు. రైతులకు సరిపడ సీడ్‌ను సరఫరా చేయలేకపోవడంతో హేచరీలు నకిలీసీడు, ఇతర వ్యర్థాలను కలిపి విక్రయించే ప్రమాదముందని మత్స్యశాఖ అధికారులు చెబుతున్నారు. సీడు లభించకపోయినా తొందర పడకుండా మంచిసీడును తీసుకుని సాగు చేయాలని రైతులకు మత్స్యశాఖ అధికారులు సూచిస్తున్నారు. ఇటీవల కాలంలో యాంటీబయోటిక్స్ అధికంగా ఉన్న సీడు విక్రయించారు. యాంటీబయోటిక్స్ పిల్ల దశలో వేస్తే దాన్ని నివారించడం కష్టమని అధికారులు చెబుతున్నారు. అదే విధంగా నాణ్యమైన రొయ్యసీడ్ ఉంటే పంట బాగుంటుందని రైతులు అంటున్నారు. రొయ్య సాగులో నష్టాలకు అధిక శాతం అవగాహన లోపమే కారణం. చాలా మంది రైతులు సీడ్ కేంద్రాల నుంచి సీడ్‌ను తెచ్చి నేరుగా చెరువుల్లో వేస్తారు. కనీస అవగాహన లేకుండా నేరుగా సాగుకు దిగడం వల్ల నష్టాలపాలవుతున్నారు.


పొర్లుదండాలు పెడుతున్న షణ్ముఖరెడ్డి

పొర్లుదండాలు స్వామి వస్తున్నారోచ్!

ఎవరైనా పొర్లుదండాలు ఎందుకు పెడతారు.. భగవంతుడు తమ కోరిక తీర్చాడని.. లేదంటే తీర్చాలని పెడతారు.. అయితే పెనుమంట్ర మండలం వెలగలేరుకు చెందిన విజయ షణ్ముఖ రెడ్డి మాత్రం ప్రజలందరూ చల్లగా ఉండాలని పెడతారు.. ఏదో మొక్కుబడిగా ఆలయం చుట్టూ పొర్లుదండాలు చేస్తారా అంటే కానే కాదు.. ఏ ఊరు లో చేస్తే ఆ ఊరు ఆరంభం నుంచి ఆలయం వరకూ పొర్లుదండాలు పెట్టుకుంటూ వెళతారు. ఏదో ఒక్క రోజు కాదు.. చాలా కాలంగా ఈ పొర్లుదండాలు సాగుతూనే ఉన్నాయి. అందుకే ఆ ఊరులో అతన్ని అంతా పొర్లుదండాల స్వామి అని పిలుస్తారు.. జుత్తిగ పుణ్యక్షేత్రం వద్ద ఆరంభమైన పొర్లుదండాలు నేటికీ కొనసాగుతూనే ఉన్నాయి. ఎక్కడ ఏ ఉత్సవాలు జరిగినా ఆ ఊరులో ఆయన పొర్లుదండాలు కనబడుతూనే ఉంటాయి. ఇప్పటి వరకూ ఇలా పెనుగొండ, పాలకొల్లు, చిన్నతిరుపతి, పెద్ద తిరుపతి, అన్నవరం, అంతర్వేది తదితర పుణ్యక్షేత్రాలలో చేశారు. అంతే కాకుండా వెలగలేరు చుట్టూ ఉన్న 50 గ్రామాల్లోనూ పొర్లుదండాలు చేశారు. ఇటీవల పొర్లుదండాలు పెట్టుకుంటూ పెనుగొండ వచ్చారు. ఈ నేపథ్యంలో 'ఆంధ్రజ్యోతి' పలకరించగా పొర్లుదండాల కథ విప్పారు. నేను ఏ గ్రామంలో చేస్తే ఆ గ్రామ ప్రజలంతా సుభిక్షంగా ఉండాలనే పొర్లుదండాలు పెడుతున్నానని.. దీనిలో స్వార్థం ఏమీ లేదని.. సుమారు వెయ్యి కిలోమీటర్ల మేర పొర్లుదండాలు పెట్టినట్టు చెప్పుకొచ్చారు.

- పెనుగొండ

[redacted] సిత్రం



నేనూ.. జాయినైపోయా!!

ఎప్పుడూ బిజీ..బిజీ.. లేచింది మొదలు ఖాళీ ఉండదు.. ఏదో ఒక పంచాయతీ.. ప్రతీ రోజూ ఇంతే.. ఎందుకంటే ఆయన కార్మిక శాఖ మంత్రి పితాని సత్యనారాయణ.. జన్మభూమి మా ఊరు కార్యక్రమానికి మంగళవారం తణుకు వచ్చారు. ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణతో కలిసి 13వ వార్డులో పర్యటన ప్రారంభించారు.. ఆ వార్డులో ఒక అంగన్‌వాడీ కేంద్రం కనిపించగానే అక్కడ ఆగిపోయారు. అంతా ఇదేమిటి ఇక్కడ ఆగారని చూశారు.. లోపలకు వెళ్లారు.. కాసేపు చిన్నారులతో సరదాగా గడిపారు.. నన్ను మీతో జాయిన్ చేసుకుంటారా అంటూ ఒక చిన్నారిని అడిగారు.. ఆ చిన్నారి వద్దనడంతో అక్కడంతా నవ్వులు విరిశాయి. ఆ తరువాత ఎవరో దాత ఇచ్చిన బెంచీలపై పిల్లలందరినీ కూర్చోపెట్టడంతో ఆయన కూడా కూర్చుని మీతో నేనూ జాయినైపోయా అంటూ ఇలా పోజిచ్చారు.. ఆ తరువాత యధావిధిగా పర్యటన సాగింది.

- తణుకు






సంక్రాంతి వచ్చింది

తుమ్మెద!

జంగారెడ్డిగూడెం, జనవరి 2 :
సంక్రాంతి వచ్చింది తుమ్మెద.. సరదాలు తెచ్చింది తుమ్మెద.. అంటూ చిన్నారులు ఆడారు.. పాడారు.. అప్పుడే సంక్రాంతి రావడమేమి టంటారా.. అవును మరి సంక్రాంతి పండుగ అంటే నేటి చిన్నారులకేం తెలుసు.. ఉంటే టీవీ ముందుంటారు.. లేదంటే పుస్తకాల ముందుంటారు... ఒకనాటి సంక్రాంతి ఆనందంగా నేడు ఎక్కడుంది. అందుకే పాఠశాలల్లో ముందస్తుగానే సంక్రాంతి సంబరాలను చేసేసు కుంటున్నారు... చిన్నారులకు రెడీమేడ్‌గా సంక్రాంతి ఆనందం పంచేస్తున్నారు.. ఈ చిత్రాలే అందుకు నిదర్శనం. జంగారెడ్డిగూడెం విద్యావికాస్ స్కూల్‌లో సుమారు రెండు వారాల ముందుగానే సంక్రాంతి వచ్చేసింది.. దీంతో చిన్నారులు ఇలా సంక్రాంతి సంబరాలు చేసుకున్నారు.. ఉదయం నుంచి సాయంత్రం వరకూ ఆనందంగా గడిపారు.





What do you do to start the slide show

Computer Awareness

1. Object Oriented Programming (OOP) is a _______philosophy:
a) Network b) Design
c) Data Type d) None of These

2. OOP uses a different set of programming languages than old procedural programming languages such as:
a) C b) Pascal c) Both of Above
d) None of These

3. One of the principal advantage of object oriented programming techniques over procedural programming techniques is that they enable programmers to create ______that do not need to be changed when a new type of object is added:
a) Networks b) Modules
c) Data Slates d) None

4. Which among the following definitions are correct:
a) Object - Any entity that has state and behavior is known as an object.
b) Class - Collection of objects is called class. It is logical entity.
c) Inheritance -When one object acquires all the properties and behaviors of parent object its know as inheritance. It provides code re-usability and is used to achieve run time polymorphism.
d) All of the above

5. Which one among the following is incorrect about 'class':
a) A class is simply a representation of the type of object.
b) It is blueprint or plan or template that describes the details of an object.
c) A class is the blue print from which the individual objects are created. It is composed of three things - a name, attributes and operations d) None of These

6. ______provides a powerful and natural mechanism for organizing and structuring your software. It also explains how classes inherit state and behavior from their super classes and explains how to derive one class from another using the simple syntax provided by the java programming language:
a) Object b) Inheritance
c) Class d) None of These

7. An _____ is a contract between a class and the outside world. When a class implements an interface, it promises to provide the behavior published by that ______:
a) Object b) Interface
c) Package d) None of These

8. A ____ is a namespace for organizing classes and interfaces in a logical manner. Placing your code into ______ makes large software projects easier to manage. This section explains whythis is useful and introduces you to the Application Programming Interface (API) provided by the Java Platform:
a) Inheritance b) Object
c) Package d) None of These

9. SRP stands for:
a) Server Responsibility Principle
b) Single Responsibility Principle
c) Standard Responsibility Principle
d) None of These

10. OCP stands for:
a) Open Closed Principle
b) Open Class Principle
c) Organized Closed Principle
d) None of These

11. LSP stands for:
a) Local Substitution Principle
b) Liskov Substitution Principle
c) Labeled Substitution Principle
d) None of These

12. DIP stands for:
a) Domain Inversion Principle
b) Diodic Inversion Principle
c) Dependency Inversion Principle
d) None of These

13. ISP stands for:
a) Interface Segregation Principle
b) Internet Segregation Principle
c) Informal Segregation Principle
d) None of These

14. OOP was practiced in the:
a) 1970s b) 1980s
c) 1960s d) None of These

15. Classic OOP - Object Oriented programming can be traced back to a language called Simula, and in particular Simula 67, which was popular during the _____:
a) 1930s b) 1960s
c) 1950s d) None of These

16. Full form of DOS:
a) Disk Operating System
b) Disk Operating Software



c) Digital Output System
d) None of These

17. DOS file names are restricted to:
a) 5 Characters
b) 6 Characters
c) 8 Characters
d) None of These

18. OLE stands for:
a) Operational Linking and Enabling
b) Object Linking and Enabling
c) Object Linking and Embedding
d) None of These

19. Which shows the name of file:
a) Title Bar b) Menu Bar
c) Standard Tool Bar
d) None of These

20. Open, Print and Save display on:
a) Menu Bar b) Standard Tool Bar
c) Title Bar d) None of These

21. Font type, Font size, Bold, Underline, Bullets, Alignment display on:
a) Menu Bar b) Formatting Tool Bar
c) Standard Tool Bar
d) None of These

22. Presentations made on:
a) MS Word b) MS Excel
c) MS Power Point
d) None of These

23. Slides prepares in:
a) MS Word b) MS Power Point
c) MS Excel d) None of These

24. Full form of DBMS:
a) Data Base Management System
b) Document Base Management System
c) Digital Base Management System
d) None of These

25. RDBMS means:
a) Relational Data Base Management System
b) Reliable Data Base Management System
c) Relational Document Base Management System d) None of These

26. Full form of WWW:
a) World Wire Web
b) World Wide Web
c) World Width Web
d) None of These

27. Full form of IP:
a) Internet Programming
b) Internet Protection
c) Internet Protocol
d) None of These

28. PPP stands for:
a) Point Power Protocol
b) Point to Point Protocol
c) Power Point Presentation
d) None of These

29. URL is:
a) Uniform Resource Locator
b) Universal Region Locator
c) Uninterrupted Resource Locator
d) None of These

30. KVM stands for:
a) Keyboard Verstality in Mouse
b) Keyboard, Video, Mouse
c) Keyboard, Video, Music
d) None of These

31. SAN refers to:
a) Storage Area Network
b) Sample Annual Numbers
c) Search Access Network
d) None of These

32. Full form of COMPUTER is:
a) Compulsory Operated Machine Privately Used for Technology Education and Research
b) Commonly Operated Machine Particularly Used for Technology Education and Research
c) Conveniently Operated Method Particularly Used for Technology Education and Research
d) None of These

33. COBOL is:
a) Common Business Oriented Language
b) Computer Basics in Other Language
c) Computer Business Oriented Language
d) None of These

34. Ctrl + A is for:
a) To Save b) To Select Whole Area
c) To Bold d) None of These

35. Ctrl + S is for:
a) To Italic b) To Redo
c) To Save d) None of These

36. SIM means:
a) Speed In Mobile
b) Special Identity Module
c) Subscriber Identity Module
d) None of These

37. CPU is:
a) Control Processing Unit
b) Computer Programming Unit
c) Central Processing Unit
d) None of These

38. Cable TV network is example of:
a) MAN b) LAN
c) VAN d) None of These

39. RAM stands for:
a) Read Access Memory
b) Random Access Memory
c) Rewritable Access Memory
d) None of These

40. ROM stands for:
a) Read Operating Memory
b) Random Oriented Memory
c) Read Only Memory
d) None of These

41. Which device connects LAN to Internet :
a) HTML b) Bridge
c) Router d) None of These

42. Sending an E-mail is similar to:
a) Drawing a Picture
b) Talking On the Phone
c) Writing a Letter
d) None of These

43. What do you do to start the slide show:
a) Click on Go
b) Click on Slide Show Icon
c) Turn on Transition d) None of These

44. To print the power point presentation, press:
a) Ctrl + K b) Ctrl + T
c) Ctrl + P d) None of These

45. Shortcut key for Subscript is:
a) Ctrl + = b) Ctrl + -
c) Ctrl + Shift + = d) None of These

46. Shortcut Key for Superscript is:
a) Ctrl + = b) Ctrl + -
c) Ctrl + Shift + = d) None of These

47. Shortcut Key for insert hyperlink in document is:
a) Ctrl + H b) Ctrl + K
c) Ctrl + L d) None of These

48. We can detect spelling and grammar error by:
a) Press Shift + F7 b) Press F7
c) Press Alt + F7 d) None of These

49. Shortcut Key for font dialog box is:
a) Ctrl + F b) Ctrl + G
c) Ctrl + D d) None of These

50. Shortcut Key for Find and Replace dialog box is:
a) Ctrl + H b) Ctrl + F
c) Both of Above d) None of These

- K.S.Padmavathi

Answers

1)b	11)b	21)b	31)a	41)c
2)c	12)c	22)c	32)b	42)c
3)b	13)a	23)b	33)a	43)b
4)d	14)b	24)a	34)b	44)c
5)e	15)b	25)a	35)c	45)a
6)b	16)a	26)b	36)c	46)c
7)b	17)c	27)c	37)c	47)b
8)c	18)c	28)b	38)a	48)b
9)b	19)a	29)a	39)b	49)c
10)a	20)b	30)b	40)c	50)a

అడ్మిషన్స్

నేషనల్ పవర్ ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్

ఫరీదాబాద్‌లోని నేషనల్ పవర్ ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్(ఎన్‌పిటిఐ) పీజీ డిప్లొమా కోర్సుల్లో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది.
విభాగాలు: పవర్ ప్లాంట్ ఇంజనీరింగ్, స్మార్ట్ గ్రిడ్ టెక్నాలజీస్, పవర్ సిస్టమ్ ఆపరేషన్, ఎనర్జీ మార్కెట్ మేనేజ్‌మెంట్, రెన్యూవబుల్ ఎనర్జీ & గ్రిడ్ ఇంటర్‌ఫేస్ టెక్నాలజీస్.
అర్హత: బిఇ/బిటెక్
దరఖాస్తు విధానం: ఆన్‌లైన్ ద్వారా
చివరి తేదీ: 2018 జనవరి 15
వెబ్‌సైట్: http://npti.in/default.aspx

టాటా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సోషల్ సైన్సెస్

టాటా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సోషల్ సైన్సెస్(టిస్) బీఏ ప్రోగ్రామ్‌లో ప్రవేశాలకు దరఖాస్తులు కోరుతోంది.
అర్హత: ఇంటర్ లేదా తత్సమాన విద్యార్హత
వయోపరిమితి: 23 సంవత్సరాలు మించకూడదు
దరఖాస్తు విధానం: ఆన్‌లైన్ ద్వారా
ఎంపిక: ప్రవేశ పరీక్ష ద్వారా
చివరి తేదీ: 2018 మార్చి 19
ప్రవేశపరీక్ష తేదీ: 2018 మే 5
వెబ్‌సైట్: http://admissions.tiss.edu


10th Biology

Describe Darwin's theory of evolution

Heredity

1. What is a gene?

A. Gene is the unit of inheritance. Gene is the part of a chromosome which controls the appearance of a set of hereditary characteristics



2. What is meant by analogous organs? Taking a suitable example, explain how they support the theory of Organic Evolution.

A. Analogous organs are those organs which I have different basic structural design and developmental origin but have similar appearance and perform similar functions.



Example: The wings of birds and bats look similar but have different design in their structure. They have a common function of flying but their origins are not common.

So, birds and bats are not closely related.

3. What is a sex chromosome?

A. Sex chromosome is a chromosome that operates in the sex-determining mechanism of a species. Many animals have two different types of sex chromosomes. For example, in human there is a large X chromosome and a much smaller Y chromosome.

4. Define 'evolution'. Describe Darwin's theory of evolution.

A. Evolution is the sequence of gradual changes which take place in the primitive organisms over millions of years and new species are produced. Since, the evolution is of the living organisms, so it is called 'Organic Evolution'.

Darwin's theory of Evolution: Charles Robert Darwin gave the theory of evolution in his famous book, 'The Origin of Species'. The theory of evolution proposed by Darwin is known as 'The Theory of Natural Selection'. It is also called 'Darwinism'.

According to Darwin's theory of evolution: There is natural variation within any population and some individuals have more favourable variations than others.

1.Population remains fairly constant even though all species produce a large number of off springs.

2. This is due to 'competition' or struggle for existence between same and different species.

3. The struggle for survival within population eliminates the unfit individuals and those with 'favourable variations' survive and pass on these variations to their progeny to continue. This is called natural selection.

4. The favourable variations are accumulated over a long time period leading to the origin of a new species.

5. 'The sex of the children is determined by what they inherit from their father and not their mother'. Justify.

A. It is because a child who inherits an X chromosome from her father will be a girl and one who inherits a Y chromosome from his father will be a boy. But all children inherit a X chromosome from their mother regardless of whether they are boys or girls.

6. Define variation in relation to a species. Why is variation beneficial to the species?



A. Variation refers to the differences in the characters or traits among the individuals of a species.

Variations are beneficial to the species because:

1. They enable the organisms to adapt themselves in changing environment.

2. Variations form the basis of heredity.

3. They form the raw materials for evolution and development of new species.

7. Describe briefly four ways in which individuals with a particular trait may increase in a population.

A. The four ways in which individuals with a particular trait may increase in a population are as follows:

1. Sexual reproduction results into variations.

2. The individuals with special traits survive the attack of their predators and multiply while the other will perish.

3. Genetic drift provides diversity without any adaptation.

4. Variations in the species may lead to increased survival of the individuals.

8. What are fossils? What do they tell us about the process of evolution?

A. The remains of dead plants and animals which were buried under the rocks millions of years ago are called fossils.

Fossils tell us about the process of evolution. The fossils of different organisms have some features similar to one species while some features are similar to the other species. In this way, they show the link between two species. They tell us that one species evolves from the other.

9. Distinguish between acquired and inherited traits by giving one example of each. Why are traits acquired during the lifetime of an individual not inherited?

A. Acquired trait is a particular characteristic that is developed during the lifetime of an individual. Such characteristics are not genetically controlled and cannot be passed on to the next generation. Example: Loss of weight due to starvation.

Inherited trait is the transmission of particular characteristics from parents to their off springs, generation to generation. Such traits are genetically determined characteristic that distinguishes a person. Example: Colour of skin.

The acquired traits cannot change the DNA of the germ cells. Therefore, the acquired traits cannot be inherited over generations during the lifetime of an individual.

10. The human beings who look so different from each other in terms of colour, size and looks are said to belong to the same species. Why? Justify your answer.

A. Human beings are said to belong to the same species because of the following reasons:

1. DNA studies.

2. Number of chromosome is same,

3. All have a common ancestor.

4. They interbreed among themselves to produce fertile young ones of their own kind.

11. Give one example each of characters that are inherited and the ones that are acquired in humans. Mention the difference between the inherited and the acquired characters.



A. Eye colour or hair colour of a person is an example of inherited character whereas, body weight is an example of acquired character.


The basic difference between inherited and acquired character is that inherited character is passed on from parent to offspring and acquired characters are acquired by an individual during his lifetime depending upon his lifestyle.

12. Explain the mechanism of sex determination in humans. (Or)

With the help of a flow chart explain in brief how the sex of a newborn is genetically determined in human beings. Which of the two parents, the mother or the father, is responsible for determination of sex of a child?

A. Mechanism of Sex Determination in Human Beings:

- In human beings, the sex of the individual is genetically determined.
- Sex determination is the process by which sex of a new born individual can be
- determined.
- Human beings have 1 unpaired sex chromosome. Sex chromosome of male is XY
- and of female is XX.
- Sex of a child depends on what happens at fertilization.
- Thus, father is responsible for the determination of the sex of a child.



13. With the help of suitable examples explain natural selection.

A. Let us assume that there exist a group of red beetles in some green bushes.

Due to variation during sexual reproduction one green beetle evolved among them.

This green beetle can pass the colour to its progeny which are green beetles.

Crows cannot see green beetles in green bushes and therefore, cannot eat them.

The progeny of green beetles are not eaten while the progeny of red beetles continued to be eaten. As a result there are more and more green beetles in the beetle population.

The progeny of green beetles increase due to natural selection which gives survival advantage.

14. How is the equal genetic contribution of male and female parents ensured in the progeny?

A. During sexual reproduction, a female gamete or egg cell fuses with a male gamete or sperm cell which are haploid to form zygote. Zygote is diploid which contains 23 chromosomes from mother and 23 from father. In this way, an equal genetic contribution of male and female parents is ensured in the progeny.

15. What evidence do we have for the origin of life from inanimate matter?

A. Stanley L. Miller and Harold C. Urey provided evidence regarding origin of life from inanimate matter. They assembled an atmosphere similar to that existed on early earth. The atmosphere had molecules like ammonia, methane and hydrogen sulphide, but no oxygen and kept over water at temperature just below 100^0C. Sparks were passed through the mixture of gases. At the end of a week, 15% carbon from methane had been converted to simple compounds of carbon like amino acids which make-up protein molecules. So, life arose afresh on earth.

16. Explain the terms: (i) Speciation (ii) Natural selection

A. (i) Speciation is the evolution of reproductive isolation among once interbreeding populations, i.e. the development of one or more species from an existing species.

(ii) Natural selection is the process, according to Darwin, which brings about the evolution of new species of animals and plants.

17. Explain with examples how the following are evidences in favour of evolution in organisms. (i) Homologous organs (ii) Analogous organs (iii) Fossils

A. (i) Forelimb of human and bird are homologous organs. They have same structural design and developmental origin but they have different functions and appearance. Homologous organs help us to understand that the organism has evolved from a common ancestor. The more common characteristics the two species have, the more closely they are related.

(ii) Analogous organs are those organs design and developmental origin but have similar appearance and perform similar functions.

Example: The wings of birds and bats look similar but have different design in their structure. They have a common function of flying but their origins are not common. So, birds and bats are not closely related.

(iii) Fossils and their study is useful in knowing about the species which are no longer alive. They provide evidence and missing links between two classes. They are helpful in forming a sequence of organisms in the pathway of evolution.

Thus, fossils have an importance in deciding evolutionary relationship.

Archaeopteryx is a fossil bird. It had feathers, fused bones and beak which are exclusively bird structures. It also had some features which are found in reptiles, e.g. teeth in jaw, claws on free fingers and a long tail. This fossil provides a clue that birds have evolved from reptiles.

- G.Sravana Chandra,
Senior Faculty

పాఠశాలకు 'లయన్స్' వాటర్ ట్యాంక్

ఏలూరురూరల్, జనవరి 2: సమాజ సేవలో లయన్స్ క్లబ్‌లు ముందు ఉంటాయని ఏలూరు గ్రైనార్కి జోన్ ఛైర్‌పర్సన్ తవ్వా అరుణకుమారి అన్నారు. క్లబ్ ఆధ్వర్యంలో అగ్రహారంలోని గరల్స్ హైస్కూల్‌కు మంగళవారం వాటర్ ట్యాంక్‌ను బహూకరించారు. క్లబ్ గవర్నర్ కె.వి.కిషోర్‌కుమార్ మాట్లాడుతూ సమాజ సేవలో లయన్స్ క్లబ్ తనవంతు సేవలు అందిస్తుందన్నారు. కార్యక్రమంలో కె.పద్మావతి, టి.అనురాధ, సన్నిధి నాగేశ్వరరావు, తమ్మన కృష్ణ, పాఠశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

అభివృద్ధిని అడ్డుకుంటే ప్రజలే బుద్ధి చెబుతారు

» ఎమ్మెల్యే బడేటి బుజ్జి

ఏలూరురూరల్, జనవరి 2 : అభివృద్ధిని అడ్డుకుంటే ప్రజలే తగిన బుద్ధి చెబుతారని ఎమ్మెల్యే బడేటి బుజ్జి అన్నారు. రూరల్ మండలం చొదిమెళ్ళలో మంగళవారం జన్మభూమి కార్యక్రమం నిర్వహించారు. ఎమ్మెల్యే బుజ్జి మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ప్రభుత్వ హయాంలోనే అభివృద్ధి జరిగిందని ప్రజలు గుర్తుంచుకోవాలన్నారు. అర్హులైన వారికి ఇళ్ల నిర్మించి ఇస్తామని, ఇళ్ల పట్టాలు పంపిణీ చేస్తామన్నారు. వృద్ధాప్య పింఛన్లు, రేషన్‌కార్డులు ఫిబ్రవరిలో అందిస్తామన్నారు. కార్యకర్తలు, మహిళలతో జన్మభూమి ప్రతిజ్ఞ చేయించారు. అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా తెలుగుదేశం ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. గ్రామంలో సీసీ రోడ్లు, సీసీ డ్రెయిన్లు నిర్మాణానికి పూర్తి సహకారం అందిస్తామన్నారు. వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీకి ప్రజలు అండగా ఉండాలని కోరారు. వైఎస్.జగన్ మోసపూరిత హామీలకు లొంగవద్దని, లక్ష కోట్లు దోచుకున్న జగన్ అమలు కాని హామీలను ఇచ్చి ప్రజలను మోసగిస్తున్నారన్నారు. అభివృద్ధి నిరోధకుడిగా మారాడని, అభివృద్ధిని అడ్డుకుంటే ప్రజలే బుద్ధి చెబుతారన్నారు. ఎంపీపీ మోరు హైమావతి, జడ్పీటీసీ సభ్యురాలు మట్టా రాజేశ్వరి, వైస్ ఎంపీపీ లంకపల్లి మాణిక్యాలరావు, సర్పంచ్ తాళం ప్రమీలాదేవి, ఉప సర్పంచ్ అన్నవరం, డీఎల్‌పీవో సీహెచ్.దుర్గారావు, ఏఎంసీ ఛైర్మన్ పూజారి నిరంజన్, ఎంపీటీసీ చట్టారి దుర్గ, తెలుగు మహిళ రూరల్ మండల అధ్యక్షురాలు కడియాల విజయలక్ష్మి, నాయకులు వంశీ, తాళం నాని, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు. అనంతరం తంగెళ్ళమూడి, కొమడవోలు పంచాయతీల్లో జన్మభూమి సభ నిర్వహించి సమస్యలను అడిగి తెలుసుకుని అక్కడికక్కడే పరిష్కరించారు.



చంద్రన్న బీమా కార్డులు అందిస్తున్న ఎమ్మెల్యే బడేటి బుజ్జి

సంక్షిప్తంగా

ఎంఈవోలు ఎవరు..

ఏలూరు ఎడ్యుకేషన్, జనవరి 2 : ఏలూరు, పెదపాడు ఎంఈవో నియామకాలు అధికారులకు తలనొప్పి వ్యవహారంగా మారిది. ఏలూరు ఎంఈవో పోస్టుకు ముగ్గ రు అభ్యర్థులు పోటీపడుతున్నారు. పెదపాడు ఎంఈవో పోస్టు నుంచి తనను తప్పించాలని ప్రస్తుతం ఉన్న అధికారి కోరుతుండగా బాధ్యతలు స్వీకరించడానికి ఎవరూ ముందుకు రావడం లేదు. గత జూలై నుంచి ఏలూరు ఎంఈవో పోస్టు ఖాళీగా ఉంది. ప్రస్తుతం ఇన్‌ఛార్జి బాధ్యతలను ఒక హెచ్‌ఎంకు అప్పగించారు. తాజాగా ప్రధానోపాధ్యాయులు ఎ.సర్వేశ్వరరావు, వి.మురళీకృష్ణ, డీవీ.రమణ ఎంఈవో పోస్టు కోసం ప్రయత్నాలు సాగిస్తున్నట్లు సమాచారం. పెదపాడు ఎంఈవో బాధ్యతల నుంచి తనను తప్పించాలని సీనియర్ హెచ్‌ఎం డీవీ.రమణ డీఈవోకు దరఖాస్తు చేసుకున్నారు. సీనియర్ హెచ్‌ఎంల జాబితా సేకరించినప్పటికీ సీనియర్లు ఎవరూ ఎంఈవో బాధ్యతలు చేపట్టేందుకు ముందుకు రావడం లేదు. నియోజకవర్గంలో ఉన్న రాజకీయ పరిస్థితులే దీనికి కారణమని చెబుతున్నారు. ఈ నేపథ్యంలో స్థానిక ప్రజాప్రతినిధి వద్దకు వెళ్ళి ఆయన సూచనల మేరకే పెదపాడు ఎంఈవో బాధ్యతలను అప్పగించాలని అధికారులు భావిస్తున్నట్లు తెలిసింది.

నేడు మ్యాజిక్ షో

ఏలూరు రూరల్, జనవరి 2 : జన్మభూమి-సంక్రాంతి సంబరాలు కార్యక్రమంలో భాగంగా వైఎంహెచ్‌ఎ హాలులో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. బుధవారం సాయంత్రం ఎస్.వెంకటేష్ బృందంచే మ్యాజిక్ షో, వై.వరప్రసాద్ బృందంచే బుర్రకథ కార్యక్రమాలు ఉంటాయని సమాచార శాఖ ఏడీ .భాస్కర నరసింహం తెలిపారు.

హలో.. ఆంధ్రజ్యోతి

మీ ప్రాంతాల్లో మీరు చూస్తున్న సమస్యలను మా దృష్టికి తీసుకు రండి. వాటిని ప్రచురించి.. సమస్య పరిష్కారానికి ప్రయత్నం చేద్దాం.

ఏలూరు సిటీ : 9985401668
ఏలూరు క్రైం : 9848238482
ఏలూరు అర్బన్ : 9848220735
ఏలూరు రూరల్ : 9441556656
ఏలూరు టూటౌన్ : 9247855290

పత్రిక కోసం..

ఆంధ్రజ్యోతి చందాదారులుగా చేరాలన్నా.. పత్రిక సరఫరాలో ఇబ్బందులున్నా మాకు కాల్ చేయండి : 99854 11557

ప్రకటనల కోసం..

స్వదేశాగమనం, విదేశీయానం, శ్రద్ధాంజలి, నోటీసులు, వార్షికోత్సవ ప్రకటనల కోసం కాల్ చేయండి : 99854 22203

కోర్టు తీర్పును అమలు చేయండి

» సర్పంచ్ లూర్దమ్మ

ఏలూరురూరల్, జనవరి 2: హైకోర్టు తీర్పును అధికారులు ధిక్కరించారని, తనను సర్పంచ్ పదవిలో కొనసాగకుండా తాత్సారం చేస్తున్నారంటూ శనివారపుపేట సర్పంచ్ కూరపాటి లూర్దమ్మ ఆవేదన వ్యక్తం చేశారు. పంచాయతీ కార్యాలయంలో మంగళవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. గత ఏడాది మే 5న పంచాయతీ కామన్ సైట్‌కు ఇంటి నిర్మాణానికి అప్రూవల్ ఇచ్చినందుకు కలెక్టర్ ఆదేశాల మేరకు డీపీవో తనను సస్పెండ్ చేశారని తెలిపారు. అప్రూవల్‌కు సంబంధించి అప్పటి కార్యదర్శి మూర్తి పూర్తి బాధ్యులని, తప్పు ఒకరు చేస్తే తనను అకారణంగా సస్పెండ్ చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యదర్శి మూర్తిపై ఎటువంటి చర్యలు తీసుకోలేదన్నారు. ఇదే కారణంతో మూడు నెలలు అనంతరం ప్రిన్సిపల్ సెక్రటరి మరో మూడు నెలలు సస్పెన్షన్ చేస్తూ ఆదేశాలు ఇవ్వడంతో తాను హైకోర్టును ఆశ్రయించినట్లు చెప్పారు. పూర్వాపరాలు పరిశీలించిన న్యాయస్థానం తనపై సస్పెన్షన్ ఎత్తివేస్తూ పదవిలో కొనసాగాలని చెబుతూ గత నెల 18న తీర్పు వెల్లడించిందని తెలిపారు. తన బాధ్యతలను నిర్వర్తించకుండా అధికారులు తాత్సారం చేస్తున్నారని, హైకోర్టు తీర్పును బుట్టదాఖలు చేసి సమయాన్ని వృధా చేస్తున్నారన్నారు. కామన్ సైట్ అప్రూవల్‌కు సంబంధించి తాను ఎటువంటి అవినీతికి పాల్పడలేదన్నారు. పంచాయతీ నిధుల దుర్వినియోగం ఆరోపణలు సరికాదన్నారు. గ్రామంలో చేసిన అభివృద్ధి పనులకు పూర్తి ఆధారాలు తన వద్ద ఉన్నాయన్నారు. దళిత సర్పంచ్‌ననే వివక్షతో చిన్న చూపు చూస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. హైకోర్టు తీర్పును అమలు చేయకపోవడం రాజ్యాంగ విరుద్ధమన్నారు. తనను సర్పంచ్‌గా కొనసాగించేందుకు చర్యలు తీసుకోవాలని ఉన్నతాధికారులను కోరారు. సమావేశంలో ఎస్సీ హక్కుల పరిరక్షణ సంఘం ఛైర్మన్ మెండెం సంతోష్‌కుమార్ పాల్గొన్నారు.

ధనుర్మాస ఉత్సవాలు

» నరసింహస్వామి అలంకారం

ఏలూరు రూరల్, జనవరి 2 : నగరంలో ధనుర్మాస ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. వైష్ణవ ఆలయాల్లో స్వామి, అమ్మవార్ల విగ్రహాలను సర్వాంగ సుందరంగా అలంకరించి తెల్లవారుజాము నుంచి విశేష పూజలు, ప్రత్యేక అర్చనలు నిర్వహిస్తున్నారు. మంగళవారం వేకువజామున భక్తులు స్వామి, అమ్మవార్లను, గోదాదేవిని దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. విశేషంగా అలంకరించి కన్నుల పండువగా ఉత్సవాలు చేస్తున్నారు. అధ్యయనోత్సవాల్లో భాగంగా అగ్రహారంలోని జనార్ధన స్వామి ఆలయంలో స్వామివారు వామన అవతారంలో దివ్య మనోహరంగా దర్శనమిచ్చారు. పవరుపేట వాసుదేవాలయంలో నరసింహస్వామి అవతారంలో స్వామివారిని అలంకరించి ప్రత్యేక పూజలు చేశారు. శనివారపుపేట, చెన్నకేశవ స్వామి ఆలయంలో అమ్మవారికి విశేష పూజలు, ప్రత్యేక అలంకరణలు చేశారు. విష్ణు సహస్రనామ పారాయణ, ప్రత్యేక పూజలు చేశారు. ధనుర్మాసం సందర్భంగా ప్రతీరోజూ వేకువజాము నుంచే ప్రత్యేక కార్యక్రమాలు చేశారు. ఈ సందర్భంగా మహిళలు విష్ణు సహస్రనామాలు, లలితా సహస్రనామాలు, గోవింద నామం పారాయణం చేశారు.



నరసింహస్వామి అవతారంలో వెంకన్న
విశేష అలంకారంలో గోదాదేవి



స్టాఫ్ నర్సులకు బ్యాడ్జీలు అందిస్తున్న మెడికల్ సూపరింటెండెంట్ ఏవీఆర్ మోహన్

బాధ్యతగా విధులు నిర్వర్తించాలి

ఏలూరు క్రైం, జనవరి 2: ప్రతీ ఒక్కరూ బాధ్యతగా విధులు నిర్వర్తించాలని ఆసుపత్రి మెడికల్ సూపరింటెండెంట్ ఏవీఆర్ మోహన్ సూచించారు. జిల్లా ఆసుపత్రిలో వైద్యులు, నర్సులు, సిబ్బంది అందరికీ సంబంధిత రంగుగల బ్యాడ్జీలను ధరించాలని కలెక్టర్ ఆదేశాలు ఇచ్చారు. కలెక్టర్ ఆదేశాల మేరకు సుమారు 300 మందికి పైగా ఉన్న ఉద్యోగులకు పేరుతో ఉన్న బ్యాడ్జీని మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ మోహన్ మంగళవారం అందజేశారు. డ్రస్‌కోడ్ అందరూ పాటించాలని, కచ్చితంగా బ్యాడ్జీలు ధరించాలన్నారు. ఎవరైనా రోగులపట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే బ్యాడ్జీపై ఉన్న పేరును గుర్తుపెట్టుకుని ఫిర్యాదు చేస్తారన్నారు. బాధ్యతగా ఉత్తమ సేవలు అందించాలని సూచించారు. ఎవరిపైనా ఫిర్యాదులు వచ్చినా సహించేది లేదని ఆయన సూచించారు.

హమాలీల సంక్షేమానికి కృషి

ఏలూరు రూరల్, జనవరి 2 : హమాలీల అభివృద్ధికి ప్రభుత్వం అన్ని విధాలా కృషి చేస్తుందని ఎమ్మెల్యే బడేటి బుజ్జి అన్నారు. మార్కెట్ యార్డులో నిమ్మకాయల వర్తక సంఘం ఆధ్వర్యంలో మంగళవారం 344 మంది హమాలీలకు, మహిళా కార్మికులకు దుప్పట్లు పంపిణీ చేశారు. సంఘ అధ్యక్షుడు మందపాటి శేషు అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. హమాలీల అభివృద్ధికి, వారి సంక్షేమానికి ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తుందన్నారు. నగరంలో ఉన్న హమాలీ కాలనీలో రోడ్ల సమస్య ఉందని, ఫిబ్రవరిలో ఈ సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ప్రస్తుతం జరుగుతున్న జన్మభూమి కార్యక్రమాల్లో సమస్యలు తెలుసుకుని పరిష్కరిస్తామన్నారు. కార్యక్రమంలో ఏఎంసీ ఛైర్మన్ పూజారి నిరంజన్, కో-ఆప్షన్ సభ్యుడు ఎస్ఎంఆర్ పెదబాబు, హమాలీ వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు రెడ్డి అప్పలనాయుడు, నిమ్మకాయల వర్తక సంఘం కార్యదర్శి గవ్వా మధుసూదనరావు, గౌరవ అధ్యక్షులు ఈడ్పుగంటి నరసింహారావు, ఉపాధ్యక్షులు వేగి వెంకటేశ్వరరావు, జి.రవికుమార్ పాల్గొన్నారు.

ఊరికి వెళితే పోలీసులకు సమాచారం ఇవ్వండి

ఏలూరు క్రైం, జనవరి 2 : ఇంటికి తాళాలు వేసి ఊరు వెళ్ళేవారు పోలీసులకు సమాచారం ఇస్తే ఎల్‌హెచ్‌ఎంఎస్ ద్వారా ఆ ఇంటిలో రహస్య సిసికెమెరాలు ఏర్పాటు చేస్తామని త్రీటౌన్ సిఐ పి.శ్రీనివాసరావు చెప్పారు. ఆటోపై నగరంలో ప్రచారం చేయించారు. వివిధ పండుగలకు, వివిధ అవసరాల నిమిత్తం ఊరు వెళ్ళేవారు సంబంధిత పోలీస్‌స్టేషన్‌కు సమాచారం ఇవ్వాలని సూచించారు. ఆ ఇంటిలో రహస్య కెమెరా ఏర్పాటు చేయడం వల్ల ఎవరైనా దొంగ ప్రవేశిస్తే వెంటనే పోలీసులకు సమాచారం వెళుతుందని అన్నారు. దీనిని వినియోగించుకోవాలని ఆయన సూచించారు.

ఒకే ఇంట్లో.. అర్హులందరికీ పింఛన్లు

» కలెక్టర్ భాస్కర్



తాడేపల్లిగూడెం జన్మభూమి సభలో మాట్లాడుతున్న కలెక్టర్ భాస్కర్, మంత్రి మాణిక్యాలరావు

తాడేపల్లిగూడెం అర్బన్, జనవరి 2: అర్హులైన వారందరికి పెన్షన్లు అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం పనిచేస్తుందని కలెక్టర్ స్పష్టం చేశారు. ఒకే రేషన్‌కార్డులో ఇద్దరు అర్హులున్నా గతంలో పెన్షన్ ఇవ్వడానికి అవకాశం ఉండేది కాదన్నారు. ప్రభుత్వం దృష్టికి వెళ్లడంతో నిబంధనలు సడలించినట్లు కలెక్టర్ వెల్లడించారు. జన్మభూమి 5వ విడత కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని 2వ వార్డులో నిర్వహించిన జన్మభూమి మావూరు కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొన్నారు. కలెక్టర్ మాట్లాడుతూ ఒకే రేషన్‌కార్డులో దివ్యాంగులు, వితంతువు ఇద్దరికీ పింఛన్ ఇచ్చేందుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకుందన్నారు. అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి పింఛన్ అందిస్తామన్నారు.

సంవత్సరంలో 365 రోజులు నిర్వహించాల్సిన పనులపై నివేదికలు తయారు చేసుకోవాలన్నారు. వ్యక్తిత్వ వికాసం, సమాజ వికాశాన్ని పెంచేవిధంగా చర్యలు ఉంటాయన్నారు. పిల్లలు, వృద్ధులను ప్రత్యేక శ్రద్ధతో చూసుకోవాలన్నారు. పిల్లలందరిని చదివించడంతో పాటు, వృద్ధులను అప్యాయతగా చూసుకోవాలన్ని బాధ్యత సంబంధిత కుటుంబ యజమానిపై ఉందని కలెక్టర్ పేర్కొన్నారు. గ్యాస్, విద్యుత్ ఇబ్బందులు లేకుండా ప్రత్యేక ప్రణాళిక రూపొందించామన్నారు. గ్యాస్ కనెక్షన్ల ఇబ్బంది అసలు లేదని, విద్యుత్‌కోసం ఇబ్బందులు పడాల్సిన అవసరం లేదన్నారు. మౌలిక వసతుల కల్పనకు ప్రత్యేక చర్యలు తీసుకున్నట్లు చెప్పారు. సీసీ రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రెయినేజీ, బహిరంగ మలవిసర్జన నిర్మూలనకు ప్రత్యేక చర్యలు తీసుకుంటామన్నారు.



కొయిదా గ్రామంలో జనం లేక వెలవెలబోయిన జన్మభూమి గ్రామసభ

జన్మభూమి బహిష్కరణ

» కొయిదాలో గిరిజన సంఘాలు, ప్రజల నిరసన

వేలేరుపాడు, జనవరి 2 : జన్మభూమి మా ఊరు గ్రామసభకు తొలి రోజే నిరసన సెగ తగిలింది. మండలంలోని కొయిదాలో గిరిజన సంఘాలు, గ్రామ ప్రజలు మూకుమ్మడిగా గ్రామసభను బహిష్కరించారు. మంగళవారం గ్రామసభకు తొలుత జనం భారీగా తరలిరావడంతో అధికారులు ఉత్సాహంగా సభను ప్రారంభించారు. అంతలోనే గిరిజన సంఘాల ఆధ్వర్యంలో ఒక్కసారిగా నిరసనలు ప్రారంభమయ్యాయి. వాల్మీకి, బోయ కులాలను కూడా ఎస్టీ జాబితా లో చేర్చి గిరిజనులకు తీరని అన్యాయం చేస్తున్నారని ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ హోరెత్తించారు. ప్రభుత్వ నిర్ణయానికి నిరసనగా గ్రామసభను బహిష్కరిస్తున్నామంటూ వెళ్లిపోయారు. ప్రజలు కూడా సమస్యలపై అధికారులకు స్పందించడం లేదని వెళ్ళిపోయారు. ప్రత్యేకాధికారి కె.ఆనంద్‌కుమార్, తహసీల్దార్ రవికుమార్, ఎంపీడీవో అపర్ణ గిరిజన సంఘాల నాయకులు, ప్ర జలకు వెళ్ళి నచ్చజెప్పే ప్రయత్నం చేసినా వారు వినలేదు. చివరికి టీడీపీ నాయకులు కొద్ది మందిని గ్రామ సభకు తీసుకురావడంతో కార్యక్రమాన్ని అయిందనిపించారు.

గ్రామసభలు జరగనివ్వం

వాల్మీకి, బోయలను ఎస్టీ జాబితాలో చేర్చే ప్రక్రియను విరమించుకోవాలని గిరిజన సంఘాల డిమాండ్. అప్పటివరకు మండలంలో జన్మభూమి గ్రామసభలు జరగనివ్వమని నాయకులు సీతారామయ్య, మాధవ రెడ్డి, చిట్టిబాబు హెచ్చరించారు.

ఒకే చోట.. రెండు సభలు..

(తాడేపల్లిగూడెం-ఆంధ్రజ్యోతి)

తాడేపల్లిగూడెం నియోజకవర్గంలో జన్మభూమి సభల్లో విశేషం చోటు చేసుకుంది. ఒకే గ్రామంలో, వార్డులో రెండు పర్యాయాలు జన్మభూమి కార్యక్రమాలు నిర్వహించనున్నారు. అధికారులు వారే.. హాజరైన ప్రజలు వారే. ప్రజాప్రతినిధులే వేర్వేరు. తాడేపల్లిగూడెం నియోజకవర్గంలో తెలుగుదేశం, బీజేపీ మధ్య విభేధాల నేపథ్యం జన్మభూమి సభల్లోనూ కనిపించింది. ఎవరికి వారే కార్యక్రమాలు నిర్వహించారు. తాడేపల్లిగూడెం ఒకటో వార్డులో మునిసిపల్ చైర్మన్ బొలిశెట్టి శ్రీనివాస్ ఆధ్వర్యంలో జన్మభూమి సభ నిర్వహిస్తున్నారు అదే సమయంలో రెండో వార్డులో మంత్రి మాణిక్యాలరావు హాజరై జన్మభూమి కార్యక్రమాన్ని నిర్వహించి వెళ్లిపోయారు. తర్వాత మున్సిపల్ చైర్మన్ బొలిశెట్టి శ్రీనివాస్ మరోసారి జన్మభూమి కార్యక్రమాన్ని నిర్వహించారు. తాడేపల్లిగూడెం రూరల్ మండలంలో నందమూరులో కూడా అదే పరిస్థితి. జడ్పీ చైర్మన్ ముళ్లపూడి బాపిరాజు జన్మభూమి కార్యక్రమాన్ని ముగించుకుని మారంపల్లి వెళ్లిపోయారు. తర్వాత మంత్రి మాణిక్యాలరావు అక్కడే మరోసారి జన్మభూమి సభ నిర్వహించారు. పెంటపాడు మండలం మీనవల్లూరులో ముందుగా జడ్పీ చైర్మన్ బాపిరాజు జన్మభూమి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆ తర్వాత మంత్రి మాణిక్యాలరావు అదే గ్రామానికి మచ్చి మరోపర్యాయం సభను నిర్వహించారు. ఇలా మూడు చోట్లు రెండు పర్యాయాలు జన్మభూమి సభలు నిర్వహించారు.



దొంగరావిపాలెం జన్మభూమి సభలో ప్రసంగిస్తున్న మంత్రి పితాని

యువతకు ఉపాధి

» దొంగరావిపాలెం గ్రామసభలో మంత్రి పితాని

పెనుగొండ, జనవరి 2 : దొంగరావిపాలెం ఏటిగట్టుపక్కన పర్యాటక కేంద్రం ఏర్పాటు చేశాం. స్థానిక యువతకే అందులో ఉద్యోగాలు ఇస్తారు. కావల్సినవారు సంప్రదించాలని మంత్రి పితాని సత్యనారాయణ గ్రామసభలో ప్రకటించారు. పెనుగొండ మండలంలో దొంగరావిపాలెంలో మంగళవారం నిర్వహించిన జన్మభూమి- మీ ఊరు కార్యక్రమంలో మంత్రి పితాని సత్యనారాయణ ప్రసంగించారు. దొంగరావిపాలెం గ్రామం నుంచి కాలువపై లారీలు వెళ్లేలా వంతెన వేయిస్తానని హామీ ఇచ్చారు. ఏటిగట్టుపై లోడులారీలు తిరగకుండా చర్యలు తీసుకోవాలన్న సర్పంచ్ పమ్మి సూచనపై స్పందించిన పితాని తగిన చర్యలు తీసుకుంటామన్నారు. నిర్మాణంలో ఉన్న పంచాయతీ భవనాన్ని నెలలో పూర్తి చేయాలని కాంట్రాక్టర్‌ను మంత్రి ఆదేశించారు. నాబార్డులో రోడ్డు, డ్రైయిన్ వేయించానని, డ్రైయిన్‌పై ప్లేట్లు పంచాయతీ నిధులతో పూర్తి చేయాలని సూచించారు.

జన్మభూమి కార్యక్రమాలకు

కళాశాల విద్యార్థులను తీసుకువెళ్లొద్దు

ఏలూరు ఎడ్యుకేషన్, జనవరి 2: జన్మభూమి-మాఊరు కార్యక్రమాలకు ప్రభుత్వ, ఎయిడెడ్ కళాశాలల విద్యార్థులను తీసుకువెళ్ళేందుకు అనుమతిస్తూ ఇంటర్మీడియట్ విద్యామండలి ఉత్తర్వులు జారీచేయడంపై పీడీఎస్‌యూ నాయకులు అభ్యంతరం వ్యక్తం చేశారు. సంఘ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్.రామ్మోహన్ మాట్లాడుతూ వార్షిక పరీక్షలు సమీపిస్తున్న నేపథ్యంలో విద్యార్థులు చదువును పక్కనపెట్టి జన్మభూమి కార్యక్రమాలకు తీసుకువెళ్ళాలని ఉత్తర్వులు జారీచేయడం అన్యాయమన్నారు. ప్రైవేటు, కార్పొరేట్ కళాశాలల్లో మాత్రం బోధన జరుగుతుండగా, ప్రభుత్వ కళాశాలల విద్యార్థులను మాత్రం ప్రభుత్వ ప్రచారానికి వినియోగించుకోవడం ఎంతవరకు సబబని ప్రశ్నించారు. జన్మభూమి కార్యక్రమాలకు విద్యార్థులు దూరంగా ఉండాలని, కళాశాలను వదిలి జన్మభూమికి హాజరుకావాల్సిన అవసరం లేదని విద్యార్థులకు సూచించారు.

8న ముఖ్యమంత్రి రాక

» జన్మభూమికి హాజరు

(ఏలూరు-ఆంధ్రజ్యోతి ప్రతినిధి)

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఈ నెల 8న జిల్లాకు రానున్నారు. అధికారికంగా ఆయన పర్యటన ఖరారైంది. ఏ నియోజకవర్గంలో ఆయన జన్మభూమి-మా ఊరు కార్యక్రమంలో పాల్గొంటారనేది నిర్ధారణ కావాల్సి ఉంది. ఈసారి జరుగుతున్న జన్మభూమి కార్యక్రమంలో జిల్లాకు రావాల్సిందిగా పార్టీ నేతలు ముఖ్యమంత్రిని కోరారు. ఆయన అంగీకరించి తేదీ ఖరారు చేశారు. సోమవారం కావడంతో పోలవరం ప్రాజెక్టును సందర్శించి జన్మభూమిలో పాల్గొంటారా, ఖరారైన జన్మభూమిలోనే తొలుత పాల్గొని పోలవరం వెళ్తారనేది నేడో, రేపో తేలనుంది.

సంక్షిప్తంగా

స్లాస్ పరీక్షలు వాయిదా

ఏలూరు ఎడ్యుకేషన్, జనవరి 2: రాష్ట్రవ్యాప్తంగా అన్ని పాఠశాలల్లో విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను మదింపు చేసేందుకు ఉద్దేశించిన స్టేట్ లెవెల్ ఎచీవ్‌మెంట్ సర్వే-2017 (స్లాస్) పరీక్షలను వాయిదా వేస్తూ పాఠశాల విద్యాశాఖ కమిషనర్ ఉత్తర్వులు జారీచేశారు. విద్యావికాసం కార్యక్రమంలో భాగంగా ఈ నెల 5 నుంచి 8 వరకు నిర్వహించనున్న పరీక్షలను నిర్వహించాల్సి ఉంది. తిరిగి ఎప్పుడు నిర్వహించేది మళ్ళీ తెలియజేస్తారని పీఆర్‌టీయూ సహ అధ్యక్షుడు పి.ఆంజనేయులు తెలిపారు.

నేడు పూలే అవార్డులు

ఏలూరు ఎడ్యుకేషన్, జనవరి 2 : భారతదేశపు తొలి మహిళా ఉపాధ్యాయిని సావిత్రిబాయి పూలే జయంతిని పురస్కరించుకుని జిల్లాస్థాయి ఉత్తమ ఉపాధ్యాయిని పురస్కారాలకు 60 మందిని ఎంపిక చేశారు. బుధవారం జడ్పీ మీటింగ్ హాలులో జరగనున్న అవార్డుల ప్రదానోత్సవం జరుగుతుందని డీఈవో సీవీ.రేణుక తెలిపారు. అవార్డులకు ఎంపికైన ఉపాధ్యాయుల వివరాలు www.deowg.org వెబ్‌సైట్‌లో ఉంచినట్లు డీఈవో తెలిపారు.

28న నృత్య సమ్మేళనం


ఏలూరు కల్చరల్, జనవరి 2: వైఎంహెచ్‌ఎ హాలులో ఈ నెల 28న విశేష సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేసినట్టు గరికపాటి ఆర్ట్స్ థియేటర్ డైరెక్టర్ గరికపాటి కాళిదాసు తెలిపారు. గరికపాటి ఆర్ట్స్ థియేటర్ కార్యక్రమ ఆహ్వాన పత్రికను రామచంద్రరావుపేట వేంకటేశ్వరస్వామి ఆలయంలో ఆవిష్కరించారు. చెన్నైకు చెందిన నాట్యాచారిణి సత్యప్రియా రమణ రూపకల్పన చేసిన సంప్రదాయ నృత్యాలను ఏలూరుకు చెందిన నాట్యాచారిణి బి.స్వర్ణలత గత నెల హైదరాబాదులో జరిగిన అంతర్జాతీయ సదస్సులో ప్రదర్శించారన్నారు. వారిద్దరిని సంస్థ ఆధ్వర్యంలో సన్మానిస్తున్నట్టు తెలిపారు. అనంతరం సత్యప్రియా రమణ శిష్య బృందంతో శ్రీకృష్ణ పారిజాతం కూచిపూడి నృత్యరూపకం ప్రదర్శన నిర్వహిస్తామన్నారు. కార్యక్రమంలో ద్రోణంరాజు వెంకటరమణ, శ్రీవారి ఆలయం కార్యనిర్వహణాధికారి కిషోర్‌కుమార్, ధర్మకర్తలు జంపా సూర్యనారాయణ, పోకూరి కిషన్, ఉంగరాల సత్యనారాయణ, అర్చకులు కె.మారుతీ శ్రీనివాస రామానుజార్యులు, రత్నకమలాంబిక ట్రస్ట్ అధినేత రత్నకమలాంబిక పాల్గొన్నారు.

రేపు లూయిస్ బ్రెయిలీ జయంతి

ఏలూరు రూరల్, జనవరి 2: బ్రెయిలీ లిపి సృష్టికర్త లూయిస్‌బ్రెయిలి 209 జయంతి వేడుకలను గురువారం కలెక్టరేట్‌లో నిర్వహించనున్నారు. ఈ మేరకు విభిన్న ప్రతిభావంతుల సంక్షేమ శాఖ ఏడీ వి.ప్రసాదరావు కార్యక్రమ వివరాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

బీఎస్ఎన్ఎల్ ఉచిత కాలింగ్

ఏలూరు టూటౌన్, జనవరి 2 : బీఎస్ఎన్ఎల్ వినియోగదారులకు ఉచిత నైట్ ఫ్రీకాలింగ్ సమయాలు పెంచినట్లు జీఎం కెఎస్ వరప్రసాద్ తెలిపారు. రాత్రి 10.30 గంటల నుంచి ఉదయం 6 గంటల వరకు, ఆదివారాల్లో రోజంతా ఉచిత అపరిమిత కాల్స్ చేసుకోవచ్చు.



మీరు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయడానికి వెళితే అక్కడ ఓ రోబో మీ కంప్లయిట్‌ను స్వీకరించవచ్చు. షాపింగ్ మాల్‌కు వెళితే అక్కడ కూడా మీకు రోబో పోలీస్ ఎదురుకావచ్చు. ఎలా అంటారా? హైదరాబాద్‌కు చెందిన హెచ్-బోట్స్ అనే స్టార్టప్ సంస్థ రోబో పోలీస్‌ను రూపొందించింది. త్వరలోనే ఈ రోబో పోలీస్ విధుల్లో చేరే అవకాశం ఉంది.

రోబో స్పెషల్ పోలీస్

ఇప్పటి వరకు రోబోలను సినిమాల్లోనే చూశాం. ఇంట్లో పనులు చేసి పెట్టే రోబోలు విదేశాల్లో ఉన్నట్లుగా విన్నాం. కానీ ఒక రోబో పోలీస్ విధులు నిర్వర్తించడం, పబ్లిక్‌కు సహాయపడటం ఇదే మొదటిసారి. అందులోనూ ఈ రోబో తయారయింది హైదరాబాద్‌లోనే. 'హెచ్-బోట్స్' అనే స్టార్టప్ సంస్థ ఈ రోబో పోలీస్‌ను తయారు చేసింది. ఈ రోబో పోలీస్ లా అండ్ ఆర్డర్ మాత్రమే కాదు, ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరిస్తుంది. ఇండియన్ పీనల్ కోడ్(ఐపీసీ) సెక్షన్లన్నీ ఈ రోబోకు తెలుసు. నైలాన్ ప్లాస్టిక్‌తో తయారుచేసిన ఈ రోబోలో ఇంకా ప్రత్యేకతలు చాలా ఉన్నాయి. మల్టీ టచ్ స్క్రీన్, అల్ట్రాసోనిక్, ప్రాక్సిమిటీ, టెంపరేచర్ సెన్సర్లున్నాయి. 24 గంటలు పనిచేసే సామర్థ్యం ఈ రోబో సొంతం. అనుమానితులను గుర్తించడం, మెటల్స్‌ను గుర్తించడం చేస్తుంది. ప్రస్తుతానికి ఇంగ్లీష్ భాషను మాత్రమే గుర్తిస్తుంది. త్వరలోనే తెలుగు, హిందీ భాషలు కూడా గుర్తించేలా చేస్తామని కంపెనీ ప్రతినిధులు అంటున్నారు.

ఎక్కడైనా విధులకు సై!

ఈ రోబో తనకు తానుగా కదులుతుంది. ప్రజలను గుర్తిస్తుంది. ఫిర్యాదులను స్వీకరిస్తుంది. బాంబులను గుర్తిస్తుంది. ప్రజలు వేసే ప్రశ్నలకు సమాధానాలు ఇస్తుంది. ఇన్‌బిల్ట్‌గా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌ను కలిగి ఉంటుందీ రోబో. మాల్స్, రైల్వే స్టేషన్లు, స్ట్రీట్స్, ఎయిర్‌పోర్టుల్లో... ఈ రోబో పోలీస్ అవసరం ఎక్కువగా ఉంటుంది. ఇది అత్యవసర సమయాల్లో పోలీస్ సైరన్ కూడా చేస్తుంది. ఆటోమెటిక్ ఛార్జింగ్ డాక్ స్టేషన్‌ను కలిగి ఉంటుంది. ఇండోర్, అవుట్‌డోర్‌లలో ఎక్కడైనా రోబో సమర్థంగా విధులు నిర్వరిస్తుంది. 'షి'టీమ్స్‌కు సహాయపడుతుంది. రోబోకు కెమెరాలుంటాయి. కావాలనుకున్నప్పుడు లైవ్ వీడియో స్ట్రీమ్‌గా మార్చుకుని చుట్టుపక్కల పరిస్థితులను గమనించవచ్చు. ఆరు భాషల్లో మాట్లాడే సామర్థ్యం ఉంది. ఇంగ్లీష్ ఇన్‌బిల్ట్‌గా ఉంటుంది. ప్రాంతీయ భాషలు టెస్టింగ్ దశలో ఉన్నాయి. ముందుగా హైదరాబాద్‌లో ఈ రోబో పోలీస్‌ను ప్రవేశపెడతారు. తరువాత దేశంలోని అన్ని నగరాల్లో ప్రవేశపెట్టే ఆలోచనలో ఉన్నారు.

రోబో ఎత్తు : 5 అడుగుల 4 అంగుళాలు
బరువు : 43 కేజీలు





పద్యం


చిత్త శుద్ధి కలిగి చేసిన పుణ్యంబు
కొంచెమైన నదియు కొదువ కాదు
విత్తనంబు మర్రివృక్షంబునకు నెంత
విశ్వదాభిరామ వినురవేమ

భావం : మనసు పెట్టి చేస్తే ఏ చిన్న పనైనా సత్ఫలితాలనిస్తుంది. మనసు దానిమీద లేకపోతే అది ఫలించదు. మర్రిచెట్టు విత్తనము ఎంతో చిన్నది అయినా ఎంతో పెద్ద చెట్టయి విస్తరిస్తుంది. కాబట్టి ఏ పనైనా మనసారా చేయమని భావము.


నోరు తిరుగుతోందా?

If two witches would watch two watches, which witch would watch which watch?

చుక్కలు కలపండి



బొమ్మ గీయండి



జంతర్‌మంతర్

ఈ కింది పదాలను సరిచేయండి

1. నార్అథ్మ ▶ ....
2. ర్నాకేదాథ్ ▶ ....
3. నాద్రీథ్బ ▶ ....
4. అథ్మనార్ ▶ ....

జంబ్లింగ్ వర్డ్స్

ఈ కింది పదాలను సరిచేయండి

1. gyoa ▶ ....
2. utsolion ▶ ....
3. blpromes ▶ ....
4. eexircse ▶ ....

జవాబులు

పొడుపు కథ : దీపం,
జంతర్‌మంతర్:
1. అమర్‌నాథ్ 2. కేదార్‌నాథ్
3. బద్రీనాథ్ 4. అమర్‌నాథ్
జంబ్లింగ్ వర్డ్స్
1. yoga 2. solution
3. problems 4. exercise

పొడుపు కథ

ఇల్లంతా వెలుగు,
బల్లకింద చీకటి

మంచి మాట

మానసిక ప్రశాంతత ఉంటే అన్ని సంపదలూ ఉన్నట్టే!

మీకు తెలుసా?

1) శరీరంలో అతి చిన్న ఎముక చెవిలో ఉంటుంది.
2) మనిషి పాదంలో 26 ఎముకలుంటాయి.

ఒకటికి మూడు

చిత్రంలో కనిపిస్తున్న జంతువును తెలుగు, ఇంగ్లీష్, హిందీ భాషల్లో ఏమంటారంటే..!

1.ఎలుగుబంటి
2.BEAR
3. भालू



ఈ చిత్రంలో గల 5 తేడాలను కనుక్కోండి



రాజకీయ రణం

- వివాదంలో ఎక్సైజ్ మంత్రి జవహర్
- కొవ్వూరులో ర్యాలీల హోరు
- టీడీపీలో కొత్త కుంపట్లు
- గూడెంలో వాళ్లిద్దరిదీ గొడవే
- జన్మభూమి గ్రామసభల్లో రచ్చ
- కోటలో మాగంటి మార్కు
- పార్టీ పెద్దలకు ఎమ్మెల్యే సుజాత ఫిర్యాదు

(ఏలూరు-ఆంధ్రజ్యోతి ప్రతినిధి): రాజకీయాల్లో తొలిసారి ప్రవేశించి, రాష్ట్ర మంత్రి స్థాయికి ఎదిగిన కె.ఎస్.జవహర్‌కు కొవ్వూరు నియోజకవర్గంలో కొత్త అనుభవం ఎదురైంది. అదికూడా సొంత పార్టీ నుంచే. చాలాకాలంగా నాలుగు గోడల మధ్య నడుస్తున్న వివాదం కాస్తా మంగళవారం వీధులకెక్కింది. ఆఖరుకి పోలీస్ స్టేషన్‌లో తమ్ముళ్లు ఫిర్యాదు చేసే వరకు వెళ్ళింది. రాజకీయ వివాదం భగ్గుమంది. పార్టీ వర్గీయులే రెండుగా చీలారు. మంత్రి జవహర్‌కు అనుకూల, వ్యతిరేకంగా ర్యాలీలు జరిగాయి. మధ్యాహ్నం నుంచి సాయంత్రం వరకు బహిరంగ బల ప్రదర్శన జరిగింది. మంత్రి ఒకవైపు జన్మభూమిలో పాల్గొంటుండగానే కొవ్వూరు వేదికగా ఇదంతా సాగింది. అత్యంత వివాదరహితుడిగా వున్న మంత్రి జవహర్‌తో కొందరు చాలా కాలం నుంచి విభేదిస్తున్నారు. కొన్ని విషయాల్లో సర్దుకుపోయే ప్రయత్నం జరిగినా గడపగడపకు తెలుగుదేశం కార్యక్రమం జరిగినప్పుడు వివాదం రాజుకుంది. చాగల్లు జడ్పీటీసీ విక్రమాదిత్యకు, మంత్రి జవహర్‌కు మధ్య కొంత అగాధం ఏర్పడింది. దీనిని పూడ్చేందుకు క్షేత్రస్థాయిలో పెద్దగా జరిగిన ప్రయత్నాలంటూ ఏమీలేవు. కాని మంత్రి జవహర్‌పై కొందరు సోషల్ మీడియా వేదికగా అసభ్యకర పోస్టింగ్‌లు చేసినట్టు గత నెలలోనే పోలీసులకు ఫిర్యాదు అందింది. దీనికి బాధ్యులైన ఇద్దరిని కర్నూలులో పోలీసులు అరెస్టు చేశారు. అరెస్టైన వారిలో ఒకరు తాజాగా మంత్రి జవహర్, ఆయన వర్గీయులు తమను పిలిపించి చేయి చేసుకున్నారంటూ మంగళవారం కొవ్వూరు స్టేషన్‌లో ఫిర్యాదుచేశారు. ఆయనపై చర్యలు తీసుకోవాల్సిందిగా అభ్యర్థించారు. దీంతో వివాదం ఒక్కసారిగా భగ్గుమంది. మంత్రికి అనుకూలంగా, వ్యతిరేకంగా పెద్దఎత్తున టీడీపీ కార్యకర్తలు ర్యాలీలు చేశారు. ఎవరికి వారు సమర్థించుకున్నారు. కాని పార్టీ ప్రతిష్ట మాత్రం రోడ్డెక్కింది. అసలు మంత్రి హోదాలో జవహర్ ఇలాంటి వ్యవహారాల్లో తలదూర్చరని, కావాలని చేస్తున్న, ఒక వ్యక్తి ప్రేరేపిత కుట్రతో జరుగుతున్నదే ఇదంతా అంటూ జవహర్ అనుచర వర్గం యావత్తు మండిపడింది. దీనిపై మంత్రి సైతం.. ఇది కొందరి చూసి ఓర్వలేనితనం. కావాలని పనిగట్టుకుని పార్టీని వీధికెక్కించే ప్రయత్నం. సంబంధం లేకపోయినా లేనిపోని వివాదాలు మోపి రచ్చ చేయాలనుకుంటున్నారు.. అంటూ వ్యాఖ్యలు చేశారు. ఇదంతా పార్టీ అధిష్టానం దృష్టికి వెళ్ళింది. పూర్వాపరాలను ఆరా తీసింది. కొవ్వూరులో జరుగుతున్న వివాదంలో ఏ స్థాయి నేతల పాత్ర ఉందో కూడా నిర్ధారించే ప్రయత్నం చేస్తున్నారు. ప్రశాంతంగా ఉన్న కొవ్వూరులో ఈ అలజడి మిగతా నేతలను గుక్కతిప్పుకోనీయకుండా చేసింది.

కోటలో మాగంటి మార్కు:

తాను ఢిల్లీ వెళ్ళాల్సిన విమాన ప్రయాణం కాస్తా తప్పిపోవడంతో ఎంపీ మాగంటి బాబు జన్మభూమి-మా ఊరు కార్యక్రమంలో పాల్గొనాలని తీసుకున్న నిర్ణయం కాస్తా వివాదంలో పడింది. ఈ మధ్యకాలంలో ఎంపీ మాగంటి బాబు, చింతలపూడి ఎమ్మెల్యే, మాజీ మంత్రి పీతల సుజాత మధ్య ఉన్న అంతర్గత తగవు కాస్తా మళ్లీ ఈ దెబ్బతో తోడిపోసినట్టైంది. యధావిధిగా షెడ్యూల్ ప్రకారం కామవరపుకోటలో జరిగే జన్మభూమి సభకు మంగళవారం ఉదయం ఆయన హాజరయ్యారు. స్థానిక ఎంపీపీ లేకపోవడంతో పిలిపించి గ్రామసభ నిర్వహించేందుకు ప్రయత్నించారు. అధికారులు నిండుగా ఉన్న గ్రామసభకు ఆయన హాజరయ్యారు. ఇదేక్రమంలో ఎమ్మెల్యే పీతల సుజాత జంగారెడ్డిగూడెంలో జరుగుతున్న జన్మభూమి కార్యక్రమంలో ఉన్నారు. ఆమెకు ఎంపీ రాకను చేరవేసే ప్రయత్నం చేశారు. తనకు సమాచారం లేకుండా, కనీసం ముందస్తుగా ఒక్క మాటైనా చెప్పకుండా ఎంపీ మాగంటి బాబు గ్రామసభకు ఎలా హాజరవుతారంటూ పీతల సుజాత ఒక్కసారిగా మండిపడ్డారు. ఈ మధ్యకాలంలో చింతలపూడి రాజకీయ వివాదం సద్దుమణుగుతున్న నేపథ్యంలో పుండు మీద కారం అన్నట్టుగా ఎంపీ వ్యవహరిస్తారా అంటూ ఆమె ఆగ్రహం చెందారు. ఎంపీ మాగంటి బాబుపై ఆమె నేరుగా ఇన్‌చార్జి మంత్రి పుల్లారావు, పార్టీ సమన్వయకర్త జనార్దన్, మంత్రి పితాని సత్యనారాయణలకు ఫిర్యాదుచేశారు. మొదటి నుంచి చింతలపూడి నియోజకవర్గంలో ఇదే జరుగుతుందని, ఈ మధ్యనే అంతా ఒక కొలిక్కి వచ్చిన నేపథ్యంలో రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తారా అంటూ మాగంటినుద్దేశించి సుజాత పార్టీ పెద్దలకు వివరించే సమయంలో గట్టిగా నిలదీసే ప్రయత్నం చేశారు. ఈ వివాదానికి ఎంపీ మాగంటి ఆధ్యుడని ఎమ్మెల్యే భావిస్తున్నారు. కాని షెడ్యూల్ ప్రకారం జరుగుతున్న గ్రామసభలకు ఎంపీ ఎక్కడైనా హాజరుకావచ్చని, ఇది కావాలని సృష్టిస్తున్న వివాదంగా మాగంటి వర్గీయులు భావిస్తున్నారు.

గూడెంలో తూర్పు, పడమరలు

గడచిన మూడేళ్ళుగా మంత్రి మాణిక్యాలరావు, జడ్పీ చైర్మన్ బాపిరాజు మధ్య నడుస్తున్న వివాదం జన్మభూమి గ్రామసభలోనూ మళ్ళీ ఆవిష్కృతమైంది. ఎవరు గొప్ప.. ఎవరు చిన్న.. అనే రెండు మాటలే టీడీపీ, బీజేపీల మధ్య గూడెంలో రచ్చకెక్కుతున్నాయి. ప్రొటోకాల్ వివాదాలను సృష్టిస్తున్నాయి. పార్టీల్లో స్నేహపూర్వక భావన ఇక్కడ బలహీనపడింది. ఈ నేపథ్యంలోనే మంగళవారం ప్రారంభమైన జన్మభూమి-మా ఊరు కార్యక్రమంలోను ఎవరి 'దారి' వారు చూసుకున్నారు. గ్రామసభలు నిర్వహించే అధికార యంత్రాంగం ఒక్కసారిగా విస్తుపోయింది. చేసేది లేక ఒకే గ్రామసభను రెండుసార్లు నిర్వహించాల్సి వచ్చింది. రాష్ట్రంలోనే ఇలాంటి సీన్లు మరెక్కడా లేవు. తాడేపల్లిగూడెం, నందమూరు, పెంటపాడు మండలాల్లో జరిగిన మూడు గ్రామసభలకు పైడికొండల మాణిక్యాలరావు మంత్రి హోదాలోనే హాజరయ్యారు. ఈ నేపథ్యంలో అధికారులు అప్రమత్తమై వ్యవహరించారు. కాని ఇదే సందర్భంలో జడ్పీ చైర్మన్ బాపిరాజు ఓ అడుగు ముందుకువేశారు. ఆయన కూడా ఇదే స్థాయిలో గ్రామసభలకు హాజరయ్యారు. ఒకరు తరువాత ఒకరు గ్రామసభలకు హాజరు కావడం, అలా జరిగి తీరాల్సిందేనని హుకుం జారీ చేయడంతో అధికారులు తలలు పట్టుకున్నారు. ఎవరి బలం వాళ్లదే.. ఎవరి దర్పం వారిదే అన్నట్టుగానే గ్రామసభలు జరిగాయి. ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు ఈ మూడు గ్రామసభలను విడివిడిగా నిర్వహించిన అధికారులు ఆ తరువాత ఊపిరి పీల్చుకున్నారు. కాని వీరి వెనుక ఉన్న బీజేపీ, టీడీపీ కార్యకర్తలు ఎవరంతట వారే అన్నట్టు వ్యవహరించారు. వీరిద్దరి మధ్య ఉన్న వివాదాన్ని వారం రోజుల్లో పరిష్కరించే దిశగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఈ మధ్యనే ఒక నిర్ణయానికి వచ్చిన నేపథ్యంలోనే గ్రామసభల్లో ఇద్దరు నేతలు విడివిడిగా పాల్గొనడం, ఇదంతా వివాదాస్పదం కావడం రాజకీయ పరంగా బీజేపీ-టీడీపీ మధ్య ఉన్న తాజా పరిణామాలకు కేంద్ర బిందువుగా మారింది. ఈ విషయంపై రెండు పార్టీలు తర్జన భర్జన పడ్డాయి. ఎవరి చర్యను వారు సమర్థించుకున్నారు. మరో తొమ్మిది రోజులపాటు కొనసాగాల్సి ఉన్న జన్మభూమి గ్రామసభలపై ఈ ప్రభావం పడుతుందా, లేకుంటే నేటితో సర్దుకుంటుందా అనేది తేలనుంది.

మున్సిపాలిటీల్లో మాయాజాలం

- ఆన్‌లైన్‌లోనే పన్ను మార్పిడి
- తమకు తెలియదంటున్న మున్సిపల్ సిబ్బంది
- వెలుగులోకి వస్తున్న సైబర్ నేరాలు
- తాడేపల్లిగూడెంలో ఘటనతో వెలుగుచూస్తున్న వైనం

(తాడేపల్లిగూడెం-ఆంధ్రజ్యోతి) ఆన్‌లైన్ సేవల ద్వారా అక్రమాలు అరికట్టవచ్చని ప్రభుత్వం భావిస్తోంది. దీనిలో భాగంగా ప్రతిశాఖలోనూ ఆన్‌లైన్ విధానాన్ని అమలు చేస్తోంది. మున్సిపాలిటీల్లోనూ అన్ని సేవలు ఆన్‌లైన్ అయిపోతున్నాయి. తాజాగా అవే ఆన్‌లైన్ సేవల్లో అక్రమాలు వెలుగుచూస్తున్నాయి. తాడేపల్లిగూడెం పురపాలక సంఘంలో ఆన్‌లైన్‌లోనే పన్ను పేరు మార్పిడి జరిగిన విషయం కౌన్సిల్ సమావేశంలో వెలుగులోకి వచ్చింది. ఓ కౌన్సిలర్ ఈ బండారాన్ని బయట పెట్టారు. ఇదే వాస్తవమైతే అన్ని మున్సిపాలిటీల్లోనూ ఇటువంటి దందా జరిగే అవకాశం ఉంది. తాడేపల్లిగూడెంలోనే విమానాశ్రయ భూములు అత్యధికంగా ఆక్రమణకు గురై ఇళ్ల నిర్మాణాలు జరిగాయి. దాదాపు వంద ఎకరాల్లో నివాసాలు వెలిశాయి. వాటన్నింటినీ క్రమబద్ధీకరించి పట్టాలు ఇస్తామని రాష్ట్ర ప్రభుత్వం హామీ ఇచ్చింది. రాష్ట్ర వ్యాప్తంగా 100 గజాల వరకు ఉచితంగా క్రమబద్ధీకరిస్తామని, ఆపైన 500 గజాల వరకు నామమాత్రపు రుసుముతో క్రమబద్ధీకరించి పట్టాలు ఇచ్చేందుకు జీవో విడుదల చేసింది. తాడేపల్లిగూడెంలో అత్యధికంగా అక్రమాలు ఉండడంతో ఆన్‌లైన్‌లో పన్ను మార్పిడి మతలబులు ఎక్కువగా జరిగేందుకు అవకాశం ఉంది.

రిజిస్ట్రేషన్ ఇళ్లకు మాత్రమే పన్ను వేస్తున్నాం..

వాస్తవానికి తాడేపల్లిగూడెం పట్టణంలోని విమానాశ్రయ భూముల్లో నివాసితులకు పన్ను పేరు మార్పిడి విషయంలో సిబ్బంది చర్యలు తీసుకోవడం లేదు. రిజిస్ట్రేషన్ అయిన ఇళ్లకు మాత్రమే పన్ను వేస్తామని స్పష్టం చేస్తున్నారు. విమానాశ్రయ భూముల్లో రిజిస్ట్రేషన్‌లు లేవు. దాంతో పన్ను పేరు మార్పిడికి అవకాశం లేదని,. ఆన్‌లైన్‌లో అది కుదరదని రెవెన్యూ సిబ్బంది చెబుతూ వచ్చారు. పన్ను పేరు మార్పిడి చేయాలంటే అవసరమైన డాక్యుమెంట్‌లు ఉండాలన్నారు. మున్సిపల్ కౌన్సిల్ పదే పదే చెప్పినా ససేమిరా అన్నారు. తుదకు బయట వ్యక్తులు ఆన్‌లైన్‌లో పన్ను పేరు మార్చేసుకున్నారు. మున్సిపల్ ఆన్‌లైన్ సాఫ్ట్‌వేర్‌లోనూ పేరు మారిపోయింది. ఇదెలా సాధ్యమైందని కౌన్సిల్ సమావేశంలో కౌన్సిలర్ నిలదీయడంతో అంతా అవాక్కయ్యారు. రెవెన్యూ సిబ్బంది సైతం కొద్దిసేపు నోరెళ్లబెట్టారు. ఇటు ప్రజాప్రతినిధులకు, అటు నివాసితులు మున్సిపల్ రెవెన్యూ కార్యాలయం చుట్టూ తిరిగినా పనయ్యేదికాదు. దస్తావేజు ఉంటేనే పన్ను పేరు మారుతుందని చెబుతూ వచ్చారు. అన్నింటికీ నిబంధనలు పేరే చెప్పుకొచ్చారు. ప్రస్తుతం ఇంటి పన్నుతో సహా పేరు మార్పిడి కూడా డిజటలైజేషన్ చేశారు. అది మార్పు చేయాలంటే డిజిటలైజేషన్ విధానం రాష్ట్రానికి సంబంధించి హైదరాబాద్‌లోనే కొనసాగుతోంది. అదికూడా ప్రయివేటు వ్యక్తులకు ఆ బాధ్యతను అప్పగించారు. గతంలో ఆంధ్రప్రదేశ్ టెక్నాలజీస్ సర్వీసెస్ శాఖ చూసుకునేది. ప్రభుత్వ సిబ్బంది మార్పులు చేర్పులు చేసేవారు. ఈ విషయమై మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ సంప్రదిస్తే బయట వ్యక్తుల ప్రమేయంతో జరిగే అవకాశం లేదని తాడేపల్లిగూడెం మున్సిపాలిటీకి స్పష్టం చేశారు. బయట వ్యక్తుల ప్రమేయంతోనే పన్ను పేరు మార్పిడి జరిగితే అన్ని పురపాలక సంఘాల్లోనూ ఇటువంటి దందా కొనసాగే అవకాశం ఉంటుంది.

పన్ను రశీదు ఉంటేనే క్రమబద్ధీకరణ..

తాడేపల్లిగూడెం పురపాలక సంఘ పరిధిలో విమానాశ్రయ భూముల్లో ఇళ్ల నిర్మాణాలు అత్యధికంగా చోటు చేసుకున్నాయి. ఇటీవల కొత్తగా ఇళ్ల నిర్మాణాలు చేపడతున్నారు. వారందరికీ పన్ను రశీదు ఉంటేనే ప్రభుత్వం క్రమబద్ధీకరణకు అర్హులవుతారు. ఇటీవల కాలంలో విమానాశ్రయ భూముల్లో అనధికార క్రయవిక్రయాలు జరుగుతున్నాయి. రిజిస్ట్రేషన్‌లు జరగడంలేదు. ప్రయివేటు అగ్రిమెంట్‌లు కుదుర్చుకుంటున్నారు. విమానాశ్రయ భూముల్లో ఇల్లు కొనుగోలు చేసుకున్నవారు. తమ పేరుతో పన్ను మార్పిడి చేసుకోవడానికి మున్సిపాలిటీకి వెళితే చుక్కెదరవుతోంది. పాత వ్యక్తి పేరుతోనే పన్ను చెల్లించే పరిస్థితి నెలకొంటోంది. సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాల్లో రిజిస్ట్రేషన్ దస్తావేజు ఉంటేనే పన్ను మారుస్తామని మున్సిపల్ సిబ్బంది చెబుతున్నారు. ప్రభుత్వ స్థలాల్లో ఇళ్లు నిర్మించుకుంటే 500 గజాల వరకు క్రమబద్ధీకరించి పట్టాలు ఇస్తామని ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడంతో విమానాశ్రయ భూముల నివాసితులు అప్రమత్తమయ్యారు. తమపేరుతో పన్ను మార్పిడి చేసుకోవడానికి అపసోపాలు పడుతున్నారు. ఈ క్రమంలోనే బయట వ్యక్తులు ఆన్‌లైన్‌లో పన్ను మార్చుకోగలిగారు. ఈ విషయంలో పెద్దమొత్తంలోనే చేతులు మారే అవకాశం ఉందన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

డీఎంఏ విచారణ కోరతాం

రెవెన్యూ సిబ్బంది తమ ప్రమేయం లేదని చెబుతున్నారు. డీఎంఏను సంప్రదిస్తే వారి స్థాయిలో జరిగేందుకు వీలులేదని స్పష్టం చేస్తున్నారు. బయట వ్యక్తులు ఆన్‌లైన్‌లో పేరు మార్పిడి చేసుకోవడం చూస్తుంటే ఇది అన్ని పట్టణాల్లోనే జరిగే అవకాశం ఉంది. లేదంటే మున్సిపల్ సిబ్బంది ప్రమేయంతోనే జరగాలి. ఏదైనా డైరెక్టరేట్ ఆఫ్ మున్సిపాలిటీ దర్యాప్తు కోరతాం. అప్పుడే నిజానిజాలు వెలుగులోకి వస్తాయి. **- ఇన్‌చార్జి కమిషనర్ బ్రహ్మాజీ**

జన్మభూమి ఆరంభం

- తొలిరోజు సక్సెస్
- అక్కడక్కడ ఆటంకం

(ఏలూరు-ఆంధ్రజ్యోతి ప్రతినిధి)

మీ సంతృప్తే అంతిమ ధ్యేయం
- మంత్రి పైడికొండల మాణిక్యాలరావు

మీ సంతృప్తే అంతిమ ధ్యేయం. యనభై శాతం వరకు ప్రభుత్వం మీద మీ సంతృప్తి పెరగాలన్నదే మా అందరి ఆకాంక్ష. మౌలిక వసతులు, పెన్షన్లు, సామాజిక సమస్యలను పరిష్కరించేందుకే మేమంతా సిద్ధం. పారదర్శకమైన అవినీతి రహితమైన పాలనను సీఎం చంద్రబాబు అందిస్తున్నారు.

సంక్షేమమే మార్గం
- మంత్రి కె.ఎస్.జవహర్

పేద ప్రజల సంక్షేమం కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు నిరంతరం కష్టపడుతున్నారు. అనేక పథకాలను ప్రవేశపెట్టారు. అర్హులైన వారికి పించన్లు ఇస్తున్నారు. అవసరమైన వారికి రేషన్‌కార్డులు అందచేస్తున్నారు. వివిధ కార్పొరేషన్ల నుంచి రుణాలు ఇస్తూనే ఉన్నారు. మీ అందరి సౌఖ్యమే మా ముందు ఉన్న ప్రధాన కర్తవ్యం.

పరిశ్రమలు రావాలి
- మంత్రి పితాని సత్యనారాయణ

జిల్లాకు పరిశ్రమలు రావాలి. ఉన్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలి. పరిశ్రమలు వస్తేనే ఉద్యోగాలు పెరుగుతాయి. ఈ విషయం తెలియని ప్రతిపక్ష నేత ఏవేవో మాట్లాడుతున్నారు. ఇది ఏ మాత్రం సరికాదు. పేదలకు మేలు చేకూర్చాలని మేం భావిస్తుంటే అడ్డుకోవడానికి సిద్ధమవుతున్నారు.

జిల్లా వ్యాప్తంగా జన్మభూమి కార్యక్రమం అక్కడక్కడ చిన్న లోటుపాట్లు నడుమ ప్రారంభమైంది. గ్రామసభలకు స్థానికులు నిండుగా హాజరయ్యారు. తొలిరోజునే గ్రామసభల్లో అత్యధికంగా పించన్లు, రేషన్‌కార్డులు, ఇళ్ళు, తాగు, సాగునీటి సమస్య, భూసేకరణ వంటి సమస్యలన్నీ ప్రస్తావనకు వచ్చాయి. మొదటి రోజు సంక్షేమ పథకాలపై అన్ని చోట్ల ప్రజలు సంతృప్తి వ్యక్తం చేశారు. రాష్ట్ర మంత్రులు పితాని సత్యనారాయణ, పైడికొండల మాణిక్యాలరావు, కె.ఎస్.జవహర్‌లతో సహా ఎమ్మెల్యేలంతా జన్మభూమిని నియోజకవర్గాల్లో ప్రారంభించారు. సహకరించి, ఆశీర్వదించాల్సిందిగా అభ్యర్థించారు. నియోజకవర్గాలన్నింటిలోనూ ప్రారంభమైన జన్మభూమికి ప్రజల నుంచి దాదాపు మద్దతు దక్కింది. కాని కొన్ని చోట్ల వివాదాలు తప్పలేదు. బుట్టాయిగూడెం మండలం దొరమామిడిలో జన్మభూమిని వాయిదా వేశారు. వాల్మీకి, బోయ కులస్తులను ఎట్టి పరిస్థితుల్లోనూ ఎస్టీ వర్గీయుల్లో చేర్చరాదంటూ నేరుగా గిరిజనులు పట్టుపట్టారు. గ్రామసభను అడ్డుకున్నారు. చేసేదిలేక గ్రామసభను తాత్కాలికంగా వాయిదాకే అధికారులు మొగ్గు చూపారు. చింతలపూడి మండలం ప్రగడవరంలో కూడా రైతులు చింతలపూడి ఎత్తిపోతల పరిహారంపై గళం విప్పారు. ఒక్కోచోట ఒక్కో రకంగా పరిహారినికి తావులేదని, రైతులందరికీ న్యాయం చేయాల్సిందేనని పట్టుపట్టారు. ఈ విషయంలో తక్షణం తేల్చాలని ఒకానొక దశలో మొండికేసినా తరువాత పరిస్థితి దారికి రావడంతో గ్రామసభను యధావిధిగా నిర్వహించారు. జిల్లా కలెక్టర్ కాటంనేని భాస్కర్ తాడేపల్లిగూడెం పట్టణంలో జరిగిన గ్రామసభకు హాజరయ్యారు.

జన్మభూమి సంక్రాంతి సంబరాలు



జ్యోతి ప్రజ్వలన చేస్తున్న ఎమ్మెల్సీ ఆర్ఎస్ఆర్



భరతనాట్యం చేస్తున్న చిన్నారి







ఘల్లు ఘల్లు గజ్జెల శింగారమా పాటకు జానపద నృత్యాలు చేస్తున్న విద్యార్థినులు

- ఆకట్టుకున్న కళారూపాలు, నృత్య ప్రదర్శన

ఏలూరు కల్చరల్, జనవరి 2: ప్రజలను చైతన్యపర్చడానికి సాంస్కృతిక కార్యక్రమాలు దోహదపడతాయని ఎమ్మెల్సీ రాము సూర్యారావు అన్నారు. జన్మభూమి-మా ఊరు కార్యక్రమంలో భాగంగా సంక్రాంతి సంబరాలు పేరిట భాషా సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో వైఎంహెచ్ఎ హాలులో ఈ నెల 11 వరకు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తారు. ఎమ్మెల్సీ రాము సూర్యారావు మంగళవారం కార్యక్రమాలు ప్రారంభించారు. సంక్షేమ కార్యక్రమాలను కళ్ళకు కట్టినట్టు చెప్పడంలో కళాకారులు కృషి అభినందనీయమన్నారు. కళాప్రదర్శన ద్వారా మానసికోల్లాసాన్ని కల్పించడమే కాకుండా ప్రభుత్వం కళలను పోషించేందుకు ఒక వేదికగా మారిందన్నారు. లలితా కామేశ్వరి నృత్యసదన్ నిర్వాహకురాలు గండికోట ఉష నృత్య బృందం ప్రదర్శించిన కూచిపూడి నాట్యం అలరించింది. యాగాటి వెన్నెల ఎన్. ప్రియాంక, తాటికొండ జయలక్ష్మి, ఎం.భవాని ప్రదర్శించిన కళారూపాలు విశేషంగా ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో సమాచార శాఖ ఏడీ భాస్కర నరసింహం, సాంస్కృతిక కళా ప్రదర్శనల కో-ఆర్డినేటర్ ఎల్.ఆర్.కృష్ణబాబు, వలి, పెదపాటి రామకృష్ణ పాల్గొన్నారు.

జాతీయ వైద్య కమిషన్ బిల్లు ఉపసంహరించుకోవాలి

ఆకివీడు, జనవరి 2 : జాతీయ వైద్య కమిషన్ బిల్లు ఉపసంహరించుకోవాలని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ ఎంవీఎస్.రాజు అన్నారు. మంగళవారం ఆయన విలేకర్లతో మాట్లాడారు. వైద్య విద్య మెరిట్ విద్యార్థులకు అందుబాటులో ఉండాలన్నారు. రెగ్యులేటరీ సంస్థ, మెడికల్ కాలేజీలపై నిరంతరం తనిఖీలు చేయాలన్నారు. ఏ అర్హత ఉంటే ఆ రకమైన వైద్యం చేయాలన్నారు. కార్పొరేట్ ఆస్పత్రులకు ప్రత్యేకమైన చట్టాలుండాలన్నారు. కార్యక్రమంలో కార్యదర్శి డాక్టర్ ఎస్వీ రామరాజు, కోశాధికారి మాధవి ఉన్నారు.

సంక్షిప్తంగా



మూడు నెలలుగా తీసుకోకుంటే..

పింఛన్ రద్దు

ఆకివీడు, జనవరి 2 : అర్హులు పింఛను మూడు నెలలు తీసుకోకపోతే రద్దవుతుందని గ్రామ కార్యదర్శి ఠాగూర్ అన్నారు. మంగళవారం స్థానిక గంగానమ్మ మద్దిరావమ్మ దేవాలయం దగ్గర పింఛన్లు అందజేశారు. ఠాగూర్ మాట్లాడుతూ గ్రామంలో 2,305 పింఛన్లకు గాను రూ.26,60,000లు అందజేస్తున్నామన్నారు. ప్రతీ నెలా మొదటిరోజు గ్రామ పంచాయతీ దగ్గర, 2వ తేదీన మాదివాడ, 3న తీగలదొడ్డి రామాలయం, ధర్మాపురం, 4,5న గ్రామ పంచాయతీ కార్యాలయం దగ్గర ఇవ్వడం, రాని వారికి ఇంటికి వెళ్ళి అందజేస్తున్నామన్నారు. మూడు నెలలు వరుసగా పింఛను తీసుకోకపోతే రద్దవుతుందని మరలా కొత్తగా పింఛనుకు దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుందని ఆయన తెలిపారు. అర్హులైన లబ్ధిదారులు గమనించాలన్నారు.

గుమ్ములూరు, అప్పారావుపేటలో నేడు 'జన్మభూమి-మాఊరు'

ఆకివీడు రూరల్, జనవరి 2 : మండలంలోని గుమ్ములూరు, అప్పారావుపేట గ్రామాల్లో బుధవారం జన్మభూమి-మాఊరు కార్యక్రమం జరుగుతుందని టీడీపీ మండలాధ్యక్షులు, ఏఎంసీ చైర్మన్ మోటుపల్లి రామవరప్రసాద్ తెలిపారు. ఎమ్మెల్యే శివరామరాజు, అధికారులు ఈ కార్యక్రమాలకు హాజరవుతారని తెలిపారు.

ఆకివీడు మండల అధికారుల ఫోన్ నంబర్లు

తహసీల్దార్-వి.నాగార్జునరెడ్డి	- 9491041467
ఎంపీడీవో- నాయిని శ్రీనాథ్	-9493742406
ఎస్ఐ-సుధాకర్‌రెడ్డి	-9440796647
వ్యవసాయాధికారి- నిమ్మల శ్రీనివాసు	-8886612981
ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ- రమేష్‌రాజు	-9100121250
పంచాయతీరాజ్ ఏఈ- శ్రీనివాసరావు	-9848474222
గ్రామ పంచాయతీ కార్యదర్శి- ఎన్.ఠాగూర్	-9391640887
ఎక్సైజ్ సీఐ- జయరామ సతీష్	-9440902440
విద్యుత్ ఏఈ- పి.శ్రీనివాసరావు	-9440812782
డ్రైనేజీ ఏఈ- పాషా	-8143383252
ఇరిగేషన్ ఏఈ-అవధానులు	-9700055336
గృహనిర్మాణశాఖ ఏఈ- గోపాలరాజు	-7093930652
పశుసంవర్ధకశాఖ ఏడీ- కె. సత్యనారాయణ	-9989798754
ఎంఈవో- రవీంద్ర	-9515159401
వైద్యాధికారిణి- మాధవీకళ్యాణి	-9989877475
అగ్నిమాపక శాఖ	- 08816-252099

రైతులకే జిరాయితీ భూములు

ఎమ్మెల్యే శివరామరాజు



పెదకాపవరంలో రేషన్ కార్డులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే శివ

పెదకాపవరం (ఆకివీడు రూరల్), జనవరి 2 : కొల్లేరులోని జిరాయితీ, సొసైటీ భూములను రైతులకు అప్పగించేందుకు ప్రభుత్వం కృషి చేస్తున్నదని ఎమ్మెల్యే శివ అన్నారు. మంగళవారం ఆకివీడు మండలం పెదకాపవరంలో సర్పంచ్ లంబాడి మురళీ వెంకటలక్ష్మీ అధ్యక్షతన జరిగిన జన్మభూమి కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. గత పాలకులు దుర్మార్గంగా కొల్లేరును నాశనం చేసి రైతుల వెన్నుముక విరిచేశారన్నారు. కొల్లేరులోని సొసైటీ, జిరాయితీ భూములు కోల్పోయి రైతులు నానా ఇబ్బందులు పాలయ్యారని అన్నారు. టీడీపీ ప్రభుత్వం వారికి మేలు చేయాలనే తలంపుతో ఉందని అన్నారు. ప్రతి గ్రామంలో మౌలిక వసతులు పెంపొందించడం వల్ల ప్రజలు ఆరోగ్యవంతమైన జీవితాన్ని గడిపేందుకు జన్మభూమి కార్యక్రమం ఉపయోగపడుతుందని ఆయన అన్నారు. రాజ్యసభ సభ్యురాలు తోట సీతారామలక్ష్మీ దత్తత తీసుకోవడంతో గ్రామాభి వృద్ధి వేగవంతంగా జరుగుతుందన్నారు. గ్రామంలో 95 శాతం సీసీ రోడ్ల నిర్మాణం జరిగిందన్నారు. 24 గంటలు విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా చేస్తామన్నారు. ఏఎంసీ చైర్మన్ మోటుపల్లి రామవరప్రసాద్, మండల ప్రత్యేకాధికారి ఆదిశేషు మాట్లాడుతూ సమస్యల పరిష్కారానికి జన్మభూమి కార్యక్రమం ఎంతగానో ఉప యోగపడుతుందన్నారు. 3 రేషన్‌కార్డులు, 141 మంది విద్యార్థులకు రూ.169200 స్కాలర్ షిప్‌లు, 22 పింఛన్లు అందజేసినట్టు డీసీ చైర్మన్ తోట ఏడుకొండలు తెలిపారు. అనంతరం గర్భిణులకు సీమంతం నిర్వహించారు.

ఇంటింటికీ కుళాయిలు.. చినకాపవరంలో నెల రోజుల్లో ఇంటింటికీ కుళాయిలు మంజూరు చేసి నీటి సమస్య లేకుండా చేస్తామని ఎమ్మెల్యే శివ అన్నారు. రూ.10లక్షలతో ఆలం ట్రీట్ మెంట్ ప్లాంట్ నిర్మించి ప్రజలకు సురక్షితమైన మంచినీటిని అందజేస్తా మన్నారు. రానున్న వేసవిలో అండర్ గ్రౌండ్ డ్రెయినేజీ నిర్మిస్తామని తెలిపారు. సర్పంచ్ దారపురెడ్డి కనకయ్య, ఎంపీటీసీ నాతిరెడ్డి ఆదిలక్ష్మీ, జడ్పీటీసీ మన్నె లలితాదేవి, మహిళాసమాఖ్య అధ్యక్షురాలు వడ్డీ రాజ్యలక్ష్మీ, మర్రివాడ వెంకట్రావు, ఎంపీడీవో శ్రీనాథ్ నాయిని, తహసీల్దారు నాగార్జునరెడ్డి, ఎంఈవో రవీంద్ర, తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ అభివృద్ధి కోసమే పెద్ద నోట్ల రద్దు



సదస్సులో మాట్లాడుతున్న సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు జీవీఎల్.నర్శింహరాజు

ఆకివీడు, జనవరి 2 : కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం అభివృద్ధి చెందడానికే ప్రధాని మోదీ పెద్దనోట్లు రద్దు, జీఎస్టీ విధానం ప్రవేశపెట్టారని సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు జీవీఎల్.నర్శింహరాజు ధ్వజమెత్తారు. మంగళవారం స్థానిక వెలంపేట రామాలయం కమ్యూనిటీ హాల్‌లో పెద్దనోట్లు రద్దు,వస్తు సేవా పన్ను నిర్ణయాలపై ప్రజలు, వ్యాపారులు, ప్రభావాలు అనే అంశంపై సదస్సు నిర్వహించారు. నర్శింహరాజు మాట్లాడుతూ బీజేపీ పెద్దలు నల్లధనాన్ని తెల్లధనంగా మార్చుకోవడానికే కేంద్ర ప్రభుత్వం పెద్ద నోట్లు రద్దు చేసిందన్నారు. ఎన్నికలకు ముందు దేశంలో 17.64లక్షల కోట్లు, విదేశాల్లో రూ.75లక్షల కోట్లు నల్లధనం మూలుగుతుందన్నారు.దానిని రప్పించి పేదలకు బ్యాంకు ఖాతాల్లో వేస్తామని జనధన్ అకౌంట్లు ప్రారంభించి నాలుగు వందల రోజులైనా నేటికీ నగదు వేయలేదన్నారు. ఈ విషయాన్ని పక్కదారి పట్టించడానికే పెద్దనోట్లు రద్దు చేశారని ఆయన ఆరోపించారు. నోట్ల రద్దుతో బ్యాంకుల దగ్గర సామాన్యులే నిలబడ్డారు కాని మంత్రులు, పెద్ద పెద్ద ప్రజా ప్రతినిధులు నిలబడలేదన్నారు.. నోట్లరద్దు వల్ల వ్యాపారాలు, పరిశ్రమలు, దెబ్బతినడమే కాకుండా మూతపడ్డాయన్నారు. భారత ఆర్థిక లెక్కల సర్వే ప్రకారం 40లక్షలు మంది ఉపాధి కోల్పోయారన్నారు. ఈ ఏడాది చివరి నాటికి మరో 25లక్షల మంది ఉపాధి కోల్పోయే ప్రమాదముందన్నారు. పెద్దనోట్ల రద్దు, జీఎస్టీ విధానం వల్ల ప్రభుత్వ రంగాలు కూడా నాశనమయ్యాయన్నారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యుడు బొక్కా సత్యనారాయణ, మండల పట్టణ అధ్యక్షుడు తవిటినాయుడు, గేదెల అప్పారావు, సీపీఐ జిల్లా అధ్యక్షుడు సుబ్బరాజు, వినియోగదారుల సంఘం జిల్లా అధ్యక్షుడు బొబ్బిలి బంగారయ్య, సాంఘిక న్యాయవేదిక కన్వీనర్ డీవీ.రమణమూర్తి, తదితరులు ఉన్నారు.

బాబుకు అండగా నిలుద్దాం



జన్మభూమి చర్చాగోష్ఠిలో మాట్లాడుతున్న సర్పంచ్ గణపతి

ఆకివీడు, జనవరి 2 : రాష్ట్ర ప్రగతి మనందరి పురోగతిగా నిలవడానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నిరంతరం కష్టపడుతున్నారని దానికి అందరం అండగా నిలవాలని సర్పంచ్ గొంట్లా గణపతి అన్నారు. మంగళవారం జన్మభూమిపై చర్చాగోష్ఠి సమావేశం స్థానిక పంచాయతీ కార్యాలయంలో నిర్వహించారు. గణపతి మాట్లాడుతూ ప్రజల జీవన ప్రమాణం మరింత మెరుగుపర్చడానికి సీఎం కృషి చేస్తున్నారన్నారు. ఈ జన్మభూమిలో 200లకు పైగా పింఛను, రేషన్ కార్డులు అందజేస్తామన్నారు. రాష్ట్రం ఇబ్బందుల్లో ఉన్న ఇచ్చిన హామీలు ఒక్కొక్కటీ అమలు జరపడమే కాకుండా కొత్త పథకాలు ప్రవేశపెట్టి పేద ప్రజల కడుపులు నింపుతున్నారన్నారు. కార్యక్రమంలో జన్మభూమి కమిటీ సభ్యులు బొల్లా వెంకట్రావు, పొన్నమండ నరసింహారావు, మద్దా నరేష్, కె.కృష్ణకుమారి, పడాల రత్నమణి, కొండల్ మాస్టార్, పంచాయతీ బోర్డు సభ్యుడు అడపా అబ్బులు ఉన్నారు.

నిబంధనలు పాటించకుంటే చర్యలు తప్పవ్

ఆకివీడు, జనవరి 2 : నిబంధనలకు విరుద్ధంగా మోటారు వాహనాలు నడిపిన ఇరవై ఒక్కరిపై కేసు నమోదు చేశామని ఎస్ఐ సుధాకర్‌రెడ్డి తెలిపారు. మంగళవారం స్థానిక పాత బస్టాండ్ సమీపంలో మోటారు సైకిల్ డ్రైవింగ్ తనిఖీలు చేశారు. సుధాకరరెడ్డి మాట్లాడుతూ ప్రమాదాలు నివారించడానికి డీజీపీ ఆదేశాల మేర ప్రతీ రోజు మధ్యాహ్నం నాలుగు నుంచి ఐదు గంటల వరకు తనిఖీలు చేస్తున్నామన్నారు. డ్రైవింగ్ లైసెన్స్‌లు, ట్రిపుల్ డ్రైవింగ్ చేయడం, హెల్మెట్ లేకుండా వాహనాలు నడపడం తదితర వాటిపై కేసులు నమోదు చేసి వివరాలు, సెల్ నెంబర్ తీసుకుని పంపడం జరిగిందన్నారు. కేసులు నమోదు చేసిన వారి సెల్‌లకు సమాచారం పంపిన 15రోజుల్లో మీ సేవలో నగదు చెల్లించాలని లేని పక్షంలో మరోసారి పట్టుబడితే వాహనం స్వాధీనం చేసుకుంటామని హెచ్చరించారు.



ఆర్వో వాటర్ ప్లాంట్ సంపు పనులు పరిశీలిస్తున్న విద్యాకమిటీ చైర్మన్

పూర్వ విద్యార్థుల సహకారంతో

వాటర్ ప్లాంట్

చినకాపవరం (ఆకివీడు రూరల్), జనవరి 2 : తాము చదువుకున్న పాఠశాలకు ఏదో చెయ్యాలనే తలంపుతో పూర్వ విద్యార్థులు పాఠశాలకు ఆర్వో ప్లాంట్‌ను నిర్మాణానికి ముందుకు రావడం అభినందనీయమని విద్యా కమిటీ చైర్మన్ మర్రివాడ వెంకట్రావు అన్నారు. మండలంలోని చినకాపవరం జడ్పీ పాఠశాలలో 1997-98బ్యాచ్‌కు చెందిన పదో తరగతి విద్యార్థులు రూ.2.50లక్షలతో ఆర్వో వాటర్ ప్లాంట్‌ను నిర్మించి ఇస్తున్నారని తెలిపారు. గంటకు 500 లీటర్ల నీటిని అందించే సామర్థ్యం గల వాటర్ ప్లాంటు నిర్మిస్తున్నట్టు తెలిపారు. విద్యార్థులకు సురక్షితమైన మంచినీరు అందించవచ్చునని అన్నారు. ఆ బ్యాచ్ తరుపున వానపల్లి శ్రీనివాస మూర్తి, సోదాబత్తుల బాలాజీ సత్యనారాయణ పనులు పూర్తి చేస్తున్నారని తెలిపారు. వీరిని పూర్వ విద్యార్థులంతా ఆదర్శంగా తీసుకోవాలని ఆయన సూచించారు.

విద్యార్థులకు ఉచిత

నేత్ర వైద్య పరీక్షలు

ఉండి, జనవరి 2 : విద్యలో రాణించడానికి దృష్టి లోపం ఉండకూడదని ఉద్దేశంతో విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి కళ్ళజోళ్ళను అందిస్తున్నట్టు ఉండి లయన్స్ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు భూపతిరాజు హరినాథ్‌రాజు, కాగిత మహంకాళి అన్నారు. మంగళవారం ఉండి, ఎన్ఆర్‌పీ అగ్రహారం, ఉప్పులూరు పాఠశాలలలోని విద్యార్థులకు ఉచిత వైద్య పరీక్షలు చేసి కళ్ళజోళ్లను అందించామన్నారు. కార్యక్రమంలో రుద్రరాజు నరసరాజు, కూనపరాజు రామసూర్యనారాయణ రాజు, కూనపరాజు రామచంద్రరాజులతోపాటు ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

భీమవరం
నియోజకవర్గం

భీమవరం - రూరల్ - వీరవాసరం

పూత అదిరింది..



భీమవరం రూరల్, జనవరి2 : విరబూసిన చెట్లను చూస్తే చూడముచ్చటేస్తుంది. తాడేరు గ్రామంలోని మామిడిచెట్టు విరగపూసింది. అటు వెళ్ళే వారందరూ చెట్టువైపు ఒక లుక్ వేయకుండా వెళ్ళడ లేదు. అబ్బో చెట్టంతా పూసిందంటూ ఆశ్చర్యపోతున్నారు. పూత తీరులోనే కాయలు కాస్తే ఎంత బావుంటుందో అని అనుకుంటున్నారు.

పేదలకు ఆసరాగా ప్రభుత్వ పథకాలు



తాడేరు జన్మభూమి-మాఊరు సభలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే అంజిబాబు

- జన్మభూమిలో ఎమ్మెల్యే అంజిబాబు
- తాడేరు, బేతపూడి, అండలూరు గ్రామాల్లో జన్మభూమి సభలు

భీమవరం రూరల్, జనవరి 2 : పేదలకు సహకారంగా ప్రభుత్వం అనేక పథకాలను తీసుకు వచ్చిందని ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు) అన్నారు. 5వ విడత జన్మభూమి-మాఊరు తాడేరు, బేతపూడి, జొన్నలగరువు గ్రామాల్లో మంగళవారం నిర్వహించారు. ఎమ్మెల్యే అంజి బాబు మాట్లాడుతూ జన్మభూమి ద్వారా అర్హులైన అందరికీ వృద్ధాప్య పింఛన్లు అందుతున్నాయన్నారు. పథకాలు అందరికీ అందాలన్నదే ప్రభుత్వ లక్ష్యమన్నారు.70 ఏళ్ళు పైబడి వుండి ఇప్పటికీ వృద్ధాప్య పెన్షన్ పొందలేని వారికి జన్మభూమి ద్వారా వెనువెంటనే పెన్షన్ అందించే ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. ఏదైనా సమస్యలున్నా, పథకాలు పొందాలనుకున్న వారు జన్మభూమిలో దరఖాస్తు చేసుకోవచ్చునని తెలిపారు.జన్మభూమి నియోజకవర్గ ప్రత్యేక అధికారి కె.సుధీర్ (సెక్రటేరియట్ గవర్నమెంట్ మైన్స్ డిపార్ట్‌మెంట్) మాట్లాడుతూ ఏ సమస్య ఉన్నా దరఖాస్తు రూపేనా ప్రజలు అధికారులకు ఇవ్వాలని, వ్యవసాయ, వైద్యం, వెలుగు, రెవెన్యూ ఇలా గ్రామానికి సంబంధించిన అధికారులందరూ జన్మభూమిలో అందుబాటులో ఉన్నారన్నారు. అనంతరం ఎమ్మెల్యే చేతుల మీదుగా కొత్త రేషన్‌కార్డులను అందించారు. మూడు గ్రామాల జన్మభూమి కార్యక్రమంలో 56 కొత్త రేషన్‌కార్డులు, 16 వృద్ధాప్య పింఛన్లు, ఆరు గృహాల మంజూరు పత్రాలను లబ్ధిదారులకు అందించారు. కార్యక్రమంలో ఎంపీడీవో బండి సుజాత, జడ్పీటీసీ బర్రె విజయ, ఏఎంసీ ఛైర్మన్ కోళ్ళ నాగేశ్వరరావు, ఎంపీడీవో బాలాజీ, తహసీల్దార్ ప్రసాద్, మండల ఇంజనీరింగ్ అధికారి రమేష్‌బాబు,సర్పంచ్‌లు పెంటపాటి నాగేశ్వరరావు, పాకెర్ల కస్తూరి, విప్పర్తి రత్నమ్మ, అధికారులు పాల్గొన్నారు.


అండలూరు జన్మభూమి కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే అంజిబాబు

అర్హులకు సంక్షేమ పథకాలు అందించడమే లక్ష్యం : ఎమ్మెల్యే

అండలూరు (వీరవాసరం, జనవరి2) : సంక్షేమ పథకాలు అర్హులందరికీ అందడం, ప్రజల సమస్యలను తీర్చడమే జన్మభూమి ముఖ్య ఉద్దేశమని భీమవరం ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు అన్నారు. మంగళవారం అండలూరు, నవుడూరు, ఉత్తరపాలెం గ్రామాల్లో నిర్వహించిన సభల్లో ఎమ్మెల్యే అంజిబాబు పాల్గొన్నారు. అండలూరులో త్వరలో 171 మందికి ఇంటిస్థల పట్టాలు ఇవ్వనున్నామని తెలిపారు. రేషన్ దుకాణాల్లోను వేలిముద్ర పడకపోయినా బియ్యం ఇచ్చేలా ఏర్పాట్లు చేశారన్నారు. ఈ సందర్భంగా గర్భిణీలకు సీమంతాలు నిర్వహించారు. కార్యక్రమాల్లో మండల టీడీపీ అధ్యక్ష, కార్యదర్శులు పోలిశెట్టి సత్యనారాయణ (దాసు), పాలా వెంకటేశ్వరరావు, మన్నె శ్రీనివాస్, యరకరాజు వెంకటసుబ్రహ్మణ్యంరాజు, పంజా రామచంద్రయ్య, ఎంపీడీవో జగదాంబ, తహసీల్దార్ ముక్కంటి, జేఈ సుబ్రహ్మణ్యం, వివిధ శాఖల అధికారులు హాజరయ్యారు.

సంక్షిప్తంగా


పీఆర్‌టీయూ డైరీ ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే అంజిబాబు

పీఆర్‌టీయూ డైరీ ఆవిష్కరణ

భీమవరం రూరల్, జనవరి2 : బడి ఈడు పిల్లలందరూ బడిలో ఉండేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు) అన్నారు. మంగళవారం పీఆర్‌టీయూ 2018 డైరీ, కేలండర్‌లను పీఆర్‌టీయూ మండల అధ్యక్షుడు త్రినాధ్ అధ్యక్షతన ఎమ్మెల్యే అంజిబాబు ఆవిష్కరించి మాట్లాడారు. పిల్లలకు నాణ్యమైన విద్యను అందించి ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలని ఉపాధ్యాయులకు సూచించారు. త్రినాధ్ మాట్లాడుతూ 2004 తరువాత నియమితులైన ఉపాధ్యాయ ఉద్యోగులకు గొడ్డలి పెట్టుగా ఉన్న సీపీఎస్‌ను రద్దు చేయడంలో సహకరించాలని కోరారు. పీఆర్‌టీయూ జిల్లా ఉపాధ్యక్షుడు రామకృష్ణ, ప్రధాన కార్యదర్శి రవికుమార్, మండల కోశాధికారి రమేష్‌కుమార్, గౌరవాధ్యక్షుడు చిట్టిబాబు, సభ్యులు జాన్సన్, సత్యనారాయణ, చెన్నకేశు, వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

పార్లమెంట్‌లో ప్రవేశపెట్టిన ఎన్‌ఎంసీ బిల్లు నిలిపివేయాలి

- ప్రైవేటు వైద్యుల ఆందోళన

భీమవరంక్రైం, జనవరి 2 : ఇటీవల పార్లమెంట్‌లో ప్రవేశపెట్టిన వైద్యులకు సంబంధించిన ఎన్‌ఎంసీ బిల్లును నిలుపుదల చేయాలని కోరుతూ నేషనల్ ఐఎంఏ ఆదేశాల మేరకు మంగళవారం భీమవరం ఐఎంఏ శాఖ ఆధ్వర్యంలో బ్లాక్‌డే నిర్వహించారు. భీమవరం ఐఎంఏ అధ్యక్షుడు డాక్టర్ సుంకర మహేష్ మాట్లాడుతూ మెరిట్ విద్యార్థులకు వైద్యవిద్య అందుబాటులో ఉండాలని, విద్యను అంగట్లో సరుకుగా లభ్యమవ్వడం వల్ల వైద్యం కూడా వాణిజ్యమైపోతుందన్నారు. దీని వల్ల సామాన్యుడికి వైద్యం అందుబాటులో ఉండని పరిస్థితి ఏర్పడుతుందని చెప్పారు. ఇటీవల నీతి అయోగ్, 32వ పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ రికమండ్ చేసిన 18-12-2017 కేబినెట్ అనుమతి పొంది 29-12-2017న లోక్‌సభలో ప్రవేశపెట్టబడిన జాతీయ వైద్య కమిషన్ బిల్లు 2017లోని వాస్తవాలు పరిశీలించాలని సూచించారు.ఐఎంఏ అభ్యంతరాలను కూడా పరిశీలించి పార్లమెంట్‌లో ఈ బిల్లుకు వ్యతిరేకంగా గళం విప్పాలని కోరారు. దేశంలో సుమారు ఏడు లక్షల మంది డాక్టర్లతో ఎన్నికై 130 మంది సభ్యులతో పని చేసే ఎంసీఐ భ్రష్టు పట్టి అవినీతిలో కూరుకుపోయిందనే నెపంతో దాని స్థానంలో రాజకీయ పార్టీల చేత నియమింపబడిన 25 మంది నాన్ మెడికల్ వ్యక్తులతో పని చేసే సంస్థను తొలగించాలని కోరారు. ఆందోళనలో ఐఎంఏ కార్యదర్శి డాక్టర్ స్వరాజ్యలక్ష్మి, డాక్టర్ సత్యప్రసాద్, డాక్టర్ వేంపాడు రామకృష్ణంరాజు, డాక్టర్ సోమరాజు, డాక్టర్ గంగాదర్, డాక్టర్ రమణరాజు, డాక్టర్ స్వామి, డాక్టర్ ముదునూరి గోపాలకృష్ణంరాజు, డాక్టర్ రమణకుమార్, డాక్టర్ రజిత, డాక్టర్ శివశంకర్ తదితరులు పాల్గొన్నారు.


బ్లాక్ డే నిర్వహిస్తున్న భీమవరం ప్రైవేట్ ఆసుపత్రుల డాక్టర్లు

పట్టించుకోండి


తెలగవారి వీధిలో సీసీ రహదారి పక్కన మురుగునీరు ప్రవహిస్తున్న దృశ్యం

ఆదమరిస్తే డ్రెయిన్‌లో పడినట్టే..

భీమవరం రూరల్, జనవరి 2 : గునుపూడి ప్రాంతంలోని తెలగ వారి వీధిలో డ్రెయిన్ గొయ్యి చూస్తుంటే రాత్రి సమయాల్లో ప్రమాదాలు తప్పవని అనిపిస్తుంది. సీసీ రోడ్డు పగిలిపోయి ఆ గోతిలో డ్రెయిన్ నీరు ప్రవహించడంతో రాత్రి సమయాల్లో వాహనాలపై వెళ్ళే వారు గాని, పాదచారులు గానీ ఆదమరుపుగా ఉంటే ఆ గోతిలో పడినట్టే. ఎన్నాళ్ళ నుంచో ఇలా ఉంటున్నా అధికారులు పట్టించుకోకపోవడంతో డ్రెయిన్ నీరు ప్రవాహం ఆ ప్రాంత వాసులకు దోమలు పెరిగేలా చేయడంతో పాటు పలు ఇబ్బందులకు గురి చేస్తున్నదని అక్కడి వారు చెబుతున్నారు. దీనిపై అధికారులు దృష్టి పెట్టాల్సిందేనని కోరుతున్నారు.

పింఛన్ కోసం పడిగాపులు

- రెండో తారీఖు దాటినా ఒక్కరికి కూడా అందని పింఛన్లు
- ఆవేదన వ్యక్తం చేస్తున్న వృద్ధులు


పింఛన్ కోసం రోడ్డు బయట ఎదురు చూస్తున్న వృద్ధులు

భీమవరం ఎడ్యుకేషన్, జనవరి 2 : వృద్ధాప్య పింఛన్లు పొందాలంటే గంటల తరబడి నిరీక్షణ తప్పడం లేదు. భోజనాలు లేవు.. ఇచ్చేవారు వచ్చేవరకు ఎంతసేపైనా పడిగాపులు కాయాల్సిందే. ఒకటవ పట్టణంలోని ఆంధ్రాబ్యాంకు దగ్గరలో ఇచ్చే పింఛన్ అధికారి నిర్వాకంతో వృద్ధులకు అవస్థలు తప్పడం లేదు. ఆ ప్రాంతంలో 180 మంది పింఛన్లు పొందాల్సి ఉండగా 2వ తేదీ మంగళవారం మధ్యాహ్నం వరకు ఒక్కరికి కూడా అందలేదు. 1వ తేదీన పడిగాపులు కాసి వెళ్ళిన వృద్ధులు అలాగే రెండవ రోజు కూడా పడిగాపులు తప్పలేదు. ఈ నెలే కాదు కొన్ని నెలలుగా ఇదేవిధంగా పింఛన్ల కోసం గంటల తరబడి వేచి చూడాల్సి వస్తోందని వృద్ధులు చెబుతున్నారు. మెప్మా అధికారిణి పింఛన్లు అందజేయడంలో జాప్యం చేయడంపై వృద్ధులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అయితే పింఛన్లు ఇవ్వడానికి జాప్యానికి కారణమేమిటని ఆ అధికారిని వివరణ అడగ్గా జన్మభూమికి వెళ్ళానని, 1వ తేదీనైతే జన్మభూమి హడావుడిలో ఉండిపోయామని చెప్పారు. అయితే మిగిలిన వార్డుల్లోను, గ్రామాల్లోను 1వ తేదీన 30 శాతం నుంచి 50 శాతం వరకు వృద్ధాప్య పింఛన్లు అందించారు. మరి ఇక్కడ అందించకపోవడానికి జన్మభూమి కారణం చెప్పడం ఎంత వరకు సమంజసమని ప్రశ్నిస్తున్నారు. ఇలా అయితే ఎలా అంటూ వృద్ధులు వాపోతున్నారు.

మాకే ఈ ఇబ్బందులు

సత్యవతి, వృద్ధురాలు



గతంలో అధికారులు పింఛన్లు బాగానే ఇచ్చేవారు. దాంతో ఇబ్బంది ఉండేది కాదు. కొన్ని నెలల నుంచి పింఛన్ ఇచ్చే అధికారి గంటల తరబడి కూర్చోబెట్టడం, సమయానికి రాకపోవడంతో పడిగాపులు కాయాల్సి వస్తోంది. వేరే ప్రాంతాల వారు వెంటనే పింఛన్ పొందుతుంటే మాకు ఈ ఇబ్బందులేంటా అనిపిస్తుంది.

భోజనాలు కూడా చేయడం లేదు

పార్దసారథి, వృద్ధుడు




1వ తేదీ వచ్చినప్పటి నుంచి రోజుల తరబడి పింఛన్ల కోసం తిరగాల్సి వస్తోంది. సమయానికి అధికారి రారు. ఆలస్యమేంటంటే చిరాకులు... పరాకులు. పింఛన్ల కోసం పడిగాపులు కాయాల్సి వస్తోంది. భోజనాలు కూడా చేయకుండానే ఉంటున్నాం. అధికారులు దృష్టిపెడితే బావుంటుంది.

భీమవరం , జనవరి 2 : మాఊరు-జన్మభూమి కార్యక్రమం 5వ వార్డులో ఉదయం 9 గంటలకు బందరు వీర్రాజు మునిసిపల్ ఎలిమెంటరీ పాఠశాల, నర్సయ్యఅగ్రహారంలో మొదలవుతుంది. 10 గంటలకు 6వ వార్డు తాడిమళ్ల లక్ష్మీనర్సమాంబ మునిసిపల్ ఎలిమెంటరీ స్కూల్‌లోను, 11 గంటలకు 7వ వార్డు నెహ్రూకాలనీ మునిసిపల్ ఎలిమెంటరీ పాఠశాలలోను, 12 గంటలకు 8వ వార్డు సీహెచ్ పాలెం మునిసిపల్ హైస్కూల్‌లోను గ్రామ సభలు జరుగుతాయి. ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు), మునిసిపల్ ఛైర్మన్ కొటికలపూడి గోవిందరావ (చినబాబు), అధికారులు హాజరుకానున్నారు.

నేడు జన్మభూమి సభలు ఇలా..

బ్రాండెడ్ రుచులకు కేరాఫ్



భీమవరం పట్టణానికి కొన్నేళ్ళుగా నాన్‌వెజ్ బ్రాండ్ ఆహారానికి ఒక ఇమేజ్ పెరిగింది. ప్రత్యేక రుచి కలిగిన బిర్యానీలు, చేపల ఫ్రైలు, సూప్‌లు, రొయ్యల కూరలు, ఫ్రైలతో పాటు చికెన్, మటన్‌తో వండిన కూరలకు యమ డిమాండ్ ఉంటుంది. న్యూ ఇయర్ ఉత్సాహమే కాదు.. పండుగలు, పర్వదినాల్లో, ప్రత్యేక బర్త్ డేలు, ఉమ్మడి డిన్నర్‌ల వేళ, ఇతర రోజుల్లో కూడా ఈ నాన్‌వెజ్ రుచులకు జనం తహతహలాడుతుటారు. ఇందులో కొత్త రకం రుచులకు భీమవరం చెఫ్‌లు తెర తీయడంతో మాంస ప్రియులకు పండుగే..పండుగ..

- మాంస ప్రియులకు బ్రాండ్ రకాలు బోలెడు
- రొయ్యి.. చేప.. చికెన్.. మటన్.. 50 రకాలు బిర్యానీలు..



పట్టణంలో పండుగ రోజుల్లో హోటళ్ళు, రెస్టారెంట్‌లు ఆఫర్‌లతో భోజన ప్రియులను ఆకట్టుకుంటున్నాయి. పట్టణంలో 20 నుంచి వరకు రెస్టారెంట్‌లు ఉన్నాయి. కొత్త రకాల వంటకాలతో ఫుడ్ ప్రియులను అలరించే ప్రయత్నం చేస్తున్నాయి. కొన్ని రెస్టారెంట్‌లు డోర్ డెలివరీ ఇస్తూ మరింత ఆకట్టుకునే ప్రయత్నం చేస్తున్నాయి. గతంలో ఎన్నడూ లేని విధంగా ప్రత్యేక ఆఫర్‌లు ఖాతాదారలను అలరిస్తున్నాయి. కొన్ని రెస్టారెంట్‌లు వారం రోజుల పాటు ప్రతీ 200 రూపాయల కొనుగోలుపై ఒక కూల్‌డ్రింక్, 500, 1000 రూపాయల కొనుగోలుపై ఒక లీటరు, ఒకటిన్నర లీటర్ కూల్‌డ్రింక్ బాటిల్స్ ఆఫర్ చేస్తున్నాయి. ప్రత్యేక విద్యుదీపాలంకరణలతో పట్టణంలో రెస్టారెంట్‌లు సందడి చేస్తున్నాయి. సంక్రాంతి వరకు ఇటువంటి కొనసాగించేలా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. **-భీమవరం**



50 రకాల పైగా బిర్యానీలు

ఇప్పుడు భీమవరం పట్టణంలో వివిధ రెస్టారెంట్‌లు 50 రకాల పైగా బిర్యానీలను ఆహారప్రియుల కోసం అందిస్తున్నారు. ప్రత్యేకించి భీమవరం బ్రాండ్‌లో మిక్స్‌డ్ బిర్యానీ చెప్పనక్కర్లేదు. తొలుత శ్రీకారం చుట్టిన అభిరుచి గాని, చంద్రికా రెస్టారెంట్ గాని, శ్రీ అభిరుచి ఇలా పలు రకాల హోటళ్ళల్లో మిక్స్‌డ్ బిర్యానీకి యమగిరాకీ ఉంటుంది. ఇవే కాకుండా ధమ్ బిర్యానీలు, చికెన్, మటన్, ఫిష్‌తో పాటు ప్రత్యేకంగా చిట్టిముత్యాల బిర్యానీ వంటి పేర్లతో మంచి రుచికరమైన ఆహారాన్ని ఆఫర్ల రూపంలో ఇస్తున్నారు. బిర్యానీలతో పాటు డ్రై ఐటమ్స్, ఫ్రైలు కూడా చేప, రొయ్య, పీత వంటి ఐటమ్స్‌తో ఘుమఘుమలాడిస్తున్నాయి.



ఆహార ప్రియులకు అనుకూలంగా ఐటమ్స్

చంద్రికా మూర్తి, చంద్రికా బిర్యానీ, రెస్టారెంట్



చాలా రకాల ఐటమ్స్‌ను ఆహారప్రియులు కోరుతున్నారు. వారికి అనుగుణంగా మేము ఐటమ్స్‌ను సిద్ధం చేస్తున్నాం. ముఖ్యంగా నూతన సంవత్సరంతో పాటు వివిధ పార్టీలకు పలు రకాల ఆహారాలను సిద్ధం చేస్తున్నాం. భీమవరం బ్రాండ్‌ను నిలబెట్టేలా ఈ రుచులలో నాణ్యతకు పెద్దపీట వేస్తున్నాం. ప్రత్యేక ఆఫర్ల ద్వారా కూడా అందిస్తున్నాం.

పూర్తి నాణ్యత ప్రమాణాలతో నాన్‌వెజ్ ఆహారం

అభిరుచి కాశీ (అభిరుచి రెస్టారెంట్)



ఏ సమయంలోనైనా నాణ్యత కలిగిన ప్రమాణాలతో మిక్స్‌డ్ బిర్యానీకే కాదు... వివిధ రకాల బిర్యానీలు, కూరలు సైతం అందిస్తున్నాం. పాతికేళ్ళుగా అభిరుచి రెస్టారెంట్ ప్రమాణాలు పాటిస్తోంది. పండుగలో ప్రత్యేక ఆఫర్లకంటే నాణ్యతకు పెద్దపీట వేయడమే మా లక్ష్యం. ఈ నూతన సంవత్సరంలో నాణ్యత కలిగిన ఆహారం తీసుకోవడం ద్వారా ఆనందం పంచుకోండి.



హంగ్రీ రైడ్ యాప్ లోగో

ఆకలేస్తోందా..!

- మిస్డ్ కాల్ చేస్తే కోరుకున్న ఆహారం మీ ముంగిట్లో..
- హల్ చల్ చేస్తున్న హంగ్రీ రైడ్ యాప్
- ఇంజనీరింగ్ కుర్రాళ్ళ క్రియేషన్

ఆకలేస్తుందా.. జేబులో సొమ్ములున్నాయా.. మీరు పట్టణ పరిధిలో ఉన్నారా... అయితే ఇంకెందుకు ఆలస్యం... ఒక్క మిస్డ్ కాల్ ఇవ్వండి హంగ్రీ రైడ్ అనే యాప్ ద్వారా మీరు ప్రయత్నిస్తే మీరెక్కడున్నా అరగంటలో వేడివేడిగా కోరుకున్న బిర్యానీయో, ఆహారమో రయ్ మంటూ వచ్చేస్తుంది. ఇప్పుడు భీమవరంలో తాజాగా ఈ హంగ్రీ రైడ్ హల్‌చల్ చేస్తోంది. భీమవరానికి చెందిన ఇంజనీరింగ్ కుర్రాళ్ళు ఒక స్టార్టప్ కంపెనీ ప్రారంభించారు. దీనిలో భాగంగా ఫుడ్ ప్రియుల కోసం హంగ్రీ రైడ్ అనే యాప్ రూపొందించారు. ఈ యాప్ ద్వారా భీమవరం పట్టణంలో అన్ని ప్రముఖ రెస్టారెంట్‌ల నుంచి ఫుడ్‌ను ఆర్డర్ చేస్తే కేవలం 30 నిమిషాల్లో భీమవరం పట్టణంలో ఎక్కడికైనా డెలివరీ ఇస్తున్నారు. ఈ యాప్‌ను గూగుల్ ప్లే స్టోర్ నుంచి డౌన్‌లోడ్ చేసుకోవచ్చని నిర్వాహకులు తెలిపారు. అంతే కాకుండా 7097033303 ఫోన్ నెంబర్‌కు ఒక్క మిస్డ్‌కాల్ ద్వారా కూడా రెస్టారెంట్‌ల్లోని ఫుడ్ ఐటమ్స్ ఆర్డర్ చేసే విధంగా అవకాశం కల్పిస్తున్నారు. భీమవరం ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు చేతుల మీదుగా ప్రారంభించిన ఈ యాప్ ఖాతాదారుల నుంచి మంచి స్పందన అందుకుంటుంది. ఎలాంటి అదనపు ఛార్జీలు, డెలివరీ ఛార్జీలు లేకుండా ఫుడ్ ఐటమ్స్ సరఫరా చేస్తున్నామని కంపెనీ ప్రతినిధి మురళీ మోపిదేవి తెలిపారు. యాప్ ద్వారా ఆర్డర్ చేసిన ఫస్ట్ ఆర్డర్‌కు 50 రూపాయల క్యాష్‌బ్యాక్‌ను కూడా అందజేస్తున్నట్లు ఆయన చెప్పారు. కాగా నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని 31, 1 తేదీల్లో 200 వరకు వీరికి ఆఫర్లు రావడంతో ఈ యువత హంగ్రీ రైడ్ చేస్తోంది.

- భీమవరం

సంస్కృతీ సంప్రదాయాలకు ప్రతీక రంగవల్లులు

- బాలికల హైస్కూల్‌లో విద్యార్థినులకు పోటీలు

భీమవరం ఎడ్యుకేషన్, జనవరి 2 : సంక్రాంతి సంస్కృతీ, సంప్రదాయానికి ప్రతీకలు రంగవల్లులని, అలాంటి రంగవల్లులకు ప్రాధాన్యం ఇవ్వాలని ఇన్నర్ వీల్‌క్లబ్ నాయకురాలు గంధం శ్రీదేవి అన్నారు. ఝూన్సీ లక్ష్మీభాయి మునిసిపల్ బాలికల పాఠశాలలో మంగళవారం ఇన్నర్‌వీల్ క్లబ్ సహకారంతో శ్రీవిజ్ఞానవేదిక కన్వీనర్ చెరుకువాడ రంగసాయి ఆధ్వర్యంలో రంగవల్లుల పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీదేవి మాట్లాడుతూ రంగవల్లులు శారీరక, మానసిక ఉల్లాసానికి దోహదపడతాయన్నారు. రంగవల్లులు వేసేటప్పుడు విద్యార్థినుల్లో ఏకాగ్రత పెరుగుతుందన్నారు. చెరుకువాడ రంగసాయి మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాలుగా రంగవల్లుల పోటీలు నిర్వహిస్తున్నామని అన్నారు. 68 మంది విద్యార్థినులు ఈ పోటీల్లో పాల్గొన్నారన్నారు. ఈ కార్యక్రమంలో క్లబ్ కార్యదర్శి బివి రత్నమాల, ఉపాధ్యాయులు వరహాలరాజు, భారతి, సునీత, ఝూన్సీ, లక్ష్మీభాయి పాల్గొన్నారు.



మునిసిపల్ బాలికల హైస్కూల్‌లో ముగ్గులు వేస్తున్న విద్యార్థినులు

సినిమాలు

అన్నపూర్ణ :	2 కంట్రీస్
విజయలక్ష్మి సినీ కాంప్లెక్స్ :	ఆక్సిజన్, మాంజీ
పద్మాలయా కాంప్లెక్స్ :	ఏఎంసీ, హలో
కిషోర్ సినీ హబ్ :	ఒక్క క్షణం, టైగర్ జిందా హై (హిందీ)

వెంకటేశ్వర స్వామికి గరుడోత్సవం

భీమవరంటౌన్, జనవరి 2: పౌర్ణమి సందర్భంగా టూటౌన్‌లోని పద్మావతి వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో మంగళవారం రాత్రి స్వామివారికి గరుడోత్సవాన్ని నిర్వహించారు. ఆలయ ప్రధానార్చకుడు వాడపల్లి ఆదినారాయణాచార్యులు ఆధ్వర్యంలో నడిపల్లి వీర వెంకట సత్యనారాయణరాజు దంపతులచే ఉత్సవ విగ్రహాలకు విశేష పూజలు నిర్వహించిన అనంతరం గరుడ వాహనంపై స్వామివారి ఉత్సవ విగ్రహాలు ఉంచి మేళతాళాలతో మూడుసార్లు ఆలయంలో ప్రదక్షిణ చేశారు. ఈకార్యక్రమంలో సత్రం వంశపారంపర్య ధర్మకర్త మంతెన రామ్‌కుమార్‌రాజు, ఈవో ఆర్.గంగా శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్తంగా



అమ్మవారికి ప్రత్యేక పూజలు చేస్తున్న అర్చకులు

వెంకటేశ్వర ఆలయంలో కంకణోత్సవం

భీమవరంటౌన్, జనవరి 2: ధనుర్మాసం సందర్భంగా మంగళవారంనాడు హౌసింగ్ బోర్డు కాలనీలో శ్రీపద్మావతి వెంకటేశ్వర స్వామి మందిరంలో సామూహిక కంకణోత్సవాన్ని నిర్వహించారు. ఆలయ అర్చకుడు పిడిఎస్ శ్రీనివాసాచార్యులు ఆధ్వర్యంలో తాడికొండ కోటేశ్వరరావు, సీతామహాలక్ష్మి సౌజన్యంతో నిర్వహించారు. ముందుగా అమ్మవారి ఆవాహన చేసిన అనంతరం కంకణోత్సవాన్ని అమ్మవారి నామాలతో పూజలు చేశారు. నీరాజనంతో కార్యక్రమాన్ని పూర్తి చేశారు. ముందుగా తిరుప్పావై పారాయణ, బాల భోగం వంటి కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహిళా భక్తులు పారాయణ బృందంతోపాటు కమిటీ నిర్వాహకులు పాల్గొన్నారు.

గంటా సుందర కుమార్‌కు సత్కారం

టూటౌన్ (భీమవరం అర్బన్) జనవరి 2: దళిత ప్రజల సమస్యలపై నిరంతరం పోరాటాలు చేస్తున్న దళిత ఉద్యమ నాయకుడు గంటా సుందర్‌కుమార్ అని దళిత క్రైస్తవ సంఘ పెద్దలు అన్నారు. మంగళవారం 29వ వార్డు గొల్లవాని తిప్ప రోడ్‌లో వున్న గాస్పెల్ చర్చిలో దళిత క్రైస్తవ సంఘాల ఆధ్వర్యంలో గంటా సుందర కుమార్‌కు అభినందన సత్కార సభ నిర్వహించారు. వారు మాట్లడుతూ గంటా సుందర్ కుమార్ 1988 విద్యార్థి దశ నుంచి దళిత ఉద్యమాలలో నిరంతరం పోరాటం నిర్వహిస్తున్నారన్నారు. గంటా సుందర కుమార్ మాట్లడుతూ డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఆశయాలు, సిద్ధాంతాలతో తన ఉద్యమాన్ని నిర్వహిస్తున్నానని, దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 70 సంవత్సరాలు పైబడినా దళితులకు, దళిత క్రైస్తవులకు, గిరిజనులకు నిజమైన స్వాతంత్ర్యం రాలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో పాస్టర్ యోబున్ని, దళిత సంఘాల పెద్దలు జి.పరమానందం, కె.శ్రీమన్నారాయణ, నితిపూడి రమేష్, పట్టెం శుభాకర్, బళ్ళ రత్నం రాజు, కె.సుందరబాబు, ప్రజలు పాల్గొన్నారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు

ఎమ్మెల్యే అంజిబాబు

భీమవరంటౌన్, జనవరి 2: పట్టణంలో అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందేలా చూస్తామని ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు) అన్నారు. మంగళవారం ప్రారంభమైన జన్మభూమి-మన ఊరు సందర్భంగా 1వవార్డు నుంచి 3 వార్డు వరకు జరిగిన సభల్లో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. అదే విధంగా పట్టణ ప్రజలకు స్వచ్ఛమైన మంచినీరు అందించాలనే ఉద్దేశంతో విజ్జేశ్వరం నుంచి పంపుల చెరువు వరకు రూ.60 కోట్లతో ప్రత్యేక పైపులైన్ వేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని, ఇప్పటికే సాంకేతిక అనుమతి లభించిందని ఆయన వివరించారు. శివారు ప్రాంతాలకు కూడా పూర్తిస్థాయిలో మంచినీరు వచ్చే విధంగా అమృత్ పథకంలో పైపులైన్ పనులు జరుగుతున్నాయని, త్వరలో ఫేజ్ -2లో మూడు ప్రాంతాలల్లో రిజర్వాయర్ల నిర్మాణం జరుగుతుందని అన్నారు. నియోజకవర్గంలో కొత్తగా 2వేల పింఛన్‌లు మంజూరు అయ్యాయని అందులో పట్టణానికి 700 పింఛన్‌లు మంజూరు చేశామని వివరించారు. మునిసిపల్ ఛైర్మన్ కొటికలపూడి గోవిందరావు (చినబాబు) మాట్లాడుతూ పట్టణంలో పేదలందరికీ ఇళ్ళ నిర్మాణాన్ని 92 ఎకరాలల్లో చేపట్టారని, లబ్ధిదారులు నేరుగా ఇళ్ళ నిర్మాణాన్ని పరిశీలించుకునేందుకు వారంలో ఒక రోజును కేటాయించారని నేరుగా పరిశీలించుకోవచ్చున్నారు. ఇప్పటికే పూర్తిస్థాయిలో ఇళ్ళ నిర్మాణానికి సంబంధించి పునాదులు పూర్తి అయ్యాయని అన్నారు. టీడీపీ నాయకులుమెంటే పార్థసారధి, గాదిరాజు సత్యనారాయణరాజు(బాబు), మునిసిపల్ కమిషనర్ సిహెచ్ నాగ నరసింహారావు, ఏఎంసీ ఛైర్మన్ కోళ్ళ నాగేశ్వరరావు తదితరులు మాట్లాడారు. అనంతరం రేషన్ కార్డులు, పింఛన్‌లు, చంద్రన్న బీమా పత్రాలను ఎమ్మెల్యే అంజిబాబు చేతుల మీదుగా అర్హులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో జన్మభూమి స్పెషాలాఫీసర్ టి.సుధారాణి, మునిసిపల్ అసిస్టెంట్ కమిషనర్ ఆర్.కాళీబాబు, టీడీపీ పట్టణ అధ్యక్షుడు తోట భోగయ్య, కార్యదర్శి ఉప్పులూరి చంద్రశేఖర్, కార్మూరి సత్యనారాయణమూర్తి, బాదరాల పుల్లేశ్వరరావు, మంగదొడ్డి శ్యామ్ సుందరరావు, చెల్లబోయిన వెంకట సుబ్బారావు, ఎంపి నౌషద్, సూరి బాబు, గాదిరాజు సత్య సుబ్రహ్మణ్యంరాజు తదితరులు పాల్గొన్నారు.



లబ్ధిదారులకు పత్రాలు అందిస్తున్న ఎమ్మెల్యే అంజిబాబు



దాతకు స్వామివారి చిత్రపటాన్ని అందిస్తున్న ఆలయ ఛైర్మన్ వేగేశ్న రంగరాజు

సోమేశ్వరస్వామి నిత్యాన్నదాన పథకానికి విరాళం

భీమవరంటౌన్, జనవరి 2: పంచారామ క్షేత్రమైన గునుపూడిలోని సోమేశ్వర స్వామి దేవస్థానం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నిత్యాన్నదానం పథకానికి హైదరాబాద్‌కు చెందిన గొట్టుముక్కల సత్యనారాయణ రాజు 50,100 రూపాయలను మంగళవారం విరాళంగా అందజేశారు. ఈసందర్భంగా దేవస్థానం ఛైర్మన్ వేగేశ్న రంగరాజు మాట్లాడుతూ దాతలు ముందుకు రావటంతో నిత్యాన్నదానం పథకాన్ని ప్రారంభించామని అన్నారు. కార్యక్రమంలో ధర్మకర్త నాగ సూరి మురళీ తదితరులు పాల్గొన్నారు. ముందుగా దాత సత్యనారాయణరాజు స్వామివారిని దర్శించుకుని పూజలు చేయించుకున్నారు. దేవస్థానం తరపున స్వామివారి చిత్రపటాన్ని అందజేశారు.



మావుళ్ళమ్మ ఆలయానికి బంగారం అందిస్తున్న దాత

మావుళ్ళమ్మకు 16 గ్రాముల బంగారం బహుకరణ

భీమవరంటౌన్, జనవరి 2: మావుళ్ళమ్మ అమ్మవారికి బంగారు వస్తువులు తయారు చేసే నిమిత్తం పట్టణానికి చెందిన డాక్టర్ పి.పాండురంగారావు దంపతులు మంగళవారం నాడు 16 గ్రాముల బంగారం విరాళంగా అందించారు. అంతే కాకుండా ఆమె కుమార్తె ప్రత్యూష అమ్మవారి శాశ్వత నిత్యాన్నదాన పథకానికి 40 వేల రూపాయలను విరాళంగా అందజేశారు. ఆలయానికి వచ్చిన దాతలు ముందుగా అమ్మవారిని దర్శించుకోగా ఆలయ అర్చకులు వారి కుటుంబ సభ్యుల పేరిట పూజలు నిర్వహించి ఆశీర్వచనాలు అందజేశారు. దేవస్థానం తరపున శేష వస్త్రాన్ని, ప్రసాదాన్ని అందజేశారు.

4,5 తేదీల్లో ఎస్ఆర్‌కెఆర్‌లో జాతీయస్థాయి సింపోజియం

భీమవరం ఎడ్యుకేషన్, జనవరి 2 : ఎస్ఆర్‌కెఆర్ ఇంజనీరింగ్ కళాశాల ఎల్రక్టానిక్స్ అండ్ కమ్యూనికేషన్(ఈసీఈ) డిపార్ట్‌మెంట్ ఆధ్వర్యంలో ఈనెల 4,5 తేదీలలో ట్రాన్స్ 2కె 18 పేరిట జాతీయస్థాయి విద్యార్థి సింపోజియం నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి.పార్థసారధి వర్మ తెలిపారు. మంగళవారం కళాశాలలో జరిగిన ఒక కార్యక్రమంలో సింపోజియం పోస్టర్‌ను కళాశాల డైరెక్టర్ సాగి విఠల్ రంగరాజు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ప్రోగ్రామ్ కన్వీనర్, ఈసీఈ విభాగం హెడ్ డాక్టర్ పివి రామరాజు మాట్లాడుతూ ఈనెల 4వ తేదీ ఉదయం జరిగే ప్రారంభ కార్యక్రమానికి హెచ్ఎఎల్ బెంగళూరు చీఫ్ మేనేజర్ డి.శ్రీనివాసరావు పాల్గొంటారన్నారు. రెండు రోజుల పాటు విద్యార్థులకు వివిధ విభాగాలలో పోటీలు నిర్వహించటంతో పాటు ఒకరోజు వర్క్‌షాపు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యక్ష, కార్యదర్శులు సాగి ప్రసాదరాజు, సాగి అచ్యుతరామరాజు తదితరులు పాల్గొన్నారు.



సింపోజియం పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న కళాశాల డైరెక్టర్ విఠల్ రంగరాజు తదితరులు

పేదలకు దుప్పట్ల పంపిణీ

భీమవరంటౌన్, జనవరి 2: మీకోసం స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో సంస్థ ఉపాధ్యక్షుడు కొండేపూడి మణికంఠ పుట్టిన రోజు పురస్కరించుకుని మంగళవారం సాయంత్రం పేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఈసందర్భంగా సంస్థ అధ్యక్షుడు కొమ్ము శ్రీనివాస్ మాట్లాడుతూ తమ సంస్థ సభ్యుల పుట్టిన రోజు సందర్భంగా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని అన్నారు. పేదలను ఆదుకోవలసిన అవసరం ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో మైలవరపు మణికంఠ, యామిజాల కృష్ణ, రమేష్, నజీర్, సురేష్, సాదు పవన్, తదితరులు పాల్గొన్నారు.



అమ్మవార్లకు ప్రత్యేక పూజలు

భీమవరంటౌన్, జనవరి 2: పౌర్ణమి సందర్భంగా గునుపూడి గ్రామ దేవత ఆదిలక్ష్మి, రాజ్యలక్ష్మి, పోలేరమ్మ అమ్మవారి ఆలయంలో మంగళవారం నాడు అమ్మవారికి కుంకుమ పూజలు చేశారు. ఆలయ అర్చకుడు ఆధ్వర్యంలో గొంట్ల వెంకటనారాయణ దంపతులచే కుంకుమ పూజలు చేయించారు. అనంతరం నీరాజన మంత్రపుష్పాలతో కార్యక్రమాన్ని పరిసమాప్తి చేశారు. ఈకార్యక్రమంలో ఆలయ ఈవో తోట శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

చింతలపూడి

నియోజకవర్గం

చింతలపూడి - కామవరపుకోట - లింగపాలెం

'ప్రభుత్వ పథకాలపై అవగాహన ఉండాలి'

కామవరపుకోట, జనవరి 2 : ప్రభుత్వ పథకాలపై ప్రతీ ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ కె.వి.రమణమూర్తి అన్నారు. మంగళవారం ఐదో విడత జన్మభూమి సందర్భంగా విద్యార్థులకు జన్మభూమి లక్ష్యాలను వివరించారు. ముఖ్యమంత్రి ఆడియో సందేశాన్ని వినిపించారు. పథకాలపై విద్యార్థులతో చర్చ నిర్వహించారు. తదుపరి సంక్షేమం-సంతృప్తి అంశంపై వ్యాసరచన పోటీలు నిర్వహించారు. కార్యక్రమంలో అధ్యాపకులు, కరీముల్లా, జి.రామ్మోహన్‌రావు, శ్రీనివాసరావు, నాగరాణిదేవి పాల్గొన్నారు.

హలో.. ఆంధ్రజ్యోతి

మీ ప్రాంతాల్లో నిత్యం మీరు చూస్తున్న సమస్యలను సామాజిక బాధ్యతతో మా దృష్టికి తీసుకురండి. వాటిని ప్రచురించి.. సమస్య పరిష్కారానికి ప్రయత్నం చేద్దాం. ఫోన్ నెంబర్లు
చింతపూడి : 98856 65001
కామవరపుకోట : 98662 37516
లింగపాలెం : 94413 89314

పత్రిక కోసం..

ఆంధ్రజ్యోతి చందాదారులుగా చేరాలన్నా.. పత్రిక సరఫరాలో ఇబ్బందులున్నా మాకు కాల్ చేయండి : 99854 20327

ప్రకటనల కోసం..

స్వదేశాగమనం, విదేశీయానం, శ్రద్ధాంజలి, నోటీసులు, వార్షికోత్సవ ప్రకటనల కోసం కాల్ చేయండి : 99854 2203, 90006 77496

అభివృద్ధిలో భాగస్వాములవుదాం

» ఎంపీ మాగంటి బాబు

» వాడవాడలా జన్మభూమి సభలు

కామవరపుకోట, జనవరి 2 : భవిష్యత్తరాలు గొప్పగా చెప్పుకునేలా అభివృద్ధి చేదామని, అందుకు అధికారులు కలిసిరావాలని ఏలూరు ఎంపీ మాగంటి బాబు అన్నారు. మంగళవారం కామవరపుకోట మండలం రామన్నపాలెం, రావికంపాడులలో నిర్వహించిన జన్మభూమి-మాఊరు కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ టీడీపీ పాలనలో చేపట్టిన అభివృద్ధి పథకాలు గతంలో ఏ ప్రభుత్వం అమలు చేయలేదన్నారు. జన్మభూమి కార్యక్రమం ద్వారా ఇప్పటివరకు జరిగిన అభివృద్ధిని సమీక్షించుకోవడం, జరగాల్సిన పనులు అమలుకై చర్చించుకోవడం, పథకాలు వివరించడం, ఇందుకు గ్రామాలలో చదువుకున్నవారు ముందుకు వచ్చి అందరికీ సంక్షేమ పథకాలు అందేలా సహకరించడం చేయాలని ఎంపీ కోరారు. లబ్ధిదారులకు సంక్షేమ పథకాలు అందేలా తగిన చర్యలు తీసుకుంటామన్నారు. అనంతరం గ్రామాలలో జరిగిన అభివృద్ధి పనులు, మంజూరైన పథకాల వివరాలు అడిగి తెలుసుకున్నారు. అన్ని శాఖల అధికారులు హాజరయ్యారా, లేదా అని ఆరా తీశారు. కార్యక్రమంలో సర్పంచ్ బొబ్బిలి జాన్‌రాజు, జడ్పీటీసీ సభ్యుడు ఘంటా సుధీర్‌బాబు, ఎంపీడీవో జి.ఆర్.మనోజ్, తహసీల్దార్ టి.ఎ.నరసింహరాజు, అధికారులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారం కోసమే......

చింతలపూడి, జనవరి 02 : ప్రజల సమస్యలను పరిష్కరించడమే జన్మభూమి లక్ష్యమని డీఆర్‌డీఏ పీడీ శ్రీనివాస్ అన్నారు. చింతలపూడి మండలం ప్రగడవరం గ్రామంలో మంగళవారం ఐదో విడత జన్మభూమి కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. గత జన్మభూమిలో వచ్చిన ఫిర్యాదులు, వాటి పరిష్కారానికి తీసుకున్న చర్యలను వివరించారు. సభలో 15 మందికి రేషన్‌కార్డులు పంపిణీ చేసి 14 మంది గర్భిణిలకు సీమంతం నిర్వహించారు. మధ్యాహ్నం విద్యార్థులకు ఆటలపోటీలు, వ్యాసరచన పోటీలు నిర్వహించి ముఖ్యమంత్రి లైవ్ కార్యక్రమాన్ని ప్రదర్శించారు. సభలో తహసీల్దార్ టీఈ మైకేల్‌రాజు మాట్లాడుతూ ప్రజల ఫిర్యాదులు ఎప్పటికప్పుడు పరిష్కారం చేస్తామని అన్నారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు తాళ్ళూరి చంద్రశేఖర్‌రెడ్డి, సర్పంచ్ గొల్లపల్లి పుష్ప, ఎంపీటీసీ రాజశేఖర్‌రెడ్డి, ఏపీఎం భానుమతి, తదితరులు పాల్గొన్నారు. వివిధశాఖల అధికారులు ప్రభుత్వం అందించే పథకాలను వివరించారు.

మల్లాయిగూడెంలో...

మల్లాయిగూడెం గ్రామంలో జన్మభూమి-మాఊరు కార్యక్రమం నిర్వహించారు. ఎంపీడీవో రాజగోపాల్ మాట్లాడుతూ ప్రజలు సంక్షేమ కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. గ్రామంలో గత జన్మభూమిలో ఇచ్చిన ఫిర్యాదులను పరిష్కరించామని తెలిపారు. గర్భిణులకు సీమంతం నిర్వహించారు. 200 మందికి చంద్రన్నకార్డులు పంపిణీ చేసి, వైద్యశిబిరం, పశువైద్యశిబిరం నిర్వహించారు. మధ్యాహ్నం ముఖ్యమంత్రి లైవ్ ప్రోగ్రామ్ ప్రసారం చేసి విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. కార్యక్రమంలో జడ్పీటీసీ తాళ్ళూరి రాధారాణి, వైస్ ఎంపీపీ, గుత్తా వెంకటేశ్వరరావు, సర్పంచ్ పింగుల యేసు, తదితరులు పాల్గొన్నారు.



రామన్నపాలెం జన్మభూమి కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎంపీ మాగంటి బాబు

లింగపాలెంలో...

లింగపాలెం. జనవరి-2 : ప్రజాసమస్యల పరిష్కారం కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు జన్మభూమి-మాఊరు గ్రామ సభలు నిర్వహిస్తున్నారని లింగపాలెం జడ్పీటీసీ గుత్తా సాయిసత్య వరప్రసాదు(పెదబాబు), ఎంపీపీ మోరంపూడి మల్లికార్జునరావు అన్నారు. మండలంలోని పుష్పాలవారిగూడెం, కె. గోకవరం గ్రామాలలో మంగళవారం జన్మభూమి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రజాసమస్యలను అధికారులు నేరుగా పరిష్కరించే విధంగా కార్యక్రమాన్ని చేపట్టారన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో కృష్ణకుమారి, ఏపీవో మోహినీకుమారి నిర్వహించగా మండల ప్రత్యేకాధికారి గణేష్ కుమార్, తహసీల్దార్ బి. సోమశేఖర్, ఎంపీడీవో కృష్ణకుమారి, మండల స్థాయి అధికారులు హసింగ్ ఏఈ నరసింహరావు, ఏపీవో మోహనీకుమారి, ఈవోపీఆర్‌డీ పి.విక్టర్‌బాబు, ఏవో డి. రాధిక తదితరులు పాల్గొన్నారు.

పేకాట స్థావరంపై దాడి

లింగపాలెం. జనవరి-2 : పేకాట స్థావరంపై దాడి చేసి 12 మందిని అరెస్టు చేసినట్టు ధర్మాజీగూడెం ఎస్ఐ వి.క్రాంతి కుమార్ తెలిపారు. సోమవారం అర్ధరాత్రి అన్నపనేనివారిగూడెం గ్రామంలో పేకాట శిబిరంపై ఎస్ఐ తన సిబ్బందితో దాడి చేశారు. 12 మంది వ్యక్తులను, వారి వద్ద నుంచి రూ. 8440 స్వాధానం చేసుకున్నారు.

జన్మభూమంతా బూటకం

చింతలపూడి, జనవరి 02 : జన్మభూమి-మాఊరు అంతా బూటకమని, జన్మభూమి కమిటీలను రద్దు చేయాలని కాంగ్రెస్ కార్యదర్శి మారుమూడి థామస్ ఒక ప్రకటనలో ఆరోపించారు. ప్రభుత్వం జన్మభూమి పేరిట కోట్లాదిరూపాయలు దుర్వినియోగం చేస్తోందని, జన్మభూమిలో వచ్చిన ఫిర్యాదులు పరిష్కారం కాలేదని ఆరోపించారు. గతంలో ఇచ్చిన వినతులు పరిష్కారం కాకుండా జన్మభూమి నిర్వహించడం దురదృష్టకరమన్నారు.



ప్రగడవరంలో నిరసన వ్యక్తం చేస్తున్న రైతులు

పరిహారం చెల్లించిన తర్వాతే కాలువలు తవ్వండి

» రైతుల డిమాండ్

చింతలపూడి, జనవరి 02 : ప్రగడవరం గ్రామంలో నిర్వహించిన జన్మభూమి కార్యక్రమంలో చింతలపూడి ఎత్తిపోతల పథకం భూనిర్వాసితుల పోరాటసమితి ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఎత్తిపోతల పథకం వలన ప్రాంతంలోని రైతులకు న్యాయం జరగటం లేదని నినాదాలు చేశారు. ప్రభుత్వం కాలువల కోసం సేకరించే భూములకు ఎకరాకు 30 లక్షలు ఇవ్వాలని, పథకంలో ఫేజ్-1 కాలువ పూర్తిచేసి చెరువులకు నీరు ఇచ్చిన తర్వాతే ఫేజ్-2 కాలువ తవ్వకం పనులు చేపట్టాలన్నారు. రైతులతో అధికారులు సహకరించి డబ్బు చెల్లించిన తర్వాతే కాలువ తవ్వాలని, చెరువులకు సాగునీరు ఏవిధంగా ఇస్తున్నారో రైతులకు తెలియజేయాలని కోరారు. రెండు సంవత్సరాల నుంచి అధికారులకు, ప్రజాప్రతినిధులకు తమ సమస్యలపై రాతపూర్వకంగా వినతులు ఇచ్చినా పరిష్కరించలేదని విమర్శించారు. అసైన్డ్ భూములకు పట్టా భూములకు ఇచ్చిన విధంగానే పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. రైతులపై పెట్టిన అక్రమ కేసులు ఎత్తి వేయాలని డిమాండ్ చేశారు. సుమారు గంటకుపైగా జన్మభూమి సభ వద్ద నినాదాలు చేస్తూ తమ ఆవేదనను వ్యక్తం చేశారు. ఎట్టకేలకు పీడీ రైతుల సమస్యలు విని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్తానని హామీ ఇవ్వడంతో జన్మభూమి సభ వద్ద రైతులు ఆందోళన విరమించారు. పోరాట కమిటీ అధ్యక్షుడు అల్వాల ఖాదర్‌బాబు రెడ్డి ఆయనకు వినతిపత్రాన్ని రైతుల ఆధ్వర్యంలో అందజేశారు.

బస్సు ఢీకొని వృద్ధుడికి స్వల్పగాయాలు

లింగపాలెం జనవరి-2 : వృద్ధుడికి ఆర్టీసీ బస్సు ఢీకొనడంతో స్వల్ప గాయాలైన సంఘటన మంగళవారం లింగపాలెంలో జరిగింది. కె. గోకవరం గ్రామానికి చెందిన సొంగా పెద రాములు(75) పని నిమిత్తం లింగపాలెం వచ్చి తిరిగి వెళుతుండగా ఆర్టీసీ బస్సు తగలడంతో స్వల్ప గాయాలయ్యాయి. అతడిని వైద్యపరీక్షలు నిమిత్తం బస్సు సిబ్బంది ప్రైవేటు ఆసుపత్రికి తీసుకువెళ్లగా, వైద్యులు పరీక్షలు చేయమని తేల్చి చెప్పారు. దాంతో రాములు బస్సెక్కి బైఠాయించాడు. ఆటోలో ఇంటికి వెళ్లమని బస్ సిబ్బంది ఎన్ని సార్లు చెప్పినా నేను ఇంటికి ఆటోలో వెళ్లనని, బస్సులోనే ఇంటి వద్ద దించమని పట్టుబట్టాడు. దీంతో సుమారు 2 గంటలపైబడి లింగపాలెం సెంటర్‌లోనే బస్సు నిలిపివేశారు. ఎంత బతిమలాడినా వెళ్లకపోవడంతో, అతని కుటుంబ సభ్యులకు సమాచారం అందజేశారు. వారు వచ్చి ఇంటికి తీసుకెళ్లారు.

సుగుణకుమారికి జ్యోతిరావుపూలే అవార్డు

లింగపాలెం. జనవరి-2 : తోచిలకరాయుడుపాలెంలోని సీఎస్ఐ పాఠశాలలో పని చేస్తున్న ఉపాధ్యాయురాలు పింగుల సుగుణకుమారి జ్యోతీరావుపూలే అవార్డుకు ఎంపికైనట్టు మండల విద్యాశాఖాధికారి కె. రామారావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 50 మండలాల్లో 50 మంది ఉత్తమ ఉపాధ్యాయురాళ్లను ఎంపిక చేసి వారికి సన్మానంతో పాటు జ్ఞాపికలను అందజేస్తామని ఓ దాత ముందుకు వచ్చారని తెలిపారు. ఈ మేరకు సీనియర్ ఉపాధ్యాయురాలైన పి. సుగుణ కుమారిని ఎంపిక చేశామని అన్నారు. ఈ సందర్భంగా ఆమెను ఎంఈవో కె. రామారావు ఉపాధ్యాయులు అభినందిచారు.

నేడు మంత్రి జవహర్ రాక

చింతలపూడి, జనవరి 02 : ఎక్సైజ్‌శాఖ మంత్రి జవహర్ బుధవారం చింతలపూడి మండలంలో పర్యటిస్తారని టీడీపీ పట్టణ అధ్యక్షుడు బందెల ఆశీర్వాదం తెలిపారు. డిగ్రీ కళాశాలలో ఇటీవల నిర్మించిన భవనాలను, పశువైద్యశాలను ఆయన ప్రారంభిస్తారని తెలిపారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు.

కామవరపుకోట, జనవరి 2 : ఎక్సైజ్ శాఖ మంత్రి కె.ఎస్.జవహర్ మండలంలో బుధవారం పర్యటిస్తారని ఎంపీడీవో జి.ఆర్.మనోజ్ తెలిపారు. ఆడమిల్లి, వీరిశెట్టిగూడెం గ్రామాలలో జరిగే జన్మభూమి కార్యక్రమాల్లో మంత్రి పాల్గొంటారు. అనంతరం ఇటీవల నిర్మించిన మూడు అంగన్‌వాడీ భవనాలను స్థానిక ఎమ్మెల్యే సుజాతతో కలిసి ప్రారంభిస్తారు.



గ్యాస్ సమాచారం

చింతలపూడి గాయత్రి గ్యాస్ ఏజెన్సీ పరిధిలో బుధవారం గ్యాస్ సరఫరాచేసే ప్రాంతాలు. వెలగలపల్లి, పాతిమాపురం, దేశ వరం, ప్రగడవరం, శంఖుచక్రపురం, తెడ్లం, జీలకర్రగూడెం, అన్నపనేనివారిగూడెం, ఆసన్నగూడెం, కళ్ళచెరువు, బాదరాల, ముడిచర్ల, తడికలపూడి, వీరిశెట్టిగూడెం, కామవర పుకోట, కొత్తూరు, ద్వారకాతిరుమల ఉన్నాయి.

● **గ్యాస్ బుకింగ్ కోసం ఫోన్ నెంబర్లు**
08823 - 222340,223655,223440
ఆన్‌లైన్ బుకింగ్ కోసం : 9440156789

దెందులూరు

నియోజకవర్గం

దెందులూరు - పెదపాడు - పెదవేగి

ఉపాధ్యాయుడికి అభినందన

దెందులూరు, జనవరి 2: జిల్లాస్థాయిలో పాలకొల్లులో జరిగిన సైన్సు ఎగ్జిబిషన్‌లో దెందులూరు జిల్లా పరిషత్ హైస్కూలు ఫిజకల్ సైన్సు ఉపాధ్యాయుడు ఎన్‌వీ సత్యనారాయణ జిల్లా మొదటి బహుమతిని పొందారని గారపాటి హైమావతి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హెచ్‌ఎం గారపాటి కనకదుర్గ సునీత అన్నారు.



సంక్షిప్తంగా



వేణుగోపాలునికి చందనం అలంకరణ

పెదపాడు, జనవరి 2: ధనుర్మాసాన్ని పురస్కరించుకుని పెదపాడు గ్రామంలోని రుక్మిణీ సమేత వేణుగోపాలస్వామి ఆలయంలో విశేష పూజా కార్యక్రమాలను మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వేణుగోపాలస్వామిని చందనంతో విశేషాలంకరణ చేశారు. ఆలయ అర్చకులు వేదాంతం శ్రీనివాసాచార్యులు ఆధ్వర్యంలో సహస్ర దీపాలంకరణ, తిరుప్పావై ప్రవచనాలను, పూజా కార్యక్రమాలను నిర్వహించారు. గీతా పారాయణం జరిగింది. భగవన్నామ సంకీర్తనల అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలను పంపిణీ చేశారు.



రాట్నాలమ్మ ఆలయ నిర్మాణానికి విరాళం

పెదవేగి, జనవరి 2: పెదవేగి మండలం రాట్నాలకుంట రాట్నాలమ్మ వారి ఆలయ పునఃనిర్మాణానికి విజయవాడకు చెందిన భక్తులు విరాళం అందించారు. విజయవాడకు చెందిన లక్ష్మీ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, డెవలపర్స్ ప్రైవేటు లిమిటెడ్ సంస్థ ఎండీ వేములపల్లి రవికిరణ్ మంగళవారం ఉదయం రాట్నాలమ్మవారిని దర్శించుకున్నారు. అమ్మవారికి ప్రత్యేక పూజల అనంతరం అమ్మవారి ఆలయ పునఃనిర్మాణానికి రూ.10,116లు విరాళాన్ని అందించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్ రాయల విజయవెంకట భాస్కరరావు, ఈవో ఎం.అరుణ్‌కుమార్ వారిని అభినందించారు.

వృద్ధులకు అన్నదానం

పెదపాడు, జనవరి 2: పెదపాడు బస్టాండ్ సెంటర్‌లోని అభయాంజనేయస్వామి ఆలయం వద్ద మంగళవారం వృద్ధులు, దివ్యాంగులకు అన్న సమారాధన జరిగింది. గుడిపాడు గ్రామానికి చెందిన దాత మోరు వడ్డికాసులు, వారి కుటుంబ సభ్యుల ఆర్థిక సహకారంతో ఈ కార్యక్రమం ఏర్పాటు చేశారు.



పెరుగ్గూడెంలో జన్మభూమి-మాఊరులో పాల్గొన్న ఎమ్మెల్యే చింతమనేని



పెదపాడులో జన్మభూమి ప్రతిజ్ఞ చేయిస్తున్న దృశ్యం

సమస్యల పరిష్కారానికి అధికారులే ప్రజల వద్దకు..

- అందుకే జన్మభూమి-మావూరు
- ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్
- గ్రామసభలు ప్రారంభం

దెందులూరు, జనవరి 2: గతంలో ప్రజలు వివిధ సమస్యలపై అధికారులు, ప్రజాప్రతినిధుల చుట్టూ తిరగాల్సి వచ్చేదని, ఇప్పుడు అధికారులు, ప్రజాప్రతినిధులే ప్రజల ముందుకు వచ్చేలా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు జన్మభూమి కార్యక్రమాన్ని రూపొందించారని దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ అన్నారు. సోమవారం పెరుగ్గూడెం గ్రామంలో ఎంపీపీ పప్పుల సుశీల, జడ్పీటీసీ సక్కుకుమారి, ఏఎంసీ చైర్మన్ సురేంద్రనాథ్ చౌదరి ఆధ్వర్యంలో 5వ విడత జన్మభూమి-మా ఊరు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ కార్యాలయం వద్ద సర్పంచ్ గొన్నూరి మేరమ్మ, మాజీ సర్పంచ్ యలమర్తి హేమాశ్రీనివాస్ ఆధ్వర్యంలో జరిగిన జన్మభూమిలో ఎమ్మెల్యే చింతమనేని మాట్లాడుతూ అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు అందించేందుకు పూర్తిస్థాయిలో కృషి చేస్తున్నామని, ఎవరైనా ప్రజాసమస్యల పరిష్కారంలో అలసత్వం వహిస్తే వారిపై చర్యలు తీసుకుంటామన్నారు. పెరుగ్గూడెం నుంచి గోవిందపురం గ్రామానికి రహదారి నిర్మించేలా చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు మాగంటి నారాయణప్రసాద్, పెరుగ్గడెం గ్రామ తెలుగు యువత అధ్యక్షుడు యలమర్తి మాధవరావు పాల్గొన్నారు. అనంతరం స్త్రీ శిశు సంక్షేమ శాఖ భీమడోలు ప్రాజెక్టు అధికారిణి తులసి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అంగన్‌వాడీ స్టాల్స్‌ను ఎమ్మెల్యే పరిశీలించారు. సామూహిక సీమంతాలు కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. చల్లచింతలపూడిలో సర్పంచ్ మోహనరావు, కార్యదర్శి నాగనబోయిన సత్యనారాయణల ఆధ్వర్యంలో జన్మభూమి నిర్వహించారు. రామారావుగూడెం, మేదినరావుపాలెం గ్రామాల్లో జన్మభూమి కార్యక్రమాలను నిర్వహించారు. శ్రీరామవరం గ్రామంలో వైస్ ఎంపీపీ మోతుకూరి నాని, సర్పంచ్ వెంకటలక్ష్మి ఆధ్వర్యంలోను జరిగిన కార్యక్రమంలో నూతనంగా మంజూరైన రేషన్ కార్డులు, పెన్షన్లను ఎమ్మెల్యే అందజేశారు. జోగన్నపాలెంలో సర్పంచ్ రామబ్రహ్మం, సొసైటీ అధ్యక్షుడు మధుల ఆధ్వర్యంలో దెందులూరులో సర్పంచ్ నూతలపాటి అజయ్ ఆధ్వర్యంలోను జన్మభూమి-మాఊరు కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమాల్లో ఎంపిడివో శ్రీదేవి, తహసిల్దార్ సత్యనారాయణ, ఉపాధి ఏపివో కిషోర్‌కుమార్, వెలుగు ఏపీఎం సుమలత, మత్స్యశాఖ అధికారి రమణారావు, విద్యుత్‌శాఖాధికారి త్రివాసు, వ్యవసాయశాఖాధికారి శ్రీనివాసరాజు, పలుశాఖల అధికారులు పాల్గొన్నారు.

పెదపాడు మండలంలో...

పెదపాడు: గ్రామాల్లో సమస్యలను గుర్తించి వాటిని పూర్తిస్థాయిలో పరిష్కరించడానికి తగు చర్యలు తీసుకుంటున్నట్టు, ఇందుకోసం జన్మభూమి - మా ఊరు కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తోందని పెదపాడు సర్పంచ్ ఖండవల్లి ఏసుకుమారి అన్నారు. ముందస్తు జన్మభూమి - మా ఊరు కార్యక్రమాన్ని పెదపాడు మండలంలోని పలు గ్రామ పంచాయతీ కార్యాలయాల వద్ద మంగళవారం నిర్వహించారు. పెదపాడులో వ్యవసాయ శాఖ కార్యాలయ ఆవరణలో నిర్వహించిన గ్రామసభలో సర్పంచ్ ఏసుకుమారి జన్మభూమి ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జన్మభూమిని ప్రతిరోజూ ఒక పండుగ వాతావరణంలో నిర్వహించేలా తగు ఏర్పాట్లు చేసినట్లు చెప్పారు. కలపర్రులో సర్పంచ్ నాగేశ్వరరావు, పునుకొల్లు లో సర్పంచ్ సీతారాంప్రసాద్, సకలకొత్తపల్లిలో సర్పంచ్ హేమ సుందరబాబు, వట్లూరులో సర్పంచ్ దేవికారాణి గ్రామసభల్లో పాల్గొని సమీక్షించారు. కార్యదర్శులు, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

ధ్యానంతో ఒత్తిడి దూరం

వట్లూరు (పెదపాడు): నిత్య జీవితంలో, పరీక్షల సమయంలో, విద్యార్థినీ విద్యార్థులకు మానసిక ఒత్తిడిని జయించేందుకు ధ్యానం (మెడిటేషన్) ఎంతగానో ఉపయోగపడుతుం దని హార్ట్‌ఫుల్‌నెస్ జిల్లా కో-ఆర్డినేటర్ ఆర్‌వీ అప్పారావు అన్నారు. పెదపాడు మండలం వట్లూరులోని సర్ సీఆర్ రెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో హైదరాబాద్‌కు చెందిన హార్ట్‌ఫుల్‌నెస్ సంస్థ ఆధ్వర్యంలో మూడు రోజుల మెడిటేషన్ కార్యక్రమం మంగళవారం ప్రారంభమైంది. ఈ సందర్భంగా ఆర్వీ అప్పారావు మాట్లాడుతూ మెడిటేషన్ వల్ల విద్యార్థుల్లో అంతర్గతంగా ఉన్న కోపం, చికాకు, సంక్లిష్టతలు తొలగిపోతాయన్నారు. ఒత్తిళ్లను జయించి సమతుల జీవితాన్ని అభివృద్ధి చేస్తుందన్నారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ 2017లో సమాజంలో విస్తరించిన నైరాశ్యంను ప్రథమ రోగంగా ప్రకటించిందని, ఈ నేపథ్యంలోనే విద్యార్థులు మానసిక ప్రశాంతతను, నిర్మలీకరణలను ధ్యానం ద్వారా పొందగలుగుతారన్నారు. వసతి గృహాలలో ఉంటూ తీవ్ర మానసిక ఒత్తిళ్లకు లోనవుతూ, పలు అఘాయిత్యాలకు పాల్పడుతున్న దృష్ట్యా ఒత్తిళ్ల నుంచి విద్యార్థులను కాపాడేందుకు మానసిక ప్రశాం తతను పొందేందుకు కళాశాల యజమాన్యం ఏర్పాటు చేసిన మెడిటేషన్ ఎంతో ఉపయోగన్నారు. విద్యార్థులచే ధ్యానం చేయించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ పి.శైలజ, సెంటర్ కో-ఆర్డినేటర్ కె.విజయరామ్, శిక్షకులు దేవి తదితరులు పాల్గొన్నారు.



కొవ్వలి వద్ద రోడ్డు పనులు జరుగుతున్న దృశ్యం

తీరనున్న వెతలు...

- రోడ్డు నిర్మాణ పనులు వేగవంతం

దెందులూరు, జనవరి 2: ప్రమాదకర మలుపులతో భయంకరంగా ఉన్న రోడ్డుకు మోక్షం లభించింది. కొల్లేరు గ్రామాలను అనుసంధానం చేస్తూ పాలగూడెం, పోతునూరు రహదారి విస్తరణ పనులు దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రత్యేక నిధులు 12 కోట్ల రూపాయలతో యుద్ధప్రాపతికదిన జరుగుతున్నాయి. ఈ నిర్మాణం పూర్తయితే పాలగూడెం, కొవ్వలి, దోసపాడు, పోతునూరు, కేదవరం, గుండుగొలను, లక్ష్మీపురం, లంక గ్రామాలకు ఎంతోకాలంగా ఎదురు చూస్తున్న కల నెరవేరనుంది.

హలో.. ఆంధ్రజ్యోతి

మీ ప్రాంతాల్లో నిత్యం మీరు చూస్తున్న సమస్యలను సామాజిక బాధ్యతతో మా దృష్టికి తీసుకురండి. వాటిని ప్రచురించి.. సమస్య పరిష్కారానికి ప్రయత్నం చేద్దాం. ఫోన్ నెంబర్లు

దెందులూరు : 99123 92539
పెదపాడు : 94915 55163
పెదవేగి : 94406 14633

పత్రిక కోసం..

ఆంధ్రజ్యోతి చందాదారులుగా చేరాలన్నా.. పత్రిక సరఫరాలో ఇబ్బందులున్నా మాకు కాల్ చేయండి : 9666154602

ప్రకటనల కోసం..

స్వదేశాగమనం, విదేశీయానం, శ్రద్ధాంజలి, నోటీసులు, వార్షికోత్సవ ప్రకటనల కోసం కాల్ చేయండి : 99854 22203

ఆంజనేయునికి ప్రత్యేక పూజలు

ద్వారకాతిరుమల, జనవరి 2 : వేంకటేశ్వర స్వామివారి ఉపాలయమైన చెరువువీధిలో వేంచేసియున్న ఆంజనేయ స్వామివారి దేవాలయంలో మంగళవారం పురస్కరించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారికి తమలపాకులతో ప్రత్యేక అర్చనలు చేశారు. వల్లీ దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామివారి దేవాలయంలో స్వామివారికి పంచామృతాలతో అభిషేకాలు నిర్వహించి హారతులు ఇచ్చారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

సంక్షిప్తంగా


స్వామివారిని ఊరేగిస్తున్న దృశ్యం

వైభవంగా స్వామివారి ఊరేగింపు

ద్వారకాతిరుమల, జనవరి 2 : వేంకటేశ్వరస్వామివారి దేవాలయంలో ధనుర్మాసం పురస్కరించుకుని ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. దీనిలో భాగంగా ప్రతీరోజూ స్వామి, అమ్మవార్లు తొళక్కం వాహనంపై గ్రామ పురవీధుల్లో తిరుగుతూ భక్తులకు దర్శనమిస్తారు. మంగళవారం స్వామి, అమ్మవార్లను ప్రత్యేక ఆభరణాలతో అలంకరింపచేసి తొళక్కం వాహనంపై ఆశీనులు గావింపచేసి ప్రత్యేక పూజలు చేసి హారతులు ఇచ్చారు. అనంతరం గ్రామ పురవీధుల్లో స్వామి, అమ్మవార్లను ఊరేగించారు. భక్తులు పెద్ద సంఖ్యలో దర్శించుకున్నారు.


అన్నదాన ట్రస్టుకు విరాళం అందజేస్తున్న దాత పాలకుర్తి మురళీకృష్ణ

రూ.లక్ష విరాళం

జంగారెడ్డిగూడెం, జనవరి 2 : గుర్వాయిగూడెం మద్ది ఆంజనేయస్వామి దేవస్థాన అన్నదాన పథకానికి ద్వారకా తిరుమల మండలం పాములూరిగూడెంకు చెందిన పాలకుర్తి శ్రీరాములు, వెంకటరత్నమ్మ జ్ఞాపకార్థం వారి కుమారుడు పాలకుర్తి మురళీకృష్ణ రూ.లక్ష విరాళాన్ని ఆలయ ఈవో విశ్వనాథరాజుకు మంగళవారం అందజేశారు.

యర్రా నవీన్‌కు పదవి ఇవ్వాలి

నల్లజర్ల, జనవరి 2 : కాపు కార్పొరేషన్ చైర్మన్ పదవిని యర్రా నవీన్‌కు కేటాయించాలని మండల కాపు సంఘ నాయకులు డిమాండ్ చేశారు. మంగళవారం నల్లజర్లలో మండల కాపు సంఘం అధ్యక్షుడు కందుల రవిశేఖర్ ఆధ్వర్యంలో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రవి మాట్లాడుతూ జిల్లాకు యర్రా నారాయణస్వామి విశేష సేవలు అందించారని, ఆయన కుమారుడు నవీన్‌కు కాపు కార్పొరేషన్ చైర్మన్ పదవి ఇస్తే కాపులకు న్యాయం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో కాపు సంఘ నాయకులు ప్రగడ నాగేశ్వరరావు,యర్రా రాధాకృష్ణ,శెట్టిపల్లి శివనాగరాజు,రుద్ర శ్రీను,గాజుల రాజా,ప్రగడ వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

పేదల సంక్షేమమే సీఎం ధ్యేయం

» ఎమ్మెల్యే వెంకటేశ్వరరావు

» వాడవాడలా జన్మభూమి సభలు

ద్వారకాతిరుమల, జనవరి 2 : పేద ప్రజల అభివృద్ధే ధ్యేయంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కృషి చేస్తున్నారని గోపాలపురం ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు అన్నారు. ఐదో విడత జన్మభూమి-మా ఊరు కార్యక్రమాన్ని ఐ.ఎస్.జగన్నాధపురం, రామశింగవరం, సి.హెచ్.పోతేపల్లి గ్రామాల్లో మంగళవారం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ప్రజల వద్దకు పాలనగా జన్మభూమి-మా ఊరు కార్యక్రమం నిర్వహించి ప్రజా సమస్యలను పరిష్కరించే దిశగా కృషి చేస్తున్నామన్నారు. అర్హులైన వారందరికీ రేషన్ కార్డులు, వృద్ధాప్య పింఛన్లు, ఇళ్ళ స్థలాలు మంజూరు చేస్తామని, గృహ నిర్మాణాలు చేసుకునేవారికి లక్షా 50 వేల రూపాయలు అందజేస్తామని తెలిపారు. బడుగు, బలహీన వర్గాల వారికి చంద్రన్న బీమా ఒక వరంగా ఉంటున్నారు. రైతు రుణమాఫీ, డ్వాక్రా రుణ మాఫీలను అమలు చేస్తున్నామన్నారు. గ్రామాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించి సీసీ రోడ్ల నిర్మాణం, స్వచ్ఛభారత్‌లో భాగంగా మరుగుదొడ్ల నిర్మాణం చేపట్టామన్నారు. పోలవరం, అమరావతి రెండు కళ్లుగా చంద్రబాబు నాయుడు అభివృద్ధి చేస్తున్నారని అన్నారు. అనంతరం నూతనంగా మంజూరైన రేషన్‌కార్డులు, వృద్ధాప్య పింఛన్లను లబ్ధిదారులకు అందజేశారు. మండలంలో గర్భిణులకు సీమంతం నిర్వహించారు. వడ్లపూడి వెంకట్రామయ్య చారిటబుల్ ట్రస్టు ద్వారా వారి కుమారుడు, ఎంపీపీ వడ్లపూడి ప్రసాద్ చీరలను అందజేశారు. కార్యక్రమంలో ఎంపీపీ వడ్లపూడి ప్రసాద్, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి, నియోజకవర్గాల పరిశీలకుడు రాయపాటి రంగారావు, టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి చెలికాని సోంబాబు, వైస్ ఎంపీపీ జంగా ప్రసాదరెడ్డి, ఎంపీడీవో కె.వాణి, తహసీల్దార్ సుజాత, వ్యవసాయాధికారి కె.కమల్‌రాజ్, సర్పంచ్‌లు పోతన ధర్మరాజు, డొప్పసాని సిద్దిరాజు, మాజీ ఎంపీపీ ఏపూరి దాలయ్య, నాయకులు, కార్యకర్తలు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

దేవరపల్లిలో...

దేవరపల్లి, జనవరి 2 : జన్మభూమి గ్రామసభల వలన గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న పెండింగ్ సమస్యలను పరిష్కరించామని జడ్పీటీసీ కొయ్యలమూడి సుధారాణి, ఎంపీపీ శ్రీకాకుళపు వెంకటనరసింహారావు అన్నారు. మంగళవారం బందపురం గ్రామంలో ఎంపీపీ, గౌరీపట్నం గ్రామంలో జడ్పీటీసీ జన్మభూమి కార్యక్రమాల్లో పాల్గొన్నారు. బందపురంలో 29 రేషన్ కార్డులు, ప్రధాని గృహనిర్మాణ పథకంలో మంజూరైన చెక్కులు ఎంపీపీ పంపిణీ చేయగా గౌరీపట్నంలో 20 మంది హాస్టల్ విద్యార్థులకు చంద్రన్న ఉపకార వేతనం పథకంలో భాగంగా చెక్కులను జడ్పీటీసీ పంపిణీ చేశారు. ఆయా గ్రామసభల్లో వీరు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతంలో ఇంకా ఏమైనా సమస్యలు ఉంటే తక్షణం తమ దృష్టికి తీసుకుని రావాలని వారు కోరారు. గౌరీపట్నం హాస్టల్‌లో వసతులు లేవని, కాంపౌండ్ వాల్, మంచినీటి సదుపాయాలు లేవని దళిత నాయకుడు కుండ విజయ్ జన్మభూమి సభ దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై ఏడీఏ రామ్మోహనరావు స్పందిస్తూ పంచాయతీ నిధులతో ప్రహరీ నిర్మించి, సదుపాయాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమాల్లో సర్పంచ్‌లు గమ్మి వెంకటలక్ష్మి, మెరుపో వెంకటేశ్వరరావు, కొట్టని వెంకటేశ్వరరావు, తోట అజయ్ బాబు, ఈవోపీఆర్‌డీ శ్రీనివాసరావు, తహసీల్దార్ రవికుమార్, అధికారులు పాల్గొన్నారు.


సభలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు

నల్లజర్లలో...

నల్లజర్ల, జనవరి 2 : తెలికిచర్లలో తహసీల్దార్ పి.పద్మావతి మంగళవారం జన్మభూమి కార్యక్రమం నిర్వహించారు.పోడవరంలో ఏవో సోమశేఖర్ జన్మభూమి కార్యక్రమాలు నిర్వహించి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు.తెలికిచర్లలో టీడీపీ సీనియర్ నాయకులు సుంకర సుబ్బారావు,సర్పంచ్ వీరమళ్ల అనిల్‌కుమార్,పోడవరంలో సర్పంచ్ చిడిపి రమేష్, టీడీపీ గ్రామ అధ్యక్షుడు మద్దిపాటి సత్యనారాయణ,ఉపసర్పంచ్ ఎం.సుబ్బారావు పాల్గొన్నారు.


అధికారులతో వాదిస్తున్న ఎంపీటీసీ సభ్యుడు వెలగ శ్రీరామమూర్తి

భూస్వాములకు నిబంధనలు వర్తించవా..?

గోపాలపురం, జనవరి 2 : పేదలకు వర్తించే నిబంధనలు భూస్వాములకు ఎందుకు వర్తించవని కరిచర్లగూడెం ఎంపీటీసీ వెలగ శ్రీరామమూర్తి, సన్న,చిన్నకారు రైతులు, అధికారులను నిలదీశారు. మంగళవారం ఐదో విడత జన్మభూమి మాఊరు కార్యక్రమం మండలంలో కోమటికుంట, రాజంపాలెం, వెంకటాయపాలెం గ్రామాల సర్పంచ్‌లు తల్లిమిల్లి శ్రీదేవి, కొత్రా వెంకటలక్ష్మి, దుగ్గిరాల శ్రీదేవి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా కోమటికుంట గ్రామంలో నిర్వహించిన జన్మభూమి సభలో ప్రత్యేక అధికారి పి.శ్రీనివాసరావుకు మాతంగమ్మ మెట్ట భూముల్లో కొన్నేళ్ళుగా సాగు చేసుకుంటున్న పేదలు, తమకు పట్టాలు ఇప్పించాలని వినతిపత్రాన్ని అందజేశారు. ఎంపీటీసీ సభ్యుడు వెలగా శ్రీరామమూర్తి మాట్లాడుతూ మాతంగమ్మ మెట్ట ఆక్రమణకు గురైందని, ఆ భూమిలో కొందరు పేదలు, గత కొన్నేళ్ళుగా సాగు చేసుకుని జీవనం సాగిస్తున్నారని అయితే ఇప్పుడు ఆ భూమిని ప్రభుత్వం అటవీ శాఖకు అప్పగించడంతో పేదలు మాత్రం స్వచ్ఛందంగా తమ భూములు అప్పగించిన పుటికీ కొందరు భూస్వాములు అధికారాన్ని అట్టుపెట్టుకుని భూమిని కాపాడుకోవడానికి పాకులాడుతున్నారన్నారు. అధికారులు అధికార పార్టీకి తలొగ్గి ఆక్రమణలు తొలగించేందుకు నిర్లక్ష్యం చేస్తున్నారని అధికారులతో వాగ్వివాదానికి దిగారు. దీనిపై స్పందించిన మండల ప్రత్యేక అధికారి పి.శ్రీనివాసరావు మాట్లాడుతూ తక్షణమే ఆక్రమణలకు గురైన మాతంగమ్మ మెట్ట భూములపై చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. మండలంలోని కోమటికుంట గ్రామంలో అర్హులైన వారికి 5 రేషన్‌కార్డులు, రాజంపాలెం గ్రామంలో 7 రేషన్ కార్డులు, 39 మంది విద్యార్థులకు ఉపకార వేతనాలు, రుణ మాఫీ పత్రాలు, వెంకటాయపాలెం గ్రామంలో రేషన్‌కార్డులు, 13 మందికి పింఛన్‌లు అందజేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ నరసింహమూర్తి, ఎంపీడీవో కేఆర్ఎస్ కృష్ణప్రసాద్, ఎంఈవో జి.శ్రీనివాసరావు పాల్గొన్నారు.


కల్యాణం నిర్వహిస్తున్న అర్చకులు

వైభవంగా శివుని కల్యాణం

ద్వారకాతిరుమల, జనవరి 2 : వేంకటేశ్వరస్వామివారి క్షేత్రపాలకుడైన భ్రమరాంబ మల్లికార్జునస్వామివారి దేవాలయంలో ఆరుద్ర నక్షత్రం పురస్కరించుకుని స్వామి, అమ్మవారల కల్యాణ మహోత్సవం మంగళవారం నిర్వహించారు. ముందుగా స్వామి, అమ్మవార్లను ప్రత్యేక ఆభరణాలతో అలంకరింపచేసి ఆలయ సన్నిధిలో సింహాసనంపై ఆశీనులు గావింపచేశారు. విఘ్నేశ్వరపూజ, పుణ్యాహవచనం, తదితర కార్యక్రమాలు నిర్వహించి స్వామి, అమ్మవార్ల కల్యాణతంతు నిర్వహించారు. రక్షాబంధనం, యజ్ఞోపవేతం, మాంగల్యధారణ, తలంబ్రాలు తదితర కార్యక్రమాలను ఆలయ అర్చకులు, వేద పండితుల మంత్రోచ్ఛరణలతో అత్యంత వైభవంగా నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

బాధ్యతయుతంగా విధులు నిర్వహించాలి

ద్వారకాతిరుమల, జనవరి 2 : బాధ్యతాయుతంగా ఉద్యోగం నిర్వహిస్తే ఎటువంటి ఇబ్బందులు లేకుండా ప్రశాంతంగా పదవీ విరమణ చేయవచ్చని పలువురు ఉపాధ్యాయులు పేర్కొన్నారు. గుండుగొలనుకుంట గ్రామంలో సీఎస్ఐ ప్రాథమిక పాఠశాలలో శాంతారత్నం ఉపాధ్యాయురాలిగా పనిచేసి పదవీ విరమణ చేశారు. ఉపాధ్యాయులు ఆమెను మంగళవారం ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ ఉద్యోగాన్ని దైవంగా భావించి బాధ్యతలు నిర్వర్తించాలన్నారు. ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మద్ది ఆలయానికి భక్తుల తాకిడి

జంగారెడ్డిగూడెం, జనవరి 2: గుర్వాయిగూడెం మద్ది ఆంజనేయస్వామిని మంగళవారం సందర్భంగా అధిక సంఖ్యలో భక్తులు దర్శించుకున్నారు. మంగళవారం ఒక్కరోజే మద్ది ఆంజనేయస్వామి ఆలయానికి రూ.2,57,804 ఆదాయంగా లభించినట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి పెన్మెత్స విశ్వనాథరాజు, చైర్మన్ ఇందుకూరి రంగరాజు తెలిపారు. నిత్యాన్నదాన సత్రంలో 800 మంది భక్తులు స్వామి వారి అన్నప్రసాదాలు స్వీకరించారన్నారు. అలాగే దేవస్థాన అన్నదాన పథకానికి పాములూరిగూడెంకు చెందిన పాలకుర్తి శ్రీరాములు, వెంకటరత్నమ్మ జ్ఞాపకార్థం కుమారుడు మురళీకృష్ణ లక్ష రూపాయలు ఈవో విశ్వనాథరాజు చేతుల మీదుగా ఆలయానికి అందజేశారు.

సంక్షిప్తంగా



వెంకన్నను సన్మానిస్తున్న దృశ్యం

వెంకన్నకు బిషప్ సన్మానం

జంగారెడ్డిగూడెం, జనవరి 2 : ప్రతిష్టాత్మక డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఫెలోషిప్ అవార్డు గ్రహీత పంతగాని వెంకన్నను ఏలూరు ఆర్‌సీఎం పీఠం బిషప్ పొలిమేర జయరావు సత్కరించారు. నూతన సంవత్సరం వేడుకల్లో బాగంగా దర్భగూడెం ఆర్‌సీఎం చర్చి ఆవరణలో జరిగిన నూతన సంవత్సర ప్రత్యేక ప్రార్థనల్లో బిషప్ జయరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇటీవల అంబేద్కర్ ఫెలోషిప్ అవార్డు పొందిన పంతగాని వెంకన్నను బిషప్ జయరావు ఘనంగా సత్కరించారు.

అన్నదానం

జంగారెడ్డిగూడెం, జనవరి 2 : నూతన సంవత్సరం సందర్భంగా పట్టణ ంలోని అమ్మనాన్న దివ్యాంగుల ఆశ్రమంలో పాకల వెంకటనారాయణ తన తల్లి పాకల అహల్య జ్ఞాపకార్థం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ముందుగా కేక్ కట్ చేసి దివ్యాంగులకు స్వీట్స్ తినిపించారు. అనంతరం కుర్చీలను అందించారు. ఈ కార్యక్రమంలో సంస్థ ప్రెసిడెంట్ డి.ఆంజనేయులు, సెక్రటరీ మండెల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

ఆటో బోల్తాపడి ఒకరికి గాయాలు

జంగారెడ్డిగూడెం ఆస్పత్రికి తరలింపు

కుక్కునూరు, జనవరి 2 : మండల పరిధిలోని నెమలిపేట గ్రామ సమీపంలో మంగళవారం ఆటో బోల్తాపడగా ఒకరికి గాయాలయ్యాయి. వేలేరుపాడు మండలం మద్దిగట్ల గ్రామానికి చెందిన గిరిజనులు చేపలు పట్టేందుకు గాను గాచారం గ్రామం వచ్చారు. ఈ క్రమంలో ఆటోలో తిరిగి తమ గ్రామం వెళ్తుండగా మలుపులు సరిగా గమనించకపోవడంతో ఆటో అదుపు తప్పి బోల్తా కొట్టింది. ఇందులో ప్రయాణిస్తున్న ఆశి వెంకమ్మ అనే మహిళకు తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే ఆమెను కుక్కునూరు ప్రభుత్వాసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమంగా ఉండడంతో జంగారెడ్డిగూడెం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

మహిళలు సంతోషంగా ఉంటేనే.. అభివృద్ధి

ఎమ్మెల్యే పీతల సుజాత

జంగారెడ్డిగూడెం, జనవరి 2: ప్రజల వద్దకే పరిపాలన తీసుకువస్తే అభివృద్ధిని సాధించవచ్చని చింతలపూడి ఎమ్మెల్యే పీతల సుజాత అన్నారు. మంగళవారం పట్టణంలోని, 1, 2, 3, 4 వార్డులకు సంబంధించి 5వ విడత జన్మభూమి మాఊరు కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే సుజాత కొత్తగా మంజూరైన పెన్షన్లు, రేషన్‌కార్డులు, ఎన్టీఆర్ బీమా చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళలు సంతోషంగా ఉంటేనే కుటుంబంతో పాటు రాష్ట్ర అభివృద్ధి సాధిస్తామనే ఉద్దేశంతో డ్వాక్రా గ్రూపు మహిళలకు ప్రాధాన్యత కల్పిస్తున్నామన్నారు. జంగారెడ్డిగూడెం పట్టణంలో గత నాలుగు జన్మభూమిల్లో జంగారెడ్డిగూడెం పట్టణానికి



జన్మభూమి సభలో సీమంతాలు చేస్తున్న ఎమ్మెల్యే సుజాత

సంబంధించి సుమారు 6651 అర్జీలు వస్తే దశల వారీగా అన్ని పరిష్కరించామని ప్రస్తుత కార్యక్రమంతో అర్జీలన్నీ పూర్తిచేస్తున్నామన్నారు. కార్యక్రమంలో మునిసిపల్ చైర్‌పర్సన్ బంగారు శివలక్ష్మి, వైస్ చైర్మన్ అట్లూరి రామమోహనరావు, కమిషనర్ కొండలరావు, ఆర్డీవో మోహన్‌కుమార్, డీఎల్‌పీవో అమ్మాజీ, టీడీపీ నాయకులు షేక్ ముస్తఫా, మండవ లక్ష్మణరావు, రాజాన పండు, నంబూరి రామచంద్రరాజు, చిట్టిబోయిన రామలింగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు

జంగారెడ్డిగూడెం, జనవరి 2 : ఎమ్మెల్యే పీతల సుజాతకు ప్రముఖ సంఘ సేవకులు డీకేడీ సత్యనారాయణ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. జన్మభూమి-మాఊరు కార్యక్రమానికి వచ్చిన ఎమ్మెల్యే సుజాత డీకేడీ సత్యనారాయణ ఇంటి వద్ద ఆగారు. ఈ సందర్భంగా ఆమెకు పూలగుచ్ఛంతో డీకేడీ సత్యనారాయణ దంపతులు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు పాల్గొన్నారు

అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం: ఎంపీ



జన్మభూమి సభలో మాట్లాడుతున్న ఎంపీ మాగంటి బాబు

జంగారెడ్డిగూడెం, జనవరి 2 : అభివృద్ధే ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తున్నదని ఎంపీ మాగంటి బాబు అన్నారు. మంగళవారం గుర్వాయిగూడెం, చక్రదేవరపల్లి, దేవులపల్లి, పుట్లగట్లగూడెం గ్రామాల్లో జన్మభూమి గ్రామసభలు నిర్వహించారు. చక్రదేవరపల్లి గ్రామసభలో పాల్గొన్న ఎంపీ మాగంటి బాబు మాట్లాడుతూ ప్రజల వద్దకే పాలన విధంగా జన్మభూమి సభలు జరుగుతున్నాయన్నారు. అర్హులైన వారికి సంక్షేమ ఫలాలు అందాల్సిందేనన్నారు. గుర్వాయిగూడెం గ్రామంలో జరిగిన గ్రామసభలో గ్రామంలోని ఒకచెరువును 2014వ సంవత్సరంలో కొంతమంది పేదలకు ఇళ్ళ స్థలాలుగా ఇచ్చారని, ఆ సమయంలో పట్టాలు కూడా ఇచ్చారని అయితే ఆ పట్టాలు నకిలీవని బాధితులు ఆందోళన చెందుతున్నారని దీనిపై రెవిన్యూ అధికారులు సమాధానం చెప్పాలని దల్లి కృష్ణారెడ్డి ప్రశ్నించారు. అలాగే గ్రామంలోని పలు సమస్యలపై పలువురు గ్రామసభ దృష్టికి తీసుకువచ్చారు.



జన్మభూమి సభలో సొమ్మసిల్లి పడిపోయిన వృద్ధురాలికి మంచినీరు పట్టిస్తున్న దృశ్యం

జన్మభూమిలో సొమ్మసిల్లిన వృద్ధురాలు

టీడీపీ నాయకుల సపర్యలు

జంగారెడ్డిగూడెం, జనవరి 2 : జన్మభూమి మాఊరు కార్యక్రమ ప్రారంభ రోజునే ఒక వృద్ధురాలు సభలో కళ్ళు తిరిగి పడిపోయింది. మంగళవారం ఉదయం 2వ వార్డు పద్మ థియేటర్ ఎదురుగా ఏర్పాటు చేసిన 5వ విడత జన్మభూమి-మాఊరు కార్యక్రమానికి వచ్చిన ఒక వృద్ధురాలు అక్కడ ఏర్పాటు చేసిన టెంట్ తాడు కాలికి తగలడంతో కింద పడి సొమ్మసిల్లింది. ఇది గమనించిన టీడీపీ నాయకులు రాజాన పండు, తదితరులు ఆ వృద్ధురాలికి మంచినీరు పట్టించి అక్కడే ఏర్పాటు చేసిన వైద్య శిబిరం ద్వారా ప్రాథమిక చికిత్సను అందించారు.

రెండు నెలల్లో ఆర్అండ్ఆర్ దరఖాస్తుల పరిశీలన

ఐటీడీఏ పీవో హరేంద్రప్రసాద్

కుక్కునూరు, జనవరి 2 : పోలవరం పునరావాస పరిహారం (ఆర్అండ్ఆర్) సంబంధించి వచ్చిన దరఖాస్తులను రెండు నెలల్లో పూర్తిస్థాయిలో పరిశీలన చేస్తామని ఐటీడీఏ పీవో హరేంద్రప్రసాద్ తెలిపారు. మంగళవారం సీతారామనగరం, శ్రీధర-వేలేరు గ్రామాల్లో జరిగిన గ్రామ సభల్లో పాల్గొని ఆయన మాట్లాడారు. ఆర్అండ్ఆర్ పరిహారాన్ని వెంటనే చెల్లించాలంటూ వందలాది మంది నిర్వాసితులు పీవోను కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుక్కునూరు, వేలేరుపాడు మండలాల నుంచి దాదాపు 9వేల మంది ఆర్అండ్ఆర్ కోసం దరఖాస్తు చేసుకున్నారన్నారు. వీటన్నింటినీ పరిశీలిస్తున్నట్టు తెలిపారు. అనంతరం సర్వే సిబ్బంది వచ్చిన సమయంలో ఎవరైతే స్థానికంగా ఉంటున్నారో వారిని గుర్తించి జాబితాలో చోటు కల్పిస్తామన్నారు. అనంతరం ఆర్అండ్ఆర్ ప్యాకేజీని చెల్లిస్తామన్నారు. అలాగే రేషన్‌కార్డులు, పెన్షన్లు మంజూరు చేయాలంటూ స్థానికులు కోరారు. జన్మభూమి కమిటీ పేరుతో అర్హులకు పథకాలు అందడం లేదంటూ వారు ఆరోపించారు. అనంతరం లబ్ధిదారులకు చంద్రన్న కానుకలు పంపిణీ చేశారు



సీతారామనగరంలో చిన్నారులకు అన్నప్రాసన చేస్తున్న పీవో

నగరంలో బాలింతలకు సీమంతాలు, చిన్నారులకు అన్నప్రాసన నిర్వహించారు. కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి వెంకటేశ్వరరావు, ఎంపీడీవో దుర్గాప్రసాద్, తహసీల్దార్ రామాంజనేయులు, టీడీపీ మండల అధ్యక్షుడు గంగరాజు పాల్గొన్నారు.

● సీపీఐ నాయకుల వినతిపత్రం

మంగళవారం జరిగిన గ్రామసభలో సీపీఐ నాయకులు పలు సమస్యలను పీవో దృష్టికి తీసుకువెళ్లారు. మండలాన్ని యూనిట్‌గా తీసుకుని భూములకు, పునరావాసానికి ప్యాకేజీలను చెల్లించాలని, తొలగించిన 16 గ్రామాలను తిరిగి జాబితాలోకి చేర్చాలన్నారు. అలాగే స్థానికంగా ఉండి కూడా తొలగించిన పేర్లను జాబితాలోకి నమోదు చేయాలన్నారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతీ ఒక్కరికీ పరిహారం అందించాలని, ఉపాధి హామీ బిల్లులను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు.

జన్మభూమికి సమాచారం లేదు

కాగా జన్మభూమి గ్రామసభలు మంగళవారం నుంచి ప్రారంభమైనప్పటికీ మండలంలోని జన్మభూమి కమిటీ సభ్యులకు సమాచారం లేదు. దీంతో వారంతా ఎంపీడీవో, తహసీల్దార్‌లను నిలదీశారు. అధికారుల నిర్లక్ష్యాన్ని ప్రశ్నిస్తూ జిల్లా ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశారు.

సినిమాలు

జంగారెడ్డిగూడెం :

లక్ష్మి	హలో
సౌభాగ్య	ఆక్సిజన్
,, స్ర్కీన్-2	కేరాఫ్ సూర్య
శ్రీ పద్మ	ఇఈ
శ్రీ రాజరాజేశ్వరి	ఎంసీఏ

'జన్మభూమి'లో మహిళల నిరీక్షణ..

తాడిపూడి (తాళ్ళపూడి), జనవరి 2 : తాడిపూడిలో మంగళవారం నిర్వహించిన జన్మభూమి కార్యక్రమంలో పాల్గొనడానికి వచ్చిన మహిళలు అష్టకష్టాలు పడ్డారు. కూర్చోవడానికి కుర్చీలు లేకపోవడంతో ఆరు బయట ఎండలోనే గంటలు తరబడి నిరీక్షించారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు అలాగే ఉన్నా పట్టించుకునే వారే కరువయ్యారని వాపోయారు.



సంక్షిప్తంగా

అత్తపై దాడి చేసిన
అల్లుడికి జైలు

చాగల్లు, జనవరి 2 : భార్యా భర్తల గొడవలు నేపథ్యంలో అత్తపై దాడి చేసి కొట్టి గాయపరచిన కేసులో ముద్దాయి పాటియ్యకు ఏడాది జైలు శిక్ష, రూ.వెయ్యి జరిమానా విధిస్తూ నిడదవోలు కోర్టు అడిషనల్ జుడీషియల్ ఫస్ట్‌క్లాస్ మేజిస్ట్రేట్ వై శ్రీలక్ష్మి తీర్పు చెప్పారు. ఎస్ఐ ఎస్.రామకృష్ణ మంగళవారం తెలిపిన వివరాలు ప్రకారం 2016వ సంవత్సరంలో చిక్కాలకు చెందిన బట్టు పాటెమ్మను అల్లుడు కొట్టి గాయపరచినట్లు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్టు చెప్పారు. ఎస్ఐ ఎం.జయబాబు కేసును దర్యాప్తు చేసినట్టు, ఏపీపీ బి.గంగాధరం కేసును వాదించారు.

ప్రమాదానికి కారణమైన
డ్రైవర్‌కు ఏడాది జైలు

చాగల్లు, జనవరి 2 : రోడ్డు ప్రమాదంలో ఒకరి మృతికి కారణమైన ట్రాక్టర్ డ్రైవర్ కటికిరెడ్డి కృష్ణ గణేష్‌కు ఏడాది జైలు శిక్ష విధిస్తూ నిడదవోలు కోర్టు అడిషనల్ జుడీషియల్ ఫస్ట్‌క్లాస్ మేజిస్ట్రేట్ వై శ్రీలక్ష్మి తీర్పు చెప్పారు. ఎస్ఐ ఎస్‌రామకృష్ణ తెలిపిన వివరాలు ప్రకారం 2017వ సంవత్సరం మేనెలలో చాగల్లు చాకలి చెరువు వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో చాగల్లుకు చెందిన కోట కృష్ణ మృతి చెందారు. అప్పట్లో ఎస్ఐ ఎం.జయబాబు కేసు నమోదు చేసి దర్యాప్తు చేశారు. ఈ కేసులో నేరం రుజువు కావడంతో ట్రాక్టర్ డ్రైవర్‌కు సంవత్సరం జైలు శిక్ష విధిస్తూ కోర్టు తీర్పు చెప్పినట్లు తెలిపారు. ఏపీపీ బి.గంగాధర్ ప్రభుత్వం తరుపున కేసును వాదించారు.

కొవ్వూరు ఆర్టీసీ సమాచారం

- ❖ హైదరాబాద్ (బీహెచ్ఈఎల్) (సూపర్ లగ్జరీ) రాత్రి 9.50
- ❖ ఇచ్ఛాపురం (ఆల్ట్రా డీలక్స్) ఉదయం 8.00
- ❖ విజయవాడ (ఎక్స్‌ప్రెస్) (వయా పోలవరం, జంగారెడ్డిగూడెం) మధ్యాహ్నం 2.30
- ❖ భద్రాచలం (ఎక్స్‌ప్రెస్) ఉ.6.20

ఆర్టీసీ ఎంక్వయిరీ :
08813-231514

ఉచిత వైద్య సేవ

కొవ్వూరులోని ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య సేవలు అందించడానికి ప్రతీ రోజూ వైద్యులు అందుబాటులో ఉంటారు. ఉదయం 9గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు అన్ని విభాగాల వైద్య సేవలు అందుబాటులో ఉంటాయి. అనంతరం 4గంటల నుంచి మరుసటి రోజు ఉదయం 9గంటల వరకు డ్యూటీ డాక్టర్ వైద్య సేవలందిస్తారు. ప్రతీ రోజూ కనీసం 250 మంది రోగులు వైద్య సేవలు పొందుతారు. ఆసుపత్రిలో సేవల సమాచారం కోసం 08813-231450 నెంబర్‌లో సంప్రదించాలి.

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

జన్మభూమి కార్యక్రమంలో మంత్రి కె.ఎస్.జవహర్

తాడిపూడి (తాళ్ళపూడి) : ప్రజా సంక్షేమమే ధ్యేయంగా టీడీపీ ప్రభుత్వం పని చేస్తోందని ఎక్సైజ్ శాఖ మంత్రి కెఎస్.జవహర్ అన్నారు. ఐదో విడత జన్మభూమి-మాఊరు కార్యక్రమాన్ని మంగళవారం ఎంపీడీఓ జీ.జ్యోతిర్మయి ఆధ్వర్యంలో తాడిపూడిలో ప్రారంభించారు. ఉప సర్పంచ్ గంగా కృష్ణ ఆధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి మంత్రి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ముందుగా అంగన్‌వాడీ కార్యకర్తలు ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను, వైద్య శిబిరాన్ని, డ్వాక్రా మహిళలు ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను సందర్శించారు. మహిళలు వేసిన రంగవల్లులను తిలకించారు. అనంతరం సామూహిక సీమంతాలు నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారానికి జన్మభూమి - మా ఊరు కార్యక్రమం దోహదం చేస్తుందన్నారు. పేదల సంక్షేమమే ధ్యేయంగా టీడీపీ పని చేస్తూ సంక్షేమ పథకాలను చిత్తశుద్ధితో అమలు చేస్తుందన్నారు. పేద ప్రజలు, డ్వాక్రా మహిళలు ఆర్థికంగా ఎదగడానికి సాధికార మిత్రలు ఏర్పాటు చేశామన్నారు. ప్రతీ ఇంటికి పథకాలు చేరువవుతున్నాయో లేదో తెలుసుకుని ప్రభుత్వానికి సమాచారం అందించడానికి సాధికార మిత్రలు ఉపయోగపడతాయన్నారు. అనంతరం నూతనంగా మంజూరైన పింఛన్లు, రేషన్ కార్డులతోపాటు విద్యార్థులకు ఉపకార వేతనాలు, చంద్రన్న బీమా మంజూరు పత్రాలను మంత్రి అందజేశారు. కార్యక్రమంలో ఆర్డీవో సత్యనారాయణ, ప్రత్యేకాధికారిణి గౌసియా బేగం, ఇన్‌చార్జి తహసీల్దారు నాగలక్ష్మి, ఎంపీపీ కాసాని అనంతలక్ష్మి, జడ్పీటీసీ కైగాల మంగాభవాని, ఏఓ రత్నప్రభ, ఐసీడీఎస్ సూపరువైజర్లు ఆశారోహిణి, రేవతి, సీడీపీవో రాజశేఖర్, ఐకేపీ ఏపీఎం వెంకటరావు, తదితరులు పాల్గొన్నారు.



తాడిపూడిలో ముగ్గులను పరిశీలిస్తున్న మంత్రి జవహర్



చాగల్లు, జనవరి 2 : ప్రజల ముంగిటకు వచ్చి వారి సమస్యలు పరిష్కరించడం కోసమే ప్రభుత్వం జన్మభూమి-మాఊరు కార్యక్రమం నిర్వహిస్తుందని మంత్రి జవహర్ అన్నారు. మంగళవారం చాగల్లు పంచాయతీ కార్యాలయం వద్ద జరిగిన గ్రామ సభలో ఆయన మాట్లాడుతూ ప్రజలు సంతోషంగా, ఆనందంగా ఉండాలనే లక్ష్యంతో, అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నట్టు చెప్పారు. నియోజకవర్గ స్థాయి నోడల్ అధికారి జి.రేఖారాణి మాట్లాడుతూ జన్మభూమి జరిగే 10 రోజులు పండుగ వాతావరణంలో జరిగేలా పని చేస్తున్నట్టు చెప్పారు. అనంతరం పలువురు గర్భిణులకు సీమంతాలు చేశారు. సర్పంచ్ జొన్నకూటి వెంకాయమ్మ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఎంపీపీ కోడూరి రమామణి, ఏఎంసీ మాజీ చైర్మన్ ఆళ్ళ హరిబాబు, టీడీపీ జిల్లా ఉపాధ్యక్షుడు కరుటూరి సతీష్, జన్మభూమి కమిటీ సభ్యులు కోడూరి ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

టీడీపీలోకి 90 మంది యువత

చాగల్లు, జనవరి 2 : బీసీలు, మైనార్టీలకు టీడీపీ అండగా ఉంటుందని ఏఎంసీ మాజీ చైర్మన్ ఆళ్ళ హరిబాబు అన్నారు. చాగల్లులోని బీసీ ప్రాంతానికి చెందిన తూర్పు కాపు సంక్షేమ సంఘం యువకులు 40 మంది, అబ్దుల్ కలాం పేటకు చెందిన ముస్లిం యువకులు 50 మంది మంగళవారం తెలుగుదేశం పార్టీలో చేరారు. ఏఎంసీ మాజీ చైర్మన్ హరిబాబు, టీడీపీ జిల్లా ఉపాధ్యక్షుడు కరుటూరి సతీష్, తెలుగు యువత నాయకుడు నాదెళ్ళ శ్రీరామ్ చౌదరి పార్టీలో చేరిన వారికి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానం పలికారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమర్థత కలిగిన నాయకుడు చంద్రబాబుకు ప్రజలు అండగా ఉండాలని, ఆయన నాయకత్వంలో రాష్ట్రం అన్ని విధాలుగా అభివృద్ధి చెందుతుందన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ జొన్నకూటి వెంకాయమ్మ, మాజీ ఎంపీపీ కేతా సాహెబ్, గ్రామ కమిటీ అధ్యక్షుడు ముళ్ళపూడి ఉదయ భాస్కర్, కో-ఆప్షన్ సభ్యులు అల్తాఫ్ అహ్మద్, ఉప సర్పంచ్ యండపల్లి వెంకటేశ్వరరావు, బొల్లిన శివ నాగేంద్ర, కోడి చంటియ్య, తూర్పుకాపు సంక్షేమ సంఘం నాయకులు టీ.చిరంజీవి, డీ.సతీష్, మధుమతి శ్రీనివాసరావు, మైనార్టీ సంక్షేమ సంఘం నాయకులు పాల్గొన్నారు.



పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఏఎంసీ మాజీ చైర్మన్ ఆళ్ళ హరిబాబు, తదితరులు



తాడిపూడి జన్మభూమి కార్యక్రమంలో బహుమతులు అందుకోవడానికి నిరీక్షిస్తున్న విద్యార్థులు

'జన్మభూమి'తో విద్యా సమయం వృథా

తాడిపూడి (తాళ్ళపూడి) జనవరి 2 : జన్మభూమి కార్యక్రమాల కారణంగా విద్యార్థుల విలువైన సమయం వృథా అవుతోంది. మంగళవారం నుంచి ఈనెల 5వరకు ప్రాథమికస్థాయి, అక్కడ నుంచి 11వరకు ఉన్నత పాఠశాల స్థాయి విద్యార్థులకు పలు రకాల ఆటల పోటీలు నిర్వహించి బహుమతులు అందజేయాలని ప్రభుత్వం అధికారులను ఆదేశించింది. ఈ మేరకు మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఆధ్వర్యంలో జన్మభూమి కార్యక్రమాల్లో పోటీలు నిర్వహించడానికి ఉపాధ్యాయులకు షెడ్యూల్ అందజేశారు. దీంతో ఈనెల 5వరకు ప్రాథమిక స్థాయి పాఠశాలల ఉపాధ్యాయులు జన్మభూమి కార్యక్రమాల్లో పాల్గొనడం, విద్యార్థులను అక్కడకు తరలించి బహుమతులు అందజేసే కార్యక్రమాల్లో నిమగ్నమవడంతో విద్యార్థుల బోధనా కాలం వృథా అవుతోంది. సకాలంలో విద్యార్థులకు భోజనం అందక విలవిల్లాడుతున్నారు. మంగళవారం తాడిపూడిలో జరిగిన జన్మభూమి కార్యక్రమంలో బహుమతులు అందజేయడానికి చుట్టు పక్కల గ్రామాల నుంచి విద్యార్థులను జన్మభూమి కార్యక్రమానికి తరలించారు. బహుమతులు అందుకోవడానికి విద్యార్థులు గంటలతరబడి గుడిలో నిరీక్షించారు. జన్మభూమి కార్యక్రమాల్లో పోటీలు నిర్వహించి బహుమతులను అందజేయడానికి విద్యార్థులను తరలించడంపై బోధన సమయం కుటంపడుతుందని తల్లిదండ్రులు అసహనం వ్యక్తం చేస్తున్నారు.

రెండు వర్గాలుగా తెలుగు యువత ర్యాలీలు

చాగల్లు, జనవరి 2 : మండలానికి చెందిన ఇద్దరు తెలుగుయువత నాయకులు మంత్రికి అనుకూల, వ్యతిరేక ర్యాలీలు నిర్వహించడం నియోజకవర్గం స్థాయిలో తీవ్ర చర్చనీయాంశమైంది. పార్టీ కార్యకర్తలపైనే మంత్రి కేఎస్.జవహర్ దౌర్జన్యం చేశారని దానిని నిరసిస్తూ తెలుగుయువత నాయకుడు నాదెళ్ళ శ్రీరామ్ చౌదరి ఆధ్వర్యంలో మంగళవారం నిరసన ర్యాలీ నిర్వహించారు. చాగల్లు సెంటర్ నుంచి కార్యకర్తలు మోటారు సైకిళ్లపై కొవ్వూరుకు ర్యాలీగా తరలివెళ్లారు. తెలుగుయువత జిల్లా ఉపాధ్యక్షుడు ముద్దుకూరి రవిప్రసాద్ ఆధ్వర్యంలోను తెలుగు యువత, టీడీపీ కార్యకర్తలు, మహిళలు మంత్రి కేఎస్.జవహర్‌కు అనుకూలంగా దారవరం నుంచి ర్యాలీగా కొవ్వూరుకు తరలివెళ్లారు. సామాజిక మాధ్యమం వేదికగా మంత్రిపై దుష్ప్రచారం నిర్వహిస్తున్నారంటూ వారిపై తగిన చర్యలు తీసుకోవాలని మద్దుకూరి రవిప్రసాద్ డిమాండ్ చేశారు. దారవరం నుంచి చంద్రవరం, మల్లవరం, మార్కొండపాడు, గౌరీపల్లి మీదుగా ర్యాలీ కొవ్వూరుకు చేరింది.



ర్యాలీ నిర్వహిస్తున్న తెలుగుయువత

కనకదుర్గమ్మకు చండీహోమం



కొవ్వూరు, జనవరి 2 : తోగమ్మిలో ఉన్న విజయ కనకదుర్గ దేవికి చండీహోమం నిర్వహించారు. మంగళవారం వైస్ ఎంపీపీ మద్దిపాటి సత్యనారాయణ, నాగసూర్యకుమారి, ఉప్పులూరి శ్రీరామకృష్ణ, పద్మావతి దంపతులు పూజలు నిర్వహించారు.

సంక్షిప్తంగా

'భవన నిర్మాణ కార్మికులకు గుర్తింపు కార్డులివ్వాలి'

కొవ్వూరు టౌన్, జనవరి 2 : భవన నిర్మాణ కార్మికులకు గుర్తింపు కార్డులు తక్షణమే అందించాలని సీఐటీయూ కొవ్వూరు డివిజన్ కమిటీ డిమాండ్ చేసింది. మంగళవారం సీఐటీయూ కార్యాలయంలో వల్లేపల్లి నర్సింహమూర్తి అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డివిజన్ అధ్యక్షుడు ఎం.ఎం.సుందరబాబు మాట్లాడుతూ కొవ్వూరు అసిస్టెంట్ లేబర్ కమిషనర్ పరిధిలో కొన్ని నెలలుగా సభ్యత్వ నమోదు చేసుకున్న కార్మికులకు కార్డులు అందించడంపై తీవ్ర నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారన్నారు. గుర్తింపు కార్డులు తక్షణమే ఇవ్వకుంటే ఆందోళన చేపడతామన్నారు. ఈ సమావేశంలో డి రాధాకృష్ణ, మైగాపుల నాగేశ్వరరావు, దుర్గారావు, మంచిలి వీరబాబు పాల్గొన్నారు.

200 మంది వృద్ధులకు దుస్తులు పంపిణీ

కొవ్వూరు, జనవరి 2 : నిరాశ్రయులైన వృద్ధులను ఆదుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని ఎక్సైజ్ శాఖ మంత్రి కె.ఎస్.జవహర్ అన్నారు.ఆరికిరేవుల క్రీస్తు సంఘంలో మంగళవారం వరిగేటి కాంతరాజు కుటుంబ సభ్యులు 200 మందికి దుస్తులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మంత్రి జవహర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. పాస్టర్ ఆరుగోలను విశ్వేశ్వరరావు ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.మంత్రి చేతుల మీదుగా 200 మంది వృద్ధులు, వితంతువులకు చీరలు, దుప్పట్లు, 20 మంది దివ్యాంగులకు దుస్తులు పంపిణీచేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ జొన్నలగడ్డ రాధారాణి, జొన్నలగడ్డ సుబ్బారాయచౌదరి, పొట్రు శ్రీనివాసరావు, పసలపూడి బోసు పాల్గొన్నారు.

హలో.. ఆంధ్రజ్యోతి

మీ ప్రాంతాల్లో నిత్యం మీరు చూస్తున్న సమస్యలను సామాజిక బాధ్యతతో మా దృష్టికి తీసుకురండి. వాటిని ప్రచురించి.. సమస్య పరిష్కారానికి ప్రయత్నం చేద్దాం. ఫోన్ నెంబర్లు
కొవ్వూరు : 94900 86600
తాళ్లపూడి : 94410 87274
చాగల్లు : 94404 15499

పత్రిక కోసం..

ఆంధ్రజ్యోతి చందాదారులుగా చేరాలన్నా.. పత్రిక సరఫరాలో ఇబ్బందులున్నా మాకు కాల్ చేయండి : 99854 22296

ప్రకటనల కోసం..

స్వదేశాగమనం, విదేశీయానం, శ్రద్ధాంజలి, నోటీసులు, వార్షికోత్సవ ప్రకటనల కోసం కాల్ చేయండి : 99854 11543



పట్టణంలోని జన్మభూమి సభలో గర్భిణులకు నూతన వస్త్రాలు అందజేస్తున్న మంత్రి జవహర్



విద్యార్థికి ఉపకారవేతనం అందజేస్తున్న మంత్రి జవహర్

కులమతాలకతీతంగా సంక్షేమం

» కార్పొరేషన్ల ద్వారా ఆర్థిక సాయం
» జన్మభూమి - మా ఊరు సభల్లో మంత్రి జవహర్

కొవ్వూరు, జనవరి 2 : కులమతాలకు అతీతంగా ప్రజా సంక్షేమం కోసం ప్రభుత్వం కృషి చేస్తోందని ఎక్సైజ్ శాఖ మంత్రి కె.ఎస్.జవహర్ అన్నారు. మంగళవారం పురపాలక సంఘ పరిధిలోని 1,2,3 వార్డుల్లో చైర్మన్ జొన్నలగడ్డ రాధారాణి అధ్యక్షతన జన్మభూమి-మాఊరు 5వ విడత కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న జవహర్ మాట్లాడుతూ షెడ్యూల్ కులాలు, తెగల కులాలకు జగజ్జీవన్ పథకం ద్వారా నెలకు 75 యూనిట్లు ప్రభుత్వం ఉచితంగా అందజేస్తుందన్నారు. అంతే కాకుండా వివిధ కార్పొరేషన్ల ద్వారా అన్ని వర్గాల ఆర్థికాభివృద్ధికి ప్రభుత్వం పాటుపడుతోందన్నారు. అనంతరం కొత్త రేషన్ కార్డులు, పింఛన్లు, స్కాలర్ షిప్‌లు పంపిణీ చేశారు. జనవరి నుంచి చంద్రన్న పెళ్లి కానుకను అందిస్తున్నామన్నారు. షెడ్యూల్ కులాల వారికి రూ.40 వేలు, బీసీలకు రూ.30 వేలు, మైనార్టీగిరిజనులకు రూ.50వేలు పెళ్లికుమార్తెల ఖాతాలకు జమచేస్తామన్నారు. కార్యక్రమంలో చైర్మన్ రాధారాణి, జొన్నలగడ్డ సుబ్బరాయ చౌదరి, ఆర్డీవో వైసత్యనారాయణరావు, ఏఎంసీ చైర్మన్ వేగి చిన్న, ప్రత్యేకాధికారి ఎస్.వి.వి.సత్యనారాయణ, మునిసిపల్ కమిషనర్ టి.నాగేంద్రకుమార్, వైస్ చైర్మన్ దుద్దిపూడి రాజారమేష్ పాల్గొన్నారు.

ఆరికిరేవుల, కుమారదేవంలో

రాష్ట్ర ప్రభుత్వం పత్రిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రతి ఒక్కరికీ చేరేలా చర్యలు తీసుకుంటున్నట్టు ఎక్సైజ్ శాఖ మంత్రి కె.ఎస్.జవహర్ అన్నారు. మంగళవారం ఆరికిరేవుల, కుమారదేవం గ్రామాల్లో జన్మభూమి కార్యక్రమాలు నిర్వహించారు. సభల్లో పాల్గొన్న మంత్రి జవహర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలకు సామాజికంగా విద్య, వైద్య, ఆరోగ్య భద్రత కల్పిస్తూ పేదల సంక్షేమమే ధ్యేయంగా సీఎం చంద్రబాబు సుపరిపాలన అందజేస్తున్నారన్నారు. గ్రామాల్లో మౌలిక వసతులు, పింఛన్ల సామాజిక అవసరాలను గుర్తించి పరిష్కరించేలా జన్మభూమి కార్యక్రమాన్ని అమలు చేస్తున్నారు. వ్యవసాయ, డ్వాక్రా రుణ మాఫీలతో పాటు ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ప్రాధాన్యతా క్రమంలో అమలు చేస్తున్నామన్నారు. నియోజకవర్గంలో రెండు వేల మంది రూ.7వేల కోట్లను సీఎం సహాయ నిధి ద్వారా ఆరోగ్య భద్రత కోసం పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. కార్యక్రమాల్లో ఎంపీపీ వాడవెల్లి రాజ్యలక్ష్మి, జడ్పీటీసీ గారపాటి శ్రీదేవి, ఏఎంసీ చైర్మన్ వేగి చిన్న, సర్పంచ్‌లు చావా పాపారావు, యండపల్లి రమేష్‌బాబు, ఆర్డీవో వై. సత్యనారాయణ, తహసీల్దార్ కె.విజయ్ కుమార్, ఎంపీడీవో ఎ.రాము పాల్గొన్నారు.



మంత్రికి మద్దతుగా డీఎస్పీ కార్యాలయానికి వెళ్తున్న కార్యకర్తలు

మంత్రి జవహర్‌పై దుష్ప్రచారం తగదు

» పట్టణంలో మంత్రి మద్దతుదారుల ర్యాలీ

కొవ్వూరు టౌన్, జనవరి 2 : నియోజకవర్గ అభివృద్ధికి పాటుపడుతున్న మంత్రి జవహర్‌పై దుష్ప్రచారం చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని జిల్లా తెలుగు యువత ఉపాధ్యక్షుడు మద్దుకూరి రవిప్రసాద్ డిమాండ్ చేశారు. ఇటీవల యువసేన పేరుతో సోషల్ మీడియాలో మంత్రి జవహర్‌పై అసత్య, అవమానకర కామెంట్లు పోస్టుచేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని కోరుమన్నారు. దీనిపై కొంత మంది వ్యక్తులు కావాలనే మంత్రిపై లేనిపోని విమర్శలు చేస్తున్నారన్నారు. దీనిని ఖండిస్తూ మంగళవారం సాయంత్రం తెలుగు యువత ఉపాధ్యక్షులు మద్దుకూరి రవిప్రకాశ్ ఆధ్వర్యంలో నియోజకవర్గంలోని 3 మండలాలకు చెందిన తెలుగు యువత నాయకులు వందలాదిగా కొవ్వూరుకు చేరుకుని పట్టణ వీధుల్లో మంత్రి జవహర్‌కు మద్దతుగా నినాదాలు చేశారు. స్థానిక విజయ విహార్ సెంటర్‌లో ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం డీఎస్పీ కార్యాలయానికి చేరుకుని వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ముత్యాల రాంబాబు మాట్లాడుతూ నియోజకవర్గాన్ని 800 కోట్లతో అభివృద్ధి చేస్తున్న మంత్రి జవహర్‌పై ప్రజల నుంచి వస్తున్న స్పందనను చూసి ఓర్వలేక కొంత మంది లేనిపోని విమర్శలు చేస్తున్నారన్నారు. నిజమైన కార్యకర్తలు అయితే సోషల్ మీడియాలో కామెంట్లు పెట్టడం ద్వారా సమస్యలు పరిష్కారం కాదని, నియోజకవర్గాన్ని, జిల్లా నాయకులు వద్దగాని సమస్యను పరిష్కరించుకోవాలన్నారు. లేనిపోని విమర్శలు చేస్తూ రోడ్డెక్కడం ద్వారా పార్టీకి తీవ్ర నష్టం కలుగుతుందన్నారు.కార్యక్రమంలో ఎరుబండి వీరవెంకట్రావు, మద్దుకూరి శ్రీనివాస్, కొడమంచిలి పాపారత్నం, రాపాక తిలక్, పెండ్యాల శివరామకృష్ణ, బాబూరావు, పి.వి.వి.భద్రరావు, ఆరుగుళ్ళ చిన్నబాబు, కావేటి రవిశేఖర్, కార్యకర్తలు పాల్గొన్నారు.

దళిత ఉద్యోగుల సమస్యలు పరిష్కరించండి

» మంత్రికి ఉద్యోగుల వినతి



వినతి పత్రం ఇస్తున్న ఉద్యోగులు

కొవ్వూరు టౌన్, జనవరి 2 : రాష్ట్రవ్యాప్తంగా దళిత ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించడానికి కృషిచేస్తామని ఎక్సైజ్ శాఖ మంత్రి కె.ఎస్.జవహర్ అన్నారు. మంగళవారం మంత్రి క్యాంపు కార్యాలయంలో మోడల్ అసోసియేషన్ ఆఫ్ దళిత ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మురుకుపూడి దేవపాల్ ఆధ్వర్యంలో మంత్రి జవహర్‌ను సన్మానించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.వి.వి. సత్యనారాయణ రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని కోరారు. మంత్రి సానుకూలంగా స్పందిస్తూ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానన్నారు. మంత్రిని కలిసిన వారిలో మచిలీపట్నం ప్రొఫెసర్ రొక్కా జగన్‌మోహన్‌రావు, గురుకులం ఓఎస్‌డి ఎస్ శ్యామ్‌సుందర రావు, జిల్లా డీసీవో ఎస్.డేవిడ్, తాడేపల్లిగూడెం గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ వి.రాజారావు, తదితరులు ఉన్నారు.



కృష్ణబాబును సన్మానిస్తున్న దృశ్యం

కృష్ణబాబుకు సన్మానం

దొమ్మేరు (కొవ్వూరు), జనవరి 2 : మాజీ ఎమ్మెల్యే పెండ్యాల వెంకటకృష్ణారావు (కృష్ణబాబు)కు అభిమానులు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. మండలంలోని దొమ్మేరులో కృష్ణబాబును పెరువాళ్ళ ఉమామహేశ్వరావు మంగళవారం కలుసుకుని శాలువా కప్పి, పుష్పగుచ్ఛాలు అందించి శుభాకాంక్షలు తెలిపారు.

రాజగోపుర నిర్మాణానికి విరాళం

నిడదవోలు, జనవరి 2 : తిమ్మరాజుపాలెం గ్రామంలోని కోటసత్తెమ్మ అమ్మవారి ఆలయంలో నిర్మితమవుతున్న రాజగోపుర నిర్మాణానికి మంగళవారం పట్టణానికి చెందిన ఆనందం నరసింహరామారావు కుమారుడు గణేష్, మమతాదేవి దంపతులు రూ.10,116, బ్రాహ్మణగూడెం గ్రామానికి చెందిన ప్రత్తిపాటి శ్రీనివాసరావు రూ.5,116 విరాళాన్ని ట్రస్ట్ బోర్డు సభ్యులు దొమ్మేటి విశ్వేశ్వరరావు, ఆనందం వెంకటేశ్వర్లు, ఆలయ అర్చకులు ఎస్‌వికెఎ.శర్మలకు అందజేశారని ఆలయ కార్యనిర్వహణాధికారిణి పాతూరి లోకేశ్వరి తెలిపారు.

సంక్షిప్తంగా



ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థినులు, అధ్యాపక బృందం

బాలికల జాతీయ సేవా శిబిరం

నిడదవోలు, జనవరి 2 : ఆరోగ్యమే మహాభాగ్యం అని ప్రభుత్వ బాలికల కళాశాల ప్రిన్సిపల్ పి.సరళ అన్నారు. మంగళవారం పట్టణంలోని రామ్‌నగర్‌లో ప్రభుత్వ మోడర్ రూఫ్ బాలికల కళాశాల విద్యార్థులు జాతీయ సేవా శిబిరంలో భాగంగా జన్మభూమి కార్యక్రమం నిర్వహించారు. ఎన్‌ఎస్‌ఎస్ వాలంటీర్లు ఇంటింటికి వెళ్లి ఆరోగ్యంపై అవగాహన కలిగించారు. కళాశాల ప్రిన్సిపాల్ పి.సరళ మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో ఆరోగ్యమే అతిపెద్ద ఐశ్వర్యమని, ప్రతీ ఒక్కరూ దానిని సొంతం చేసుకోవడానికి జాగ్రత్తలు తీసుకోవాలని ఆమె సూచించారు. ముఖ్యంగా దోమల వలన ప్రబలే మలేరియా, డెంగ్యూ వంటి వ్యాధులపై వాలంటీర్లు అవగాహన కలిగించారు. కార్యక్రమంలో కో-ఆర్డినేటర్ పిఎల్‌ఎన్‌వి.ప్రసాద్, పిజికల్ డైరెక్టర్ ఎన్.సుజాత, ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగామ్ ఆఫీసర్ ఎమ్.నాగమణి, తెలుగు అధ్యాపకుడు ఎ.కోటేశ్వరరావు, విద్యార్థినులు పాల్గొన్నారు.

నేడు జన్మభూమి మా ఊరు సభలు

నిడదవోలు, జనవరి 2 : నిడదవోలు పురపాలక సంఘ పరిధిలో 3వ తేదీ బుధవారం ఉదయం 10 గంటల నుంచి 3వ వార్డు శాంతినగర్ కిరాణా మర్చంట్స్ హాల్‌లో, 7వ వార్డు విద్యానగర్ పార్కు వద్ద, 17వ వార్డు మున్సిపల్ కార్యాలయం వద్ద జన్మభూమి మా-ఊరు సభలు నిర్వహిస్తామని, ప్రజలు సమస్యలను అధికారులకు తెలియజేయాలని మున్సిపల్ కమిషనర్ జి.కృష్ణమోహన్ కోరారు.

డ్రంకెన్ డ్రైవ్‌లో నలుగురికి జైలు

పెరవలి, జనవరి 2: మద్యం సేవించి వాహనాలను నడిపితే కఠిన చర్యలు తప్పవని ఎస్సై పేరూరి నాగరాజు అన్నారు. మంగళవారం సాయంత్రం పెరవలి సెంటర్‌లో ఎస్సై తన బృందంతో కలసి డ్రంకెన్ డ్రైవ్ నిర్వహించారు. తనిఖీల్లో 11 మందిని మద్యం సేవించి వాహనాలు నడుపుతున్నవారిగా గుర్తించారు. వీరిలో ఏడుగురికి రూ. 2వేలు చొప్పున జరిమానా విధించారు. మరో నలుగురికి ఒక రోజు జైలు శిక్ష, రూ.1000 జరిమానా విధించామని ఎస్సై తెలిపారు.

కోడిపందాలు వేస్తే శిక్షార్హులు

ఉండ్రాజవరం, జనవరి 2 : మండలంలో కోడిపందాలు ఆడితే చర్యలు తప్పవని తణుకు సీఐ కేవీ స్వామి హెచ్చరించారు. మంగళవారం మండలంలోని గ్రామాల్లో ఆయన పర్యటించారు.

మోత మోగుతోంది

- పట్టణంలో శబ్ధ కాలుష్యం
- లారీలకు నిషేధిత హారన్లు
- ఇబ్బందులు పడుతున్న ప్రజలు

నిడదవోలు, డిసెంబర్ 28 : వాయు, శబ్ద కాలుష్యాలు పట్టణంలోని ప్రజలను భయ భ్రాంతులకు గురి చేస్తున్నాయి. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా భారీ వాహనాలు శబ్ద కాలుష్యంతో, కాలం చెల్లిన వాహనాలు వాయు కాలుష్యంతో పట్టణ ప్రజలకు అనారోగ్యాన్ని కలిగిస్తున్నాయి. ప్రభుత్వాధికారుల నిర్లక్ష్యం, అశ్రద్ధే ఇందుకు ప్రధాన కారణంగా చెప్ప వచ్చు. పట్టణంలో ప్రతి నిత్యం తాడేపల్లిగూడెం నుంచి పంగిడి, రాజమండ్రి నుంచి తాడేపల్లిగూడెం, నర్సాపురం నుంచి నిడదవోలు మీదుగా కొన్ని వేల వాహనాలు రాకపోకలు సాగిస్తుంటాయి. భారీ వాహనాలు రవాణాశాఖ నిబంధన లకు వ్యతిరేకంగా గ్యాస్ హారన్లను వినియోగిస్తున్నాయి. గణేష్ చౌక్ సెంటర్, గాంధీబొమ్మ సెంటర్, నెహ్రూబొమ్మ సెంటర్ మీదుగా రైల్వే గేటులో నుంచి రాక పోకలు సాగించే వాహనాలు మోగించే గ్యాస్ హారన్లకు మెయిన్ రోడ్డుపై ప్రయాణించే వాహనదారులతో పాటుగా వ్యాపారస్తులు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. ఏదో వాహనం అడ్డువస్తే హారన్ వినియోగించడం పరిపాటి. కానీ లారీ డ్రైవర్లు అదే పనిగా హారన్ మోగిస్తూ వెళ్లడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. సర్కిల్ ఇన్ స్పెక్టర్ ఎమ్.బాలకృష్ణ ఆదేశాలతో గతంలో ఒక సారి పోలీసులు గ్యాస్ హారన్లను వినియోగి స్తున్న లారీలను ఆపి జరిమానా విధించడంతో పాటు వాటిని తీయించి వేశారు. మరుసటి రోజు నుంచి మరలా షరామామూలే. విచ్చల విడిగా శబ్దకాలుష్యం సృష్టిస్తున్న క్వారీలారీలపై రవాణా శాఖా ధికారులు కేసులు నమోదు చేసి తగిన చర్యలు తీసుకోవాలని ప్రజలు, వాహన కారులు కోరుతున్నారు.


నిషేధిత హారన్ వినియోగిస్తున్న క్వారీ లారీ

క్వారీ లారీలతో శబ్ధ కాలుష్యం



పట్టణంలో క్వారీ లారీలు శబ్దకాలుష్యం సృష్టిస్తున్న మాట వాస్తవమే. గ్యాస్ హారన్ల వినియోగంతో మిగిలిన వాహన దారులు, ప్రజలు అవస్థలు పడుతున్నారు.

- మద్దుకూరి శ్రీనివాస్, లారీ యూనియన్ కార్యదర్శి

ప్రత్యేక డ్రైవ్‌లు చేపడుతున్నాం



శబ్ద కాలుష్యాన్ని సృష్టిస్తూ నిబంధనలకు విరుద్ధంగా గ్యాస్ హారన్లు వినియోగించే క్వారీలారీలపై చర్యలు తీసుకొంటున్నాం. ఇందుకోసం ప్రత్యేక డ్రైవ్‌లు చేపడుతున్నాం.

- ఎమ్.బాలకృష్ణ, సీఐ



ఉసులుమర్రు గ్రామంలో జన్మభూమి కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే

ప్రజా సంక్షేమమే టీడీపీ ధ్యేయం

- ఎమ్మెల్యే శేషారావు
- వాడవాడలా జన్మభూమి

పెరవలి, జనవరి2: రాష్ట్ర ప్రభుత్వం ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నప్పటికీ ప్రజల సంక్షేమమే ధ్యేయంగా ముఖ్యమంత్రి పాటుపడుతున్నారని ఎమ్మెల్యే బూరుగుపల్లి శేషారావు అన్నారు. మంగళవారం మండలంలో తీపర్రు, ఉసులుమర్రు గ్రామాల్లో ఐదో విడత జన్మభూమి-మాఊరు కార్యక్రమాలు నిర్వహించారు. ఉసులుమర్రు గ్రామంలో నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆర్థికంగా ఎన్ని ఇబ్బందులు ఎదుర్కొంటున్నా ప్రజల అభివృద్ధి కోసం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అహర్నిశలు పాటుపడుతున్నారన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ వజ్రపు జితేంద్ర, జడ్పీటీసీ ఎ.నాగ కుసుమాంజలి, రమ్యశ్రీ, వైఎస్ ఎంపీపీ సిరిగినీడి శేషగిరిరావు, టీడీపీ మండల అధ్యక్షుడు సలాది కృష్ణమూర్తి, టీడీపీ జిల్లా కార్యదర్శి బొడ్డు రామాంజనేయులు, ఎంపీటీసీ జాన్, వివిధ శాఖల మండల స్థాయి అధికారులు, స్థానికులు పాల్గొన్నారు.

నిడదవోలు, జనవరి 2 :

ప్రభుత్వం పేదల సంక్షేమానికి పెద్ద పీట వేస్తూ ఒక బాధ్యతగా జన్మభూమి - మా ఊరు కార్యక్రమం నిర్వహిస్తోందని మాతా,శిశు సంక్షేమ శాఖ కమిషనర్, నిడదవోలు నియోజకవర్గ ప్రత్యేక అధికారి హెచ్.అరుణ్ కుమార్ అన్నారు. మంగళవారం పట్టణంలోని ఒకటో వార్డులోని లింగంపల్లిలో నిర్వహించిన జన్మభూమి - మా ఊరు కార్యక్రమంలో పాల్గొన్న అరుణ్‌కుమార్ మాట్లాడుతూ జన్మభూమి - మా ఊరు ద్వారా అర్హులైన వారికి కనీస మౌలిక సదుపాయాల కల్పనకు ప్రభుత్వం పెద్ద పీట వేస్తోందన్నారు. గ్రామాభివృద్ధే దేశాభివృద్ధి అని వేలివెన్ను గ్రామాన్ని ఆదర్శంగా తీసుకుని రాష్ట్ర ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్‌లోని సుమారు పదివేలకు పైగా గ్రామాలను 2019 నాటికి మోడల్ విలేజ్‌లుగా మార్చేందుకు కృషి చేస్తోందన్నారు. మున్సిపల్ చైర్మన్ బొబ్బా కృష్ణమూర్తి మాట్లాడుతూ పట్టణంలో అత్యధికంగా ఒకటో వార్డులోనే 134 వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మించామని, రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు స్ఫూర్తితో పట్టణాభివృద్ధికి పెద్ద పీట వేస్తున్నామన్నారు. అర్హులైన వారికి పించన్ల మంజూరు పత్రాలను ఈ నెల 11వ తేదీన అందజేస్తామని తెలిపారు. ఉగాది నుంచి లబ్ధిదారులకు నూతన పించన్లు ఇస్తామన్నారు. కార్యక్రమంలో నోడల్ ఆఫీసర్ మోహన్‌రావు, వైస్ చైర్మన్ పి.సాయిబాబా, కౌన్సిలర్స్ మద్దిపాటి సుబ్రహ్మణ్యం, గంగుమళ్ళ వెంకట ప్రభావతి, భాస్కర్ల రాజారామ్ మోహన్‌రాయ్, మున్సిపల్ కమిషనర్ జి.కృష్ణ మోహన్, పలు ప్రభుత్వ శాఖల అధి కారులు, ప్రజలు పాల్గొన్నారు.


నిరసన వ్యక్తం చేస్తున్న పట్టణంలోని డాక్టర్లు

ప్రభుత్వ నిర్ణయాలతో ప్రజలకు హాని

నిడదవోలు, జనవరి 2 : ప్రభుత్వం అనాలోచిత నిర్ణయం కారణంగా ప్రజలకు హాని జరుగుతోందని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ నిడదవోలు అధ్యక్షుడు డాక్టర్ ఆలపాటి సాంబశివరావు అన్నారు. మంగళవారం పట్టణంలోని ప్రైవేటు ఆసుపత్రులన్నీ వైద్య సేవలను నిలిపివేసి బంద్ పాటించాయి. ఈ సందర్భంగా ఇండియన్ మెడికల్ అసోసియేషన్ నిడదవోలు అధ్యక్షుడు డాక్టర్ ఆలపాటి సాంబశివరావు మాట్లాడుతూ దేశవ్యాప్తంగా ఇండియన్ మెడికల్ అసోసియేషన్ పిలుపు మేరకు ప్రైవేటు ఆసుపత్రులన్నీ బంద్ పాటించాయన్నారు. ప్రభుత్వం గతంలో ఉన్న మెడికల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియాను రద్దు చేసి దాని స్థానంలో నేషనల్ మెడికల్ కౌన్సిల్‌ను ఏర్పాటు చేసిందని, అందులో 25 మంది సభ్యులు ఉండగా, ఐదుగురు ఎన్నికైన సభ్యులు కాగా మిగిలిన వారు నామినేటెడ్ సభ్యులు అని తెలిపారు. నామినేటెడ్ సభ్యులలో వైద్యరంగం నుంచి కాక రాజకీయ, ఇతర రంగాల నుంచి వచ్చిన వారు ఉండడంతో వారు తీసుకుంటున్న నిర్ణయాలతో వైద్యరంగం అస్త వ్యస్తంగా మారు తోందన్నారు. వీరి నిర్ణయం కారణంగా హోమి యోపతి, సిద్ధ, ఆయుర్వేదం తదితర వైద్యులు రోగులకు అల్లోపతి మందులు రాసే అవకాశం కల్పించడం వలన రోగులకు తీవ్ర నష్టం వాటిల్లుతోందని అన్నారు. ఇలాంటి అనాలోచిత నిర్ణయాలను నిరసి స్తున్నామని దీనిపై ప్రభు త్వం పునరా లోచించుకోవాలని అన్నారు. డాక్టర్ గారపాటి ప్రసాదరావు, డాక్టర్ బూరుగుపల్లి ఆది నారాయణ, డాక్టర్ బి.వి.గోపాలకృష్ణ, డాక్టర్ కోఠారు అప్పారావు, డాక్టర్ బండి కృష్ణ, డాక్టర్ నెక్కంటి శ్రీనివాసరావు తదితరలు పాల్గొన్నారు.


మహాపాదయాత్ర పోస్టర్‌ను అవిష్కరిస్తున్న కాంగ్రెస్‌పార్టీ నాయకులు, కార్యకర్తలు

మహాపాదయాత్ర పోస్టర్ల ఆవిష్కరణ

నిడదవోలు, జనవరి 2 : కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో చేపడుతున్న పోలవరం కోసం కాంగ్రెస్ మహాపాదయాత్ర పోస్టర్‌ను మంగళవారం నిడదవోలు పట్టణంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు కారింకి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ఈ నెల 7వ తేదీన తూర్పు గోదావరి జిల్లా ధవళేశ్వరంలో పాదయాత్ర ప్రారంభమై 10వ తేదీన పోలవరం ముగుస్తుందని ఆయన తెలిపారు.

ఉపాధ్యాయులకు పీఎఫ్ రుణాలు అందించాలి

మొగల్తూరు, జనవరి 2 : ఉపాధ్యాయులకు పీఎఫ్ రుణాలు అందించాలని యూటీఎఫ్ జిల్లా మాజీ కార్యదర్శి ఎంఎస్ఆర్‌కే ప్రసాద్ అన్నారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ జిల్లా పరిషత్, మండల ప్రజాపరిషత్ యాజమాన్యాల్లో పని చేస్తున్న ఉపాధ్యాయులకు పీఎఫ్ రుణాలు మంజూరు కాక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆరోపించారు. గత ఏడాది జూన్ నెల నుంచి రుణాల కోసం దరఖాస్తు చేసుకున్నప్పటికీ ప్రయోజనం లేదన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి చర్యలు చేసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

సంక్షిప్తంగా

60 ఏళ్లు నిండిన కార్మికులకు

పింఛన్లు ఇవ్వాలి

నరసాపురం రూరల్, జనవరి 2: భవన, ఇతర రంగాల్లో పని చేసి 60 ఏళ్లు దాటిన ప్రతి కార్మికుడికి ప్రభుత్వం పింఛన్ సదుపాయం కల్పించాలని సీఐటీయూ డిమాండ్ చేసింది. మంగళవారం లక్ష్మణేశ్వరం గ్రామంలో జరిగిన వడ్రంగి సంక్షేమ సంఘం సమావేశానికి సీఐటీయూ డివిజన్ కార్యదర్శి టి. సత్యనారాయణ ముఖ్య అతిథిగా విచ్చేశారు. చంద్రన్న బీమాతో సంబంధం లేకుండా కార్మికులకు బీమాను కల్పించాలన్నారు. తక్షణం కార్మిక సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలన్నారు. కార్యక్రమంలో అల్లు చంద్రశేఖర్, వెన్నా బాబూరావు, రామచంద్రరావు, నాగేశ్వరరావు, ఏలూరి లక్ష్మి, పూర్ణచంద్రరావు, గోపాలం, జి సత్యనారాయణ పాల్గొన్నారు.

వైఎస్‌పాలెంలో

వాలీబాల్ పోటీలు

నరసాపురం రూరల్, జనవరి 2 : వైఎస్‌పాలెం గ్రామంలో మంగళవారం వాలీబాల్ పోటీలు జరిగాయి. ఈ పోటీలను సర్పంచ్ కూనపరెడ్డి రంగారావు ప్రారంభించారు. జన్మభూమి జరిగే తొమ్మిది రోజుల పాటు గ్రామంలో యువత కోసం ఆటలు, ముగ్గులు, క్రీడల పోటీలు నిర్వహిస్తున్నామన్నారు.

రెండు బైక్‌లు ఢీ

» మహిళకు తీవ్ర గాయాలు

మొగల్తూరు, జనవరి 2 : మొగల్తూరు లాకు వద్ద రెండు బైక్‌లు ఢీకొని ఓ మహిళకు తీవ్రగాయాలైన సంఘటన చోటు చేసుకుంది. నరసాపురం ఆసుపత్రి నుంచి వచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు మొగల్తూరు పోలీసులు తెలిపారు. మొగల్తూరుకు చెందిన రేవు లక్ష్మి ఆమె తనయుడు చంద్రమోహన్ బైక్‌పై వెళుతుండగా ఎదురుగా వస్తున్న మరో బైక్ బలంగా ఢీకొంది. ఈ సంఘటనలో లక్ష్మి తలకు తీవ్ర గాయాలు తగలడంతో ఆమెను నరసాపురంలో ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతోందన్నారు. ఆసుపత్రి నుంచి బాధితురాలు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు పోలీసులు తెలిపారు.

అగ్నిబాధితులకు

పలువురి సాయం

నరసాపురం టౌన్, జనవరి 2 : పట్టణంలోని 22వ వార్డులో జరిగిన అగ్ని ప్రమాదంలో నిరాశ్రయులైన బాధితులకు పలువురు నాయకులు చేయూతగా నిలిచారు. దర్భరేవు గ్రామానికి చెందిన టీడీపీ నాయకులు సజ్జా బుజ్జి రూ. 10 వేలు, ఆధికారి ఏసు రూ.10వేలు, స్వర్ణాంధ్ర గ్రూప్ రూ. 24 వేలు, పట్టణ టీడీపీ కమిటీ రూ.15 వేలు, దేవికట్ పీసెస్ నల్లా నాగేశ్వరరావు బాధిత మహిళలకు చీరలు, దుప్పట్లు, తెలుగు యువత 13 బియ్యం బస్తాలు, మల్లవరం సర్పంచ్ ఏలూరి ప్రసాద్, డాక్టర్ చినమిల్లి సత్యనా రాయణ, డెల్టా ప్రాజెక్టు కమిటీ చైర్మన్ రామరాజు, అర్బన్ బ్యాంకు సొసైటీ అధ్యక్షుడు వెంకట నరసయ్య రూ.5 వేల చొప్పున అందించారు.

సమస్యల పరిష్కార వేదిక

‘జన్మభూమి - మా ఊరు’

» ఎమ్మెల్యే మాధవనాయుడు

» విద్యార్థులకు రూ.1.21 లక్షల ఉపకార వేతనాల పంపిణీ

మొగల్తూరు, జనవరి 2 : గ్రామ స్థాయిలో నెలకొన్న వ్యక్తిగత, గ్రామస్థాయి సమస్యల పరిష్కార వేదిక ‘జన్మభూమి-మా ఊరు’ కార్యక్రమం అని ఎమ్మెల్యే బండారు మాధవనాయుడు తెలిపారు. మంగళవారం కొత్తపాలెం గ్రామంలో నిర్వహించిన జన్మభూమి కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా మాట్లాడారు. ప్రభుత్వం అమలు చేస్తోన్న 54 సంక్షేమ పథకాలను ఆయన వివరించారు. కొత్తపాలెం గ్రామాన్ని అనుసంధానం చేస్తూ నూరుశాతం రహదారులు నిర్మాణం పూర్తిచేస్తామని హామీ ఇచ్చారు. మరో ముఖ్యఅతిథి సబ్ కలెక్టర్ సుమిత్‌కుమార్ గాంధీ మాట్లాడుతూ సమస్యల పరిష్కారానికే ప్రభుత్వం జన్మభూమి కార్యక్రమంతో అధికారులు, ప్రతినిధులను ప్రజల చెంతకు పంపుతోందన్నారు.

ఉపకార వేతనాలు, డ్వాక్రా రుణాలు పంపిణీ

శేరేపాలెం, కొత్తపాలెం గ్రామాల్లో 101 మంది విద్యార్థులకు రూ.1 లక్షా 21 వేల ఉపకార వేతనాలు, 88 డ్వాక్రా గ్రూపు సభ్యులకు వడ్డీలేని రుణాలుగా రూ. 1లక్షా 18వేల 245, ఆరుగురుకు చంద్రన్న బీమా పరిహారం అందించారు. కార్యక్రమంలో జడ్పీటీసీ గుబ్బల నాగరాజు, సర్పంచ్ మైలాబత్తుల మరియమ్మ రాంబాబు, రాయుడు శ్రీరాములు, లక్ష్మణరావు, లోకం రాంబాబు, ఆకన కోటి, పులపర్తి త్రిమూర్తులు, కొత్తపల్లి కృష్ణ, ఆకన రామాంజనేయులు, దూసనపూడి రమేష్, మండల ప్రత్యేకాధికారి సంకు మురళీకృష్ణ, తహసీల్దార్ శ్రీపాద హరినాథ్, ఎంపీడీవో రాజేంద్రప్రసాద్, పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.



ఉపకార వేతనాలు అందిస్తున్న సబ్ కలెక్టర్ సుమిత్‌కుమార్ గాంధీ, ఎమ్మెల్యే బండారు



సంక్రాంతి కానుకలు అందిస్తున్న బండారు పటేల్ రాజానాయుడు

‘అందరూ సంక్రాంతి కానుకలు అందుకోవాలి’

మొగల్తూరు, జనవరి 2 : అందరూ ప్రభుత్వం అందించే చంద్రన్న సంక్రాంతి కానుకలు అందుకోవాలని నరసాపురం ఏరియా ఆసుపత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ బండారు పటేల్‌రాజా నాయుడు తెలిపారు. మంగళవారం కొత్తకాయలతిప్ప గ్రామంలో ఏర్పాటు చేసిన రేషన్ దుకాణంలో లబ్ధిదారులకు రేషన్ సరుకులు, చంద్రన్న సంక్రాంతి కానుకలను అందించి మాట్లాడారు. ఈ గ్రామస్థులు సుమారు మూడు కిలోమీటర్ల దూరం వెళ్లి రేషన్ సరుకులు తెచ్చుకోలేక ఇబ్బందులు పడుతున్నామని తమ గ్రామంలోనే రేషన్ సరుకులు అందించేలా ఏర్పాటు చేయాలని గ్రామస్థులు ఎమ్మెల్యేను కోరడంతో గ్రామంలోనే రేషన్ సరుకులు అందించేలా ఏర్పాట్లు చేశారన్నారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ కలిదిండి కుమార్ బాబు, ఎంపీటీసీ లక్కు నారాయణరావు, వార్డు సభ్యుడు లక్కు బాలాజీ, గ్రామస్థులు లక్కు పెద్దిరాజు, వెంకటేశ్వరరావు, రాంబాబు, సత్యనారాయణ, బుల్లెబ్బాయి, పిప్పళ్ళ భాస్కరరావు, రేషన్ డీలర్ల సంఘ మండల అధ్యక్ష, కార్యదర్శులు అందే వెంకటేశ్వరరావు, సత్తినేని గజేంద్ర, దొంగ శ్రీఏడుకొండలు తదితరులు పాల్గొన్నారు.



శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్న కళాశాల పాలకవర్గం, అధికారులు

స్వర్ణాంధ్రలో ఎంసీఏ, ఐటీ విద్యార్థులకు వర్క్‌షాపు

నరసాపురం రూరల్, జనవరి 2 : స్వర్ణాంధ్ర ఇంజనీరింగ్ కళాశాలలో మంగళవారం ఆంధ్రప్రదేశ్ స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. దీన్ని కళాశాల కరస్పాండెంట్ డాక్టర్ రమేష్‌బాబు ప్రారంభించి మాట్లాడారు. ఐదు రోజుల పాటు వర్క్‌షాపు జరుగుతుందని, ఇందులో విద్యార్థులకు మెబైల్ అప్లికేషన్, ఇంటర్‌నెట్, ఆటోడేటా, పీఎన్‌సీ స్కాన్ తదితర అంశాలపై శిక్షణ ఇస్తారన్నారు. ఈ సందర్భంగా కళాశాల కరస్పాండెంట్ రమేష్‌బాబు, ఉపాధ్యక్షుడు కీర్తికుమార్ మాట్లాడుతూ చదువుతో పాటు సాంకేతిక విద్యలో కూడా నైపుణ్యం సాధించాలన్నారు. అప్పుడే మంచి ఉపాధి అవకాశాలు ఉంటాయన్నారు. డైరెక్టర్ అడ్డాల శ్రీహరి, త్రినాథ్, ప్రిన్సిపాల్ శ్రీనివాస్‌కుమార్, విభాగాధిపతులు రామాయణం ప్రసాద్, ఏఎన్ఎల్ కుమార్, వై.వంశీధర్, ట్రైనింగ్ ఇన్‌చార్జి కిరణ్మయి తదితరులు పాల్గొన్నారు.

అగ్ని బాధితులను ఆదుకుంటాం

» ఆరు కుటుంబాలకు పక్కా గృహాలు

» ఎమ్మెల్యే మాధవనాయుడు

నరసాపురం టౌన్, జనవరి 2 : అగ్ని బాధితులను అన్ని విధాలుగా ఆదుకుంటామని ఎమ్మెల్యే మాధవనాయుడు హామీ ఇచ్చారు. మంగళవారం కొత్తకాలనీలో అగ్ని ప్రమాదం జరినట్టు సమాచారం తెలియగానే జన్మభూమి సభ నుంచి కొత్తకాలనీకి చేరుకున్నారు. ప్రమాదానికి గల కారణాలు, జరిగిన నష్టం వివరాలు అడిగి తెలుసుకుని బాధితులను ఓదార్చారు. ఇటు సబ్ కలెక్టర్ సుమిత్ కుమార్‌గాంధీ కూడా ప్రమాద స్థలానికి రావడంతో ఆయనతో బాధితుల పరిహారం విషయంపై చర్చించారు. తక్షణ సాయంగా రూ. 5 వేలు, రూ.1000 వంట సామగ్రి, 20 కేజీల బియ్యం అందించారు. బాధితులందరికీ పక్కా గృహాలు నిర్మిస్తామన్నారు. వారంరోజుల వరకు సమీపంలోని స్కూల్లో వసతి, భోజనం అందిస్తామన్నారు. బాధితులకు ఇళ్ల పట్టాలు, రేషన్‌కార్డులు, ఆధార్‌కార్డులను అందిస్తామని సబ్ కలెక్టర్ హామీ ఇచ్చారు.

బాధితులకు రాజకీయ పార్టీల అండ..

అగ్ని బాధితులకు ప్రధాన రాజకీయ పార్టీలు బాసటగా నిలిచాయి. టీడీపీ తరుపున ఎమ్మెల్యే తరపున ఒక్కొక్క కుటుంబానికి రూ. 5 వేలు నగదు, బట్టలు, బియ్యం, నిత్యవసరాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో చైర్‌పర్సన్ రత్నమాల, వీసీ నాగబాబు, కౌన్సిలర్ ఎంకుమారి, భారత లక్ష్మణ్, టీడీపీ నాయకులు కొప్పాడ రవి, ఆండ్రాజు చల్లారావు, మండెల కృష్ణంస్వామినాయుడు, నాత్రా నరేష్, జొన్నల సతీష్ ఉన్నారు.

సంఘటన ప్రదేశాన్ని సందర్శించిన కొత్తపల్లి సుబ్బారాయుడు కూడా బాధితులకు 25 కేజీల బియ్యం, బట్టలు, నిత్యావసరాలు పంపిణీ చేశారు. మాజీ ఎమ్మెల్యే జానకీరామ్, కౌన్సిలర్లు గోరు సత్తిబాబు, కొత్తపల్లి నాని, వన్నెంరెడ్డి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

వైసీపీ మాజీ ఎమ్మెల్యే ముదునూరి ప్రసాదరాజు బాధితులకు బట్టలు, బియ్యం, వంట సామాగ్రి అందించారు. నాయకులు సాయినాథ్ ప్రసాద్, దొంగ మురళీకృష్ణ, ఏడిదకోట సత్యనారాయణ, బర్రె శంకర్, దొండపాటి స్వాములు, కామన బుజ్జి, శరత్ పాల్గొన్నారు.



బాధితులకు బియ్యం అందిస్తున్న మాజీ మంత్రి కొత్తపలి సుబ్బారాయుడు



బాధితులకు వసాతిలు అందిస్తున్న మాజీ ఎమ్మెల్యే ముదునూరి

నేడు ముత్యాలమ్మ హుండీ

ఆదాయం లెక్కింపు

మొగల్తూరు, జనవరి 2 : తీర ప్రాంత ప్రజల ఆరాధ్యదేవత ముత్యాలపల్లి బండి ముత్యాలమ్మ అమ్మవారి హుండీ ఆదాయాన్ని బుధవారం లెక్కిస్తున్నట్టు ఈవో నల్లూరి సతీష్ కుమార్ తెలిపారు. లెక్కింపులో అమ్మవారి భక్తులు, ఆలయ పరిధి గ్రామాల పెద్దలు, ట్రస్ట్‌బోర్డు, ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొనాల్సిందిగా ఆయన కోరారు.

విద్యార్థులకు

రక్త నమూనా పరీక్షలు

మొగల్తూరు, జనవరి 2 : ముత్యాలపల్లి బండి ముత్యాలమ్మ ఉన్నత పాఠశాలలోని 9,10 తరగతి విద్యార్థులకు మంగళవారం ఉచితంగా రక్త నమూనా పరీక్షలు నిర్వహించారు. మొగల్తూరుకు చెందిన శ్రీగౌతమి విద్యాసంస్థల ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో సుమారు 250 మందికి రక్త నిర్ధారణ పరీక్షలు నిర్వహించారు. హెచ్ఎం బాల నాగమణి, ఉపాధ్యాయులు గోపాలకృష్ణమూర్తి, చింతపల్లి కృష్ణమోహనర్, కైలా నరేష్, జయప్రకాష్, విద్యార్థులు పాల్గొన్నారు.

బాపు కళాక్షేత్రానికి రూ.50 లక్షలు మంజూరు

నరసాపురం, జనవరి 2 : పట్టణంలోని గోదావరి గట్టుపై ప్రతిపాదించిన బాపు కళాక్షేత్రానికి ప్రభుత్వం రూ. 50 లక్షలు మంజూరు చేసినట్టు మంగళవారం ఎమ్మెల్యే మాధవనాయుడు తెలిపారు. త్వరలో టెండర్ల ప్రక్రియ పూర్తి చేసి బాపు విగ్రహానికి సమీపంలోనే నిర్మిస్తామన్నారు. కూచిపూడి, భరతన్యాటం వంటి నృత్యాలకు ఉచితంగా శిక్షణ ఇచ్చేందుకు వినియోగిస్తామన్నారు.



సంక్షిప్తంగా

ఫైర్ అధికారిగా రామకృష్ణ బాధ్యతలు



నరసాపురం, జనవరి 2 : నరసాపురం ఫైర్ స్టేషన్ ఆధికారిగా అందే రామకృష్ణ మంగళవారం బాధ్యతలు చేపట్టారు. ఆయన పాలకొల్లు నుంచి బదిలీపై వచ్చారు. ఇప్పటి వరకు ఇక్కడ పనిచేసిన అప్పారావు పదవీ విరమణ చేశారు. దీంతో ఆయన స్థానంలో రామకృష్ణను నియమించారు. ఆయనను ఫైర్ సిబ్బంది బొకేలు ఇచ్చి అభినందనలు తెలిపారు.

అందుబాటులో రైల్వే రిజర్వేషన్ కౌంటర్

- రాత్రి 8 గంటల వరకు టికెట్ల బుకింగ్ అవకాశం

నరసాపురం, జనవరి 2 : పట్టణంలోని రైల్వే స్టేషన్‌లో రెండో రిజర్వేషన్ కౌంటర్ అందుబాటులోకి తీసుకొచ్చారు. ఉదయం 8 గంటల నుంచి రాత్రి 8 గంటల వరకు రిజర్వేషన్ టికెట్లను బుక్ చేసుకొనే అవకాశం ఏర్పడింది. గతంలో సింగిల్ కౌంటర్ మాత్రమే ఉండేది. అది కూడా ఉదయం 11 గంటల వరకు మాత్రమే పని చేసేది. తిరిగి సాయంత్రం 4 గంటలకు తెరిచే వారు. దీని వల్ల రిజర్వేషన్‌కు వచ్చే ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడేవారు. దీన్ని పరిగణలోకి తీసుకుని రైల్వే ఇటీవల రెండో కౌంటర్‌ను ఏర్పాటు చేశారు. మొదటి కౌంటర్ మూసి వేసిన తరువాత సాధారణ టిక్కెట్లు జారీ చేసే కౌంటర్‌లోనే సాయంత్రం 4 గంటల వరకు రిజర్వేషన్ టిక్కెట్లు బుక్ చేసుకునే సదుపాయం కల్పించారు. దీని వల్ల గ్రామాలు, తూర్పు గోదావరి, మొగల్తూరు తదితర ప్రాంతాల నుంచి రిజర్వేషన్ కోసం వచ్చే ప్రయాణికులు మొదటి కౌంటర్ మూసి వే సినా సాయంత్రం వరకు స్టేషన్‌లో నిరీక్షించాల్సిన ఇబ్బందులు తీరాయి.

ఆయ్యప్ప ఆలయంలో ముగిసిన అన్న సమారాధన

నరసాపురం టౌన్, జనవరి 2 : పట్టణంలోని ఆయ్యప్పస్వామి ఆలయంలో మూడు నెలలుగా ఆయ్యప్ప సేవా సమితి ఆధ్వర్యంలో కొనసాగుతున్న అన్నసమారాధనను మంగళవారంతో ముగిస్తున్నట్టు సమితి సభ్యులు కోటిపల్లి బ్రహ్మానందం చెప్పారు. ఈ ఏడాది దాతలు, భక్తుల సహకారంతో 90 రోజుల పాటు ఆయ్యప్ప, భవానీ స్వాములకు అన్నసమారాధన కల్పించామన్నారు. దీక్షలు ముగియడం, చాలా మంది స్వాములు గురువారం శబరికొండకు బయలుదేరి వెళ్లి పోతుండడంతో ఈ కార్యక్రమాన్ని ముగించామన్నారు. దీనికి సహకరించిన దాతలకు, కమిటీ తరపున ఆయన కృతజ్ఞతలు తెలిపారు.



గొంది గ్రామంలో ఎమ్మెల్యే బందారును సన్మానిస్తున్న రైతులు, గ్రామస్థులు



గర్భిణులకు సీమంతాలు, సేవకులను సన్మానిస్తున్న చైర్ పర్సన్ రత్నమాల

పండుగలా.. జన్మభూమి సభలు

- గొందిలో తొలి గ్రామ సభ
- గ్రామాల్లో ముత్యాల ముగ్గులు, సాంస్కృతిక కార్యక్రమాలు, ఆటల పోటీలు, వైద్య శిబిరాలు
- లబ్ధిదారులు రేషన్, పింఛన్ ఉపకార వేతనాల పంపిణీ

నరసాపురం, (నరసాపురం రూరల్), జనవరి 2: ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన జన్మభూమి సభలు మంగళవారం నియోజకవర్గంలో పండుగ వాతావారణాన్ని తలపించాయి. పార్టీ శ్రేణులతో పాటు ప్రజలు, యువత ఉత్సాహంగా ఈ సభలకు హాజరయ్యారు. గ్రామాల్లో ముత్యాల ముగ్గులు, ఆటల పోటీలు, సాంస్కృతిక, బుర్ర కథల వంటి కార్యక్రమాల్లో సంక్రాంతి పండుగ వాతావారణాన్ని ముందుగానే తలపించే విధంగా తొలి రోజు సభలు నిర్వహించారు. మొదటి రోజు గొంది, చిట్టవరం, కొత్త, పాత నవరసపురం గ్రామాల్లో సభలు జరిగాయి. ఇక పట్టణంలో కూడా నాలుగు వార్డుల్లో జరిగిన సభలకు ప్రజలు అధిక సంఖ్యలో తరలివచ్చారు.

సెంటిమెంట్‌గా తొలి సభ గొందిలో..

నియోజకవర్గానికి ఈశాన్యంలో ఉన్న గొంది గ్రామంలోనే తొలి జన్మభూమి గ్రామ సభను నిర్వహించారు. పట్టణంలోని పార్టీ కార్యాలయం నుంచి ఎమ్మెల్యే మాధవనాయుడు ర్యాలీగా గ్రామానికి తరలివెళ్లారు. ఆయనకు పార్టీ శ్రేణులు, గ్రామస్థులు స్వాగతం పలికారు. గ్రామంలోని సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ముత్యాల ముగ్గులు, వైద్య శిబిరాలను పరిశీలించారు. రైతులకు కృషి ట్రాక్టరును అందించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామాల్లో సమస్యల పరిష్కారానికి ఈ ఏడాది అధిక ప్రాధాన్యం ఇస్తానమన్నారు. పారదర్శక పాలన, దళిత వాడల్లో సీసీ రోడ్లు, అన్ని గ్రామాలకు తాగునీరు అందించడమే లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. చిట్టవరం, గొంది పంట కాల్వల పూడిక తీసి శివారు ప్రాంతాలకు సాగునీరందించి నందుకు గ్రామస్థులు ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ప్రత్యేకాధికారి సుబ్బారెడ్డి, టీఎన్‌టీయూసీ జిల్లా అధ్యక్షుడు ఆకన సుబ్రహ్మణ్యం, ఎంపీపీ వాతాడి కనకరాజు, జడ్పీటీసీ బాలం ప్రతాప్, సర్పంచ్‌లు గంగిశెట్టి, పోలిశెట్టి నాగలీల, చొప్పుల ఝాన్సీ, రంగారావు, ఏలూరి ప్రసాద్, ఎంపీటీసీలు ఈదా జోన్సి, డి.రత్నప్రసాద్, టీడీపీ నాయకులు యర్రంశెట్టి నాగేశ్వరరావు, భాస్కర్‌రావు, సి.దేవా, పెదపాటి రమేష్, మద్దాల అంజిబాబు, వాతాడి ఉమా, మోసుగంటి శేఖర్, సంది నర్సింహరావు, రేవు ప్రభుదాసు, గ్రంధి సత్యనారాయణ, పోలిశెట్టి సత్తిబాబు, అధికారులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారమే జన్మభూమి లక్ష్యం : చైర్‌పర్సన్ రత్నమాల

ప్రజా సమస్యలను పరిష్కరించడమే జన్మభూమి సభల లక్ష్యం అని చైర్‌పర్సన్ రత్నమాల అన్నారు. తొలి రోజున పట్టణంలో 1,2,3,5వ వార్డుల్లో నిర్వహించారు. తొలి సభను ఆన్నపూర్ణ థియేటర్ ప్రాంగణంలో నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఆమె మాట్లాడుతూ రాజకీయలకు అతీతంగా ఆర్హులైన పేదలకు పథకాలు వర్తింపజేసిన ఘనత టీడీపీకే దక్కిందన్నారు. వార్డులో సేవలందించిన సేవకులు చింతాడ జాన్‌పీటర్, సుగుణమ్మలను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో వీసీ పొన్నాల నాగబాబు, కమిషనర్ రమణ, కౌన్సిలర్లు సందక సురేష్, అబిదా సుల్తాన, కాగిత దుర్గాభవాని, వెంకటేశ్వరావు, పెమ్మాడి శ్రీదేవి, టీడీపీ నాయకులు కొప్పాడ రవి, గుగ్గిలపు ధర్మ, కొల్లు పెద్దిరాజు, అంబటి ప్రకాష్, మండెల కృష్ణం స్వామినాయుడు, పతివాడ మార్కండేయులు, ఎండి మౌలాలీ, జక్కం శ్రీమన్నారాయణ, కోరాడ పాపారావు పాల్గొన్నారు.

మోడల్ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతాం

అభివృద్ధిలో నరసాపురం నియోజకవర్గాన్ని మోడల్‌గా తీర్చిదిద్దే విధంగా కృషి చేస్తున్నట్టు ఎమ్మెల్యే మాధవనాయుడు అన్నారు. రెండో వార్డులో జరిగిన సభకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అర్హులందరికీ త్వరలో గృహాలు నిర్మించి ఇస్తామన్నారు. అనంతరం ఎంపిక లబ్ధిదారులకు రేషన్, పింఛన్లు అందించారు.



విద్యార్థులకు సర్టిఫికెట్లు అందిస్తున్న ఎమ్మెల్సీ అంగర రామ్మోహన్

వైజ్ఞానిక ప్రదర్శనలో ఆదిత్య విద్యార్థులకు బహుమతులు

నరసాపురం టౌన్, జనవరి 2 : ఇటీవల పాలకొల్లులో నిర్వహించిన జిల్లా స్థాయి వైజ్ఞానిక ప్రదర్శనలో పట్టణంలోని ఆదిత్య స్కూల్‌కు చెందిన ముగ్గురు విద్యార్థులు బహుమతులు కైవసం చేసుకున్నారు. వీరిలో కె.సాయి శరవణ్ ప్రదీప్, ఎం.శర్వణ్‌వికాస్, వి. అమరాంత్‌ప్రకాష్ ఉన్నారు. వనరుల నిర్వహణ వినియోగం, రవాణా, సమాచార వ్యవస్థ తదితర అంశాలపై వీరు రూపొందించిన ప్రాజెక్టుకు ద్వితీయ బహుమతి లభించినట్టు స్కూల్ ప్రిన్సిపాల్ ప్రసాద్ చెప్పారు. విద్యార్థులకు ఎమ్మెల్సీ అంగర రామ్మోహన్ చేతుల మీదుగా ప్రశంస పత్రాలు అందుకున్నారన్నారు. మంగళవారం ఈ ముగ్గురు విద్యార్థులను స్కూల్ డైరెక్టర్ రాఘవరెడ్డి, ఉపాధ్యక్షుడు త్రిమూర్తులు, బాలాజీకుమార్ అభినందించినట్టు ఆయన చెప్పారు.

జన్మభూమిలో 30 మంది 'వైఎన్' ఎన్ఎస్ఎస్ వలంటీర్ల సేవలు

నరసాపురం టౌన్, జనవరి 2 : ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న ఐదో విడత జన్మభూమి కార్యక్రమంలో వైఎన్ కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగానికి చెందిన 30 మంది విద్యార్థులు పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తారని ప్రిన్సిపాల్ డాక్టర్ కుమార్ తెలిపారు. వీరికి ఇప్పటికే జన్మభూమి కార్యక్రమంపై అవగాహన కల్పించామన్నారు. సభలకు వచ్చే ప్రజలకు సేవలందించడంతో పాటు పరిసరాల పరిశుభ్రత, విద్య, ఆరోగ్యం తదితర అంశాలపై వీరికి అవగాహన కల్పిస్తారన్నారు. దీనికి కో-ఆర్డినేటర్‌లుగా కళాశాల ఎన్ఎస్ఎస్ అధికారి నాగేశ్వరరావు, యాకోబు వ్యవహరిస్తారన్నారు.

అగ్ని బాధితులకు జనసేన నాయకుల సాయం

నరసాపురం టౌన్, జనవరి 2 : పట్టణంలోని 22వ వార్డులో అగ్ని ప్రమాద బాధితులకు జనసేన నాయకులు అండగా నిలిచారు. బాధిత కుటుంబాలకు బియ్యం, దుప్పట్లు పంపిణీ మంగళవారం చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు కొండేటి నాగ శ్రీను, కె.రామకృష్ణ, సలీం, ఎన్.ప్రసాద్, ముత్యాం, కరుణ్ తదితరులు పాల్గొన్నారు.

ఆగ్ని బాధితులకు పక్కా గృహాలు నిర్మించాలి

నరసాపురం, జనవరి 2 : పట్టణంలోని 22వ వార్డు కొత్తకాలనీలో మంగళవారం జరిగిన ఆగ్ని ప్రమాదంలో ఇళ్లు కోల్పోయిన బాధితులకు ప్రభుత్వం అన్ని విధాలుగా అదుకోవాలని సీపీఎం డిమాండ్ చేసింది. ప్రమాదం జరిగిన వెంటనే పార్టీ నాయకులు కొత్త కాలనీని సందర్శించారు. బాధితులకు తక్షణం సాయం అందించాలని, ప్రజాప్రతినిధులు, అధికారులకు విన్నవించారు. అనంతరం పార్టీ పట్టణ అధ్యక్షుడు ఎం. త్రిమూర్తులు మాట్లాడుతూ ఆధార్, రేషన్, బ్యాంకు పాస్ పుస్తకాలు కోల్పోయిన వారందరికీ ఒరిజనల్ సర్టిఫికెట్లను జారీ చేయాలన్నారు. బాధితులకు తాత్కాలికంగా వసతి, భోజన సదుపాయం కల్పించాలన్నారు. కార్యక్రమంలో పి. రాము, బి. జోగేశ్వరరావు, పి. అప్పలనాయుడు, సుజాత, రామ్మూర్తి, రమణ తదితరులు పాల్గొన్నారు.

సినిమా గైడ్ :

నరసాపురం :

అన్నపూర్ణ	--
రాజరాజేశ్వరి	హాలో
కనకదుర్గ	ఎంసీఏ

మొగల్తూరు :

శ్రీదేవి జానకి	ఎంసీఏ
శ్రీదేవి జానకి మినీ	హాలో

పాలకొల్లు
నియోజకవర్గం

పాలకొల్లు - రూరల్ - క్రైం - యలమంచిలి - పోడూరు

వృద్ధాశ్రమానికి వితరణ

పాలకొల్లు అర్బన్, జనవరి 2: స్థానిక రాహుల్ వృద్ధాశ్రమంలో మంగళవారం మాజీ ఎమ్మెల్యే అల్లు వెంకట సత్యనారాయణ పుట్టిన రోజును పురస్కరించుకుని ఆయన కుటుంబీకులు వృద్ధులకు నూతన వస్త్రాలు, రగ్గులు అందించారు. అదేవిధంగా నరసాపురానకు చెందిన గోడి సింహాచలం జ్ఞాపకార్థం ఆయన సతీమణి, కుమారుడు మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా దాతలకు ఆశ్రమ నిర్వాహకుడు జోగాడ ఉమామహేశ్వరరావు, కుమారి, వృద్ధులు, సిబ్బంది కృతజ్ఞతలు తెలిపారు.

సంక్షిప్తంగా



విద్యార్థికి అభినందన

యలమంచిలి, జనవరి 2: రాష్ట్ర స్థాయి జూనియర్ క్రికెట్ జట్టుకు శిరగాలపల్లి జడ్పీ హైస్కూల్ విద్యార్థి రేలంగి షణ్ముఖ సత్యచైతన్య ఎంపికైనట్టు హెచ్‌ఎం కె బేబి విజయ లక్ష్మి ఒక ప్రకటనలో తెలిపారు. ముంబయిలో డిసెంబర్ 24 నుంచి 31 వరకు నిర్వహించిన 63వ జాతీయ పాఠశాల క్రీడోత్సవాల్లో పాల్గొన్న తమ పాఠశాల 10వ తరగతి విద్యార్థి రేలంగి షణ్ముఖ సత్య చైతన్య రాష్ట్ర క్రికెట్ జట్టుకు ఎంపికైనట్టు తెలిపారు. ఈ సందర్భంగా సొసైటీ అధ్యక్షుడు చిలుకూరి బాపిరాజు, సర్పంచ్ తమ్మినీడి కుమారి, గ్రామస్తులు, ఉపాధ్యాయులు విద్యార్థిని అభినందించారు.

మహాభారతంపై ప్రవచనాలు

పాలకొల్లు అర్బన్, జనవరి 2: స్థానిక శంకరమఠంలో బుధవారం సాయంత్రం 6 గంటలకు ప్రవచనకర్త జరావల్లభుల జగన్నాథం 92వ జన్మదిన వేడుకలు నిర్వహిస్తున్నట్టు శంకరమఠం నిర్వాహకుడు పిఎస్ఎన్ మూర్తి, కేశవరావులు తెలిపారు. జగన్నాథం శంకర మఠంలో ఈ నెల 9వ తేదీ వరకు సాయంత్రం 4గంటలకు మహా భారతంపై ప్రవచనాలు చేస్తున్నారని, అందరూ హాజరుకావాలని కోరారు.



'అల్లు'కు అభినందన

పాలకొల్లు అర్బన్, జనవరి 2: మాజీ ఎమ్మెల్యే అల్లు సత్యనారాయణ పుట్టిన రోజు సందర్భంగా పలువురు ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. వైసీపీ నాయకుడు, మున్సిపల్ కౌన్సిల్ ప్రతి పక్ష నాయకుడు యడ్ల తాతాజీ, చినమిల్లి గణపతిరావు, శీలం సూరిబాబు, వాసా కోటేశ్వరరావు, కావలి శ్రీను, గింజాల సత్యశ్రీను, బి నరసింహారావు తదితరులు అల్లు నివాసానికి వెళ్ళి అభినం దించారు. అనంతరం అల్లు కేక్ కట్ చేసి మాట్లాడుతూ పదవి ఉన్నా, లేకున్నా ప్రజలకు సేవలందిస్తాన న్నారు.

సంక్షేమ పథకాలు సమర్థవంతంగా అమలు చేస్తున్నాం

» జన్మభూమి సభల్లో

ఎమ్మెల్యే నిమ్మల, ఎమ్మెల్సీ అంగర

పాలకొల్లు రూరల్, జనవరి 2: సంక్షేమ పథకాలను సమర్థవంతంగా అమలు చేసి, అర్హులందరికీ ప్రయోజనం చేకూర్చేలా కృషి చేస్తున్నామని ఎమ్మెల్యే డాక్టర్ నిమ్మల రామానాయుడు, ఎమ్మెల్సీ అంగర రామ్మోహన్ అన్నారు. మంగళవారం దగ్గులూరులో జన్మభూమి మాఊరు సభ సర్పంచ్ దాసు అధ్యక్షతన జరిగింది. ఎమ్మెల్సీ అంగర మాట్లాడుతూ జిల్లాలో 10 వేల పింఛన్లు, 11 వేల రేషన్ కార్డులను జన్మభూమి సభల్లో మంజూరు చేస్తామన్నారు.

పట్టణంలో 3 వార్డుల్లో...

పాలకొల్లు టౌన్, జనవరి 2: జన్మభూమి- మాఊరు కార్యక్రమాలు ద్వారా ప్రజల సమస్యలు తెలుసుకుని పరిష్కారానికి కృషి చేయడం జరుగుతుందని ఎమ్మెల్యే రామానాయుడు అన్నారు. మంగళవారం పట్టణంలో 1, 7, 11 వార్డుల్లో జన్మభూమి-మాఊరు సభలు జరిగాయి. ఈ సందర్భంగా 7వ వార్డులో మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఆయుర్వేద వైద్య శిబిరాన్ని ఏర్పాటుచేశారు.



జన్మభూమి- మాఊరు కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే రామానాయుడు

సాగునీటి ఇబ్బందులు రానివ్వం

యలమంచిలి, జనవరి 2: దాళ్వా సాగులో సాగునీటి ఇబ్బందులు రాకుండా చూస్తామని ఎమ్మెల్యే అన్నారు. పొలంబాటలో భాగంగా మంగళవారం సుమారు 22 కిలోమీటర్లు వడ్డిలంక చానెల్ వెంబడి పాదయాత్ర నిర్వహించారు. పాలకొల్లు నియోజకవర్గంలో సాగునీటి ఎద్దడి అధికంగా ఉందని, ఈ విషయాన్ని కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లగా నాలుగు రోజుల్లో సాగునీటి సరఫరాను మెరుగుపరుస్తామని తెలిపారని ఎమ్మెల్యే రైతులకు వివరించారు.

సేవా మిత్రలు సమస్యలు పరిష్కరించాలి

సేవా మిత్రలు ప్రజా సమస్యలు తెలుసుకుని వాటి పరిష్కారానికి కృషి చేయాలని ఎమ్మెల్యే అన్నారు. మంగళవారం ఏనుగువానిలంక, కలగంపూడి, చించినాడ గ్రామాల్లో నిర్వహించిన సేవామిత్ర, సాధికార మిత్రల శిక్షణ కార్యక్రమాల్లో ఆయన మాట్లాడారు.

సేవా సంస్థల సహకారం భేష్

ప్రభుత్వ పాఠశాలలో మౌళిక వసతుల కల్పనకు స్వచ్ఛంద సేవా సంస్థలు ముందుకు రావడం అభినందనీయమని ఎమ్మెల్యే అన్నారు. మంగళవారం చించినాడ జడ్పీ హైస్కూల్‌కు పాలకొల్లు రోటరీ క్లబ్ రూ. లక్ష విలువైన 20 డెస్కుల ను ఏర్పాటుచేయగా వాటిని ఎమ్మెల్యే ప్రారంభించారు.

క్రైస్తవ మిషనరీలతోనే అభివృద్ధి

విద్యారంగం అభివృద్ధికి క్రైస్తవ మిషనరీలు దోహదపడ్డాయని ఎమ్మెల్యే అన్నారు. సోమవారం రాత్రి అడవిపాలెం గ్రామంలోని బెతెస్థ ప్రార్థనా మందిరంలో నిర్వహించిన నూతన సంవత్సర ఆరాధన వేడుకల్లో ఎమ్మెల్యే పాల్గొన్నారు. దేశంలో విద్య, వైద్య రంగాలు క్రైస్తవ మిషనరీలు ద్వారానే అభివృద్ధి చెందినవన్నారు.

కోడి పందాలకు స్థలాలిస్తే చర్యలు

పాలకొల్లు రూరల్, జనవరి 2: సంక్రాంతి సందర్భంగా కోడి పందాలు నిర్వహించేవారిపైనా, బరులకు స్థలాలు ఇచ్చేవారిపైన కఠిన చర్యలు తీసుకుంటామని రూరల్ సీఐ కె రజనీకుమార్, తహసీల్దార్ దాసి రాజు అన్నారు. మంగళవారం గత ఏడాది కోడి పందాలు నిర్వహించిన స్థలాలను పరిశీలించారు. ఈ సందర్భంగా సీఐ రజనీకుమార్ మాట్లాడుతూ కోడి పందాలు నిర్వహించడం ఎంత నేరమో, పందాలు వేసుకునేందుకు స్థలాలు ఇవ్వడం కూడా అంతే నేరమన్నారు. పందాలు నిర్వహిస్తే చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని ఉన్నతాధికారులు ఆదేశాలు ఇచ్చారని అందువల్ల పండుగ సందర్భంగా కోడి పందాలు, జూదం, పేకాట, గుండాట వంటివి నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. తహసీల్దార్ దాసి రాజు మాట్లాడుతూ సంప్రదాయం ముసుగులో కోడి పందాలు, పేకాట పేరుతో పెద్దఎత్తున జూదాలు నిర్వహిస్తున్నారని, దీని వలన పేద, మధ్య తరగతి కుటుంబాలు ఆర్థికంగా చితికిపోతున్నాయన్నారు. వీరి వెంట బి ఆదిప్రసాద్, పోలీసు సిబ్బంది ఉన్నారు.



మాట్లాడుతున్న జన్మభూమి ప్రత్యేకాధికారి ఎల్‌బీవీ సత్యనారాయణ



దగ్గులూరులో ఆర్వో ప్లాంట్‌ను ప్రారంభిస్తున్న దృశ్యం

'చక్ర' చారిటబుల్ ట్రస్ట్ ఆర్వో ప్లాంట్ వితరణ

పాలకొల్లు, జనవరి 2: మండలంలోని దగ్గులూరు గ్రామప్రజలు వినియోగించుకునేందుకు గాను చక్రా చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ పిఎల్‌రాజు పంపించిన రూ. 2లక్షల విలువైన ఆర్ఓ ప్లాంట్‌ను మంగళవారం పారిశ్రామికవేత్త వేగేశ్న రంగరాజు ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమానికి సర్పంచ్ దాసు అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న మాజీ ఎంపిపి సామంతపూడి అవతారం రాజు మాట్లాడు తూ చక్రా చారిటబుల్ ట్రస్ట్ ద్వారా విద్య, వైద్య, గ్రామీణ రక్షిత నీటి పథకాలకు అందిస్తున్న సేవలు అభినందనీయమన్నారు. గ్రామంలో భూగర్భ జలాలు, కాలువలు, చెరువుల నీరు కాలుష్యం కాకుండా ప్రజలు చూసుకోవాలని తెలిపారు. క్షత్రియ సంక్షేమ పరిషత్ అధ్యక్షుడు కె రామకృష్ణంరాజు, మాజీ సర్పంచ్ సత్యనారాయణరాజు, ఏరియా కన్వీనర్ పెన్మెత్స బుద్ధరాజు పాల్గొన్నారు.

పథకాలకు దరఖాస్తు చేయండి

యలమంచిలి, జనవరి 2: అర్హత కలిగి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందనివారు ఎవరైనా ఉంటే జన్మభూమి-మాఊరు గ్రామ సభల్లో అర్జీలు పెట్టుకోవచ్చునని జన్మభూమి ప్రత్యేకాధికారి, ఏడీఏ ఎల్‌బివి సత్యనారాయణ కోరారు. మంగళవారం మండలంలోని కంచుస్తంభం గ్రామంలో ఏర్పాటుచేసిన జన్మభూమి-మాఊరు గ్రామ సభలో జన్మభూమి ప్రత్యేకాధికారి సత్యనారాయణ పాల్గొని మాట్లాడారు. కార్యక్రమానికి సర్పంచ్ శేషగిరిరావు అధ్యక్షత వహించి మాట్లాడుతూ అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందేలా చూస్తానన్నారు. హౌసింగ్ ఏఈ సుజాత, ఏవో డి జాన్సన్, నాట్కపై హెల్త్ ఎడ్యుకేటర్ టి. నాగరాజు, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ హైమావతి ప్రసంగించారు.

కార్యక్రమంలో ఆర్‌డబ్ల్యూఎస్, సోషల్ వెల్ఫేర్, ఎక్సైజ్, వెటర్నరీ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా ఆర్యాపేట, నారినమెరక గ్రామాల్లో జన్మభూమి-మాఊరు గ్రామ సభలు నిర్వహించారు. ఈ సభలో ఆయా టీంలు, పంచాయితీ సర్పంచ్‌లు, కార్యదర్శులు, పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

బ్రాహ్మణ సేవా కేంద్రాన్ని వినియోగించుకోవాలి

పాలకొల్లు అర్బన్, జనవరి 2: పట్టణంలోని శ్రీగాయత్రి బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సేవా కేంద్రాన్ని వినియోగించుకోవాలని నిర్వాహకుడు, బ్రాహ్మణ సంఘం పాలకొల్లు నియోజక వర్గ ఇన్‌చార్జి గోటేటి ఫణిబాబా తెలిపారు. ఈ కేంద్రం ద్వారా ప్రభుత్వ పథకాలు, బ్రాహ్మణ కార్పొరేషన్ ద్వారా అమలు అవుతున్న పథకాలను, వాటి వల్ల కలిగే ప్రయోజనాలు తెలియచేయడం తోపాటుగా అవసరమైన వారికి ఆన్‌లైన్ ద్వారా ఉచితంగా దరఖాస్తు చేస్తామన్నారు. తమ కేంద్రం ద్వారా ఎటువంటి ఆర్థిక లావాదేవీలు నిర్వహించబోమన్నారు. ఇతర వివరాలకు గోటేటి ఫణిబాబా, నియోజక వర్గ ఇన్‌చార్జి, జిల్లా శ్రీగాయత్రీ బ్రాహ్మణ సంఘం, జర్నలిస్ట్ కాలనీ, పాలకొల్లు ఫోన్ 08814 -223300లో సంప్రదించాలన్నారు.



ఆంజనేయస్వామికి పూజలు

పాలకొల్లు అర్బన్, జనవరి 2: స్థానిక కెనాల్ రోడ్డులోని దాసాంజనేయస్వామి ఆలయంలో స్వామివారిని మంగళవారం ప్రత్యేకంగా అలంకరించి, గంధ సింధూరం, తమలపాకులతో పూజలు నిర్వహించారు. భక్తులు హనుమాన్ చాలీసా, సుందరకాండ పారాయణం నిర్వహించారు. అర్చకులు శ్రీనివాసాచార్యులు పర్యవేక్షణలో పూజలు జరిపించారు.

షెల్టరే ఉంది.. బస్సు సర్వీసు లేదు..!

- రోడ్డు బాగోలేదని నిలిపివేసిన బస్సు సర్వీసులు
- నిర్మాణం పూర్తయినా తిప్పని వైనం

యలమంచిలి, జనవరి 2: నేరేడుమిల్లిలో బస్ షెల్టర్ నిరుపయోగంగా ఉంది. దాతల దాతృత్వానికి సార్థకత లేకుండా పోయిందని ప్రజలు గగ్గోలు పెడుతున్నారు. పాలకొల్లు నుంచి అడవిపాలెం, మేడపాడు, రావిపాడు, వద్దిపర్రు, వల్లూరు మీదుగా కంచుస్తంభంపాలెం గ్రామానికి ఉదయం 2 ట్రిప్పులు, సాయంత్రం 2 ట్రిప్పులు తిప్పేవారు. రానురాను ఉదయం ట్రిప్పు, మరో ట్రిప్పు సాయంత్రం తిప్పేవారు. ఈ బస్ వల్ల ఆయా గ్రామాల విద్యార్థులు కళాశాలకు వెళ్ళేందుకు, రోగులు ఆసుపత్రులకు వెళ్ళేందుకు, వ్యాపారులు ఇలా పలువురు ప్రయాణికులకు ఉపయోగంగా ఉండేది. అయితే మేడపాడు సీసీ రోడ్డు నిర్మించే సాకుతో ఆ బస్సును రెండేళ్ళ క్రితం రద్దు చేశారు. రోడ్డు నిర్మాణం పూర్తయినా ఆ బస్‌ని పునరుద్ధరించకపోవడంతో నేరేడుమిల్లి, రావిపాడు, వద్దిపర్రు గ్రామాల ప్రజలు వ్యయప్రయాసలకు గురౌతున్నామని తెలిపారు. నేరేడుమిల్లి నుంచి ప్రయాణించే వారి కోసం ఆ గ్రామవాసి నీలాద్రి మాస్టారు బస్ షెల్టర్ నిర్మించారు. షెల్టర్ నిర్మించి సుమారు ఏడు సంవత్సరాలు అవుతోంది. ప్రస్తుతం బస్సు తిరగక షెల్టర్ నిరుపయోగంగా మారిందని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. షెల్టర్ ఉంది కానీ బస్ లేకపోవడంతో నిరుపయోగంగా మారిందని పలువురు వాపోతున్నారు. ఇకనైనా ఆర్టీసీ అధికారులు స్పందించి పాలకొల్లు, కేవస్ పాలెం వయా నేరేడుమిల్లి బస్ సర్వీసును పునరుద్ధరించాలని నేరేడుమిల్లి వాసులు కోరుతున్నారు.



నిరుపయోగంగా ఉన్న బస్ షెల్టర్

బస్సు తిప్పాలి



ప్రయాణికులు ఇబ్బందులకు గురి కాకుండా షెల్టర్ నిర్మిస్తే రోడ్డు సాకుతో బస్‌ను రద్దు చేశారు. రోడ్డు నిర్మాణం పూర్తయినా బస్సును పునరుద్ధరించలేదు. నేడు బస్సు తిరగకపోవడంతో బస్ షెల్టర్ నిరుపయోగంగా మారింది.

-మందపాటి వెంకట సత్యవతి, నేరేడుమిల్లి

సంక్షిప్తంగా



46 లక్షల మందికి పింఛన్లు

పాలకొల్లు రూరల్, జనవరి 2: రాష్ట్ర వ్యాప్తంగా అర్హులైన 46లక్షల మందికి పింఛన్లు అందజేస్తున్నామని వాటి కోసం రూ. 7 వేల కోట్లును ప్రభుత్వం ఖర్చుపెడుతోందని ఎమ్మెల్సీ అంగర రామ్మోహన్ అన్నారు. దగ్గులూరులో జరిగిన జన్మభూమిలో ఆయన పాల్గొన్నారు. మహిళలకు, రైతులకు, కార్మికులకు, చేనేత కార్మికులు, యువతను ఆదుకునేందుకు ప్రభుత్వం సంక్షేమ పథకాలను అమలు చేస్తుందని రామ్మోహన్ తెలిపారు. ఎన్టీఆర్ గృహ నిర్మాణం ద్వారా 6 లక్షల మందికి ఇండ్ల నిర్మాణం చేపట్టడం జరుగుతుందన్నారు. అనంతరం డ్వాక్రా గ్రూపుల మహిళల చదువుకునే పిల్లలకు స్కాలర్‌షిప్‌లను అందజేశారు. ఈ సభలో ఎంపీపీ పెన్మెత్స శ్రీదేవి, జడ్పీటీసీ కోడి విజయలక్ష్మి, ఎంపీటీసీ బుడితి కేశవరావు, సామంతపూడి అవతారం రాజు, అందే కోటి వీరభద్రం, విజయభాస్కర్, నోడల్ ఆఫీసర్ పుష్పలత, తహసీల్దార్ దాసి రాజు తదితరులు పాల్గొన్నారు.

హలో.. ఆంధ్రజ్యోతి

మీ ప్రాంతాల్లో నిత్యం మీరు చూస్తున్న సమస్యలను సామాజిక బాధ్యతతో మా దృష్టికి తీసుకు రండి. వాటిని ప్రచురించి.. సమస్య పరిష్కారానికి ప్రయత్నం చేద్దాం.
ఫోన్ నెంబర్లు
పాలకొల్లు : 99854 11548,
పాలకొల్లు అర్బన్ : 97053 46813,
పాలకొల్లు టౌన్ : 99663 74187,
పాలకొల్లు రూరల్: 92485 25459,
యలమంచిలి: 94915 55894

పత్రిక కోసం..

ఆంధ్రజ్యోతి చందాదారులుగా చేరాలన్నా.. పత్రిక సరఫరాలో ఇబ్బందులున్నా మాకు కాల్ చేయండి : 99854 22116

ప్రకటనల కోసం..

స్వదేశాగమనం, విదేశీయానం, శ్రద్ధాంజలి, నోటీసులు, వార్షికోత్సవ ప్రకటనల కోసం కాల్ చేయండి : 95509 54902



కార్యక్రమంలో మాట్లాడుతున్న ప్రిన్సిపాల్ కె శ్రీరామ్మూర్తి

వలంటీర్లు సేవకు అంకితం కావాలి

పాలకొల్లు అర్బన్ జనవరి 2: ఎన్ఎస్ఎస్ వలంటీర్లు సేవా కార్యక్రమాల ద్వారా ఎన్నో సామాజిక అంశాలను అవగాహన పరచుకోవచ్చునని, ఏఎస్ఎన్ఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ కే శ్రీరామ్మూర్తి అన్నారు. కళాశాలలో ఎన్ఎస్ఎస్ 1, 2 యూనిట్లు ఆధ్వర్యంలో చేపట్టిన సేవా శిబిరాన్ని మంగళవారం ఆయన ప్రారంభించి మాట్లాడుతూ ఈ సేవా శిబిరాలు ఈ నెల 8వ తేదీ వరకు జరుగుతాయని, వలంటీర్లు వివిధ సేవా కార్యక్రమాలను నిర్వహిస్తారని తెలిపారు. వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ పీ సాయిబాబా, ఎన్ఎస్ఎస్ ప్రాముఖ్యతను వివరించారు. పూర్వ విద్యార్థి సంఘం అధ్యక్షుడు బీ రమాకాంత్, సంయుక్త కార్యదర్శి చల్లా ఆదినారాయణ, కోశాధికారి ముచ్చర్ల సత్యనారాయణ, కార్యవర్గ సభ్యులు, న్యాయవాది చక్రవర్తి, డాక్టర్ బీ రాఘవయ్య, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు పి. రాజబాబు, డాక్టర్ కె రామనారాయణ ప్రసంగించారు. మంగళవారం కళాశాలలో క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమాన్ని నిర్వహించి అడవిపాలెం, కొంతేరు గ్రామాల్లో కంటి సమస్యలతో బాధపడేవారి వివరాలను సేకరించారు. వారికి బుధవారం కళాశాలలో జరిగే మెగా కంటి వైద్యశిబిరం ద్వారా పరీక్షలు నిర్వహించి అవసరమైన ఆపరేషన్లకు సిఫార్సు చేస్తామని ఎన్ఎస్ఎస్ ఆఫీసర్లు తెలిపారు.



2వ రోజు ఉపవాస దీక్ష చేస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

వర్గీకరించే వరకు పోరాటం

యలమంచిలి, జనవరి 2: ఎస్సీ వర్గీకరణ సాధించే వరకు మాదిగలు పోరాడాలని ఎమ్మార్పీఎస్ యలమంచిలి మండల ఇన్‌చార్జి పసుపులేటి చిన్నబాబు కోరారు. సమితి జాతీయ వ్యవస్థాపకుడు మంద కృష్ణ మాదిగ జనవరి 1 నుంచి 5వ తేది వరకు చేపట్టిన ఉపవాస దీక్షలకు మద్దతుగా మంగళవారం సమితి మండల నాయకులు చిన్నబాబు ఆధ్వర్యంలో 2వ రోజు ఉపవాస దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా చిన్నబాబు మాట్లాడుతూ ప్రస్తుత శీతాకాల పార్లమెంట్ సమావేశంలోనే రెండు తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు అఖిల పక్ష కమిటీని ఢిల్లీకి తీసుకుని వెళ్ళాలని డిమాండ్ చేస్తూ ఎమ్మార్పీస్ అధ్యక్షులు మందకృష్ణ మాదిగ ఉపవాస దీక్షలు చేపట్టారని, దీనికి మద్దతుగా మండలంలోని మాదిగలంతా దీక్షకు మద్దతు పలకాలని కోరారు. అధికార పార్టీ ఎస్సీ వర్గీకరణకు చర్యలు చేపట్టకపోతే రాబోయే రోజుల్లో ఎమ్మార్పీఎస్‌ల ఆగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు. ఈ సందర్భంగా దీక్ష చేపట్టి గ్రామ పంచాయితీ సెక్రటరీకి వినతి పత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో యలమంచిలి మండల ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు చెవ్వేటి కిషోర్, యార్లగడ్డ శివ, కొండేటి రమేష్, యార్లగడ్డ రాజు, యార్లగడ్డ రమేష్, కంకిపాటి యార్టిన్, కొండేటి కిషోర్, తదితరులు పాల్గొన్నారు.

తాతపూడి వితరణ

పాలకొల్లు, జనవరి 2: ఇటీవల జరిగిన క్షీరారామ వేద పరిషత్ సమావేశంలో స్థానిక ఋగ్వేద, యజుర్వేద, పూర్వాపర ఆగమ పండితులు తాతపూడి సూర్యనారాయణ మూర్తి వేద పండితులు, అర్చకులు, పూజార్లకు 558 మందికి 2018-19 పంచాంగాలు, క్యాలెండర్లు, పంచెలు, పండ్లు అందించారు. సుమారు రూ. 65 వేలు విలువైన కానుకలను పండితులకు ఇవ్వడం పట్ల పలువురు పండితులు, పట్టణ ప్రముఖులు తాతపూడిని అభినందించారు.



పంచాంగాలు, పంచెలు అందిస్తున్న దాత తాతపూడి సూర్యనారాయణమూర్తి

సినిమాలు

పాలకొల్లు :

శ్రీ అన్నపూర్ణ	హలో
శ్రీనివాస	ఆక్సిజన్
శ్రీనివాస మినీ	టూ కంట్రీస్
శ్రీనివాసా డిజిటల్	10 (టెన్)
రంజని	సప్తగిరి ఎల్ఎల్‌బీ
అడబాల 1	ఎంసీఏ
అడబాల 2	మళ్లీ రావా..
మారుతి	ఒక్క క్షణం

పోలవరం

నియోజకవర్గం

పోలవరం - కొయ్యలగూడెం - బుట్టాయిగూడెం - జీలుగుమిల్లి - టి.నరసాపురం

సహకార సొసైటీలు సేవలను విస్తృత పర్చాలి

టి.నరసాపురం, జనవరి 2 : వాణిజ్య బ్యాంకులకు దీటుగా సహకార సొసైటీలు సేవలను విస్తృత పరుచుకోవాలని నాబార్డ్ డీడీఎం బీవీస్ రామప్రభు సూచించారు. డీసీసీబీ బ్యాంక్ ఉద్యోగులకు పలు అంశాలపై వాణిజ్య సహకార సంఘంలో మంగళవారం అవగాహన సదస్సు నిర్వహించారు. సొసైటీ రికార్డులు కంప్యూటీకరణ, డిజిటలైజేషన్ వల్ల కలిగే ప్రయోజనాలను వివరించారు. కార్యక్రమంలో చింతలపూడి, జంగారెడ్డిగూడెం, కామవరపుకోట, వేగవరం డీసీసీబీల పరిధిలోని 32 సహకార సంఘాల కార్యదర్శులు పాల్గొన్నారు.

సంక్షిప్తంగా

వాసవీ మాత ఆలయానికి భారీ విరాళం

కొయ్యలగూడెం, జనవరి 2 : పట్టణంలోని వాసవీమాత ఆలయానికి వ్యాపారవేత్త కొల్లూరి సత్తిబాబు కుటుంబ సభ్యులు రూ.3,10,500లు విరాళాన్ని అందజేశారు. మంగళవారం ఆలయ కమిటీ అధ్యక్షుడు మాటూరి సుధీర్‌కు విరాళం మొత్తాన్ని అందజేశారు. ఆలయ, భోజనశాల అభివృద్ధికి ఈ విరాళం ఇస్తున్నట్టు ఆయన తెలిపారు. దాత తండ్రి కొల్లూరి భాస్కరరావు, ఆలయ కమిటీ సభ్యులు ఉమామహేశ్వరరావు పాల్గొన్నారు.

వృద్ధులను ఆదుకోవాలి

కొయ్యలగూడెం, జనవరి 2 : పేద వృద్ధులను ఆదుకోవడానికి ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని తిరుమలాపురం సొసైటీ అధ్యక్షుడు దాసరి విష్ణు అన్నారు. మంగళవారం రాజవరంలో ఆయన పేద వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేశారు. పాస్టర్లు కిరణ్‌పాల్, జాబు పాల్గొన్నారు.

ఎప్పటిలానే సంక్రాంతి..

కొయ్యలగూడెం, జనవరి 2 : గ్రామీణ ప్రాంతాల్లో సంక్రాంతి సంప్రదాయాలు యథావిధిగానే కొనసాగుతాయని ఎంపీ మాగంటి బాబు అన్నారు. మంగళవారం రామానుజపురంలో గ్రామస్తులు, పార్టీ నాయకులతో ఆయన మాట్లాడారు. పల్లెల్లో అనాదిగా వస్తున్న సంప్రదాయాలను ప్రతి ఒక్కరూ గౌరవించాలన్నారు. జన్మభూమి కార్యక్రమాలకు హాజరైన ఆయన సంప్రదాయాలపై చర్చించారు.

చెరువు ఆక్రమణలు తొలగించాల్సిందే..

టి.నరసాపురం, జనవరి 2 : పెద్దల ఆధీనంలో ఉన్న చెరువు ఆక్రమణలు తొలగించకపోతే పేదలు ఆక్రమణలకు దిగాల్సి వస్తుందని ఎంపీపీ శీలం వెంకటేశ్వరరావు అధికారులను హెచ్చరించారు. మండలంలోని అప్పలరాజుగూడెం, బండివారిగూడెం గ్రామ పంచాయతీల్లో మంగళవారం నిర్వహించిన జన్మభూమి కార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యులు నల్లూరి వెంకటచలపతిరావు ముఖ్యమంత్రి సందేశాన్ని చదివి వినిపించి.. జన్మభూమి ప్రతిజ్ఞ చేయించారు. అప్పలరాజుగూడెం గ్రామసభలో నీటి సంఘాల అధ్యక్షుడు వెదుళ్ళపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ స్థానిక గోవిందసాగర్ చెరువు ఆక్రమణలను తొలగించాలని రెండేళ్ళ క్రితం జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేసినా నేటికీ స్పందన లేదన్నారు. ఎంపీపీ శీలం వెంకటేశ్వరరావు 24 గంటల్లో చెరువు ఆక్రమణలు తొలగించకపోతే నిరుపేదలు ప్రభుత్వ భూములను ఆక్రమించాల్సి ఉంటుందని హెచ్చరించారు. జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ జయవరపు శ్రీరామ్మూర్తి, మండల ప్రత్యేకాధికారి బీవీ కుమార్, మక్కినవారిగూడెం సొసైటీ అధ్యక్షుడు ఆచంట సూర్యనారాయణ, టీడీపీ మండలాధ్యక్షుడు పిన్నమనేని మధు, సర్పంచ్ పొడియం విజయలక్ష్మి, తహసీల్దార్ ఎన్.నాగరాజు, ఎంపీడీవో వేణుగోపాలరెడ్డి, ఎంపీటీసీ కొలుకులూరి ఈశ్వరమ్మ, నాయకులు చిలుకూరి విశ్వనాథం, కాశీ పాల్గొన్నారు.

రూ.10వేల ఆదాయం వచ్చేలా ప్రణాళిక

- పేదల అభివృద్ధికి ముఖ్యమంత్రి చంద్రబాబు కృషి
- ఎంపీ మాగంటి బాబు

కొయ్యలగూడెం, జనవరి 2 : రాష్ట్రంలోని ప్రతి కుటుంబానికి రూ.10వేలు ఆదాయం వచ్చేలా ముఖ్యమంత్రి చంద్రబాబు కార్యాచరణను రూపొందిస్తున్నారని ఎంపీ మాగంటి బాబు అన్నారు. మంగళవారం మండలంలోని రామానుజపురం, నరసన్నపాలెం గ్రామాల్లో జరిగిన జన్మభూమి కార్యక్రమంలో ఎమ్మెల్యే మొడియం శ్రీనివాస్, ఎంపీ మాగంటి బాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీ బాబు మాట్లాడుతూ ఏ రాష్ట్రంలో లేని పథకం చంద్రన్న బీమా అన్నారు. పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణం పూర్తయితే ఆంధ్రప్రదేశ్ ఆర్థికంగా అభివృద్ధి సాధిస్తుందన్నారు. గోదావరి జలాలు కృష్ణాలో కలపడం వల్ల కృష్ణా డెల్టా రైతులు ఎంతో అభివృద్ధి చెందారని.. పంటల్లో దిగుబడి వచ్చిందన్నారు. అనంతరం సుమారు



వృద్ధురాలికి పింఛన్ అందజేస్తున్న ఎంపీ మాగంటి బాబు, ఎమ్మెల్యే శ్రీనివాస్

రూ.80లక్షల విలువ గల సీసీ రోడ్లకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేశారు. నరసన్నపాలెంలో నిర్మించిన సీసీ రోడ్లను ఎమ్మెల్యే మొడియం శ్రీనివాస్ ప్రారంభించారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ పారేపల్లి రామారావు, జడ్పీవైస్ చైర్మన్ చింతల వెంకటరమణ, ఎంపీపీ అయినవర్తి చందన, వైస్ ఎంపీపీ పారేపల్లి శ్రీను, మాజీ ఎంపీపీ మట్టా సత్తిపండు, పొగాకు రైతు సంఘం అధ్యక్షుడు పరిమి రాంబాబు, రామానుజపురం సొసైటీ అధ్యక్షుడు కోనే శ్రీను, సర్పంచ్ ముప్పిడి వెంకటేశ్వరరావు, నరసన్నపాలెం సర్పంచ్ వెంకటేశ్వరరావు, ఎంపీడీవో ఎం.రాజు, తహసీల్దార్ కృష్ణజ్యోతి, అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

పింఛన్లు, రేషన్‌కార్డులు పంపిణీ

పోలవరం, జనవరి 2 : రాష్ట్రంలో అర్హులైన ప్రతి ఒక్కరికీ రేషన్‌కార్డులు, పింఛన్లు పూర్తిస్థాయిలో అందించడమే ధ్యేయంగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పనిచేస్తున్నారని ఎంపీపీ పైలా అరుణకుమారి అన్నారు. మంగళవారం పోలవరం మండలంలోని దేవరగొంది, వింజరం గ్రామాల్లో జన్మభూమి గ్రామసభలు నిర్వహించారు. దేవరగొందిలో ఎంపీపీ తహసీల్దార్ రవికుమార్, స్థానిక టీడీపీ నాయకులతో కలసి అర్హులకు మంజూరైన పింఛన్లు, రేషన్‌కార్డులు పంపిణీ చేశారు. అయితే గ్రామసభలో తమకు నేటికీ కొన్ని రాయితీలు అందలేదని పలువురు నిర్వాసితులు ఆవేదన వ్యక్తం చేశారు. టీడీపీ నాయకులు శ్రీనివాసరావు, ఆర్రె వెంకటేశ్వరరావు, వీఆర్వో శ్రీనివాస్, గ్రామ సర్పంచ్ బొరగం కన్నపరాజుదొర, కార్యదర్శి రాజు పాల్గొన్నారు.

గ్రామసభను అడ్డుకున్న గిరిజనులు

- బోయ, వాల్మీకులను ఎస్టీల్లో చేర్చవద్దంటూ నినాదాలు
- సభ నుంచి జనాలను పంపేసిన ఆందోళనకారులు
- చేసేదిలేక మిన్నకుండిపోయిన అధికారులు, ప్రజాప్రతినిధులు

బుట్టాయగూడెం, జనవరి 2 : బోయ, వాల్మీకులను ఎస్టీల్లో చేర్చవద్దంటూ గిరిజనులు జన్మభూమి గ్రామసభలను అడ్డుకున్నారు. ఒకచోట సభను అడ్డుకోగా మరోచోట అధికారుల చర్యలను నిలదీశారు. వివరాల్లోకి వెళితే.. మంగళవారం ఉదయం బుట్టాయగూడెం మండలంలోని దొరమామిడి, సీతప్పగూడెం పంచాయతీ కార్యాలయాల వద్ద సర్పంచ్‌లు కొమరం సత్యనారాయణ, సరియం చల్లయ్య అధ్యక్షతన గ్రామసభలు ప్రారంభమయ్యాయి. మధ్యాహ్నం వరకు సభలు సజావుగానే జరిగాయి. ఊహించని విధంగా గిరిజన సంఘాల ఐక్య సమాఖ్య ఆధ్వర్యంలో దొరమామిడిలో జరుగుతున్న గ్రామసభలోకి ఆందోళనకారులు ఒక్కసారిగా దూసుకువచ్చి నినాదాలు చేశారు. బోయ, వాల్మీకులను ఎస్టీల్లో చేర్చుతూ ప్రభుత్వం అసెంబ్లీలో తీర్మానం చేయడాన్ని తీవ్రంగా వ్యతిరేకించారు. తక్షణమే ప్రభుత్వం తన నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని నినాదాలు చేశారు. అలాగే దొరమామిడిలో జరిగిన గ్రామసభలో గ్రామాల్లో సమస్యలు రాజ్యమేలుతున్నాయని.. గత జన్మభూమిలో



దొరమామిడిలో గ్రామసభను అడ్డుకుని నినాదాలు చేస్తున్న గిరిజనులు

అధికారుల దృష్టికి తేగా తక్షణమే పరిష్కరిస్తామని హామీ ఇచ్చి పత్తాలేకుండా పోయారని, మరలా ఇప్పుడు వచ్చారంటూ అధికారులతో వాగ్వివాదానికి దిగారు. బోయ, వాల్మీకులను ఎస్టీల్లో చేర్చాలనే ప్రభుత్వ నిర్ణయాన్ని వెనక్కి తీసుకునేవరకు సభలను అడ్డుకుంటామని హెచ్చరించారు. సభలో ఉన్న జనాలను ఇళ్లకు పంపేశారు. దీంతో కుర్చీలన్నీ జనాలు లేక ఖాళీగా దర్శనమిచ్చాయి. సీతప్పగూడెంలో జరిగిన జన్మభూమిలో పీడీఎస్‌యూ నాయకుడు ఎస్.రామ్మోహన్ సమస్యలపై అధికారులను నిలదీశారు. కరువు పనుల డబ్బుల విషయాన్ని గత జన్మభూమిలో అధికారుల దృష్టికి వచ్చినా నేటికి పరిష్కారం కాలేదని, అలాగే పలు గ్రామాల్లోని రోడ్లన్నీ అధ్వానంగా ఉన్నాయని, అధికారులు పట్టించుకుని పరిష్కరించాలని సర్పంచ్ సరియం చల్లయ్య కోరారు. సమస్యలు పరిష్కరించలేని గ్రామసభలు ఎందుకని ప్రశ్నించారు.

పింఛన్లు, చంద్రన్న కానుకలు పంపిణీ

దొరమామిడి గ్రామసభలో తెల్లంవారిగూడెం గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాల విద్యార్థినుల నృత్యాలు సభికులను అలరించాయి. తొలుత వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులకు పింఛన్ల పంపిణీ, చంద్రన్న సంక్రాంతి కానుకలు అందజేశారు. గర్భిణులకు సీమంతాలు, బాలింతలకు ఎన్టీఆర్ బేబీ కిట్స్‌ను అందజేశారు. సభల్లో ఎంపీపీ పాయం పూర్ణ, వైస్ ఎంపీపీ సున్నం నాగేశ్వరావు, స్పెషల్ ఆఫీసర్ సి.మోహనరావు, ఎంపీడీవో ఎస్‌వీఎస్ ప్రసాద్, తహసీల్దార్ ఉదయ్‌భాస్కర్, ఇవోపీఆర్‌డీ జ్యోతి, ఎంపీటీసీలు లీలాప్రసాద్, ముత్యాలమ్మ, కుమ్మక రామకృష్ణ, నాయకులు పాయం గవరయ్య, సరియం వెంకటస్వామి, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



టి.గంగన్నగూడెంలో అధికారులతో మాట్లాడుతున్న లబ్ధిదారులు

ప్రభుత్వ పథకాల్ని వినియోగించుకోవాలి

జీలుగుమిల్లి, జనవరి 2 : ప్రభుత్వ పథకాల్ని పేదలు సద్వినియోగం చేసుకోవాలని టీడీపీ మండల అధ్యక్షుడు ఉండవల్లి సోమసుందరం అన్నారు. ములగలంపల్లిలో మంగళవారం ఐదో విడత జన్మభూమి గ్రామసభ స్థానిక సుబ్రహ్మణ్యస్వామి ఆలయం వద్ద జరిగింది. తహసీల్దారు ఆధ్వర్యంలో నిర్వహించిన సభలో పలువురు పింఛన్లు, ఎన్టీఆర్ గృహాలు, రేషన్‌కార్డుల కోసం దరఖాస్తు చేసుకున్నారు. అనంతరం రాయితీపై వ్యవసాయ పనిముట్లను రైతులు యగ్నేపల్లి సూర్యనారాయణ, నల్లాపు ఓంకారేశ్వరరావులకు అందజేశారు. సభలో డ్వాక్రా సంఘాల లీడర్లను మార్చాలని పలువురు సంబంధిత అధికారులను కోరారు. మండల వ్యవసాయాధికారి కె.పార్వతి, ఈవోపీఆర్డీ ఎ.కొండలరావు, ఏఈవో పి.బాలాజీ , డ్వాక్రా సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

టి.గంగన్నగూడెంలో...

టి.గంగన్నగూడెంలో మండల ప్రత్యేకాధికారి కె.సజనాల్ ఆధ్వర్యంలో జన్మభూమి గ్రామసభ నిర్వహించారు. గిరిజనులు ఎన్టీఆర్ గృహాల్ని మంజూరు చేయాలని కోరారు. ఎంపీడీవో వి.అన్నపాలిన, ఉప సర్పంచ్ వాసవీదుర్గ, వెలుగు ఏపీఎం కేవీఎల్ఎన్ నరసింహారావు, ఉపాధి ఏపీవో వై.శ్రీనివాసరావు, వైద్యాధికారి కె.ప్రియదర్శిని, పశువైద్యాధికారి రవికాంత్, సీహెచ్‌వో సత్యనారాయుడు పాల్గొన్నారు.



ట్యాంకర్‌ను ప్రారంభిస్తున్న ప్రకాష్‌బాబు

వాటర్ ట్యాంకర్ ప్రారంభం

టి.నరసాపురం, జనవరి 2 : వాటర్ ట్యాంకర్‌ను సద్వినియోగం చేసుకోవాలని మాజీ ఎంపీపీ, వైసీపీ మండల నాయకుడు కొత్త ప్రకాష్‌బాబు అన్నారు. బొర్రంపాలెంకు చెందిన జూపల్లి సాయిబాబా జ్ఞాపకార్థం భార్య వరలక్ష్మి, కుమారుడు వంశీకృష్ణ రూ.1.70లక్షల వ్యయంతో తయారు చేయించిన ట్రాక్టర్ వాటర్ ట్యాంకర్‌ను మంగళవారం ఆయన ప్రారంభించారు. దాతలను అభినందించారు. సర్పంచ్ పొట్నేళ్ళ పాల్గొన్నారు.

కరాటేలో నలుగురికి పతకాలు

తణుకు : మహారాష్ట్రలో గత నెల 28,29 తేదీల్లో జరిగిన 2వ పెన్‌కాక్ షిలాక్ మార్షల్ ఆర్ట్స్ ఫెడరేషన్ కప్ 2017లో నలుగురు తణుకు విద్యార్థులు బహుమతులు సాధించారు. తణుకు రామకృష్ణ సేవా సమితికి చెందిన దుర్గాసతీష్, మేడికొండ ప్రదీప్, టి.వంశీ, ఎస్. అరుణసాయి మెడల్స్ సాధించారని మాస్టర్ మంగళవారం తెలిపారు.



సంక్షేమం ఖర్చు రూ. 65 వేల కోట్లు

- సమస్యల పరిష్కారానికే జన్మభూమి - మా ఊరు
- ప్రభుత్వ పథకాలు సద్వినియోగం చేసుకోండి
- కార్మిక శాఖ మంత్రి పితాని సత్యనారాయణ

తణుకు : రాష్ట్రంలో సంక్షేమ పథకాల అమలుకు ప్రభుత్వం రూ.65 వేల కోట్లు ఖర్చు చేస్తుందని కార్మిక శాఖ మంత్రి పితాని సత్య నారాయణ పేర్కొన్నారు. పట్టణ పరిధిలోని 13వ వార్డు ఇరగవరం కాలనీలో మంగళవారం నిర్వహించిన 5వ విడత జన్మభూమి కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ప్రతి కుటుంబం సంతోషంగా సంతృప్తికరంగా ఉండాలనే ప్రభుత్వం పలు సంక్షేమ పథకాలు అమలు చేస్తుందన్నారు. ప్రజా సమస్యలు పరిష్కరించాలనే జన్మభూమి మావూరు కార్యక్రమంలో భాగంగా మీ వద్దకు మేం వస్తున్నామన్నారు.మీ సమస్యలేంటో చెప్పాలని సూచించారు.పేదవారి సొంతింటి కల నెరవేర్చేందుకు అర్హులందరికి గృహాలను నిర్మించి ఇస్తామన్నారు. తణుకు పట్టణంలో 6 వేలు గృహాలు నిర్మించడానికి స్థల సేకరణ చేశామని తెలిపారు. త్వరలోనే నిర్మాణ పనులు ప్రారంభిస్తామన్నారు.ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ మాట్లాడుతూ ప్రజల సమస్యల పరిష్కరించడానికే ప్రతి ఏటా జన్మభూమి మా ఊరు నిర్వహిస్తున్నట్టు తెలిపారు. జరుపుకుంటున్నట్లు తెలిపారు. ప్రజల ఆర్థికస్థితిగతులను మెరుగుపర్చేందుకు బడ్జెట్‌లో 50 శాతం నిధులు ఖర్చు చేస్తున్నట్టు తెలిపారు. తణుకు పట్టణంలో రూ.70 కోట్లతో రహదారులు నిర్మించామని, రానున్న రోజుల్లో రూ.200 కోట్లతో మునిసి పాలిటీని అభివృద్ధి చేస్తామన్నారు.ఈ సందర్భంగా ఉచిత వైద్యశిబిరం, శిశు సంక్షేమ శాఖ ఏర్పాటు చేసిన ప్రదర్శనలు, ప్రజాసాధికార సర్వే నమోదు కేంద్రం,ఉచిత పశువైద్య శిబిరం,మెప్మా బజారులను పరిశీలించారు. అనంతరం 13వ వార్డులో రూ.86.28 లక్షల నిధు లతో చేపట్టనున్న అభివృద్ధి పనులకు మంత్రి శిలాఫలకాన్ని ఆవిష్క రించారు. చంద్రన్న బీమా స్కాలర్ షిప్‌లు 3400 మంది విద్యార్థులకు రూ.40.91 లక్షలు పంపిణీ చేశారు. ఐదుగురుకి రూ.7.60 లక్షలు చంద్రన్న బీమా క్లెయిమ్‌లను, చంద్రన్న బీమా బాండ్లు, పింఛన్లు అందజేశారు.ఈ కార్యక్రమంలో మునిసిపల్ చైర్మన్ పరిమి వెంకన్న బాబు, వైస్ చైర్మన్ మంత్రిరావు వెంకటరత్నం, మాజీ చైర్మన్ వెంకటసుధాకర్, ఏఎంసీ చైర్మన్ తోట సూర్య నారాయణ, పట్టణాధ్యక్షుడు కలగర వెంకటకృష్ణ, కమిషనర్ బి.సాంబశివరావు, తహసీల్దార్ కేవీవీ సత్యవతి తదితరులు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి పితాని సత్యనారాయణ


డ్వాక్రా మహిళలు ఏర్పాటు చేసిన స్టాల్స్ పరిశీలిస్తున్న మంత్రి పితాని

సినిమా గైడ్

తణుకు :

లక్ష్మి	2 కంట్రీస్
మినీ లక్ష్మి	ఒక్క క్షణం
నరేంద్ర	గరుడ వేగ
మినీ నరేంద్ర	మాతంగిణి
శ్రీచిత్ర	ఇఈ
వెంకటేశ్వర	హలో
ప్రత్యూష	ఎంసీఏ
ప్రత్యూష మినీ	జవాన్

అత్తిలి :

వెంకట్రామ	రాజా ది గ్రేట్
కనకదుర్గ	మళ్లీ రావా



గ్యాస్ సమాచారం

- సుబ్బారావు అండ్ కో హెచ్‌పీ గ్యాస్ ఏజెన్సీలో ఈ నెల 2 తేదీన గ్యాస్ నమోదు చేసుకున్న వారికి ఈ నెల 3న డెలివరీ ఇస్తారు. ఫోన్ః 222144, 222534
- దుర్గా ఇండేన్ గ్యాస్ ఏజెన్సీలో గతనెల 31,1 తేదీల్లో గ్యాస్ నమోదు చేసుకున్న వారికి ఈ నెల 3న డెలివరీ ఇస్తారు. ఫోన్ః 224330
- సందీప్ ఇండేన్ గ్యాస్ ఏజెన్సీలో గత నెల 31,1 తేదీల్లో గ్యాస్ నమోదు చేసుకున్న వారికి ఈ నెల 3న డెలివరీ ఇస్తారు. ఫోన్ః 229776.
- శ్రీ లలితాదేవీ హెచ్‌పీ గ్యాస్ ఏజెన్సీలో ఈనెల 2న గ్యాస్ నమోదు చేసుకున్న వారికి ఈ నెల 3న డెలివరి ఇస్తారు. ఫోన్ నెంబర్: 223469,8333019066

- తణుకు


తణుకు 7వ వార్డులో ర్యాలీ చేస్తున్న ఎస్‌కేఎస్‌డీ విద్యార్థినులు

జన్మభూమి - మా ఊరుపై అవగాహన ర్యాలీ

తణుకు, జనవరి 2 : జన్మభూమి - మా ఊరు కార్యక్రమంలో ప్రతీ ఒక్కరూ భాగస్వాములు కావాలని ఎస్‌కే ఎస్‌డీ ప్రిన్సిపాల్ ఎం.రాజేంద్ర ప్రసాద్ సూచించారు.ఎస్‌కేఎస్‌డీ మహిళా జూనియర్ కళాశాల విద్యార్థులు, ఎన్ఎస్ఎస్ వలంటీర్లు జన్మభూమి - మా ఊరు కార్యక్రమంలో భాగంగా మంగళవారం 7,8 వార్డుల్లో ర్యాలీ చేశారు.ప్రజల సమస్యల పరిష్కారానికి చక్కని వేదిక లభించింద న్నారు. ఎక్కడైనా సమస్యలుంటే చెప్పాలని సూచించారు. విద్యార్థినులు కూడా జన్మభూమి- మా ఊరు కార్యక్రమంపై అవగాహన కల్పించాలన్నారు.అనంతరం విద్యార్థినులు ప్రతిజ్ఞ చేశారు.ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డి.కుమారస్వామి,అధ్యాపకులు నరేంద్ర, భావన, విద్యార్థినులు తదితరులు పాల్గొన్నారు.


నల్ల రిబ్బన్లు కట్టుకుని నిరసన తెలియజేస్తున్న డాక్టర్లు

ఎన్‌ఎంసీని రద్దు చేయాలని డాక్టర్ల నిరసన

తణుకు, జనవరి 2 : భారత వైద్య మండలిని రద్దు చేసి కొత్తగా నేషనల్ మెడికల్ కమిషన్ ఏర్పాటు చేయాలనే ప్రతిపాదన కేంద్రప్రభుత్వం ఉపసంహరించుకోవాలని పలువురు వైద్యులు డిమాండ్ చేశారు. ఈ మేరకు తణుకు ఐఎంఏ వైద్యులు మంగళవారం పట్టణంలో ఆసుపత్రులను మూసివేసి నిరసన తెలిపారు. అనంతరం ఐఎంఏ హాలులో అధ్యక్ష, కార్యదర్శులు డాక్టర్ వి.సోమశేఖర్, డాక్టర్ జేవీవీఎన్ ప్రసాద్ మాట్లాడారు. ఎన్‌ఎంసీలో పొందుపర్చిన కొన్ని అంశాలు వైద్యుల హక్కులను కాలరాసే విధంగా ఉన్నాయన్నారు. ఆయుర్వేద, హోమియో వైద్యులంతా ఒక సంవత్సరం శిక్షణతో అల్లోపతి వైద్యానికి అనుమతించడం నిబంధనలకు విరుద్ధమన్నారు.సమావేశంలో వైద్యులు టి.రామబ్రహ్మం, వి.వెంకటరాజు, వి. సుందర రావు, కె.శ్రీనివాసరెడ్డి,రషీద్ హుస్సేన్, ప్రకాష్ రెడ్డి, రమేష్ చంద్రబాబు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న కోలాటం

తణుకు,జనవరి 2 : తణుకు సజ్జాపురం శ్రీరామకృష్ణ సేవా సమితి వద్ద శిక్షణ పొందిన కోలాట నృత్య భజన మండలి ఆధ్వర్యంలో వెంకటేశ్వర స్వామి ఆలయం వద్ద మంగళవారం రాత్రి కోలాటం నిర్వహించారు. కోలాట నృత్యం సభికులను ఆకట్టుకుంది.





కుదప రఘునాయకులకు సన్మానం

తణుకు : రిటైర్డ్ కాలేజీ టీచర్స్ అసోసియేషన్ ఏపీ తణుకు యూనిట్ ఆధ్వ ర్యంలో మంగళవారం ఎస్‌కేఎస్‌డీ మహిళా కళాశాల ప్రాంగణంలో కుదప రఘునాయ కు లును ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ పదవీ విరమణ చేసినా, విద్యారంగాభివృద్ధికి పునరంకితం కావాలన్నారు. ఈ సమావేశంలో పలువురు అధ్యాపకులు పాల్గొన్నారు.

క్యాలెండర్ ఆవిష్కరణ

తణుకు, జనవరి 2 : ఏపీ ఎన్‌జీవోస్ అసోసియేషన్ 2018 క్యాలెండర్‌ను ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ మంగళవారం ఆవిష్కరించారు.కార్యక్రమంలో సంఘాధ్యక్షుడు కెఎన్‌వీ నరసరాజు,జిల్లా ఉపాధ్యక్షుడు కె.శ్రీనివాసులు, రాయుడు, ఉమామహేశ్వరరావు పాల్గొన్నారు.



తణుకు

కోడిపందాలు వేస్తే కేసులే : సీఐ

తణుకు, జనవరి 2 : కోడిపందాలు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవని సీఐ కేఏ స్వామి హెచ్చరించారు. పలువురు కోడిపందాలు నిర్వాహకులతో మంగళ వారం మాట్లాడారు. హైకోర్టు ఉత్తర్వుల మేరకు ఎక్కడా కోడిపందాలు నిర్వహించడానికి అవకాశం లేదన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్‌ఐలు ఆది నారాయణ, సీహెచ్‌వీ రమేష్ పాల్గొన్నారు.



సంక్షిప్తంగా..



విద్యార్థులకు అభినందన

తణుకు : జిల్లాస్థాయి విద్యా వైజ్ఞానిక ప్రదర్శనలో రూట్స్ స్కూలు విద్యార్థులు మాథ్స్ మోడలింగ్ విభాగంలో టీచింగ్ ఎయిడ్స్ ఇన్ మేథమెటిక్స్ ప్రాజెక్టు ప్రదర్శించి జిల్లాస్థాయిలో ప్రథమస్థానం సాధించారని ప్రిన్సిపాల్ ఎలికే త్రిపాఠి చెప్పారు. గతనెల 29,30 తేదీ ల్లో పాలకొల్లు మండలం ఉల్లంపర్రులో జరిగిన ప్రదర్శనలో విద్యార్థులు కె.రాజేష్, ఎంవీ ఎస్ఆర్‌కే పంచముఖి ప్రథమ స్థానం సాధించి నెల్లూరులో జరిగే రాష్ట్రస్థాయి వైజ్ఞానిక ప్రదర్శనకు ఎంపికయ్యారన్నారు. విద్యార్థులను సంస్థ డైరెక్టర్లు బి.విద్యాకాంత్, ఎం. సుధాకర్‌వర్మ, ఉపాధ్యాయులు అభినందించారు.



సీపీఎం ర్యాలీ

అత్తిలి, జనవరి 2 : బ్యాంకుల్లో ప్రజలు దాచుకున్న డబ్బుకు రక్షణ లేకుండా చేసే ఎఫ్ఆర్‌డిఐ బిల్లును ప్రతీ ఒక్కరూ తిప్పికొట్టాలని సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యుడు కేతా గోపాలన్ సూచించారు. సీపీఎం రాష్ట్ర 25వ మహాసభలు ఫిబ్రవరిలో జరుగుతున్నందున అత్తిలిలో భారీ ర్యాలీ నిర్వహించి, బస్టాండ్ సెంటర్లో సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు పివి.ప్రతాప్,జిల్లా నాయకులు జక్కంశెట్టి సత్యనారాయణ, గారా రంగారావు, బల్లా చిన్నవీరభద్రం,సత్యనారాయణ, నాగరాజు, దక్షిణమూర్తి, రామకృష్ణ పాల్గొన్నారు.



సంక్రాంతి కానుక

అత్తిలి, జనవరి 2 : చంద్రన్న సంక్రాంతి కానుకలను ప్రతీ ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కౌన్సిలర్ చిట్టూరి స్వర్ణలత సూచించారు. 13వ వార్డులో ఆమె మంగళవారం చంద్రన్న సంక్రాంతి కానుకలను పంపిణీ చేశారు. దీనిలో భాగంగానే చంద్రన్న బీమా కార్డులను కూడా పంపిణీ చేశారు.

రూపాయి ఖర్చులేదు.. వైద్యానికి తిరుగులేదు!

- ప్రభుత్వాసుపత్రిలో అన్ని విభాగాలకు వైద్యులు
- రూపాయి ఖర్చు లేకుండా సేవలు
- క్యూ కడుతున్న రోగులు
- చిన్నారులకూ ఒక విభాగం
- గైనిక్ కేసులకు డిమాండ్

నెలకూ కనీస ప్రసవాల సంఖ్య 275.. ఆర్థోపెడిక్ విభాగంలో ప్రతీ రోజూ 60 మందికి వైద్య సేవలు.. ఇలా ఏ విభాగం చూసుకున్నా ప్రతీ రోజూ 50 మంది పైమాటే.. ఇదీ ప్రైవేటు ఆసుపత్రి లెక్కకాదు.. తణుకు ప్రభుత్వాసుపత్రి లెక్క... ఎందుకంటే ఈ ఆసుపత్రిలో లేని విభాగం అంటూ ఏమీలేదు.. అన్ని విభాగాలకు వైద్యులు ఉన్నారు.. రూపాయి ఖర్చు లేకుండా సక్రమంగా వైద్య సేవలందిస్తున్నారు.. దీంతో ప్రతీ రోజూ ఆసుపత్రి రోగులతో కిటకిటలాడుతూనే ఉంటుంది..

తణుకు, జనవరి 2 : ప్రభుత్వాసుపత్రిలో ప్రైవేటు ఆసుపత్రులకు దీటుగా సౌకర్యాలు కల్పిస్తున్న వాటిలో తణుకు ఒకటి. జిల్లాలోనే అత్యుత్తమ సేవలందిస్తున్నారు. ఒక విభాగం కాకుండా ఆసుపత్రిలో ఉన్న అన్ని విభాగాల్లోనూ పూర్తిస్థాయిలో వైద్య సేవలందిస్తున్నారు.దీంతో అధిక సంఖ్య రోగులు తణుకు ప్రభుత్వాసుపత్రిని ఆశ్రయిస్తుంటారు.ఈ నేపథ్యంలో ఆసుపత్రి ఎప్పుడూ కిటకిటలాడుతూనే ఉంటుంది.

గైనకాలజీ (ప్రసూతి విభాగం)

గైనకాలజీ విభాగం ప్రతీ రోజూ ఎంతో బిజీగా కనపడుతోంది. ఆసుపత్రిలో ఎక్కువ మంది వైద్య సేవలు పొందేది గైనిక్ విభాగమే. ఈ విభాగంలో సూపరింటెండెంట్ డాక్టర్ వి.అరుణ , డాక్టర్ కేపీ శ్రీలక్ష్మి వైద్య సేవలందిస్తుంటారు. ఆసుపత్రిలో సాధారణ వార్డులతో పాటు ఏసీ వార్డులు ఉన్నాయి.ఈ ఆసుపత్రిలో నెలకు కనీసం 275 ప్రసవాలు జరుగుతుంటాయి. వాటిలో వంద సాధారణ ప్రసవాలైతే 175 ఆపరేషన్లు ఉంటాయి. ప్రసవాలతో పాటు గర్భసంచిలో కంతులు, అండాశయంలో కంతులు ఇతర సమస్యలపై ఎక్కువగా వస్తుంటారు. బయటి ఆసుపత్రిలో వేలాది రూపాయలతో ఖర్చయ్యే వైద్యాన్ని ఉచితంగా అందజేస్తారు.

ఆర్థోపెడిక్ (ఎముకల విభాగం)

జాతీయ రహదారికి దగ్గరలో ఉండడం వల్ల ప్రభుత్వాసుపత్రికి ప్రమాదాల కేసులు ఎక్కువ వస్తుంటాయి. ఆర్థోపెడిక్ విభాగంలో యు. రామచంద్రరావు వైద్య సేవలందిస్తుంటారు. ప్రతీ రోజూ కనీసం 60 మంది వచ్చి వైద్య సేవలు పొందుతారు. నెలలో 25 వరకు ఆపరేషన్లు చేస్తారు.మరీ ప్రమాదకరమైన కేసులైతే జిల్లా ఆసుపత్రులకు రిఫర్ చేస్తారు.



తణుకు ప్రభుత్వాసుపత్రి

జనరల్ సర్జన్..

జనరల్ సర్జరీ విభాగంలో కూడా ఆసుపత్రిలో ప్రముఖంగానే సేవలందిస్తున్నారు.జనరల్ సర్జరీ విభాగంలో సోమసుందరరావు వైద్యసేవలందిస్తుంటారు. ముఖ్యంగా హెర్నియా, హైడ్రోసెల్ మొదలైన వాటికి ఆపరేషన్లు చేస్తారు. ప్రతీ రోజూ 50 మంది వైద్య సేవలు పొందుతున్నారు.

జనరల్ మెడిసిన్..

జనరల్ మెడిసిన్‌కు ఎక్కువ మంది రోగులు వస్తుంటారు. ఈ విభాగంలో ఆర్.అనిల్‌బాబు వైద్యసేవలందిస్తారు. సాధారణ జ్వరం నుంచి పెద్ద పెద్ద వాటికి కూడా వైద్యం చేయ చుకోవడానికి ప్రాధాన్యం ఇస్తుంటారు. పక్ష వాతం, పాముకాటు, డయేరియా తదితర వ్యాధులకు ఉచితంగా వైద్యసేవలందిస్తారు.

ఈఎన్‌టీ (చెవి, ముక్కు,గొంతు విభాగం)

ఈఎన్‌టీ విభాగంలో చెవి,ముక్కు, గొంతుకు సంబంధించిన అనేక రకాల వ్యాధులకు వైద్యం చేస్తారు.అన్ని రకాల సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయి. ఈఎన్‌టీ విభాగంలో స్వర్ణ శ్రీనివాస్ వైద్యసేవలందిస్తున్నారు.

డెంటల్ (దంత విభాగం)

ప్రస్తుతం ప్రతీ ఒక్కరికి పంటి సమస్యలు ఎక్కువగానే ఉంటున్నాయి. పళ్లు పుచ్చు పోయినా, ఇతర సమస్యలైనా కూడా ఎక్కువగా ప్రైవేటు ఆసుపత్రులనే ఆశ్రయిస్తారు. జేబులు ఖాళీ చేసుకుంటారు. ప్రభుత్వాసుపత్రిలో ఎలాంటి ఖర్చు లేకుండా మంచి వైద్యం అందించడానికి సకల సౌకర్యాలున్నాయి. దీనిని ప్రజలు వినియోగించుకోవాల్సిన అవసరం ఉంది.

పిడియాట్రిక్ (చిన్నపిల్లల విభాగం)

మహిళలు ప్రసవం తరువాత చిన్న పిల్లలకు వైద్యం చేయడం తప్పనిసరి. పుట్టిన శిశువును ముందుగా వైద్యులు పరీక్షిస్తారు. ఏదైనా లోపం ఉంటే వెంటనే ఐసీయూలో పెడతారు. ప్రభుత్వాసుపత్రిలో సౌకర్యాలన్నీ ఉన్నాయి.


అత్తిలిలో సామూహిక సీమంతాలు చేస్తున్న టీడీపీ నాయకులు


ఇరగవరంలో స్కాలర్‌షిప్‌లు పంపిణీ చేస్తున్న నాయకులు

మీ ఊరొచ్చాం.. సమస్యలు పరిష్కరిస్తాం

ఇరగవరం : ప్రజాసమస్యల పరిష్కార వేదికే జన్మభూమి కార్యక్రమమని జడ్పీటీసీ చుక్కా సాయిబాబా అన్నారు. మండలంలోని యర్రాయిచెర్వు, పొదలాడ, కె.కుముదవల్లి, అయితంపూడి గ్రామాల్లో మంగళవారం నిర్వహించిన జన్మభూమి మా ఊరు కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ప్రజా సమస్యల పరిష్కారమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. దీనిలో భాగంగానే జన్మభూమి - మా ఊరు కార్యక్రమాన్ని చేపడుతున్నామని తెలిపారు. ఎవరికైనా సమస్యలుంటే మా వద్దకు వచ్చి చెబితే పరిష్కరిస్తామని ఎంపీపీ గొర్తి లక్ష్మి తెలిపారు. యర్రాయిచెర్వులో ముగ్గుల పోటీ నిర్వహించారు. సుమారు 200 మంది మహిళలు పాల్గొన్నారు. సామూ హిక సీమంతాలు చేశారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ జి.మమ్మి, ఎంపీడీవో వి. విజయలక్ష్మి, ప్రత్యేకాధికారి దనుంజయరావు, సర్పంచ్‌లు జుత్తిగ వెంకటేశ్వరావు, మాజీ ఎంపీపీ గొపిశెట్టి రత్నకుమారి, జితేంద్ర, మల్లుల సత్యనారాయణ, మండల టీడీపీ అధ్యక్షుడు వేండ్ర నాగరాజేశ్వరరావు, తానేటి దాసు పాల్గొన్నారు.

ప్రతీ కుటుంబం అభివృద్ధి చెందాలి

అత్తిలి, జనవరి 2 : ప్రతీ కుటుంబం ఆర్థికంగా అభివృద్ధి చెందడానికి ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను అమలుచేస్తుందని ఎంపీపీ కేతా సత్యనారాయణ అన్నారు. ఆరవల్లికి సముద్రపు గట్టు గ్రామాల్లో మంగళవారం నిర్వహించిన 5వ విడత జన్మభూమి -మాఊరు కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. పేదల సంక్షేమమే అజెండాగా టీడీపీ ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. ఆరవల్లి సభలో సాగునీటి సమస్యను పలువురు రైతులు అధికారుల దృష్టికి తెచ్చారు. సమస్యను పరిష్కరిస్తామని అధికారులు తెలిపారు. అనంతరం ఐసీడీఎస్ ఆధ్వర్యంలో సామూహిక సీమంతాలు నిర్వహించారు.

అత్తిలి, ఇరగవరం మండలాల 'జన్మభూమి మా ఊరు'లో నాయకులు

కొత్తగా మంజూరైన రేషన్ కార్డులు, పింఛన్లు, చంద్రన్న సంక్రాంతి కానుకలను అందజేశారు. ప్రజల నుంచి వినతులు స్వీకరించారు.ఈ కార్యక్రమాల్లో జడ్పీటీసీ నేలపాటి కృష్ణకుమారి, సర్పంచ్‌లు నీతిపూడి మరియమ్మ, యాళ్ళ నాగమణి, ఎంపీటీసీ సభ్యులు వెంగల వెంకటలక్ష్మి, సూర్నీడి శ్రీనివాస్, వైస్ ఎంపీపీ తాళ్ళూరి సరస్వతి, ఏఎంసీ మాజీ ఛైర్మన్ దాసం బాబ్జి, డీసీ ఛైర్మన్ నల్లూరి చిన్ని, మండల టీడీపీ అధ్యక్షుడు అనాల ఆదినారాయణ, కార్యదర్శి ఎ సత్యనారాయణ, ఏఎంసీ డైరెక్టర్ కలగ ప్రసాదొరెడ్డి, తహసీల్దార్ జి.కనకరాజు, ఎంపీడీవో ఆర్.విజయరాజు, ఎంఈవో సబ్బితి నరసింహామూర్తి, ఈవోపీఆర్డీ ముత్యం వీరాస్వామినాయుడు, ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు ఎస్ రూత్‌కుమారి, శ్రీదేవి పాల్గొన్నారు.

మీకేం కావాలి బాబూ

అంగన్‌వాడీలో మంత్రి పితాని

తణుకు : ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు కల్పనకు దాతలు ముందుకు రావడం అభినందనీయమని మంత్రి పితాని సత్యనారాయణ అన్నారు. జన్మభూమి మా ఊరు కార్యక్రమంలో భాగంగా 13వ వార్డులో నెం 3 అంబేద్కర్ అంగన్‌వాడీ స్కూలు విద్యార్థులతో మంత్రి మాట్లాడారు. పౌష్టికాహారం సక్రమంగా పెడుతున్నారా.. సౌకర్యాలన్నీ ఉన్నాయా.. మీకేం కావాలంటూ చిన్నారులతో పాటు కూర్చుని అడిగారు. చిన్నారులు కూడా వచ్చీరాని మాటలతో సమాధానమిచ్చారు. అంగన్‌వాడీ పిల్లలకు పౌష్టికాహారం సక్రమంగా అందించాలని ఆయాలకు సూచించారు. పాఠశాలకు బెంచీలు ఏర్పాటు చేయడానికి దాతలు సహకారం అభినందనీయమన్నారు.ఆయన వెంట ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ, మునిసిపల్ ఛైర్మన్ పరిమి వెంకన్నబాబు ఉన్నారు.


రేషన్ కార్డులు అందజేస్తున్న మంత్రి పితాని, ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ

తాడేపల్లిగూడెం
నియోజకవర్గం

తాడేపల్లిగూడెం - రూరల్ - అగ్రికల్చరల్ - పెంటపాడు

పదిమందికి జరిమానా...

తాడేపల్లిగూడెం రూరల్ జనవరి 2 : మండలంలోని నవాబుపాలెం, కొత్తూరు ఆరుగొలను గ్రామాల్లో మంగళవారం నిర్వహించిన ఓడీఎఫ్ డ్రైవ్‌లో పది మందికి జరిమానాలు విధించారు. తెల్లవారు జామున గ్రామ శివార్లలో, స్కూల్ గోతుల వద్ద గస్తీ నిర్వహించి పది మందిని పట్టుకున్నారు. మరికొందరు బహిరంగ మలవిసర్జనకు పాల్పడి పారిపోయారని వారి చిత్రాలతో గ్రామ కూడళ్ళ వద్ద ఫ్లెక్సీలు ఏర్పాటుచేస్తామని మండల శానిటరీ ఇన్‌స్పెక్టర్ ఎం.రవికిరణ్ తెలిపారు. కార్యక్రమంలో కార్యదర్శులు నారాయణ, అప్పారావు పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

సంక్షిప్తంగా



మహిళలకు సీమంతాలు నిర్వహిస్తున్న ఎంపీపీ దొరబాబు

ప్రజల కోసమే మేం...
ఎంపీపీ దొరబాబు

తాడేపల్లిగూడెం రూరల్ జనవరి 2 : ప్రజల కోసమే తాము పనిచేస్తున్నామని ఎంపీపీ గన్నమని దొరబాబు పేర్కొన్నారు. మండలంలోని నవాబుపాలెం, కొత్తూరు గ్రామాల్లో మంగళవారం నిర్వహించిన జన్మభూమి మా ఊరు కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామాల్లో అందించిన పించన్‌లు, చంద్రన్న బీమా, సంక్రాంతి కానుకలను అందించారు. ముందుగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రజలనుద్దేశించి మాట్లాడిన ప్రసంగాన్ని టీం లీడర్‌లు ఎంఈవో వి.హనుమ, ఈవోపీఆర్డీ కె.వెంకట్రావు చదివి వినిపించారు. అనంతరం ఆత్మగౌరవ దీక్ష ప్రతిజ్ఞ, జన్మభూమి ప్రతిజ్ఞ ప్రజలతో చేయించారు. గర్భిణీలకు సీమంతాలు నిర్వహించారు. అనంతరం సాయంత్రం 4గంటలకు ముఖ్యమంత్రి లైవ్ ప్రసంగాన్ని టీవీలు ఏర్పాటుచేసి సభల వద్ద వినిపించి వారితో గ్రామ అభివృద్ధికి తీర్మానం చేయించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు పెదగాడి వెంకటలక్ష్మి, పమిడి వెంకటలక్ష్మి, ఎంపీటీసీ బాతురెడ్డి మార్తమ్మ, తెదేపా జిల్లా కార్యదర్శి మద్దుకూరి ధనరాజు, నాయకులు కూడవల్లి హనుమంతు, ఉప్పు శ్రీనివాస్, మండల స్థాయి అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

అటూ..ఇటూ..

మీకేం కావాలి బాబూ..

తణుకు : ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు కల్పనకు దాతలు ముందుకు రావడం అభినందనీయమని మంత్రి పితాని సత్యనారాయణ అన్నారు. జన్మభూమి మా ఊరు కార్యక్రమంలో భాగంగా 13వ వార్డులో నెం 3 అంబేద్కర్ అంగన్‌వాడీ స్కూలు విద్యార్థులతో మంత్రి మాట్లాడారు. పౌష్టికాహారం సక్రమంగా పెడుతున్నారా.. సౌకర్యాలన్నీ ఉన్నాయా.. మీకేం కావాలంటూ చిన్నారులతో పాటు కూర్చుని అడిగారు. చిన్నారులు కూడా వచ్చీ రాని మాటలతో సమాధానమిచ్చారు. అంగన్‌వాడీ పిల్లలకు పౌష్టికాహారం సక్రమంగా అందించాలని ఆయాలకు సూచించారు. ఆయన వెంట ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ ఉన్నారు.

రూ.10వేల ఆదాయం కల్పనే ధ్యేయం

» మంత్రి మాణిక్యాలరావు

తాడేపల్లిగూడెం రూరల్, జనవరి 2 : రాష్ట్రంలో ప్రతి కుటుంబానికి నెలకు కనీసం రూ.10వేల ఆదాయం కల్పించడమే ధ్యేయంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ముందుకు వెళ్తున్నారని రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి పైడికొండల మాణిక్యాలరావు పేర్కొన్నారు. తాడేపల్లిగూడెం మండలం నందమూరులో మంగళవారం 5వ విడత జన్మభూమి గ్రామసభలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర ప్రజలకు సామాజిక, నీటి, ఆహార, ఆరోగ్య భద్రత కల్పిస్తూ పేదల సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందన్నారు.



చంద్రన్న సంక్రాంతి కానుకలు అందజేస్తున్న మంత్రి మాణిక్యాలరావు

నందమూరులో 26 మందికి సామాజిక పింఛన్లు మంజూరు చేశామని, వాటిని ఈనెల 11న అందజేస్తామన్నారు. గతంలో ఒకే ఇంట్లో వితంతువు, అంగవైకల్యం కల్గినవారు ఉంటే వారిలో ఎవరో ఒకరికే పింఛన్ వచ్చేదని.. దీనిపై సీఎం చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లగా సానుకూలంగా స్పందించిన ఆయన త్వరలో ఇద్దరికీ పింఛన్ అందే ఏర్పాట్లు చేస్తామని హామీ ఇచ్చారన్నారు. ఈ సందర్భంగా మంత్రి చంద్రన్న సంక్రాంతి కానుకలు, చంద్రన్న బీమా, కార్పొరేషన్ రుణాలు అందజేశారు. కార్యక్రమంలో డీపీవో, మండల ప్రత్యేకాధికారి ఎంవీ రమణ, సర్పంచ్ కోనేటి దానయ్య, తహసీల్దార్ పాశం నాగమణి, ఆర్‌అండ్‌బీ ఈఈ ఏడుకొండలు, ఏఈలు శ్రీనివాస్, పార్వతి, రాంబాబు, వెలుగు ఏపీఎం శ్రీనివాస్ బాబు తదితరులు పాల్గొన్నారు.

రాజకీయాలకు అతీతంగా సంక్షేమ ఫలాలు

» మంత్రి మాణిక్యాలరావు

పెంటపాడు, జనవరి 2 : రాజకీయాలకు అతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందిస్తామని దేవాదాయ, ధర్మాదాయ శాఖ మంత్రి పైడికొండల మాణిక్యాలరావు అన్నారు. మంగళవారం మండలంలోని మీనవల్లూరు, రామచంద్రపురం, బి. కొండేపాడు గ్రామాలలో ఆయా గ్రామ సర్పంచ్‌లు ఖండవల్లి శమంతమణి, వరదా వెంకటముసలమ్మ, తానుకొండ సుదర్శనం అధ్యక్షతన జన్మభూమి-మాఊరు గ్రామసభలు నిర్వహించారు. మండల ప్రత్యేకాధికారి టీవీ సుబ్బారావు పర్యవేక్షణలో ఎంపీడీవో మల్లికార్జునరావు, తహసీల్దార్ అల్లాడి వెంకటరమణ, ఎంఈవో శ్రీనివాస్ టీం లీడర్లుగా వ్యవహరించారు. మీనవల్లూరు గ్రామసభకు ముఖ్యఅతిథిగా హాజరైన మంత్రి మాణిక్యాలరావు మాట్లాడుతూ గతంలో జన్మభూమి కమిటి సభ్యుల కారణంగా సంక్షేమ పథకాల వర్తింపులో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కొంత ఇబ్బందులు పడ్డారని, కానీ ప్రస్తుతం రాజకీయాలు చూడకుండా అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందజేయాలని సీఎం స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారన్నారు. ప్రజల సంక్షేమమే ధ్యేయంగా ప్రధాని నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పాలన సాగిస్తున్నారన్నారు. మరో ముఖ్యఅతిథి జడ్పీ ఛైర్మన్ ముళ్ళపూడి బాపిరాజు మాట్లాడుతూ ప్రజల సమస్యలను తెలుసుకుని వాటిని పరిష్కరించడమే జన్మభూమి సభల ముఖ్య ఉద్దేశమన్నారు. అనంతరం లబ్దిదారులకు పింఛన్లు, రేషన్‌కార్డులు, చంద్రన్న సంక్రాంతి కానుక, చంద్రన్న బీమా చెక్కులు, విద్యార్థులకు ఉపకారవేతనాల పంపిణీ, గర్భిణులకు సీమంతాలు, చిన్నారులకు అన్నప్రాసనలు చేశారు. ఎంపీపీ పెదపోలు వెంకటేశ్వర్లు, జడ్పీటీసీ కిలపర్తి వెంకట్రావు, డీసీసీబీ డైరెక్టర్ దాసరి అప్పన్న, వైస్ ఎంపీపీ పాశం బులి వెంకటరమణరావు, ఏఎంసీ మాజీ ఛైర్మన్ పాతూరి రాంప్రసాద్ చౌదరి, మండల సర్పంచ్, ఎంపీటీసీల ఛాంబర్ అధ్యక్షులు బుద్దన ధనరాజు, దాసరి సతీష్‌కుమార్, ఎంపీటీసీలు పల్లేటి సత్యవతి, పాలా గణపతి, బీజేపీ నాయకులు కంచుమర్తి నాగేశ్వరరావు, పోతుల అన్నవరం, యెగ్గిన నాగబాబు, టీడీపీ జిల్లా కార్యదర్శులు పాలూరి భాస్కరరావు, పసల అచ్యుతం, దాసరి కృష్ణవేణి, సొసైటీ అధ్యక్షుడు ములగాల బాబ్జి, మండల టీడీపీ అధ్యక్షుడు మట్టా సత్యనారాయణ, గూడెం తాలూకా రైస్‌మిల్లర్స్ అధ్యక్షుడు వీర్లకృష్ణ, టీడీపీ మండల తెలుగు యువత అధ్యక్షుడు కొనకళ్ళ హరినాథ్, ఖండవల్లి నాగేశ్వరరావు, పుట్టా రమేష్, ఆయాశాఖల అధికారులు పాల్గొన్నారు.



మీనవల్లూరులో విద్యార్థినికి ఉపకారవేతనం బాండ్ అందజేస్తున్న మంత్రి మాణిక్యాలరావు

ఎదుల బలప్రదర్శన, అందాల పోటీలు

(తాడేపల్లిగూడెం-ఆంధ్రజ్యోతి)

ఈనెల 8వ తేదీ నుంచి తాడేపల్లిగూడెం భారతీయ విద్యాభవన్స్‌లో జాతీయస్థాయి ఒంగోలు జాతి వృషభాల బలప్రదర్శన పోటీలు, దేశీయ ఆవులు, గేదెల ప్రదర్శన, పాలపోటీలు నిర్వహిస్తున్నట్టు రంగరాజు చెప్పారు. మంగళవారం ఆయన విలేకరుల సమావేశం నిర్వహించి వివరాలు వెల్లడించారు. వ్యవసాయ, సబ్ జూనియర్, సీనియర్స్ విభాగాల్లో పోటీలు ఉంటాయని చెప్పారు. ఒక్కో కేటగిరీలో 9 బహుమతులు ఇవ్వనున్నామని రంగరాజు వివరించారు. మొదటి బహుమతి సీనియర్స్ విభాగంలో రూ.లక్ష, సబ్ జూనియర్స్ విభాగంలో రూ.75వేలు, వ్యవసాయ విభాగంలో రూ.60వేలు బహుమతిని అసోసియేషన్ ప్రకటించింది. రెండో బహుమతి కింద వరుసగా రూ.75వేలు, రూ.60వేలు, రూ.50వేలు బహుమతిని అందజేస్తున్నారు. ఇలా తొమ్మిది కేటగిరీల్లోనూ నగదు బహుమతులు ఇస్తున్నట్టు అసోసియేషన్ ఛైర్మన్ చెప్పారు. పోటీల్లో పాల్గొనే ప్రతి జతకు రూ. 10వేల నగదు బహుమతి ఉంటుందన్నారు. ప్రతిఏటా నిర్వహించే జాతీయ స్థాయి పోటీల్లో 70 జతల వృషభ రాజాలు పాల్గొంటున్నాయని తెలిపారు.

ప్రత్యేకం.. పాలపోటీలు

మూడు రోజుల పాటు నిర్వహించే జాతీయ స్థాయి పోటీల్లో పాల పోటీలకు ప్రత్యేకత ఉంది. ఒంగోలు జాతి, గిర్, ముర్రా జాతి ఆవులకు పాలపోటీలు నిర్వహిస్తారు. అత్యధికంగా పాలు ఇచ్చే గోవులు, గేదెలకు జాతుల వారీగా బహుమతులు ఉంటాయని రంగరాజు స్పష్టం చేశారు. మొత్తం పోటీల్లో రూ.70లక్షల విలువైన బహుమతులు అందజేయనున్నట్టు తెలిపారు.

అందాల పోటీలు

అందాల పోటీలు ప్రత్యేక ఆకర్షణగా నిలవనున్నాయి. ఆవుల అందానికంటే వాటికుండే ప్రత్యేక లక్షణాలను గుర్తించి బహుమతులకు ఎంపిక చేస్తారు. ఒంగోలు జాతి, పుంగనూరు జాతి ఆవులు, గిత్తలు, పెయలు, గిర్, కాంగ్రేజ్, సాహివాల్, థార్ పార్కర్, రాఠి, రెడ్ సింధి, దేవుని, మైసూర్ జాతి ఆవులు, గిత్తలకు నగదు బహుమతులతో పాటు, జ్ఞాపికలను అందజేయనున్నట్టు రంగరాజు వివరించారు. భూపతిరాజు విజయరామరాజు నేతృత్వంలోని యాదగని నారాయణరావు, కాప్పొన వెంకట నారాయణ, దండు రంగరాజుల సభ్యుల బృందం న్యాయనిర్ణేతలుగా వ్యవహరిస్తారు. అన్ని విభాగాలను కనుమూరి అబ్బాయిరాజు పర్యవేక్షిస్తారు. పెన్మత్స కృష్ణంరాజు కార్యనిర్వాహక సభ్యునిగా, కొండ్రెడ్డి శ్రీనివాస్ కోశాధికారిగా వ్యవహరించనున్నారు.



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న రంగరాజు

సంక్రాంతి సంబరాలు

పదో తేదీన భారతీయ విద్యా భవన్స్‌లోనే సంక్రాంతి సంబరాలను ఏర్పాటు చేశారు. హరిదాసుల సంకీర్తనలు, భోగిమంటలు, తోలు బొమ్మలాట, చిలుకజోస్యం, కోలాటం, పాములాట, గాలిపటాలు, రంగ వల్లికలు, పిట్టల దొర ఇలా ప్రాచీన సంప్రదాయాలు, సంస్కృతులు తెలిసేలా కార్యక్రమం ఉంటుందని రంగరాజు తెలిపారు. జాతీయ స్థాయి పోటీలను దేవాదాయ శాఖ మంత్రి పైడికొండల మాణిక్యాలరావు ప్రారంభించనున్నారు. ముగింపు ఉత్సవాలకు పశుసంవర్ధక శాఖ మంత్రి ఆదినారాయణ రెడ్డి రానున్నారు. ఇతర రాష్ట్రాల నుంచి రైతులు హాజరవుతున్నట్టు తెలిపారు. రైతులకు భోజన వసతి సౌకర్యాలతో పాటు, పశువులకు దాణాను ప్రత్యేకంగా సమకూర్చనున్నారు. పోటీల్లో భాగంగా గతంలో పశు వైద్యానికి విశేష సేవలందించిన వారిని సత్కరించనున్నామని రంగరాజు వివరించారు.

జన్మభూమిలో భాగస్వాములు కావాలి

పెంటపాడు, జనవరి 2 : ఐదో విడత జన్మభూమి-మాఊరు కార్యక్రమాల్లో విద్యార్థులు, కళాశాల సిబ్బంది భాగస్వాములు కావాలని ప్రిన్సిపల్ డాక్టర్ ఎం.శ్యాంబాబు పిలుపునిచ్చారు. మంగళవారం పెంటపాడు డీఆర్ గోయింకా ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జన్మభూమి సమావేశానికి ప్రిన్సిపల్ శ్యాంబాబు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా కళాశాల ఎన్‌సీసీ అధికారి జె.విశ్వనాథ్‌కుమార్ ప్రతిజ్ఞ చేయించి, కార్యక్రమాల కార్యాచరణను వివరించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ చిట్టిబాబు, ఐక్యూఏసీ కోఆర్డినేటర్ బ్రహ్మాచారి తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్తంగా

విద్యార్థులకు పెన్నులు పంపిణీ

పెంటపాడు, జనవరి 2 : వైఎస్ జగన్ చేపట్టిన ప్రజాసంకల్ప యాత్ర 50 రోజులు పూర్తిచేసుకున్న సందర్భంగా వైసీపీ నాయకుడు, మాజీ సర్పంచ్ మల్లిపూడి జాయ్‌బాబు మంగళవారం గ్రామంలోని ఎంపీపీ నెంబర్-2 పాఠశాల విద్యార్థులకు పెన్నులు, చాక్లెట్లు పంపిణీ చేశారు. పార్టీ నాయకులు దయ్యం ఆంజనేయులు, దంగేటి అన్నవరం, కంకిపాటి శివాజీ, జాలాది చినబాబు తదితరులు పాల్గొన్నారు.

నేటి గ్రామసభలు ఇలా..

తాడేపల్లిగూడెం రూరల్, జనవరి 2 : తాడేపల్లిగూడెం మండలంలోని మాధవరం, అప్పారావుపేట, ఎల్.అగ్రహారం, కుంచనపల్లి గ్రామాల్లో బుధవారం జన్మభూమి గ్రామసభలు నిర్వహించనున్నట్టు ఎంపీడీవో వీవీ రామాంజనేయశర్మ తెలిపారు. మాధవరం గ్రామసభలో మంత్రి పైడికొండల మాణిక్యాలరావు, జడ్పీచైర్మన్ ముళ్లపూడి బాపిరాజులు పాల్గొంటారని నాయకులు తెలిపారు.


కాత్యాయని రూపంలో పుంతలో ముసలమ్మ అమ్మవారు

కాత్యాయనిగా పుంతలో ముసలమ్మ

తాడేపల్లిగూడెం అర్బన్, జనవరి 2 : కాత్యాయనీ మాతగా పుంతలో ముసలమ్మను అలంకరించారు. స్థానిక కొబ్బరితోటలో వేంచేసి ఉన్న పుంతలో ముసలమ్మ అమ్మవారి ఉత్సవాల్లో భాగంగా మంగళవారం ఆమెను అలంకరించి వ్రతం చేశారు. తొలుత అమ్మవారికి సన్నాయి వేళాలతో మేలుకొలుపు మంగళ స్నానం, సుప్రభాతసేవ, ప్రత్యేక పుష్పాలంకరణ విశేష పూజలు జరిగాయి. రాత్రి నాట్యప్రవీణ శ్రీనివాస్ ఆర్ట్ శ్రీడాన్స్ అకాడమీ ఆధ్వర్యంలో కూచిపూడి జానపదం, వెస్టర్న్ డాన్స్ హంగామా కార్యక్రమం సాగింది. కార్యక్రమం ఏర్పాట్లను యువ ఫ్రెండ్స్ సర్కిల్ గౌరవాధ్యక్షులు రాజా త్రినాధ్, అధ్యక్షుడు పోతుల చంద్రశేఖర్ తదితరులు పర్యవేక్షించారు. అమ్మవారిని మాజీ ఎమ్మెల్యే, వైసీపీ కన్వీనర్ కొట్టు సత్యనారాయణ, వైసీపీ నాయకులు గుండుమోగుల బలుసులరావు, గొర్రెల శ్రీనివాసరావు, వెలగా సత్తిబాబు తదితరులు దర్శించుకున్నారు.

అర్హులందరికీ సంక్షేమ ఫలాలు

» మంత్రి మాణిక్యాలరావు

తాడేపల్లిగూడెం అర్బన్, జనవరి 2 : అర్హులకు సంక్షేమ ఫలాలే లక్ష్యంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పనిచేస్తున్నాయని దేవాదాయ శాఖ మంత్రి పైడికొండల మాణిక్యాలరావు స్పష్టం చేశారు. జన్మభూమి ఐదో విడతలో భాగంగా మంగళవారం స్థానిక 2వ వార్డు గాయత్రి ఆలయం వద్ద జరిగిన సభకు కౌన్సిలర్ కొల్లి రమావతి అధ్యక్షత వహించగా ముఖ్యఅతిథి మంత్రి మాణిక్యాలరావు మాట్లాడారు. రేషన్‌కార్డులు, పెన్షన్ల కోసం జన్మభూమి సభల్లో దరఖాస్తు చేసుకుంటే త్వరలోనే అందజేస్తామన్నారు. తాడేపల్లిగూడెంను విద్యాహబ్‌గా తీర్చిదిద్దుతున్నట్లు వెల్లడించారు. ఆక్రమణల తొలగింపులో ప్రజలు సహకరించకపోతే వాస్తవికతను ఆధారంగా చేసుకుని రోడ్లు, డ్రెయిన్‌లు నిర్మించాల్సి వస్తుందని మంత్రి హెచ్చరించారు. పట్టణంలో పేదలకు ఇళ్లనిర్మాణం వేగవంతంగా జరుగుతుందన్నారు. 2వ ఫేజ్‌లో ఇళ్ల నిర్మాణాలకు అర్హులు దరఖాస్తు చేసుకోవాలని, ఇదే చివరి అవకాశమని వెల్లడించారు. విమానాశ్రయ భూముల్లో నివాసం ఉండే ఆధారంతా తమ ఆధారాలను అప్‌లోడ్ చేసుకోవాలని సూచించారు. కౌన్సిలర్లు ఎగ్గిన నాగబాబు, కోట రాంబాబు, అడపా జమున, ఏఎంసీ మాజీ చైర్మన్ పాతూరి రాంప్రసాద్ చౌదరి, పోతుల అన్నవరం, బీజేపీ నాయకులు కంచుమర్తి నాగేశ్వరరావు, నరిసే సోమేశ్వరరావు, పేరిచర్ల మురళీకృష్ణంరాజు, అయినం బాలకృష్ణ, టీడీపీ నాయకులు జోగి వెంకటేశ్వరరావు, అడపా బుజ్జి తదితరులు పాల్గొన్నారు.


తాడేపల్లిగూడెం గ్రామసభలో ప్రతిజ్ఞ చేస్తున్న మంత్రి మాణిక్యాలరావు, చిత్రంలో కలెక్టర్ కాటంనేని భాస్కర్

ప్రజాసేవే చంద్రబాబు లక్ష్యం : బొలిశెట్టి


మాట్లాడుతున్న మున్సిపల్ చైర్మన్ శ్రీనివాస్

తాడేపల్లిగూడెం అర్బన్, జనవరి 2 : ప్రజలకు ఇచ్చిన హామీలు, వాగ్దానాలను అమలు చేసి.. మిగిలి ఉన్న సమస్యలను తెలుసుకునేందుకే గ్రామసభలను ఏర్పాటు చేసిన దమ్ము ఉన్న నాయకుడు సీఎం చంద్రబాబు నాయుడు అని మున్సిపల్ చైర్మన్ బొలిశెట్టి శ్రీనివాస్ అన్నారు. జన్మభూమి ఐదో విడత గ్రామసభలను మంగళవారం స్థానిక 1, 2, 3, 4, 5 వార్డుల్లో కౌన్సిలర్లు సింగం సుబ్బారావు, కొల్లి రమావతి, అడపా జమున, పట్నాల రాంపండు, గురుజు సూరిబాబు అధ్యక్షతన నిర్వహించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న చైర్మన్ శ్రీనివాస్ మాట్లాడుతూ అర్హులకు పెన్షన్లు, ఇళ్లు, రేషన్‌కార్డులు ఇచ్చేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. జన్మభూమి సభల్లో కొత్తగా రేషన్‌కార్డులు, పెన్షన్ల కోసం దరఖాస్తు చేసుకుంటే మంజూరు చేస్తామన్నారు. అనంతరం ఆయా గ్రామసభల్లో రేషన్‌కార్డులు, చంద్రన్న కానుకలు చైర్మన్ శ్రీనివాస్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ కిల్లాడి ప్రసాద్, మాజీ వైస్ చైర్మన్ గొర్రెల శ్రీధర్, కౌన్సిలర్లు బడుగు పెద్ద, షేక్ బాజీ, టీడీపీ నాయకులు మైలవరపు రాజేంద్రప్రసాద్, పాలూరి వెంకటేశ్వరరావు, కళ్యాణం రామచంద్రరావు, మున్సిపల్ ఇన్‌చార్జి కమిషనర్ బ్రహ్మాజీ, సీఐ ఎంఆర్‌ఎల్‌ఎస్‌ఎస్ మూర్తి, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.


రేషన్‌కార్డులు అందజేస్తున్న చైర్మన్ శ్రీనివాస్


హనుమద్ చాలీసా పారాయణం చేస్తున్న మహిళలు

మాధవరంలో హనుమద్ చాలీసా పారాయణం

మాధవరం (తాడేపల్లిగూడెం రూరల్) జనవరి 2 : తాడేపల్లిగూడెం మండలం మాధవరం కొతిగుంట ఆంజనేయుని ఆలయం వద్ద ముక్కోటి ఏకాదశి సప్తహ మహోత్సవాల్లో భాగంగా మహిళా భజన మండలి ఆధ్వర్యంలో మంగళవారం సామూహిక హనుమద్ చాలీసా పారాయణం నిర్వహించారు. ఉదయం నుంచి ఆలయంలో స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో మాధవరం, జగన్నాధపురం, అట్లపాడు, దండగర్ర గ్రామాలకు చెందిన మహిళా భజన మండలి సభ్యులు పాల్గొని పారాయణం చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు. కొత్తూరులో సప్తహ మహోత్సవాల్లో భాగంగా మంగళవారం స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని భక్తులకు అన్నసామారధన నిర్వహించారు.

నేడు ఉపాధ్యాయినులకు సావిత్రిబాయి పూలే అవార్డులు

తాడేపల్లిగూడెం రూరల్, జనవరి 2 : తాడేపల్లిగూడెం పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు బుధవారం సావిత్రిబాయి పూలే అవార్డులు ప్రదానం చేయనున్నట్లు ఎంఈవో వి.హనుమ తెలిపారు. మండల పరిషత్ సమావేశ మందిరంలో మధ్యాహ్నం 2గంటలకు కార్యక్రమం నిర్వహిస్తున్నామని మండలంలోని 8 మంది ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయినులకు, 8 మంది హైస్కూల్ ఉపాధ్యాయినులకు అవార్డులు ఇవ్వనున్నారు.

వ్యవసాయ కార్మికుల సమస్యలే అజెండా

తాడేపల్లిగూడెం అర్బన్, జనవరి 2 : వ్యవసాయ కార్మికుల సమస్యలే అజెండాగా వ్యవసాయ కార్మిక సంఘం పనిచేస్తోందని జిల్లా సహాయ కార్యదర్శి కండెల్లి సోమరాజు స్పష్టం చేశారు. స్థానిక సుందరయ్య భవనంలో సంఘ క్యాలెండర్‌ను మంగళవారం ఆయన ఆవిష్కరించారు. తాడేపల్లిగూడెం డివిజన్‌లో రబీసాగులో యంత్రాలతో నాట్లు వేయడం వల్ల కార్మికులు పనుల్లేక రోడ్డున పడ్డారన్నారు. ఉపా ది పోయి ప్రత్యామ్నాయ వృత్తుల వైపు మళ్లాల్సి న పరిస్థితులు నెలకొన్నాయన్నారు. మండల కార్యదర్శి ఉల్లింకల జయకృష్ణ పాల్గొన్నారు.

రైతుల సంక్షేమమే మా లక్ష్యం

» జడ్పీ చైర్మన్ బాపిరాజు

తాడేపల్లిగూడెం రూరల్ జనవరి 2 : రైతుల సంక్షేమమే ధ్యేయంగా తమ ప్రభుత్వం పనిచేస్తోందని జిల్లా పరిషత్ చైర్మన్ ముళ్లపూడి బాపిరాజు పేర్కొన్నారు. తాడేపల్లిగూడెం మండలం నందమూరు, మారంపల్లి గ్రామాల్లో నిర్వహించిన జన్మభూమి - మా ఊరు కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఎర్రకాలువ పరీవాహక ప్రాంత రైతులకు దుఃఖదాయినిగా ఉన్న నందమూరు పాత అక్విడెక్టు తొలగింపునకు ఎంతో ఇబ్బంది పడ్డామని అయినా ఎంపీపీ దొరబాబు ఎర్రకాలువ ప్రాంత రైతులను సంఘటితం చేసి హైకోర్టులో పిల్ వేయడం వల్ల పాత అక్విడెక్టునకు మార్గం సుగమమైందని వివరించారు. ప్రజలకు అన్ని రకాల సంక్షేమ ఫలాలు అందించేందుకు తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని దీన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఎంపీపీ గన్నమని దొరబాబు మాట్లాడుతూ తనకు బాపిరాజు భరోసా ఇచ్చి వెనకుండి నడిపించారని అందువల్లే ఇది సాధ్యమైందన్నారు. తమ రైతులంతా ఆయనకు రుణపడి ఉంటారన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు గెడ్డం అరుణకుమారి, కోనేటి దానయ్య, ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్ శనగన శ్రీనివాస్ గౌడ్, ఎంపీడీవో వీవీ రామాంజనేయశర్మ, తహసీల్దార్ పాశం నాగమణి, తెదేపా జిల్లా కార్యదర్శులు మద్దుకూరి ధనరాజు, గూడవల్లి నాగేశ్వరరావు, సరిపల్లె సూర్యనారాయణ రాజు, బాలం కృష్ణ, బీసీసెల్ జిల్లా కార్యదర్శి మిద్దే కనకారావు, గ్రామ పార్టీ అధ్యక్షుడు సరిపల్లె కొండరాజు, సర్పంచ్‌ల ఛాంబర్ మండల గౌరవాధ్యక్షుడు ముత్యాల సత్యనారాయణ, సొసైటీ అధ్యక్షులు పరిమి వీరభద్రరావు, నూకల బుల్లియ్య, స్థానిక నాయకులు, అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.


మారంపల్లిలో మాట్లాడుతున్న బాపిరాజు

ఉండి

నియోజకవర్గం

ఉండి - కాళ్ల - పాలకోడేరు

విస్సాకోడేరులో శివుడికి అన్నాభిషేకం

పాలకోడేరు, జనవరి 2 : విస్సాకోడేరు సోమేశ్వర స్వామివారికి మంగళవారం భక్తుల సహకారంతో అన్నాభిషేకం నిర్వహించారు. శివకోటి సోమేశ్వర శర్మ ఆధ్వర్యంలో పండితులు అభిషేకాలు నిర్వహించారు. ముందుగా స్వామివారికి పంచామృతాలతో అభిషేకం నిర్వహించారు. తదపరి స్వామివారికి అన్నాభిషేకం చేశారు. అనంతరం భక్తులకు ప్రసాదంగా అందజేశారు.



సంక్షిప్తంగా



కంప్యూటర్ వితరణ

పాలకోడేరు, జనవరి 2 : మురళీకృష్ణంరాజు సేవాసమితి ట్రస్ట్ ద్వారా పేదలకు, ప్రభుత్వ కార్యాలయాలకు సహాయ సహకారాలు అందిస్తూ ఆదుకుంటామని సమితి అధ్యక్షుడు కలిదిండి కృష్ణంరాజు అన్నారు. మండలంలోని శృంగవృక్షంలో వీఆర్వో కార్యాలయానికి మురళీకృష్ణంరాజు సేవా సమితి ట్రస్ట్ ద్వారా మంగళవారం కంప్యూటర్‌ను అందజేశారు. ఈ సందర్భంగా ట్రస్ట్ అధ్యక్షుడు కృష్ణంరాజు మాట్లాడుతూ వీఆర్వో కార్యాలయంలో కంప్యూటర్ లేకపోవడంతో అటు అధికారులు, ఇటు రైతులు కూడా ఇబ్బందులు పడుతున్నారన్నారు. దాన్ని దృష్టిలో పెట్టుకుని కంప్యూటర్‌ను వీఆర్వోలకు అందజేశామన్నారు. కార్యక్రమంలో ప్రసాదరాజు, గ్రామ ఉప సర్పంచ్ కటకంశెట్టి ఏడుకొండలు, గ్రామ కార్యదర్శి పద్మాజీరావు, మందా ప్రభుదాసు, కటకం శ్రీనివాస్, వీఆర్వోలు పాల్గొన్నారు.



చంద్రమ్మ వృద్ధాశ్రమం ప్రథమ వార్షికోత్సవం

కాళ్ళ, జనవరి 2 : కోపల్లెలో ఉన్న శ్రీచంద్రమ్మ వృద్ధాశ్రమం ప్రథమ వార్షికోత్సవం మంగళవారం అచ్యుతరామరాజు సత్రంలో వైభవంగా నిర్వహించారు. ఆశ్రమం సెక్రటరీ హరినాథ్‌రాజు మాట్లాడుతూ కొన్ని సంవత్సరాలుగా వృద్ధులకు ఉచిత సేవలు అందించడంతో పాటు నేత్ర వైద్య సేవలు కూడా అందిస్తున్నామన్నారు. వేగేశ్న అన్నపూర్ణ వృద్ధులకు ఈ సందర్భంగా దుప్పట్లను పంపిణీ చేశారు. అనంతరం ఆటల పోటీలు నిర్వహించి విజేతలకు షీల్డ్, బహుమతులు అందించారు. ప్రథమ వార్షికోత్సవం కేక్‌ను చంద్రమ్మ భర్త సత్యనారాయణరాజు కట్ చేసి అందరికీ పంచారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం చినరాజప్ప ఫోన్‌లో ఆశ్రమ నిర్వాహకులకు అభినందనలు తెలిపారు.

సినిమాలు

ఆకివీడు :

విజయ ఏసీ	ఎంసీఏ
విజయ మినీ ఏసీ	హలో
వెంకటలక్ష్మి	ఒక్క క్షణం
సంగీత	లండన్ దొరలు
శ్రీవెంకట గంగారత్నం	---

పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

» 'జన్మభూమి-మాఊరు'లో ఎమ్మెల్యే శివరామరాజు

కాళ్ళ, జనవరి 2 : పేద ప్రజలకు సంక్షేమ పథకాలు అందించడమే రాష్ట్ర ప్రభుత్వం లక్ష్యమని ఎమ్మెల్యే వేటుకూరి వెంకటశివరామరాజు అన్నారు. మంగళవారం పెదఅమిరం, జక్కరం గ్రామాల్లో జన్మభూమి-మాఊరు కార్యక్రమం నిర్వహించారు. పెదఅమిరంలో కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎమ్మెల్యే మాట్లాడుతూ పెదఅమిరం గ్రామం జాతీయస్థాయిలో ఉత్తమ పంచాయతీగా ఎంపిక కావడం అభినందనీయమని, అభివృద్ధితోనే అవార్డు వచ్చిందని ఆయన అన్నారు. అన్ని గ్రామాలు ఇలాంటి గ్రామాన్ని ఆదర్శంగా తీసుకోవాలన్నారు. దాతల ప్రోత్సాహం కూడా మెండుగా ఉండడం వల్ల అభివృద్ధికి దారి తీసిందన్నారు. గ్రామాల్లో నూరు శాతం సిమెంట్ రోడ్లు సంక్రాంతిలోగా నిర్మిస్తామన్నారు. పెద అమిరం గ్రామప్రజలకు స్వచ్ఛమైన నీరు అందించేందుకు ఆలమ్ ట్రీట్‌మెంట్ ప్లాంట్ నిర్మిస్తున్నామన్నారు. విద్యుత్‌సబ్‌స్టేషన్ నిర్మాణానికి నిధులు మంజూరయ్యాయని నిర్మించాల్సి వుందన్నారు. ఎమ్మెల్సీ రామ్మోహన్ రావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం లోబడ్జెట్‌లో ఉన్నప్పటికీ అభివృద్ధి, సంక్షేమ పథకాలు కొనసాగిస్తున్నామన్నారు. అనంతరం సంక్రాంతి చంద్రన్న కానుకలు, రేషన్ కార్డులను అందజేశారు.సర్పంచ్‌లు యిళ్ళా సీతామహాలక్ష్మి, నంద్యాల సత్యనారాయణరాజు, ఉపసర్పంచ్ కాటిక ఆనందరావు, ఎంపీపీ ఆరేటి వెంకటరత్నప్రసాద్, జడ్పీటీసీ బర్రె శ్రీవెంకటరమణ, జడ్పీకో-ఆప్షన్ సభ్యుడు గేదెల జాన్, వైస్ఎంపీపీ కాలువ లక్ష్మి, టీడీపీ మండలాధ్యక్షుడు గుండాబత్తుల వెంకట నాగేశ్వరరావు, ఎంపీడీవో ఎన్‌విశివప్రసాద్‌యాదవ్, తహసీల్దార్ ఎంవీ.తిలక్, దాతలు యిళ్ళా హరిరామకృష్ణ, మంతెన కృష్ణవేణి, వేగేశ్న మల్లపరాజు, తదితరులు పాల్గొన్నారు.



చంద్రన్న కానుకలు పంపిణీ చేస్తున్న దృశ్యం

ఉండి మండలంలో..

ఉండి, జనవరి 2 : ప్రజలకు పూర్తిస్థాయిలో సంక్షేమ ఫలాలు అందించింది తెలుగుదేశం ప్రభుత్వమేనని ఎమ్మెల్యే శివరామరాజు అన్నారు. మంగళవారం ఉండి మండలం కలిగొట్ల, ఆరేడు గ్రామాల్లో జన్మభూమి-మాఊరు కార్యక్రమాలు నిర్వహించారు. సర్పంచ్‌లు శిరవరపు సత్యవతి, పిప్పిరిశెట్టి పోలేశ్వరరావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమాల్లో ఎమ్మెల్యే మాట్లాడుతూ జన్మభూమిలో అర్హులందరికీ పింఛన్లు, రేషన్ కార్డులు అందిస్తున్నామన్నారు. ఉండి నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతున్నట్టు తెలిపారు. అనంతరం కొత్తరేషన్ కార్డులు, సంక్రాంత్రి చంద్రన్న కానుకలను అందించారు. గర్భిణులకు సీమంతాలను నిర్వహించారు. కార్యక్రమంలో ప్రత్యేకాధికారి ఎస్‌ఏ.అజీజ్, మండల సర్పంచ్‌ల చాంబర్ అధ్యక్షుడు జుత్తుగ శ్రీనివాసరావు, టీడీపీ మండల ప్రధాన కార్యదర్శి మోపిదేవి శ్రీను,ఎంపీపీ లక్ష్మి, జడ్పీటీసీ కరిమెరక తులసి, తదితరులు పాల్గొన్నారు.



పెదఅమిరంలో గర్భిణులకు సీమంతాలు నిర్వహిస్తున్న ఎమ్మెల్సీ రామ్మోహన్,ఎమ్మెల్యే శివ

సమస్యలన్నీ పరిష్కరిస్తాం

పాలకోడేరు, జనవరి 2 : ప్రజల సమస్యలను పరిష్కరించేందుకే ఈ జన్మభూమి-మాఊరు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని, గ్రామాల్లో ఉన్న అన్ని సమస్యలు పరిష్కరిస్తానని ఎమ్మెల్యే శివరామరాజు అన్నారు. మండలంలోని కొండేపూడి, వేండ్రఅగ్రహారం గ్రామాల్లో మంగళవారం జన్మభూమి-మాఊరు కార్యక్రమాన్ని అధికారులు నిర్వహించారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎమ్మెల్యే మాట్లాడుతూ మార్చి నెలాఖరు నాటికి గ్రామాల్లో ఉన్న సమస్యలను పరిష్కరిస్తామన్నారు. ఇప్పటికే గ్రామాల్లో మౌలిక వసతులైన తాగునీరు అందించడంలోను, రహదారులు నిర్మించడంలోను, వైద్యం అందించడంలోను, విద్య అందించడంలోను తమ ప్రభుత్వం ఎంతో కృషి చేసిందన్నారు. రానున్న రోజుల్లో ప్రజలకు అవసరమైన పింఛన్లు, రేషన్‌కార్డులు, ఇళ్ళస్థలాలు ఇలా ఏ సమస్య ఉన్నా అవి పరిష్కరిస్తామన్నారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు బొక్కా రాంబాబు, పాలా దుర్గ, టీడీపీ మండలాధ్యక్షుడు కొత్తపల్లి గోపాలకృష్ణంరాజు, ప్రత్యేకాధికారి ప్రసాద్, ఎంపీడీవో వెంకటరత్నం, తహసీల్దార్ గంజి రత్నమణి, చింతపల్లి వెంకటేశ్వరరావు, పాలా శ్రీనివాస్, కో-ఆపరేటివ్ బ్యాంకు అధ్యక్షుడు చంటిరాజు తదితరులు పాల్గొన్నారు.

ప్రతీ ఎకరానికి సాగునీరు అందిస్తాం : ఎమ్మెల్యే

పాలకోడేరు, జనవరి 2 : రైతులు ఇబ్బందులు తనకు తెలుసునని, అయితే పాలకోడేరులో సాగునీరు ఇబ్బందులు ఉందన్న విషయాన్ని తన దృష్టికి తీసుకురాకపోవడంతోనే కొంత ఇబ్బంది కలిగిందని, ఇకపై ప్రతీ ఎకరానికి సాగునీరు అందించి రైతుల ఇబ్బందులు తొలగిస్తానని ఎమ్మెల్యే వేటుకూరి వెంకటశివరామరాజు అన్నారు. పాలకోడేరులో సాగునీరు అందకపోవడంతో సుమారు 50మంది రైతులు పాలకోడేరులో జన్మభూమి-మాఊరు కార్యక్రమం నుంచి వస్తున్న ఎమ్మెల్యేను మంగళవారం రాత్రి ఆపి సాగునీరు అందించాలంటూ విన్నవించుకున్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ తాను ఐదు రోజుల కితం ఉండి నియోజకవర్గంలో ఏ గ్రామానికి సాగునీరు ఇబ్బంది ఉందో తెలపాలని అధికారులను, నీటి సంఘ నాయకులను కోరానన్నారు. అయితే వారెవరూ ఈ విషయం తన దృష్టికి తీసుకురాలేదన్నారు. ఇప్పటికైనా రైతులు సాగునీరు ఇబ్బంది ఉందని తన దృష్టికి తీసుకురావడం మంచి పరిణామమన్నారు. ఉన్నతాధికారులతో సాగునీటి ఇబ్బందులను తెలియపరిచి ప్రతీ ఎకరానికి సాగునీరందేలా చర్యలు చేపట్టి రైతుల ఇబ్బందులు తొలగిస్తానని హామీ ఇవ్వడంతో రైతులు హర్షం వ్యక్తం చేశారు. ఆయన వెంట కొత్తపల్లి గోపాలకృష్ణంరాజు, బుడ్డియరాజు, నాగరాజు, గాదిరాజు రాంబాబు, వేణుగోపాలకృష్ణంరాజు, రైతులు పాల్గొన్నారు.



దాత మంతెన కృష్ణవేణిని సత్కరిస్తున్న దృశ్యం

అత్యంత సుందరంగా పంచాయతీ భవన నిర్మాణం

కాళ్ళ, జనవరి 2 : దాత విరాళం.. ప్రభుత్వ నిధులతో పంచాయతీ భవనాన్ని అత్యంత సుందరంగా నిర్మించడం అభినందనీయమని ఎమ్మెల్సీ అంగర రామ్మోహన్‌రావు అన్నారు. మంగళవారం పెదఅమిరంలో నూతనంగా నిర్మించిన పంచాయతీ భవనాన్ని ఆయన ప్రారంభించారు. భవన నిర్మాణానికి దాత మంతెన కృష్ణవేణి రూ.15లక్షలు ఇవ్వడంతో ఎన్‌ఆర్‌ఈజీఎస్ నిధులు రూ.10.50లక్షలు, 14వ ఆర్థిక సంఘం నిధులు రూ.4.50లక్షలు, పంచాయతీ నిధులు రూ.6.50లక్షలు, రిటైనింగ్ వాల్ నిర్మాణానికి, గ్రామపంచాయతీ నిధులు, 14వ ఆర్థిక సంఘం నిధులు రూ.12లక్షలతో నిర్మించారు. మొత్తం పంచాయతీ భవనాన్ని రూ.35లక్షలతో నిర్మించారు. ఎమ్మెల్యే శివరామరాజు మాట్లాడుతూ మంతెన కృష్ణంరాజు జ్ఞాపకార్థంగా ఆయన సతీమణి కృష్ణవేణి రూ.15లక్షలు ఇవ్వడాన్ని అభినందించి, సత్కరించారు. కార్యక్రమంలో సర్పంచ్, ఉప సర్పంచ్ తదితరులు పాల్గొన్నారు.

పేదలను అన్ని విధాలా ఆదుకుంటాం



కేక్ కట్ చేస్తున్న పీవీఎల్.నరసింహరాజు

పాలకోడేరు, జనవరి 2 : పేదలకు సహాయ సహకారాలు అందించాలన్న ఉద్దేశ్యంతోనే రాజకీయాల్లోకి వచ్చానని వైసీపీ నియోజకవర్గ కన్వీనర్ పీవీఎల్.నరసింహరాజు అన్నారు. మంగళవారం కోరుకొల్లులో వైసీపీ ఆధ్వర్యంలో నూతన సంవత్సర వేడుకలు నిర్వహించారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన పీవీఎల్ మాట్లాడుతూ తెలుగుదేశం ప్రభుత్వం పేదలను ఆదుకుంటామని వచ్చి నట్టేట్లో ముంచిందన్నారు. రైతులు ఎన్నో ఇబ్బందులు పడుతున్నారన్నారు. డ్వాక్రా మహిళలకు రుణమాఫీ అన్నారు అది కూడా మోసం చేశారన్నారు. ఇలా ప్రతీఒక్కరిని మోసం చేసి గద్దెనెక్కారన్నారు. కాని వైఎస్సార్ ప్రభుత్వం అటువంటిది కాదని, రానున్న రోజుల్లో ప్రజల కష్టాలన్నీ తీరనున్నాయని ఆయన అన్నారు. అనంతరం కేక్‌ను కట్ చేసి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని వైసీపీ జిల్లా యువజన విభాగం అధ్యక్షుడు మంతెన యోగీంద్ర కుమార్ ఆధ్వర్యంలో జరిగాయి. వర్మ, మాజీ సర్పంచ్ నరసింహరాజు, బంకు చంటిరాజు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే శివరామరాజుకు సమస్యలపై వినతి

కాళ్ళ, జనవరి 2 : పెదఅమిరంలో ఐదో విడత జన్మభూమి-మాఊరు కార్యక్రమంలో మహిళలు ఎమ్మెల్యే శివరామరాజుకు పలు సమస్యలను విన్నవించారు. గృహ నిర్మాణం కోసం దరఖాస్తు చేసుకుంటే రుణం మంజూరు చేయడంలో అధికారులు శ్రద్ధ వహించకపోవడం వల్ల లబ్ధిదారుల ఎంపికలో పొరపాట్లు జరుగుతున్నాయన్నారు. అనేకసార్లు అధికారులకు విన్నవించినా ఫలితం లేదని చిటికెన సీతామహాలక్ష్మి ఎమ్మెల్యే శివరామరాజుకు విన్నవించారు. ఆమె భర్త చిటికెన పల్లయ్య గతంలో మృతి చెందారు. చంద్రన్న బీమా సొమ్ము వచ్చిందని, అయితే ఇంకా ఇవ్వలేదు. దీంతో ఎమ్మెల్యే శివ స్పందించి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని ఫోన్ నెంబర్ ద్వారా తనను సంప్రదించమని వినతిదారులకు తెలిపారు.

ఉంగుటూరు

నియోజకవర్గం

కోడిపందాలు, జూదం చట్టరీత్యా నేరం

తహసీల్దార్ అప్పారావు

ఉంగుటూరు, 2 జనవరి: సంక్రాతి సంప్రదాయాల పేరుతో కోడిపందాలు, జూదం నిర్వహించడం చట్టరీత్యా నేరమని తహసీల్దార్ అప్పారావు అన్నారు. మంగళవారం ఉంగుటూరు తహసీల్దార్ కార్యాలయంలో కోడిపందాలు, జూదంపై పోలీసులు, రెవెన్యూ సిబ్బందితో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వీఆర్వో అప్రమత్తంగా ఉండి తమకు సమాచారం ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ తాడి నాగవెంకట్రాజు, సీఎస్ డీటీ నిమ్మగడ్డ జయశ్రీ, ఆర్ఐ, వీఆర్ఏలు పాల్గొన్నారు

సంక్షేమ ఫలాలు ప్రజలకు చేరువ చేయడమే ప్రభుత్వ లక్ష్యం

జేసీ కోటేశ్వరరావు

గణపవరం, జనవరి 2: అభివృద్ధి, సంక్షేమ ఫలాలు ప్రజలకు చేరువ కావాలనే లక్ష్యంతో జన్మభూమి-మాఊరు కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని జాయింట్ కలెక్టర్ పులిపాటి కోటేశ్వరరావు అన్నారు. మంగళవారం వరదరాజపురం, ముగ్గుళ్ళ, ఎ.గోపవరం గ్రామాల్లో జరిగిన జన్మభూమి-మాఊరు కార్యక్రమాల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. రాజకీయాలకు అతీతంగా సంక్షేమ ఫలాలు ప్రజలకు అందించాలనే లక్ష్యంతో పనిచేస్తున్నామని ఆయన అన్నారు. ప్రజలకు మౌలిక వసతుల కల్పనకు పెద్దఎత్తున చర్యలు తీసుకుంటున్నామన్నారు.



వరదరాజపురంలో చంద్రన్న బీమా పత్రాలు అందిస్తున్న జేసీ కోటేశ్వరరావు

సాగు, తాగునీరు, తదితర అవసరాలను జన్మభూమి ద్వారా అమలు చేసేందుకు కృషి జరుగుతుందన్నారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను కూడా అర్జీలు ద్వారా స్వీకరిస్తున్నామని ఆయన తెలిపారు. ఎమ్మెల్యే గన్ని వీరాంజనేయులు మాట్లాడుతూ జన్మభూమిలో ప్రతీరోజూ జరిగే కార్యక్రమాల్లో ప్రతీ ఒక్కరిని భాగస్వాములు చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ ఎ.మధుసూదనరావు, ఎంపీడీవో జి.పద్మ, వ్యవసాయాధికారి కె.పార్థసారథి, హౌసింగ్ ఏఈ సత్యనారాయణరాజు, ఎంఈవో పి.శేషు, టీడీపీ రాష్ట్ర సీనియర్ నాయకుడు నాయుడు రామచంద్రరావు, మండల టీడీపీ అధ్యక్షుడు దండు వెంకటరామరాజు (రాము), సర్పంచ్‌లు సాగిరాజు వరలక్ష్మి, పాఠంశెట్టి శ్రీనివాసరావు, నాగమణి పాల్గొన్నారు.

సంక్షిప్తంగా

అన్నసమారాధనలు

ఉంగుటూరు, 2 జనవరి: ఉంగుటూరు మండలంలో మంగళవారం ముక్కోటి ఉత్సవాలలో భాగంగా పలు చోట్ల అన్నసమారాధనలు నిర్వహించారు. కొత్త ఉంగుటూరులోని ఆంజనేయస్వామి ఆలయం వద్ద మరిడా అప్పారావు, పెద్దిరెడ్డి గణేశ్వరరావుల సహకారంతో అన్నసమారాధన నిర్వహించారు. జాతీయ రహదారి పక్కన చేబ్రోలు దారిలో ఉన్న ఆంజనేయస్వామి ఆలయం వద్ద అన్నసమారాధన నిర్వహించారు. పెద్దఎత్తున భక్తులు పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

కోడి పందాలపై దాడి

గణపవరం జనవరి 2: అగ్రహార గోపవరంలో మంగళవారం కోడిపందాలపై పోలీసులు దాడి చేశారు. ఒక కోడి, కోళ్ల కత్తి, రూ.1450 నగదు స్వాధీనం చేసుకున్నట్టు ఎస్సై డి.హరికృష్ణ తెలిపారు. సంక్రాంతి ముసుగులో కోడి పందాలు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.

ఉంగుటూరు, 2 జనవరి: మండలంలోని గొల్లగూడెం గ్రామంలో మంగళవారం పోలీసులు కోడిపందాలపై దాడి చేశారు. ఈ దాడిలో ఐదుగురుని అరెస్టు చేసి, రెండు కోడిపుంజులు, రెండు కత్తులు, రూ.1700 నగదు స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ నాగవెంకట్రాజు తెలిపారు.

పాఠశాలకు దాతల కృషి అభినందనీయం

ఎమ్మెల్యే గన్ని

ఉంగుటూరు, 2 జనవరి: గ్రామీణ ప్రాంతాలలో విద్యాభివృద్ధి కోసం దాతలు చేస్తున్న కృషి ప్రశంసనీయమని ఎమ్మెల్యే గన్ని వీరాంజనేయులు అన్నారు. మంగళవారం ఉంగుటూరు మండలం కైకరం జడ్పీ ఉన్నత పాఠశాలలో యెగ్గిన వెంకటసుబ్బారావు, రంగనాయకమ్మల జ్ఞాపకార్థం కుమారుడు పుండరీకాక్షుడు, మేఘన వెంకటేశ్వరీ దంపతులు రూ.1.70 లక్షలు విలువైన బల్లలు, రెండు వాటర్ ఫిల్టర్‌లను అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఏళ్ళ సుజీవరావు, జడ్పీటీసీ చింతల శ్రీనివాస్, కరణం పెద్దిరాజు, భీమడోలు ఏఎంసీ ఛైర్మన్ దూసనపూడి పుల్లయ్య, కాపు కార్పొరేషన్ డైరెక్టర్ యర్రా నవీన్, స్కూల్ మేనేజ్‌మెంట్ కమిటీ ఛైర్మన్ సిరిబత్తుల కృష్ణమోహన్, హెచ్ఎం ఎస్.మోహన్ రెడ్డి, టీడీపీ నాయకులు దాపర్తి ప్రభాకర్‌రావు, అప్పలనాయుడు, ఉపసర్పంచ్ యెగ్గిన సీతారాంకుమార్, నీటిసంఘం అధ్యక్షుడు రాంప్రసాద్, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా దాత పుండరీకాక్షుడు, మేఘన వెంకటేశ్వరీ దంపతులను గ్రామస్థులు ఘనంగా సన్మానించారు.

అర్హులందరికీ సంక్షేమ ఫలాలు

జన్మభూమి పర్యవేక్షణాధికారి వరప్రసాద్

భీమడోలు, జనవరి 2 : అర్హులైన ప్రతీ ఒక్కరికి సంక్షేమ ఫలాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని జన్మభూమి పర్యవేక్షణాధికారి, కార్మికశాఖ కమిషనర్ డి.వరప్రసాద్ అన్నారు. జన్మభూమి 5వ విడత కార్యక్రమం భీమడోలు, పూళ్ళ గ్రామాల్లో ఆయా గ్రామసర్పంచ్‌లు నోచర్ల సుజాత, పైడిమాల శిరీషల అధ్యక్షతన జరిగాయి. భీమడోలు గ్రామంలో జరిగిన జన్మభూమి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కార్మికశాఖ కమిషనర్ వరప్రసాద్ మాట్లాడుతూ సంక్షేమ కార్యక్రమాల అమలులో రాష్ట్రప్రభుత్వం ప్రథమ స్థానంలో ఉన్నదని అన్నారు. ఎమ్మెల్యే గన్ని వీరాంజనేయులు మాట్లాడుతూ దాళ్వాకు వంతుల వారీ విధానంలో సాగునీరు అందజేయడంతోపాటు భీమడోలులో రూ.5 కోట్లతో అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ నిర్మించనున్నామని పేర్కొన్నారు. కార్యక్రమంలో కాపు కార్పొరేషన్ డైరెక్టర్ యర్రా నవీన్ ప్రసంగించారు. పూళ్ళ గ్రామంలో జలరవాణా కారణంగా ఏలూరు గోదావరి కాలువ సమీపంలోని భూములు కోల్పోతున్న వారికి న్యాయం చేయాలని ఎమ్మెల్యేను కోరారు. ఈ సమస్య తన పరిధిలో లేదని ఎమ్మెల్యే సూచించారు.



భీమడోలులో కొత్త రేషన్‌కార్డులు పంపిణీ చేస్తున్న కార్మికశాఖ కమిషనర్ వరప్రసాద్, ఎమ్మెల్యే గన్ని వీరాంజనేయులు

సీఎం చంద్రబాబుకు మద్దతు ఇవ్వాలి

నిడమర్రు, 2 జనవరి: రాష్ట్రాభివృద్ధి కోసం అహర్నిశలు శ్రమిస్తున్న చంద్రబాబుకు ప్రజలందరూ మద్దతు ఇవ్వాలని ఎమ్మెల్యే గన్ని వీరాంజనేయులు అన్నారు. మంగళవారం మండలంలోని మందలపర్రు, గుణపర్రు గ్రామాలలో జన్మభూమి సమావేశాలు సర్పంచ్ లు పొత్తూరి సుభాదుర్గాదేవి, జలసూత్రం పెద్దులు అధ్యక్షతన నిర్వహించారు. ముందుగా మందలపర్రు జన్మభూమి సమావేశంలో హాజరైన ఎమ్మెల్యే గన్ని మాట్లాడుతూ గ్రామంలో సిమెంట్ రోడ్డు, అర్హులైన వారందరికి పింఛన్లు, రేషన్ కార్డులు అందిస్తున్నామన్నారు. మందలపర్రు, గుణపర్రు రోడ్డ నిర్మాణానికి ప్రతిపాదనలు పంపించామని త్వరలో పనులు ప్రారంభిస్తామన్నారు. మందలపర్రులో పింఛన్లు 12, రేషన్‌కార్డులు 5 పంపిణీ చేశారు. ప్రజల నుంచి 43 దరఖాస్తులు స్వీకరించారు. గుణపర్రులో 3 పింఛన్లు, 2 రేషన్‌కార్డులు, 30మంది విద్యార్థులకు ఉపకారవేతనాలు, చంద్రన్న బీమా చెక్కులు అందజేశారు. 160 మంది వెలుగు సభ్యులకు రుణమాఫీ చెక్కులు అందజేశారు. జిల్లాపత్యేకాధికారి పి.వరప్రసాద్ పరిశీలకులుగా హాజరయ్యారు. ఈ సమావేశంలో జడ్పీటీసీ విప్పర్తి దివాకర్ రావు, వైస్‌ఎంపీపీ నక్షత్ర, తహసీల్దార్ సుందర్రాజు, ఎంపీడీవో దామోదర్‌రావు, ఎంఈవో నర్సింహహూమర్తి, టీడీపీ అధ్యక్షుడు అంబళ్ళ వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

ముగ్గుల పోటీలు

నిడమర్రు, 2 జనవరి: నిడమర్రు ఉన్నత పాఠశాలలో సంక్రాంతి ముగ్గుల పోటీలతో అహ్లాదకర వాతావరణం నెలకొన్నది. మంగళవారం పాఠశాలలో నిర్వహించిన ముగ్గుల పోటీలలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. పోటీలలో మొదటి మూడు స్థానాలలో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. హెచ్ఎం శేషగిరిరావు తదితరులు పాల్గొన్నారు

పిప్పరలో ఘనంగా లక్ష బిళ్వార్చన

గణపవరం, జనవరి 2 : పిప్పరలోని పార్వతీదేవి సమేత సోమేశ్వరస్వామి ఆలయంలో లక్ష బిళ్వార్చన, లక్ష చామంతుల పూజలు మంగళవారం వైభవంగా నిర్వహించారు. రిటైర్డు శాసనసభ జాయింట్ సెక్రటరీ పెదపూడి సత్యనారాయణశాస్త్రి కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో ఈ పూజా కార్యక్రమాలు నిర్వహించారు. వేదపండితుల ఆధ్వర్యంలో లక్ష బిళ్వార్చన, లక్ష చామంతులు నిర్వహించగా, అనంతరం ఏకాదశ రుద్రాభిషేకం, కుంకుమార్చన, అనంతరం రుద్ర హోమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని సత్యనారాయణశాస్త్రి కుమారులు పెదపూడి లలితాప్రసాద్ దంపతులు, పెదపూడి వెంకటేశ్వరప్రసాద్ దంపతులచే నిర్వహించారు. అనంతరం అన్నసమారాధన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ జిల్లా ఉపాధ్యక్షుడు దండు సూరిబాబు, టీడీపీ గ్రామ అధ్యక్షుడు ఇందుకూరి రామకృష్ణంరాజు, బీజేపీ మండల అధ్యక్షుడు మంతెన రామకృష్ణంరాజు, సర్పంచ్ కొప్పిశెట్టి యేసుబాబు, మాజీ సర్పంచ్ దాట్ల కృష్ణంరాజు, తదితరులు పాల్గొన్నారు. అనంతరం ఉప్పలపాటి సత్యనారాయణ ఆధ్వర్యంలో సంకీర్తన కార్యక్రమం నిర్వహించారు.



లక్ష బిళ్వార్చన నిర్వహిస్తున్న దృశ్యం

రాష్ట్రస్థాయి సైన్స్ ప్రదర్శనలకు విద్యార్థులు

నిడమర్రు, 2 జనవరి: మండలంలోని పెదనిండ్రకొలను, చిననిండ్రకొలను విద్యార్థులు జిల్లాస్థాయి వైజ్ఞానిక ప్రదర్శనలో అత్యుత్తమ ప్రతిభ కనపర్చి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారని ఎంఈవో నర్సింహామూర్తి తెలిపారు. చిననిండ్రకొలను ఉన్నత పాఠశాలకు చెందిన ఎన్‌ఆర్‌వీ సత్యవతి, వైష్ణవి, సైన్స్ ఉపాధ్యాయుడు కె.సుబ్బరాజు నేతృత్వంలో ఆహార భద్రతకు 7 సూత్రాలు అనే ప్రాజెక్టును పాలకొల్లులో జరిగిన వైజ్ఞానిక ప్రదర్శనలో ప్రదర్శించి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. పెదనిండ్రకొలను పాఠశాలకు చెందిన విద్యార్థులు సత్య, పుష్పంత్‌లు సైన్స్ ఉపాధ్యాయుడు సీహెచ్ జాకబ్‌రాజు నేతృత్వంలో ఆరోగ్యపై పండుగల ప్రభావం అనే అంశంపైన, వాతావరణ కాలుష్యం గురించి ప్రదర్శించిన ప్రాజెక్టు రాష్ట్ర స్థాయి సైన్స్ పోటీలకు ఎంపికయ్యిందని తెలిపారు. విద్యార్థుల ఎంపికపై ఎంపీపీ నిమ్మల మాణిక్యాలరావు, జడ్పీటీసీ విప్పర్తి దివాకర్‌రావు, ఎంఈవో నర్సింహహూమర్తి, హెచ్ఎం జి.హరికృష్ణ అభినందించారు.

సినిమాలు

గణపవరం :	
మహాలక్ష్మి	సప్తగిరి ఎల్ఎల్‌బీ
కుమారి	హలో
భీమడోలు :	
శ్రీనివాస	ఎంసీఏ

ఆచంట

నియోజకవర్గం

ఆచంట - పెనుగొండ - పెనుమంత్ర - పోడూరు

నేడు నాలుగు గ్రామాల్లో జన్మభూమి - మా ఊరు

ఆచంట, జనవరి 2 : పెదమల్లం, కోడేరు, పెనుంమచిలి, కొడమంచిలి గ్రామాల్లోని ఆయా పంచాయతీ కార్యాలయాల వద్ద బుధవారం జన్మభూమి - మా ఊరు కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్టు ఎంపీడీవో ఎస్.వెంకటేశ్వరరావు తెలిపారు. మండలంలోని నాలుగు గ్రామాల్లో జరిగే జన్మభూమి కార్యక్రమాల్లో మంత్రి పితాని ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగిస్తారని, మొదట పెదమల్లం గ్రామంలో మంత్రి పితాని సందేశాలు ఇస్తారని ఎంపీడీవో తెలిపారు.

సంక్షిప్తంగా

'జన్మభూమి - మా ఊరు వల్ల ప్రజలకు ఒరిగేదేమి లేదు'

ఆచంట, జనవరి 2 : తెలుగుదేశం ప్రభుత్వం మూడేళ్లుగా నిర్వహిస్తున్న జన్మభూమి వల్ల ప్రజలకు ప్రయోజనమేమీ లేదని మాలమహానాడు జిల్లా అధ్యక్షుడు నన్నేటి పుష్పరాజ్ విమర్శించారు.ఆచంటలో ఏర్పాటు చేసిన సమావేశంలో పుష్పరాజ్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రజా ధనాన్ని దుర్వినియోగం చేస్తోందన్నారు. ప్రజల నుంచి అర్జీలు సేకరిస్తున్న టీడీపీ ప్రభుత్వం వాటి పరిష్కారానికి మాత్రం పట్టించుకోవడం లేదన్నారు.గత జన్మభూమిలో ఇచ్చిన అర్జీలకు ఇప్పటి వరకు పరిష్కారం లభించలేదన్నారు. జన్మభూమి సమావేశాల్లో తమ సమస్యలపై ప్రజలు అధికారులు, నాయకులను నిలదీయాలని పుష్పరాజు కోరారు. కార్యక్రమంలో నియోజకవర్గ కన్వీనర్ సరిళ్ళ శ్రీనివాస్, రావి నాగరాజు పాల్గొన్నారు.



జన్మభూమిపై విద్యార్థుల ర్యాలీ

ఆచంట, జనవరి 2 : జన్మభూమి-మా ఊరు కార్యక్రమాలపై అవగాహనకు ఆచంట ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు మంగళవారం ర్యాలీ చేపట్టారు. విద్యార్థులకు అందిస్తున్న ఉపకార వేతనాలు, సంక్షేమ పథకాలపై తల్లిదండ్రులకు, ప్రజలకు వివరించారు. ర్యాలీలో కళాశాల ప్రిన్సిపాల్ వి.శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

హలో.. ఆంధ్రజ్యోతి

మీ ప్రాంతాల్లో నిత్యం మీరు చూస్తున్న సమస్యలను సామాజిక బాధ్యతతో మా దృష్టికి తీసుకురండి. వాటిని ప్రచురించి.. సమస్య పరిష్కారానికి ప్రయత్నం చేద్దాం. ఫోన్ నెంబర్లు

ఆచంట : 99891 07578
పెనుగొండ : 94410 39222
పెనుమంత్ర : 72879 56822
పోడూరు : 99487 13777

పత్రిక కోసం..

ఆంధ్రజ్యోతి చందాదారులుగా చేరాలన్నా.. పత్రిక సరఫరాలో ఇబ్బందులున్నా మాకు కాల్ చేయండి : 94921 67628

ప్రకటనల కోసం..

స్వదేశాగమనం, విదేశీయానం, శ్రద్ధాంజలి, నోటీసులు, వార్షికోత్సవ ప్రకటనల కోసం కాల్ చేయండి : 99854 11229, 91821 92347

బహిరంగ మలవిసర్జన అనాగరికం

- రేషన్ నిలిపివేసి వారిని దారిలోకి తెచ్చుకోవచ్చు..
- జన్మభూమి సభల్లో మంత్రి పితాని

పెనుగొండ, జనవరి 2 : సమాజం ఇంత అభివృద్ధి చెందినా ఇంకా బహిరంగ మలవిసర్జన చేయడం అనాగరికమని రాష్ట్ర కార్మిక ఉపాధి శాఖ మంత్రి పితాని సత్యనారాయణ అన్నారు. దొంగరావిపాలెంలో మంగళవారం నిర్వహించిన జన్మభూమి - మా ఊరు కార్యక్రమంలో మంత్రి పితాని ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు.బహిరంగ మలవిసర్జనకు పాల్పడేవారిని గుర్తించి ముందుగా రేషన్ కట్, సంక్షేమ పథకాలు కట్ చేసి వారిని దారిలోకి తీసుకురావచ్చని మంత్రి సూచించారు. వ్యక్తిగత మరుగుదొడ్లను వాడకుండా ప్రజల ఆరోగ్యాలతో ఆటలాడుకుంటున్నారని మంత్రి అన్నారు.



ఎస్.ఇల్లిందరపర్రులో విద్యార్థినులకు ఉపకార వేతనాలు అందజేస్తున్న మంత్రి పితాని

అర్హులైన ప్రతి ఒక్కరికీ పింఛన్

అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వం పింఛన్లు ఇస్తోందన్నారు. ఒకే కుటుంబంలో అర్హులైన వారికి ప్రభుత్వం పింఛన్ ఇచ్చేలా కృషి చేస్తోందన్నారు. జన్మభూమి కేక్‌ను మంత్రి కట్ చేశారు. సిద్ధాంతం, రామన్నపాలెంలలో మంగళవారం మధ్యాహ్నం జన్మభూమి సభలు నిర్వహించారు. కార్యక్రమాల్లో ప్రత్యేకాధికారి గంగయ్య, జడ్పీటీసీ రొంగల రవికుమార్, ఏఎంసీ చైర్మన్లు సానబోయిన గోపాలకృష్ణ, ఉప్పలపాటి సురేష్ బాబు, ఏఎంసీ ఉపాధ్యక్షుడు బడేటి బ్రహ్మాజీ, ఎంపీపీ పల్లి జూలీసురేఖ, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ ఎన్.దొరబాబు సర్పంచ్‌లు పమ్మి మురళీ వెంకటేశ్వరరావు, బిరుదుగంటి రత్నరాజు, కంకిపాటి పురుషోత్తం, వెలిచేటి బాబూరాజేంద్రప్రసాద్, ఎంపీటీసీలు పమ్మి రవికుమార్, కుక్కల రామకృష్ణ, గడిగంటి సుజాత పాల్గొన్నారు.

షెడ్యూల్ ప్రకారం సమావేశాలు

ఆచంట, జనవరి 2 : ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 5వ విడత జన్మభూమి - మా ఊరు గ్రామ సభలు మంగళవారం మొదలయ్యాయి. 10 రోజుల పాటు జరిగే ఈ గ్రామ సభల ద్వారా ప్రజలకు సంక్షేమ పథకాలు అందజేసేందుకు ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తోందని మండల ప్రత్యేక అధికారి పి.వి. కొండయ్య అన్నారు. ప్రతి రోజూ మండలంలో ఆయా గ్రామాల్లో షెడ్యూల్ ప్రకారం సమావేశాలు నిర్వహిస్తామన్నారు.మొదటి రోజు వల్లూరు, భీమలాపురం, కరుగోరుమిల్లి గ్రామాల్లో పాల్గొని గ్రామ సభలు నిర్వహించారు. మొదటి రోజు జరిగిన సమావేశంలో ప్రభుత్వ సంక్షేమ, వసతి విద్యార్థులకు అందిస్తున్న పలు పథకాలపై హాస్టల్ వార్డెన్ ఎ.శ్రీనివాస్ వివరించారు. అలాగే వివిధ శాఖల అధికారులు ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలపై వివరించారు. సమావేశాల్లో ఎంపీడీవో ఎస్.వెంకటేశ్వరరావు, తహసీల్దార్ కె.రాజేంద్రప్రసాద్, సర్పంచ్‌లు బండి హైమావతి, చింతపర్తి సత్యనారాయణ, ముత్తాబత్తుల రామచంద్రుడు పాల్గొన్నారు.

మొక్కుబడిగా సమావేశాలు..

మండలంలో మొదటి రోజు జన్మభూమి గ్రామ సభలు మొక్కుబడిగా జరిగాయని పలువురు ఆరోపిస్తున్నారు. అన్ని గ్రామాల్లోను టెంట్లు, కుర్చీలతో ఖాళీగా దర్శనమిచ్చాయి. మండలాధికారులు పాల్గొన్న గ్రామాల్లో మాత్రం కొంత ఉత్సాహం కనిపించింది.. మిగతా గ్రామాల్లో సరిగా ప్రజలు హాజరుకాలేదు.ప్రజలకు సభలపై పూర్తి సమాచారం లేకపోవడంతో ప్రజలు అంతంత మాత్రంగానే సమావేశాలకు హాజరయ్యారు.

సభల వల్ల ప్రయోజనం ఉండాలి

పోడూరు, జనవరి 2 : మండలంలో నిర్వహించే జన్మభూమి సభలు ప్రజలకు ఉపయోగపడేలా నిర్వహించేందుకు ప్రజాప్రతినిధులు, అధికారులు కృషి చేయాలని పోడూరు జడ్పీటీసీ బొక్కా నాగేశ్వరరావు కోరారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన జన్మభూమి సమీక్షా సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ గ్రామాల్లో నిర్వహించే జన్మభూమి కార్యక్రమాలపై అయా గ్రామాల ప్రజలకు ముందస్తుగా సమాచారమివ్వాలన్నారు. ప్రజల నుంచి వచ్చిన దరఖాస్తులకు రసీదులు ఇచ్చి వాటిని పరిష్కరించేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. సభలో ఎంపీపీ గుంటూరి వాణి పెద్దిరాజు మాట్లాడుతూ జన్మభూమి సభల్లో అర్హులైన పేదలకు సంక్షేమ పథకాలు అందించేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. సమీక్షా సమావేశంలో తహసీల్దార్ కె.శ్రీరమణి,ఎంపీడీవో ఎం.కె.ప్రసన్న, వైస్ ఎంపీపీ శెట్టిబత్తుల సువర్ణరాజు, మండల పరిషత్ ఫ్లోర్‌లీడర్ పాలవలస తులసీరావు, టీడీపీ మండలాధ్యక్షుడు గొట్టుముక్కల సూర్యనారాయణరాజు, అయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, సంబంధిత శాఖల అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, పీహెచ్‌సీ సిబ్బంది, ఉపాధి సిబ్బంది, వీఆర్వోలు పాల్గొన్నారు.

గర్భిణులకు సీమంతాలు..

పెనుమంత్ర. జనవరి 2 : ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులందరికీ అందేలా కృషి చేస్తామని మంత్రి పితాని సత్యనారాయణ అన్నారు. మంగళవారం ఎస్.ఇల్లిందరపర్రు, మల్లిపూడి జుత్తిగ గ్రామాల్లో జరిగిన జన్మభూమి గ్రామ సభల్లో మంత్రి పితాని పాల్గొని కొత్తగా మంజూరైన రేషన్ కార్డులు,పింఛన్లు ఉపకార వేతనాలు లబ్ధిదారులకు పంపిణీ చేశారు. మల్లిపూడిలో గర్భిణులకు సీమంతాలు జరిపి ఆశీర్వదించారు. కార్యక్రమంలో పెనుగొండ ఏఎంసీ చైర్మన్ సానబోయిన గోపాలకృష్ణ, జడ్పీటీసీ సత్తి సాయి ఆదినారాయణరెడ్డి, ఎంపీపీ సరోజిని, సర్పంచ్‌లు, మండలాధ్యక్షుడు టి.శ్రీనివాసరెడ్డి, వైస్ ఎంపీపీ బాలాజీ వనకుమార్ మండల ప్రత్యేక అధికారి విజయలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

వీరాంజనేయస్వామికి ఘనంగా లక్ష తమలపాకుల పూజ

పోడూరు, జనవరి 2 : వేడంగిపాలెంలో ఐదు రోజులుగా వీరాంజనేయస్వామి ఆలయ వార్షికోత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. దీనిలో ఉదయం విఘ్నేశ్వర పూజతో ప్రారంభించి వీరాంజనేయస్వామికి వేదపండితుల మంత్రోచ్ఛరణలతో శాస్త్రోక్తంగా లక్షతమలపాకుల పూజ నిర్వహించారు. వేడంగిపాలేనికి చెందిన గుణ్ణం సత్యసాయిబాబా కుమారుడు రామసాయి, పాలకొల్లుకు చెందిన గమని సంతోష్‌కుమార్, తణుకు పట్టణానికి చెందిన పొన్నగంటి పవన్ కుమార్ ఆర్థిక సాయంతో స్వామివారికి పూజలు నిర్వహించారు. గరిమెళ్ల వెంకట సుబ్రహ్మణ్య శాస్త్రి ఆధ్వర్యంలో 10మంది వేదపండితులు పూజలు నిర్వహించారు. ఆలయ ఉత్సవ కమిటీ చైర్మెన్ గుణ్ణం కాశీవిశ్వనాథం, సాయిబాబా ఆధ్వర్యంలో ఆలయ వార్షికోత్సవాలు నిర్వహిస్తున్నారు. లక్ష తమలపాకులు పూజను పురస్కరించుకుని స్వామివారికి మేళతాళాలతో ఊరేగింపు నిర్వహించారు. చుట్టుపక్కల గ్రామాల భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామిని దర్శించుకున్నారు.



స్వామివారికి ప్రత్యేక పూజలు చేస్తున్న వేద పండితులు



కాల్వలో తగ్గిన నీటి మట్టం



మోటారుతో నీటిని తోడుతున్న దృశ్యం

సాగునీటి కష్టాలు తీర్చండి..

- 40 శాతం ఇంకా పడని నాట్లు
- బోదెల్లో తగ్గిన నీరు

ఆచంట, జనవరి 2 : ముందస్తు దాళ్వాకు సిద్ధమవ్వాలని అధికారులు విస్తృతంగా ప్రచారం చేసినప్పటికీ నీటి కొరత కారణంగా నాట్లు మందకొడిగా సాగుతున్నాయి. నీరు పూర్తి స్థాయిలో అందజేయడంలో అధికారులు విఫలమయ్యారంటూ రైతులు ఆరోపిస్తున్నారు. మండలంలో ఇప్పటి వరకు 60శాతం మాత్రమే నాట్లు పూర్తయ్యాయి. ముఖ్యంగా శివారు ప్రాంతాలకు నీరు అందక రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.ప్రచారాలు ఆర్భాటంగా నిర్వహించినప్పటికీ నీరు మాత్రం అందజేయలేకపోయారని రైతులు పేర్కొంటున్నారు. జనవరి నుంచి వంతుల వారీ అని చెప్పి డిసెంబర్‌లోనే నీరందకుండా చేశారంటూ రైతులు వాపోతున్నారు. ఇంకా శివారు ప్రాంతాల్లో 40 శాతం వరకు నాట్లు పడని పరిస్థితి నెలకొంది. గతకొన్ని రోజులుగా సిద్ధాంతం, కోడేరు బ్యాంక్ కెనాల్‌కు సంబంధించి నీటి మట్టం పూర్తిగా పడిపోవడంతో వల్లూరు ఏరియాల్లో ఇంకా 1500 ఎకరాల్లో దమ్ములు చేయలేని పరిస్థితి నెలకొంది. వేమవరంలోని నక్కల కాల్వ పరిధిలో రోడ్డు పక్కన పొలాల్లో కూడా దమ్ములు కాలేదు. కొన్నిచోట్ల దమ్ములు చేయడానికి బోదెల నుంచి నీటిని ఇంజన్లతో తోడుకోవాల్సి వచ్చింది.. ఇప్పుడే ఇలా ఉంటే రాబోయే రోజుల్లో పరిస్థితి ఏమిటోనని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

2 వేల ఎకరాల్లో దమ్ములు చేయలేదు..

చింతా నర్శింహమూర్తి, నీటి సంఘం డైరెక్టర్, వల్లూరు తోట



కోడేరు బ్యాంక్ కెనాల్‌కు సంబంధించి వారం రోజులుగా నీటి మట్టం పూర్తిగా తగ్గిపోవడంతో రైతులు దమ్ములు చేయలేకపోతున్నారు. కరుగోరు మిల్లి, వల్లూరు ప్రాంతాల్లోని 2వేల ఎకరాల్లో ఇంకా దమ్ములు చేయలేదు. నాట్లు అయ్యే వరకైనా నీరందిస్తే మంచిది. ప్రారంభంలోనే సాగునీటి సమస్య ఇంత తీవ్రంగా ఉంటే రాబోయే రోజుల్లో ఇంకెలా ఉంటుందోనని ఆందోళనగా ఉంది.. ఇప్పటికైనా అధికారులు స్పందించి పూర్తిస్థాయిలో సాగునీరు అందించి రైతులకు కష్టాలు తీర్చాలి.